Andhra Vangmaya Charitra Sangrahamu

A Survey of Telugus, their History and Literature

By

K. VENKATANARAYANARAO, B.A., L.T.



PUBLISHED BY

V. Ramaswamy Sastrulu & Sons

357, T. H. ROAD, MADRAS-600 021.

All Rights Reserved]

[Price Rs. **5-00**

Andhra Vangmaya Charitra Sangrahamu

A Survey of Telugus, their History and Literature

BY

K. VENKATANARAYANARAO, B.A., L.T.

PUBLISHED BY

V. Ramaswamy Sastrulu & Sons

292, Netaji Subhash Chandra Bose Road,

MADRAS—1.

1967

All Rights Reserved.

Printed by

V. VENKATESWARA SASTRULU TRUST

FOR V. RAMASWAMY SASTRULU & SONS

AT THEIR 'VAVILLA' PRESS

MADRAS—1967. Copies—2000.


RMRA102B134
3

శ్రీరస్తు

ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము

గ్రంథకర్త;

కే. వేంకటనారాయణరావు, బి. ఏ., యల్. టి.



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

All Rights Reserved.

5

విషయసూచిక

విషయము.		పుట.
పృష్ఠజత	...	8
విజ్ఞప్తి	...	9
పీఠిక	...	10
అంకితము	...	1
విన్నపము	...	2
ప్రథమఖండము: ప్రాచీనకవిత్వము-క్రీ. పూ. 23-క్రీ. శ. 1000.		
౧. ఆంధ్రులు - ఆంధ్రభాష	...	5
౨. కవి - కావ్యము - వాఙ్మయవిమర్శ	...	17
3. అ. అజ్ఞాతయుగము—క్రీ. పూ. 28-క్రీ. శ. 500...		30
ఆ. లబ్ధ సారస్వతము—501 - 1000 క్రీ. శ. ...		35
ద్వితీయఖండము: పురాణకవిత్వము—1001 - 1330.		
1. చాళుక్యచోడయుగము: 1001 - 1200		
౧. సంఘచరిత్ర	...	43
౨. వాఙ్మయచరిత్ర	...	51
3. కావ్యవిమర్శ	...	61
౪. యుగలక్షణ సమన్వయము	...	72
2. కాకతీయయుగము: 1201 - 1380		
౧. సంఘచరిత్ర	...	74
౨. వాఙ్మయచరిత్ర	...	81
3. కావ్యవిమర్శ	...	104
౪. యుగలక్షణ సమన్వయము	...	114

విషయము. పుట.

తృతీయఖండము: కావ్యప్రబంధకవిత్వము—1331 - 1650.

1. రెడ్డి, నాయక, కర్ణాటకయుగము: కావ్యము; 1381 - 1510

ఎ. సంఘచరిత్ర ... 117
బి. వాఙ్మయచరిత్ర ... 125
3. కావ్యనిమర్శ ... 146
ర. యుగలక్షణ సమన్వయము ... 164

2. శ్రీరాయలయుగము: ప్రబంధము: 1501 - 1650

ఎ. సంఘచరిత్ర ... 165
బి. వాఙ్మయచరిత్ర ... 174
3. యుగలక్షణ సమన్వయము ... 217

చతుర్థఖండము: అర్వాచీనకవిత్వము—1651 - 1875.

1. మధ్యమయుగము: శతకము: 1651 - 1800

ఎ. సంఘచరిత్ర ... 224
బి. వాఙ్మయచరిత్ర ... 233
ప్రథమసరణి అ—1. ప్రబంధకవులు ... 234
2. లాక్షణికకవులు ... 240
3. శాస్త్రకవులు ... 241
4. ఆంధ్రీకరణకవులు ... 242
5. మోహశృంగారకావ్యకవులు ... 243
6. వ్యష్టికావ్యకవులు ... 251
7. శతక, గేయ, దండకకవులు ... 251
ద్వితీయసరణి: ఆ—1. గద్యము ... 257
2. నాటకరచన ... 261
3. యుగలక్షణ సమన్వయము ... 262

విషయము.			పుట.
2. సంధియుగము 1811 - 1900			
	ఎ. సంఘచరిత్ర	...	263
	బి. వాఙ్మయచరిత్ర అ. పద్యము	...	267
	ఆ. గద్యము	...	274
	ఇ. నాటకము	...	283
3. యుగలక్షణ సమన్వయము		...	285
పంచమఖండము: నవ్యకవిత్వము			
నవయుగము: 1901—? కావ్యాద్యాలోకనము		...	287
	సింహావలోకము	...	295

కృతజ్ఞత

సీ. శ్రీదత్త జన్మప్రసిద్ధిఁ గీర్తిత మైన
యాత్రేయ మేపుణ్యగోత్రపంక్తి
రుచిముఖాఖ్యవ్యాఖ్యరచనావిరాజి రా
మస్వామి కే సుహృన్మణి కుమారుఁ
డాంధ్రవాఙ్మయసువియత్తున కేసుధీ
కృతి ముద్రణం బర్కఘృణుల నీను
వావిళ్ళకులదుగ్ధవారాశి కేసూరి
గుణయశశ్చంద్రికల్ ప్రణుతిఁగూర్చు
నట్టి బుధమాన్యకార్యప్రయత్ననిష్ఠు
వేంకటేశ్వరు శేషాద్రి వేంకటేశ్వ
రుండు సమధికైశ్వర్యయుక్తుండు గాఁగఁ
బ్రోచి భాషాభివృద్ధికిఁ బూన్చుఁగాత!

ద్వితీయముద్రణము

విజ్ఞప్తి

ఈగ్రంథము ప్రథమముద్రణమున 'కవిత్వవేది' యను పేరునఁ బాఠకలోకమునకు బరిచితు లయిన గ్రంథకర్త యీ ద్వితీయముద్రణమునఁ దమ యథార్థనామమును బ్రకటింప నంగీకరించిరి. అందులకు వారియెడ నెంతయుఁ గృతజ్ఞులము.

చెన్నపురి.
24-2-1936.

ప్రకాశకులు

0/

ప్రథమముద్రణము

పీఠిక

ఆంధ్రవాఙ్మయచరిత్ర మింతవఱకును గ్రంథ, గ్రంథ కర్తృనామావళిగనే ఉన్నదిగాని, వాఙ్మయోత్పత్తి వికాసములనుగాని, గుణదోషవిచారమునుగాని చేసి వ్రాసినవారు లేరు. కవిజీవితములు, కవులచరిత్రములును వాఙ్మయచరిత్ర మంతటియందును యథాప్రాధాన్యముగ తమతమ స్థానముల యందు నిలిచినవే కాని వాఙ్మయస్వరూపనిరూపణ మేర్పడ జాలదు. శ్రీ వంగూరి సుబ్బారావుగారి "ఆంధ్రవాఙ్మయచరిత్రము" క్రొత్తదారిని త్రొక్కినది గాని యింకను దానికి చరిత్ర మను నామము సార్థకము కాలేదు. శ్రీభోగరాజు నారాయణమూర్తిగారి "ఆంధ్రకవిత్వచరిత్రము" అంతకంటె మిన్నయై యున్నను, కేవల కవిత్వతత్త్వవిచారపూరిత మగుటచేతను, పరిమితవిషయక మగుటచేతను దానికి పుష్టి కలుగలేదు. ఇట్టి తఱి; ఈగ్రంథకర్త రచించిన ఈ "ఆంధ్రవాఙ్మయచరిత్రము" పైలోపములను జాలవఱకు నివారించుచు, నవ్యసృష్టి విలసితమై, ఆంధ్రుల కావరణపాత్ర మగుచున్నది. అట్టి యీ గ్రంథము నాంధ్రలోకమునకు పరిచిత మగునట్లు చేయఁగోరిన

గ్రంథకర్త యభిలాషమును తీర్చుట నా కెంతయు సంతోష దాయకము.

గ్రంథకర్త చెన్నపురి విశ్వకళాపరిషత్పట్టభద్రుడు. బి. ఏ. పరీక్షయం దాంధ్రము నభిమానవిద్యగా నభ్యసించి, మొదటి తరగతియందు నెగ్గి, శ్రీబొబ్బిలి మహారాజావారి బంగారుపతకమును బహుమానముగా బడసినవాడు. పరీక్ష యైన తోడనే గ్రంథముల నొకమూలకుఁ ద్రోచు ననేకులవలెఁగాక తన యభిమానభాషావిషయమున నిరంతరకృషిచేయుచు నిత్య నివాహితుఁడై యున్నవాఁడు. అట్టి యాతఁడీగ్రంథమునకు తన కర్తృత్వమును బ్రకటింప నిచ్చగింపకుండుట యాతని స్వాభిమానరాహిత్యమును, వినయాదిసద్గుణములను చాటు చున్నది. కాని, యీగ్రంథమువంటి గ్రంథమును రచింపఁగల ధీమంతులు తమ నామమును ప్రకంటించుకొనకుండుట నా కిష్టము లేదు. ఊరును పేరును లేని యొందఱో చచ్చుపుచ్చు గ్రంథ ముల కర్తృత్వమును చాటుకొనుచు, తమకుఁ దా మిచ్చు కొనిన కవిరాజశేఖరాదిబిరుదావళులను తగుల్చుకొని విజ్ఞు వీగు నీకాలమున, నిట్టి ప్రజ్ఞావంతులు మరుగుపడి యుండ నెంచుట తగనిదే యైనను, అదియును నొక మేలే యగు నేమో!

ఈగ్రంథమునందు ఆంధ్రవాఙ్మయయుగవిభాగము చేయఁబడి, ఆ యా యుగముల నాంధ్రుల చరిత్రసంగ్రహమును ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహమును, యుగలక్షణసమన్వయ

మును చేయఁబడినది. ఆంధ్రకవులయం దెవరి కెంత ప్రాధాన్య మీనవలెనో అంతయే యొసఁగఁబడినది. ఆయా కవుల కవిత్వ లక్షణము కొంత వివరముగ, హృద్యముగ నిరూపింపఁబడినది. విషయవిభాగమునందును,రచనానిధానమునందును, నీ గ్రంథము నూతనపంథ ననుసరించి, నూత్తనసృక్పథమును వెలయించు చున్నది.

గ్రంథకర్త యనేకాంధ్రగ్రంథముల ప్రాశస్త్యమును స్వయముగ గుర్తించి, యింతవఱకు నాయాపత్రికలయందు వెలు వడిన వివర్శనములను క్రోడీకరించి, వాని నన్నిటిని తన యనుభవముతో సమ్మేళనము చేసికొని, అట్లు సమన్వయము నొందిన తన యభిప్రాయముల నిందు పొందుపఱచి యున్నాఁడు. ఇం దాంధ్రవాఙ్మయ మంతయు నొక్కసారిగ కనులకు పొడ కట్టున ట్లా విషయములు విస్తరింపఁబడి యున్నవి.

ఆధునికవాఙ్మయమునుగూర్చి గ్రంథకర్త ప్రాసినదానిలో ననేకవిషయముల ననేకులు భిన్నాభిప్రాయులు కావ చ్చును. ఇప్పటిగ్రంథములలో నెన్ని చిరస్థాయులుగా నుండఁ గలవో చెప్పుట కష్టము. తాత్కాలికానందప్రదాయకము లగు కొన్నిగ్రంథములు కొంచఁకీకి పరమాదరపాత్రము లగు చుండవును. శాశ్వతానందప్రదములు దృష్టినుండి మఱుగుపడి యుండవచ్చును. ఆయా గ్రంథముల శాశ్వతత్వమును భావి కాలమే నిర్ణయింపఁగలదు. శ్రీ తిరుపతివేంకటేశ్వరకవులు నూతనకావ్యయుగారంభమును చేసివవా రయ్యును, వారి

గ్రంథములలో ముస్తుం దేవి నిలువఁగలనో చెప్పలేము. వారి "బుధచరిత్రము" నిలుచునేమో! శ్రీ వేంకటపార్వతీశ్వరుల గ్రంథములలో "ఏకాంతసేవ" చిరకాల ముంచు ననియనుకొంటిని. గ్రంథకర్త దానిని జిలిబిలి ప్రోగని యనుకొన్నాఁడు. ఇం దేది సత్య మగునో! నోఁటిభావకవిత్వనామక హృదయప్రకటనమున గంభీరస్వభావ మిమిడి యున్న దనిన కొంచఁకైనఁ గచించదు. ఎవరు నిర్ణయింపఁగలరు? భావికాలమే కదా!

ఎట్లయిన నేఁడు నూతనశకము కొంతవఱకు సాగినది. కవిత్వవిషయమున దీర్ఘ శార్దూలాదివృత్తములపై మక్కువ తగ్గినది. చంపూప్రబంధములతో చనవు పోవుచున్నది. జాతీయచ్ఛందములపై సరసవృష్టులు సాగుచున్నవి. ఇది ఖండకావ్యములకు కాలముగా కన్పడుచున్నది. ఇతివృత్తములు క్రొత్తవి. ప్రాతవైనను క్రొత్తతొడుగుల తొడుగుచున్నవి. కఠినపు కట్టుబాట్లపై కంటకము కలిగినది. రెక్కలుకత్తిరింపఁబడిన కావ్యకపోతము రెక్కలు గలిగి, భావాంబరమున పారాడుచు నేవో మనోహరాన్యోక్తులఁ జేయుచున్నది. ఆ యాలాపములు నాలకించి యానందించుచున్నవా రున్నారు. తుపాకిపట్టుకొని వానిపై గురిచూచుచున్న విమర్శక కిరాతు లున్నారు. ఏమో! తప్పించుకొ మ్మని కొంచఁతీహృదయము లావేగమును చూపుచున్నవి.

ఇది గద్యయుగ మని కొంచఁతీతలంపు. అగునేమో కాని "గద్యకావ్య" యుగ మింకను నారంభము కాలే దని నా

యభిప్రాయము. "ప్రమదావనము" ఒక్కటి గద్యకావ్యము కనఁబడుచున్నది. ఇంకను కొన్ని యుండవచ్చును. చాలవఱకు కృతకాసంపూర్ణ భావప్రకటనములు. అయిన నేదో యొక గద్యకావ్య మాంధ్రమున నుదయింపఁగలసూచనలు పెక్కులు కాన్పించుచున్నవి.

"నవలా" నామకములగు పెద్ద గ్రంథములతోబాటు "చిన్న కథ" లను క్రొత్తతీరుగ్రంథములు నేఁడు వెలువఁడు చున్నవి. పత్రికాయుగ మగు నీ కాలమున నిట్టివి మోదము గొల్పి లోకము నలరించుచున్నవి. ఇట్టివానిలో కొన్ని నిలచి యుండఁగల వని నానమ్మకము.

అన్నిటికిని మించి, ఇది విమర్శనకు కాలము. కవిత నల్లినను, వచనమును వ్రాసినను, గ్రంథకర్త యాత్మవిమర్శనము నకు పాల్పడని గ్రంథము నేఁడు కానరాదు. అవ్యక్తగానము, తన్నుఁ దా మఱచిన గానము వినరాలేదు. "సరిగమ" లత్రోఁ గూడిన స్వకల్పనము కొంతవఱకైనను లేని సంగీతమే నేఁడు లేదు. తుదకు "ఏకాంతసేవ" లోకూడ నీ స్వరాలాపనము వినఁబడుచున్నది. అనఁగా శాస్త్రమునకు నేఁడు ప్రాధాన్య మున్నది. శాస్త్రమునకును కావ్యమునకును సగమెఱుక.

నవీనయుగలక్షణము నిచట వివరించుట నాపని గాదు. ఇట్టియుగలక్షణ నిరూపణమును ప్రస్తుత గ్రంథకర్త చాల పరమ స్వతంత్రముగ చేసియున్నాఁడని తెలుపుటకే కొంత పెంచి వ్రాసితిని.

ఇంక పాఠకులకును గ్రంథమునకును నమమ సూత్ర ధారపాత్రమును నిష్క్రమింపఁజేసి, గ్రంథానుభవమునకు పాఠకులను ప్రోత్సాహపఱచుచున్నాను. ఇట్టి చక్కని గ్రంథ మును వ్రాసిన గ్రంథకర్త నభినందించుచు, నిట్టివానిని ననేక ములను వ్రాసి, యాంధ్రుల కృతజ్ఞతకు పాత్ర మగుఁగాక యని హెచ్చరించుచున్నాను.

అనంతపురము
27-9-1928.

చిలుకూరి నారాయణరావు.

అంకితము

విఘ్నేశ్వరుడు, విశ్వవ్యాపియు, నిశ్చలజ్ఞానియు
విఘ్నకల్యాణ పరమావధి
నాతోపు నీడ - నావలపుల పంట
కరుణామూర్తి నాపతి;
హనుమదనంత విఘ్ననాథ ప్రముఖసకలదేవతా
సకలభూత తత్త్వలోకసమాకృతి;
నిరంతరభక్తపరిరక్షణావైభవైక ప్రకృతి;
జగన్నాటకావ్యనిర్మాణ ప్రసిద్ధసూత్రకృతి;

శ్రీమదాద్యాది సత్యనారాయణ
పరంజ్యోతికి.

విన్నపము

"ప్రకో నారాయణుఁ" యనఁబడిన ప్రబంధామునకు సమీపాకములు, కళాశాలకాలములో విమర్శనపద్ధతికి మార్గదర్శకులైన బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రులు గారికి, వ్యాకృతిని సాంతముగ నేర్పిన బ్రహ్మశ్రీ ప్రయాగ వేంకటరామశాస్త్రులుగారికి, నాటకలక్షణాదుల నిర్వచించిన శ్రీయుత విద్వాన్ గరిమెళ్ల సోమన్న పంతులు, **M A. L. T.,** గారికి నానంబనములు. అయిదేండ్లకుపూర్వమున నన్నుద్బోధించిన ఈ భాషాగుపత్రయము నన్నొకవేళ మఱచి యున్నను నేను వారిని మఱువఁజాలను.

ఈ గ్రంథము నాంగ్లేయవాఙ్మయచరిత్రగ్రంథములను కళాశాలలో Text Books గ ప్రసిద్ధినెనవియునగు "Long, Saintsbury" అనువారి పొత్తముల నాధర్మముగాఁ గొని రచించితిని. జాతిమాపరిణామములును భాషయు వే అగుట, గ్రంథము నూతనాకృతిని దాల్చియుండుట తప్పదు. సాంఘిక చరిత్ర, వాఙ్మయచరిత్ర, మహాకవిచరిత్ర, తత్తద్యుగ ముఖ్యలక్షణచరిత్రలను నాల్గువిషయము లిందుఁ బొందుపఱిచితి.

దీనిని గూర్చుటలో ముఖ్యముగ నుపయుక్తము లైనవి 1. ఆంధ్రసాహిత్యపరిషత్సంపుటములు, 2. ఉగాదిసంచికలు, 3. కీ. శే. కం. వీరేశలింగముగారి కవిచరిత్ర, 4. శ్రీగురు జాడ శ్రీరామమూర్తిగారి కవిజీవితములు, 5. కీ. శే. వంగూరి

సుబ్బారావుగారి వాఙ్మయగ్రంథసూచి, 6. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి యముద్రితగ్రంథము లన్నియు, 7. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారి యాంధ్రులచరిత్ర, 8. శ్రీ రాజరాజనరేంద్రుని పట్టాభిషేకసంచిక, 9. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి కవిత్వతత్త్వవిచారము, 10. కీ. శే. కే. వి. లక్ష్మణరావుగారి కృతులు, 11. భారతిసంపుటములు, 12. శాగర తాదిగ్రంథములలోని పీఠికలు. పైగ్రంథకర్తలందఱకు నా కృతజ్ఞతాపూర్వకనమస్కారములు. గుణములు వారివి; దోషములు వారివి కావని విజ్ఞాపన.

అనేకవిమర్శకమహాశయులను బరిశీలించి వ్రాయంబడిన గ్రంథ మగుటవలన దీనియం దనేకులభావము లిమిడి యుండక తప్పదు. సాధ్యమగునంతవఱకు నువిశేషప్రయోగముల లక్షించి యున్నాను. అల్పజ్ఞుఁడ నగు నాయొక్క యీ "యేర్చి", "కూర్చి", "పేర్చి" రూపుదిద్దిన గ్రంథమున నున్న దోసంగులను పెద్దలు క్షమియించి, నాకొఱనైన కోరముచేనైన నుత్తమవిమర్శకగ్రంథముల వ్రాయుదురని తలంచినాను. సంధి నవయుగములలోని విమర్శనములకుఁ గినియక, నన్నుఁ గరుణించి దోసంగుల దిద్దుదు" రని కేల్మోడ్చి వేఁడుచున్నాను. *"కవిత్వవేది" యనుట నాప్రచ్ఛన్ననామమే కాని నాబిరుదము కాదని నొక్కి చెప్పుచున్నాను.

L. T పరీక్షార్థము రెండేండ్లకు ముందు వచ్చియుండి నప్పుడు ఈ ప్రశాంతమనోహరతరంగములపై సాయంసంధ్యా

---

* ప్రథమముద్రణమున.

రవికిరణములు బంగారురంగుల దురంగలించుచు నుయ్యాల లూగినప్పుడు, ఇష్టసఖనదీమతల్లి గాకున్న నిఁకెవ్వరు నన్నయ కుత్సాహ మిచ్చియుందు రని యువ్విళ్లూరినప్పుడు, పూర్వ చరిత్ర స్మృతినభంబున మెఱసి దేహాము పులకితమైనప్పుడు రాజమహేంద్రవరములో సంకల్పించిన యూహా—గౌతమీ గంగాభవానీ! నేఁటికి ఫలించినది. నవలలపై నారాటముఁ బొందఁజాలని గ్రంథమాలలు విమర్శన మున్న వద్దనును. "శాస్త్రగ్రంథమంతే"కి చయ రాదు. పోషకుల మర్జిల ననుసరించుట నాకు రానివిద్య. ఎటుఁదోఁచక, 1921 లోని వేసంగిసెలవులు 10 దినములు వృథా చేసితినే యని గ్రంథానం తరముఁ బంచుచు నెవరిని నమ్మక వీరే సరి యని కమ్మ వ్రాసిన తక్షణమే గ్రంథమును మేము ముద్రింపకొండు మని, యుదారభావముతో నానతిచ్చి, లాభమో, నష్టమో, దీని భారమునంతయు వహింప నొప్పుకొని, గ్రంథప్రాచుర్యము నొందఁజేసిన బ్రహ్మశ్రీ, శ్రీయుత వాఁకిళ్ల వేంకటేశ్వరశాస్త్రుల వారిని సర్వేశ్వరి యగు భగవంతుఁ డాయురైశ్వర్యకీర్తు లతో ననుగ్రహించును గాత! అకారణబంధువులగు వీరికి వందనములు. గ్రంథమున కుపోద్ఘాతమును వ్రాసినవారికి మనఃపూర్వకాభివాదనము లర్పించుచున్నాను. గ్రంథగుణ నిర్ణయభారము పాఠకుల కప్పగించుచున్నాను.

కే. వెంకటనారాయణరావు

ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము

ప్రథమఖండము - ప్రాచీనకవిత్వము

క్రీ. పూ. 23—క్రీ. శ. 1000.

1. ఆంధ్రులు - ఆంధ్రభాష

తత్సమసంకలితమగుభాష నాంధ్ర మనియు, శుద్ధదేశ్య ములను సాధారణముగఁ దెలుఁగనియు నందురు. అయినను దేశ్యపదములను గ్రోడీకరించిన గ్రంథమున కాంధ్రనామసం గ్రహ మనియే పేరు. ఆంధ్రత్రిలింగపదములు పర్యాయవాచ కములు అని తోఁచినది. కాని, యాంధ్రశబ్దార్థనిర్ణయ వసరమున గోదావరినుండి పన్నవాఁక "తెలుఁగువా రాం ధ్రులే" యను గర్జన మాంధ్రపత్రికాపాఠకులందఱు వినియుం ఆవాక్యము వాద ప్రతిష్ఠము. వాదమున్నచరిత్ర కీయభి ప్రాయమునఁ గల్గినది. అయినఁ దెలుఁగువా రెవరు ?

---

1. ఆంధ్రుఁడను రాజువలన నాంధ్రుల కా పేరని భాగవతము. రామాయణము దేశపరముగా నాంధ్రశబ్దమును వాడినది. నామనిర్ణయమున దేశజాతులు పరస్పరాశ్రయములు.

[1]కర్ణాటకము "కరినాడు" (నల్ల సీమ) నుండి జనించిన దనిరి.

"సప్తసింధవద్రావిడాః యత్ర సంతి సహాస్రశః
స దేశ స్త్రీలగుర్జ్ఞేయ"

యని తెలుఁగునకు వ్యాఖ్యాన మొనర్చిరి. అటులనే 'తేనె అగు' 'త్రికళింగ' 'త్రినగ' 'తెల్ల అగు' 'తెక' (పత్రిణాము) మున్నగు నన్వివరణము లున్నవి. జాతి పుట్టుకలో సహజ ముగ కుటుంబమునుబట్టి వాడుకపై వేరండను గాని, సభఁ గూర్చి, యే నామము తగు నని సమాలోచనము చేసికొని ప్రకటించుకొని యుండడు గదా! కావ్రనఁ బైవ్యాఖ్య లన్నియు నభినవనములు; సనాతనములు గావు.

చరిత్ర కంచని యాదికాలమునే తెలుఁగుజాతి యుం డుండవలయును. మహారాష్ట్రులలోఁ గొందఱు 'తిలాంగు' పదమును వంశసూచనకుఁ జేర్చుకొనుటయు, తెలగాణ్యా లని బ్రాహ్మణులలో నొకతెగ యున్నయు, తెల్గుచోడులు, తెలుఁగు నాయకులు మున్నగు మండలేశ్వరులు చరిత్ర కెక్కుటయు, శాసనాదులలోఁ దెలుఁగు జాతీయరముగా వాడఁబడియుం డుటయు, ఈ సిద్ధాంతమును స్థిరీకరించెడు. అటులైనచో "త్రిలింగ" శబ్దమునుబట్టి పిఠాపురమునుండి యన్నదాక నను

---

1. పాండ్యరాజులనుండి దేశమును జయించి పాలించిన కర్ణరాజుల పేరే యాంధ్రదేశములోనికిఁ జొచ్చుకొని క్రమముగా నుత్తరదిగ్వ్యాప్త మైనందున కర్ణాటకమను వ్యవహారము సిద్ధించినది. ఆంధ్రదేశీయులే కర్ణా టకులైరి గాన కర్ణాటకు లాంధ్రులే—ఆంధ్రచరిత్రము, మూఁడవభాగము.

మాటయు, "త్రినగ" మునుబట్టి మహేంద్రగిరివఱకు నను టయు దేశనిర్దేశమున కనుకూలపడవు.

తెఱగలు, తెలఁగాణులు, తెల్గు నాయకులుఁ బ్రధాన ముగా నెల్లూరు, నిజామురాజ్యాంగములోఁ గొంత, చత్తీసుఁడ లము నాక్రమించి యుండినవా రగుటచే, మహారాష్ట్రకన్నడ దేశము, నంధ్రయున్న పశ్చిమపశ్చిమోత్తరాంధ్ర, భాగమే తెలుఁగు సీమ. మొదటినుండియుఁ గర్ణాటకులును దెలుఁగువారును నేకకుటుంబమువలె వసించి యుండుటచే, కర్ణాటకపదము కేవల రాజకీయవ్యవస్థలచే జన్మించిన దగుటచే, విజయనగర సామ్రాజ్యమున నిర్వికకు నచ్చిన బాంధవ్య ముండుటచే, వీరి జాతియతను గుఱించి వాదము లనావశ్యకము. సరిహద్దు లలోఁ గన్న డాంధ్రములు రెంటను సమముగా గృహభాషలు గలవు రెంటలో కలరు. కన్నడవాఙ్మయవైదుష్యమును గల వాము గలరు.

ఈ విషయమును గమనింపఁ దెఱగాణము మొదట నితరనామములవలె నొకనా డనియు, బ్రాహ్మణాది భేదము లెన్ని యున్నను, తెఱగలందఱును పశ్చిమ పశ్చిమోత్తరాంధ్రవాసులే యనియు, వీరి ప్రాముఖ్యమునుబట్టియే తెలుఁగు నామము భాషకు సిద్ధించినదనియు, అసలు తెల్గుసీమ వీరిదే యనియు పూర్వోత్తరాంధ్రులు తెలుఁగువాము గానేరకపోయినను, నేకభాషావలంబకు లగుటవలన, తెల్గంగు లాంధ్రగణములోఁ జేరినవానివలన నన్నదమ్ములే యనియుఁ దేలుచున్నది.

---

1. కీ. శే. కే. వి. లక్ష్మణరావుగారి యాంధ్రపరిశోధకమండలి పంచమ వార్షికోత్సవాధ్యక్షోపన్యాసము. ఆంధ్రపత్రికానుబంధము.

తెల్గు సరియే కాని పదునొకండు లక్షలమైళ్లును, ఇన్నూటపది లక్షల జనులకును వ్యాపించిన యాంధ్రశబ్దమునకు మూల మెద్ది? 'ఆంధ్ర' శబ్దము జాతిపదముగా నైతరేయ బ్రాహ్మణములోఁ దొలుతఁ గన్పట్టుచున్నది. ఆంధ్రులు శబరాదులతోఁ గలుఁబడి దస్యులై యార్యకర్మదూరులుగా నుండిన యుత్తరసీమవారు కాన, ప్రాచీనులు. అనంతరము రామాయణ భారతగ్రంథములకు వారిపే రెక్కినది. చంద్రగుప్త సామ్రాజ్యమునాఁ డాంధ్రజాతి మహారాజ్య సంపాదనము గావించినట్లు మెగస్తనీసు సాక్ష్య మిచ్చినాఁడు. ఆంధ్ర సామ్రాజ్య మశోకుని కాలమున మౌర్యులకు లోఁబడియుండిన దని తచ్ఛాసనములు పేర్కొన్నవి. ఇంతలో నార్యాంధ్ర సమ్మేళనము జరిగిపోవుచున్నది. ఆ పిమ్మట శుంగభృత్యుల కాలమున జాతి ప్రవర్ధమానమై, మగధసామ్రాజ్యమును గబళించినది.[1] తదనంతరము పైశాచికభాషాగ్రథిత 'బృహత్కథా' నామక విద్యాధరచరిత్ర ముద్ధరించిన శాతవాహనవంశము కీర్తిపతాకము నెత్తినది. ఆంధ్రభృత్యవంశమువారు శాతకర్ణులు జగద్విశ్రుతులైరి. 450 సంవత్సరములు ప్రాచీనాంధ్రసామ్రాజ్యము వెలసి యస్తమించినది.

క్రీ. శ. మూఁడవ శతాబ్దమునాఁటికి నల్లనరాసనముఁ బట్టి యాంధ్రదేశ మిద్ది యని రూఢమైనది. నాల్గవ శతాబ్ది

---

1. "ఆంధ్రులభాష తెలుఁగా"? పేమూరు విశ్వనాథశర్మగారు (9-వ ఉగాదిసంచిక.) క్రోధన సం॥ జ్యేష్ఠ భారతిలో నాంధ్రచరిత్రకారులు 'మగ' శబ్దసామ్యమునుబట్టి సుమేరియా తెలుఁగు భాషలకుఁ జుట్టుటిక మున్న దని యూహించినారు.

ములో చిత్తూరు, కడప, కోలారు, అనంతపురము లాంధ్రవిషయ మునకుఁ జేరినట్లు తామ్రశాసనములు చెప్పుచున్నవి. ఏడవ శతాబ్దమున వేంగీపుర మాంధ్రనగర మైనది. పిమ్మట రాజధాని యైనది. అప్పటినుండి చాళుక్యులు తెలుఁగును చేపట్టి యాంధ్రత్వ మాపాదించిరి. తెలుఁగాంధ్రముతో నవ్యయ మైనది.

బ్రాహ్మణ మతావలంబియై ప్రథమ శతాబ్దములోఁ బాలించి తెల్లంగువాఁడని నిర్ధరింపఁబడిన [1]గౌతమీపుత్ర శాతకర్ణి, ప్రథమమున నాంధ్రత్వమును యావద్భారతవర్ష మున మాఱు మ్రోగించిన ఘనుఁడు. అమరావతి ధాన్యకటక ము కీర్తివల్లిక లోకమును జుట్టి వచ్చినది. రాజభాష మాత్రము ప్రాకృతమే! శాసనములు ప్రాకృతమే! శాత వాహను లంతరించినవెనుక నంతయు నంధకారమే! (ల్లవుల పాలనకు లోఁబడిన పూర్వాంధ్రము, రాష్ట్ర(ట్ర)కూటులకు లొంగిన మహారాష్ట్ర(ట్ర)ము, కదంబగాంగుల పాలితమైన కర్ణా

---

1. కరణ జాతి యను నొకజాతి గలదు. ఇది యాంధ్రగణములోనిది. కరణ బ్రాహ్మణులు తెలగాణములోనివారు; (కాన తెల్లంగులే.) ఈ జాతి ఆర్యులతోడి పొత్తు గుదిరి క్రమక్రమముగా బ్రాహ్మణ మతావలంబి యయ్యె. ఈజాతివాఁడే గౌతమీపుత్ర శాతకర్ణి. "ఇక్షుని సామగ్రి మోయు జంతువులు మూఁడు సంద్రములలోని నీరు త్రావుచుండెను. యవన, శక, పహ్లవుల నశింపఁజేసి శాతవాహనకీర్తిని పునఃస్థాపితము చేసె" నని శాసనమును దెల్పు చున్నది. (శ్రీరాజరాజ నరేంద్ర పట్టాభిషేక సంచికలోని చి. వీరభద్ర రావుగారి చళుక్యప్రశంస.) నేపాళములో తుళుంగులు, క్లింగులు నవువా రున్నారఁట.

కము - ఈదేశములలో నెల్లెడలను బౌద్ధజైనమతప్రాచుర్యము నెలకొనినది.) ఆంధ్రులు లుప్తావశేషమునసుండి చీలిపోయి సామంతులై రేపెయి! ఆటువ శతాబ్దమున [1]జయసింహవల్లభుడను వేంగిసుండి కృష్ణాతీరమువఱకు స్వతంత్రరాజ్యమును స్థాపించి ప్రథమ చళుక్యుడయ్యెను. మొదటి పులకేశి (535) వాతాపిని రాజధానిగా జేసికొనెను.

రెండవ పులకేశి దండెత్తి వచ్చి (719) పిఠాపురము జయించి తమ్ముని పూర్వచాళుక్యప్రథమరాజగు కుబ్జవిష్ణువర్ధనుని ప్రతినిధిగా నచ్చోట నియమించెను. అతడపు రాజ్యమును స్థిరముచేసి వరమపదించెను. రెండవ పులకేశి పిమ్మట పశ్చిమచాళుక్యరాజ్యము రాష్ట్రకూటుల (త్రి) బహుప్రనకుఁ గ్రుంగిపోయినది. కాని పూర్వచాళుక్యుడపు విజయాదిత్యుడపు (761—813) దుర్జయుఁడై రాష్ట్రకూటుల (త్రి) నోర్చెను. సంధి జరిగినది. రాజ్యాశ సంధితో సమయునది గాదు. గుణగ(గణక) మంత్రి యాదిత్యుడపు (841—888) [2]సాంపరంగడపను (విప్ర) మంత్రి సాహాయ్యముతో, తమ్ముల దర్పము త్రోసి

---

1. చళుక్యజాతి. బ్రహ్మచళుకముసుండి చాళుక్యులు పుట్టిరఁట! అయోధ్యసుండి యరుదెంచిన విజయాదిత్యుఁడు పల్లవులచే నిహతుఁడయ్యె. గర్భిణియగు నతని భార్య విష్ణుభట్టుచేఁ బోషింపఁబడి జయసింహునిఁ గనెనని గాథ గలదు. ఆంధ్రభృత్య, కదంబ, చాళుక్యులకు మానవ్యసహారీతపుత్ర గోత్రములు సమానమగుటచే మొదట నివి సంకరజాతియై తర్వాత నాంధ్ర) భృత్యసంయోగము గని బ్రాహ్మణమతనిష్ఠులై యుండనగు. (రాజరాజ నరేంద్ర పట్టాభిషేకసంచిక).

2. కులప్రశంస. (పట్టాభిషేకసంచిక)

జూచి, రాష్ట్రకూటులను పరాభవించెను. విశేషకష్టములకు లోనైన చళుక్యభీముడు (833—918) ద్రాక్షారామభీమేశుని బ్రతిష్ఠించెను. కాలము కడచిపోయినది.

[తైలపుఁడను పశ్చిమ చళుక్యరాజు రాష్ట్రకూటుల నిర్మూలించి స్వరాజ్యము నుద్ధరించుకొనెను. (923)]. పూర్వ చాళుక్యభీముని మనుమఁడగు అమ్మరాజ విష్ణువర్ధనుని (918–925) పిమ్మట వైనుల మూలమున రాజకుటుంబమున సంతానకలహము లుదయించుటచే రాజు లనేకులు మారిరి 927 లో యుద్ధమల్లుఁడు సుస్థిరుఁ డయ్యెను. 934 లో నితఁ డంతమొంది మరల రాజు లనేకులు 1000 వఱకు తఱలు మార్చిరి. శక్తివర్మ (1000—1011) కాలమున సముద్రవ్యాపారమున నాంధ్రకీర్తి పేరెములు వాఁనవి. అనంతరము నాలుగేండ్లకు గాని యిమ్ముడి విమలాదిత్యుఁడు (1015—1022) దక్షిణాదేశచక్రవర్తియైన రాజరాజచోళుని కుమార్తె కుందవీదేవిని (కుందమాంబను) పెండ్లాడి రాజయ్యెను. [1]పదిశతాబ్దముల చరిత్రము పూర్తియైనది. ఈ కాలమునం దంతయును మతవైషమ్యముచే దేశము సంక్షుభితమైనది. [2]మొత్తముపై చాళుక్యులు సామాన్య శైవమతస్థు లనియే తెలియుచున్నది. కుమారిలభట్టు వీరిచే మన్నింపఁబడి వైదిక మత (కర్మ) ప్రచారకుఁ డయ్యెను.

రాజకీయముగా శాతవాహనులది ప్రాకృతభాష. ఆంధ్రుల కుత్తరహిందూస్థానములోని రాజ్యాశ్రయ మనుగుంచిన

1. పూర్వచాళుక్యులు. (శ్రీ భావరాజు వేంకటకృష్ణారావుగారు)
2. చాళుక్యరాజ్యాంగపరిస్థితి.

వాని, చళుక్యులు తల యెత్తినది మొదలు దేశ్యమే ప్రధానము గావొడగినది. పాలనమునకే వాసము గోరు విదేశన్యపతులకుఁ దప్ప దేశీయులతోఁగలిసి పాలింపదేశమే నివాసముగ నుండిపోవు ప్రభువుల కెల్లను ఆ పాలితదేశభాషయే శక్యమగుట సౌకర్యములను, పూర్వము మహాన్వయులను బోల్చి చూచిన వినయపడును. పార్శి, అరబ్బి, టుర్కి మున్నగు భాషలను మాటలాడు తురకలు భారతదేశమునే వాస్తవ్యులముగ నంగీకరించినవా రగుటనఁ దమ భాషకుఁ బ్రాకృతము మూలగాఁ గొని తురకు రెండు భాషలకు నిక్కృతి యగు "ఉర్దు" అను క్రొత్తభాషను పెంపొందింపఁబడసివచ్చిరి. అటులనే బ్రాహ్మణమతావలంబులై నిల్చిపోయిన చళుక్యులకుఁ బ్రాకృత మయమగు తెలుఁగు ముఖ్యమైనది. తెల్గుసీమలో "చాళుక్య పరిపాలనారంభ కాలములోనే తూర్పున నుండువారికి పశ్చిమమున నుండువారికిని భాషాభేదము లేర్పడి ముదిరిపోయి నందున పశ్చిమమున నున్నవారి భాష కన్నడ మనియు, తూర్పుననున్న వారి భాష తెళుగన్నడ (తెలుఁగు) మనియు వ్యవహార నామములఁ బొంది ప్రత్యేక సాహిత్యములకు సృష్టికి హేతుభూతములై" యుండెను. ఈ తెళుగన్నడము ప్రాచీనాంధ్రభృత్యవంశమునకుఁ జేరి సుప్రసిద్ధమై తూర్పునకుఁ బ్రసరించి వేంగి నత్యధిక మించి నూత్న సంస్కారముల కవకాశమిచ్చినవై యుండుటఁ, [1]ఆంధ్రభృత్యవంశమే నాంధ్రులై యున్న చాళుక్యులకుఁ బ్రీతిపాత్ర మైనది. క్రమక్రమముగా చాళుక్యపరిపాలన కాలములోఁ బ్రాకృత పదజాల

1. చాళుక్యుల ప్రశంస. చిలుకూరి వీరభద్రరావుగారు.

సంపర్కముచే వివిధ వైలక్షణ్యము లంది ప్రస్తుతాంధ్రముగా పరిణతి నొందె ననుట సత్యదూరము గానేరదు. సమంజసముగను ఉన్నది. ఉర్దూ, ఇంగ్లీషు, ఫ్రెంచి మున్నగు భాషలలోని పరిణామసాదృశ్యములను, చారిత్రకసంఘటనలచే గలిగిన భాషావ్యత్యాసములను తిలకించినచో, నాంధ్రులయ్యను శాతవాహనులు [1]దేశ్యమగు ప్రాకృతమునే యుత్తరభారతవర్షమునం గైకొను టుదాహృతిగాఁ దలంచినచోఁ దెల్గులిపి యాంధ్రవశతాబ్ది యందే చూపట్టుటయు, కన్నడాంధ్ర లిపు లొక్కరీతిగా నున్కియు నాలోచించినచోఁ బై యూహా నిరాధారము గానేరదు.

ఈ యూహా ప్రమాణజన్య మనుట కాంధ్రసామ్రాజ్య కాలమునుండియే ఆంధ్రము ప్రత్యేక వ్యక్తిత్వమును వహించి యుండవలయును. లేదా [2]సూత్యానుగ్రహముచే నగ్ని మిత్రుఁడనువానియంతఃపురము వాగ్రూటవలన నాంధ్రభాష జనించిన దను మొదలగు నపూర్వకల్పనలును, ఆంధ్రాంధ్రీయణాది భాషానామములును గల శ్లోకములను, శ్లోకములను నమ్మునకు సిద్ధపడి యుండవలయును. కాని, ప్రాచీనాంధ్ర శాసనములలో నొక్కదానికిని 'ఆంధ్ర' భాషయే యన్నదానికిఁ గాక పోయినచా? ఆంధ్రుల తొలిభాష పైశాచికాది ప్రాకృతభేదముల నొక్క-

---

1. పైశాచిప్రాకృతము తమిళమునకు మూలమందురు. ఈ పైశాచి భాషలోనే శాతవాహనునిచే నుద్ధృతమగు విద్యాధరచరిత్ర మున్నదఁట. ఈ పైశాచీభాషకును తెల్గునకును సంబంధ ముండునా?

2. ఆంధ్రవాఙ్మయచరిత్రమున పండిత టి. సుబ్బరాయశాస్త్రిగారి 'భౌతిక కళానిధి' యను పత్రికలోని వని విచిత్రవిషయము లున్నవి.

చిన్నై యే యల్పసంఖ్యాకులలోనో యిమిడియుండె నంటరా?
తమిళాది పక్షీణభారతీయభాషలకే పైశాచిప్రాకృత మని
పేరొందినదప్పు శాతవాహనుల ప్రాకృతము తెల్లుకామ గదా?
హాలుని సప్తశతిబట్టి చూచినను ఆంధ్రరాజులది ప్రాకృత
మనియే కదా చెప్పవలెను? తమిళ కన్నడాది పక్షీణభారతీయ
భాషాభేదపర్యాయనామమైన, పైశాచికప్రాకృతమే యాంధ్రు
లకు భాషగా నుండె నన్నచో దెబ్బుగన్నడ మంటులో నొక
భేదమే యగుటచే నింక వాదమే యుండదుగదా! ఎట్లయినను
నేడాంధ్ర మను జనపదమున చళుక్యాంధ్రులు నెలకొను
వఱకు నే ద్రావిడభేదమో యుండవలయును. ఏదో యనుబ
కన్నటిపి భాషా జాతి వృత్తములచే నితరములకంటె నెక్కుడు
సన్నిహితత్వము జూపుచున్న కన్నడము జూచి కర్ణాటక,
త్రిలింగ భాషల కొకే మాతృక యనిరు, నాయాది భాష
[1]హాలె, తెలుగన్నడములుగా జీవి, అంత తెలుగన్నడమే
తెలుఁగై పిదప నాంధ్ర, మయ్యె ననియు సిద్ధాంతపఱుచు
టుచితము.

ప్రాచీనాంధ్ర, సామ్రాజ్యచ్యుతికిఁ బిదప చిన్న చిన్న
రాజ్యములుగా నాంధ్రులు చీలిపోయిరి. చళుక్యులు పాలకు
లైనది మొదలు వారుంచు జనపద మాంధ్ర, మని వ్యవహారంఁ

1. "కరణభాష యాంధ్ర ప్రాకృత భాషాభవం బగుటఁజేసి, బ్రాహ్మణ క్షత్రియాంధ్రులు తెలుగన్నడమునకు సంస్కృతచ్ఛాయ నెక్కువగఁ గల్పించి యాంధ్రభాష యని వ్యవహరించియున్నారు. తెలుగు భాషకుఁ గరణభాష సంబంధము కర్ణకఠోరముగ నుండుటచేఁ గాఁబోలు త్రిలింగశబ్ద భవము తెలుఁగని వ్యుత్పత్తిఁ గల్పించిరి." చాళుక్య ప్రశంస. చి. వీరభద్ర రావుగారు.

బడి, శాసనములు ప్రభుమతానుసారములు, రాజకీయములు గాన వానియందును నితరరాజులు దేశమును ఆంధ్ర మనియే ప్రసరించిరి. దండికవీంద్రుని వాక్కులలో వేంగీనగర మాంధ్రనగర మైనది. చైనాయాత్రికుండు యువాన్చాంగు (Hieuntsang ఆంధ్ర మని, మహాంధ్ర మని యష్టమశతాబ్దిని జేర్కొనెను. ఇంత జరుగునప్పటికి తెలుఁగులో ప్రాకృత పద ములు పెల్లుపెరిగి, సంస్కృతవాణికి పుత్త్రిక యైపోయినది! ఎన్నిపదములు గీర్వాణజనితము లని! ఉత్తరదక్షిణాదిశలను దెల్పుట దేవభాష శరణ్య మైనది. వైకృత దీపికను జూడుడు. ఆంధ్రనామసంగ్రహములో ముక్కాలుమువ్వీసము పదములు తద్భవములే. బ్రాహ్మణవాసన సర్వవ్యాప్తమై పోయినది. కాని, క్రియలు, ముఖ్యవిశేషణములు, జీవితావశ్యకము లైన గృహోపకరణములు, సామాన్య విజ్ఞానబోధకములగు శబ్దములు నిల్చి యున్నవి. 'ఇవన్నియు కేవలము సాదృశ్య ములు; లెక్కింపఁగూడ' దందురా? పామరజన భాషలో వినఁబడు మంచి, పెద్ద, వచ్చితిని, పోయితిని, మునగ, బీరకాయ, గుమ్మడి మొదలగున వన్నియు సంస్కృతజన్యము లేనా? ఆర్య లెక్కువ గారు; ద్రావిడులు తక్కువ గారు.— ఎవరిమట్టుకు వారే ఎక్కుడు. ఇద్దరివి ప్రాచీన నాగరకతలే. సత్యాన్వేషణమునకు దిగునప్పుడు, [1]ద్రావిడార్య సమ్మేళనము ఆంగ్లసాక్సనుల కలయికవలె నిబిడమై యవిభాజ్య మైపోయి నప్పుడు మననాళములలో నిర్ధారిత్తము నేకమై విమిశ్రమై

1. ద్రావిడాంధ్రు లందఱు దస్యులలోఁ జేర్పఁబడియుండి ద్రావిడ శబ్దము ప్రయోగింపఁబడినది.

ప్రవహించు చున్నప్పుడు యే[1] కాల్డ్వెల్లునో దూషించి దురభిమానావేశమునకు నిలయులనై, కష్టములు పెంచుకొనుట యసంగతము. మనము పూర్తిగా ద్రావిడాత్యులముగాని, యార్యేతరాహులముగాని కాక రెంటి నాగరకతలును సమన్వయము నొందిన భరతఖండమధ్యపీఠభూమియందు, గోదావరీ కృష్ణా పినాకినుల తీరములందు నసించువార మగుటచే మన జాతీయత కర్ణాటక మహారాష్ట్రములకు జన్మభూమియై యతి ప్రాచీనమైనందున మన కాంక్షలు వలదు. నర్మద కుత్తర మున నార్యవ్యక్తి మెక్కువగను, కావేరి తీరమునసుండి ద్రావిడవ్యక్తి మెక్కువగను నుండవచ్చును. కాని, మనలో నెచ్చు తగ్గులు లేవు. ద్రావిడాత్యజాతీయవిజ్ఞానవాహిను లెదుర్కొని, కేంద్రీకృతములై యొక్కటిగాను ప్రయాగనుండి పాఱు యమునాకలిత గంగాతరంగిణిని బోలి ప్రవహించినవి. శాతవాహనుల నుత్తరమున నాంధ్రజాతిని. దక్షిణమున కులోత్తుంగ చోళునిం బ్రసాదించితిమి. అట్టి మహోత్కృష్టాంధ్రజాతికి నమస్కారములు. సంస్కృతప్రాకృతోషస్సు తెలుగన్నడాకాశమున దోచి కాలగర్భమున నాంధ్రజాతీయవిజ్ఞానవిబింబమువై, శైవ పోషణస్నేహోపలబ్ధ మాశ్రీదేవీమూర్తి గీర్వాణిని, చిరంతన సహావాససామాన్య మగు కన్నడవాణియు నిరలంకరింప వేలయు నాంధ్రభారతి, నీకు జయము! జయము!

---

1. కాల్డ్వెల్లు వ్రాసిన "Comparative Dravidian Grammar' నాంధ్రీకరించినఁ గాని దాని మంచి చెడుగు లెల్లఱికుఁ దెలియనేరవు. (మానవుఁడు మొదట నేర్చుక్రియాపదములే సంస్కృతపదములు గానప్పుడు భాషను సంస్కృతజన్య మను టెట్లని యతని వాదము.)

3. కవి, కావ్యము, వాఙ్మయవిమర్శ

"ధీరో మనీషీ జ్ఞ: ప్రాజ్ఞస్సంఖ్యావాన్ పండితశ్చ కవిశ్చ" అన్నాడమరసింహుఁడు. "కవతే సర్వం జానాతి, సర్వం వర్ణయతి, సర్వం సర్వతో గచ్ఛతి వా కవిః" అని శబ్దకల్పద్రుమకర్త నిర్వచించినాఁడు. "క్షురస్య ధారా నిశితా దురత్యయా దుర్గం పథస్తత్కవయో వదంతి" యని కఠోపనిషత్సూక్తి వర్ణించుచున్నది. "రససిద్ధాః కవీశ్వరాః" అని తత్ జ్ఞులు పొగడిరి. బ్రహ్మవలె కవి భావనాప్రపంచమునకు సృష్టికర్త యని ప్రాజ్ఞులు వక్కాణింతురు.

ఈ నిర్వచనములన్నియు నొకేవిషయమును ఘోషించుచుండలేదా? కవిత్వపక్షము దుర్గమము గాన, కవి సర్వజ్ఞుఁడన్ననూట సిద్ధించినది. సర్వజ్ఞుఁడు గాకపోయినను కవియందుఁ దత్పరిస్థితికి వలయు బుద్ధివికాస మున్నది. ఈ బుద్ధివికాసము ధీరులకు సామాన్యగుణము. యుద్ధరంగమునకుఁబోకి దేశరక్షణకై వీరరసాతిరేకమున విక్రమించుయోధుఁడును, లోకులపాపమునకు పశ్చాత్తాపము వహించి సర్వసంగపరిత్యాగియై మతోద్ధరణమున కుంకించు సంస్కర్తయు ప్రజాసౌఖ్యమునే సౌఖ్యముగా నెంచి తదేకదీక్షతోఁ బాలించు నృపతియు, స్వానుభూతితో, సహజోద్రేకముతో, తనంత నుప్పొంగి పెల్లువడు నిసర్గమధురభావతరంగిణీశ్రుమశ్రుమారవములతో [1]లౌకిక ప్రకృతిరంగములలోని వివిధసాదృశ్యములను వర్ణించు కవియును, ప్రజ్ఞలోఁ దుల్యులు కారా? కార్యకాలరంగములు భిన్నములైనని గాని బుద్ధియొక్కటియే గదా? యవనసేనానాశనమునఁజేసి ధర్మము నుద్ధరించిన విక్రమార్కునందు, రాజ్యత్యాగియైన బుద్ధునియందు, యశోవిశాలుఁడైన యశోకునందు, ఆదికావ్యకర్తయగు వాల్మీకియందు, సత్యమైన కవి భూజ్యుఁడైనవాఁడు; లోక మాతనిపై పూలసోనఁ గురిపించినది.

ప్రతిభావ్యుత్పత్తులు కవి కావశ్యకములు. సమయస్ఫూర్తియే ప్రతిభ. నవీనకల్పనాపటుత్వమునకు ప్రతిభ మూలము. ప్రతిభ దైవదత్తము. బహుళ

---

1. Nature and Human Nature.

జ్ఞతయు, నుచితానుచితవివేకమును వ్యుత్పత్తి నాఁబడు సందర్భశుద్ధికి, వస్తైక్యమునకు వ్యుత్పత్తి మూలము. వస్తుపరిశీలనచే వ్యుత్పత్తి లభించును. ప్రతిభావ్యుత్పత్తులు పరస్పరాశ్రితము లని తత్జ్ఞుల యభిప్రాయము. రెండును గలవాఁడే కవి. సారాంశము ఏ మనఁగా.—

"ప్రకృతికిక్ భాష్యప్రణేతల్ కవుల్"

[1]కవులు మూఁడు విధములు శాస్త్రకవి, కావ్యకవి, ఉభయకవి. ఉభయకవికి మొదటియిర్వురకు నుపకార్యోపకారకసంబంధ మున్నది. వీరి నుత్తరోత్తరము శ్రేష్ఠులననగును. అయిన నెవరిగుణములు వారి పని విజ్ఞులందు రేమో? కావ్యకవికవిత ఎన్నిదివిధములు. రచనా శబ్దార్థాలంకారోక్తిరస మార్గశాస్త్రార్థకములు. వీనిలో మూఁడు గుణములు గలఁవాఁడు సాధారణుఁడనియు, నైదుగుణములు గలవాఁడు మధ్యముఁడనియు, ఎన్నిది (అన్ని) గుణములుగలవాఁడు మహాకవి యనియు నిర్ణీతము.

బుద్ధి శబ్దగుణక్రియారూపముగ పరిణమించుట కర్మ. కర్మ నను సరించి కర్తకు మాన్యత గల్గును. సత్కర్మను ప్రజ లభినందింతురు. అసత్కర్మను నిందింతురు. వ్యక్తిజీవనము సంఘము నవలంబించినదిగాన, నొకని కర్తృవు

---

1. చూ. రాజశేఖరకవి కావ్యమీమాంస.

కవిభేదములు:—1 'కావ్యవిద్యాస్నాతకుఁడు' గురుకులవాసి. 2 కవి తను రహస్యముగఁ జెప్పుకొనువాఁడు 'హృదయకవి'. 3 పండితభీతిచే మారుపేరు గలవాఁడు 'అన్యాపదేశి'. 4 పౌరస్త్య కవితా మార్గము నవలంబించును 'సేవిత'. 5 శక్తియుండియు కవితఁ జెప్పఁడు 'ఘటమానుఁడు'. 6 సకలవిధకవిత్వనిర్మాత 'మహాకవి'. 7 దేశీయములగు నన్యభాషలఁ దత్తదు చితరసోద్రేకముతో కవితఁచెప్పు ప్రౌఢ 'కవిరాజు'. 8 మంత్రాదిదైవిక బలా గతకవిత్వశక్తి 'ఆవేశికుఁడు'. 9 ఆశువుగాఁ దలఁచునప్పు డల్లువాఁ 'డవిచ్ఛేది'. 10 కన్యకాదులవిషయమై సంక్రమించు కవితగలవాఁడు 'సాంక్రామయిత'.

తనంతఁ బోక, పడినచోటనేకాక నూతిలోని నీటినంతయుఁ జించించు శిలా శకలమువోలె సంఘమున కభివ్యాప్తమగుచున్నది. కాఁబట్టి ప్రజకు వ్యక్తి స్వేచ్ఛ నడ్డుపెట్టుటకు నవకాశము, నధికారము గల్గుచున్నవి.

రాజుయొక్క కర్తృగారము రాజ్యము; కవియొక్క కృతి కావ్యము. రాజ్యాన్నత్యము రాజునకును, కావ్యపటిమ కవికిని గౌరవకారణములు. కావ్యరూప మెఱుఁగుటకుఁ దల్లక్షణకథనము కర్తవ్యము. లక్ష్యమునుండియే లక్షణము తెలియుచున్నది. తెలిసిన లక్షణప్రణాళికను జూచి మొదటి మానవుఁడు బుుతుధర్మ మెఱిఁగినాఁడు. ఆ బుుతుధర్మము లన్నిసృష్టములకు నొకేరీతిగా ననువ్వయింప వని విశేషలక్ష్యముల నివర్శించే నిర్ధరించినాఁడు. భాషాస్థితి ననుసరించి శబ్దానుశాసన మవతరించినది. శబ్దానుశాసనము భారత ప్రయోగములచే సంస్కరింపఁబడినది. తర్వాత ప్రయోగములచే నదియు సరిపడమి నూతనవ్యాకృతినిర్మాణను గావలసివచ్చుచున్నది. కావున లక్ష్య లక్షణము లన్యోన్యాశ్రయము లని తేలినది. ధ్వన్యాలోక, దశరూపకములు నిట్లు లక్ష్యముల యాధారమఁ బైనే యుదయించినవి. కాన కావ్యపరీక్ష దిఙ్మాత్రముగాఁ జేసి లక్షణము లరయుదము.

ఆర్యులు మహాకవులు నగు వాల్మీకియు నమరుఁడును (Homer) మనకు నాదర్శప్రాయులు; ప్రాచ్య పాశ్చాత్య కవితాసూర్యులు. వారికి ప్రాచీనములు వేదములు. వాని నపారమేయము లనిరి. ప్రసవ్రభవ్యసందేశము లని వాని నట్లనిరేమొ! అది యట్లుండఁ గావ్యబీజము వేదములలో మొలకెత్తినది; తిన్ననితీఁగ సాగినది; మొగ్గ దొడిగినది. కాని యింకను పువ్వు ప్రఫుల్లము గాలేదు; వలపులఁ గుమ్మరింపలేదు. జ్ఞానమహావట మింతలో పెల్లుపెరిఁగి యుపనిషత్తులను నూడల కిరవైనది. ఆ నీడలో, ఆతార్కిక ప్రసంగములలో ఆ మసీహా గ్రీష్మాతపములో వాన లేక వాడిపోవుచున్న కావ్యలతామతల్లిని వాల్మీకి వేఱుగాఁ దెచ్చి ప్రోదిసేయఁ దొడంగెను. ప్రకృతి

చిత్రములను, ప్రచండాతపమును, ప్రావృట్కాలపయోదములను, శరదృతు లందలి తెలివెన్నెలలను, శిశిరమందలి పుష్పాడిని గమనించి సముద్రఘోష ణాములను, ఉషస్సౌందర్యమును, హిమవదున్నతిని వీక్షించి వసంతకోకిలగాన ములతో మేళగించి వేదయుగములోని యార్యులు భీతితో, ఆశ్చర్యానంద రసావేశముతో, పాడినపాటలే బుక్కులై కావ్యోత్పత్తిని సూచించినవి. ఆ ఖండకావ్యములనే వాల్మీకి యఖండకావ్యముగ మార్చివైచెను.

వేదములలో విషయానుభూతి యుండుదనుక కవిత పరుపులు వారినది. విషయవిమర్శ మొదలిడుటలోఁ దర్కము తలయెత్తినది. ఆనందగానము దానిలో మాటుమణిఁగినది. ఒకటి ప్రకృతిస్వభావప్రదర్శకను; మఱొకటి తద్విషయకజిజ్ఞాస. ఒకటి సృష్టికి ప్రతిబింబము. వ్యక్తిభావ సమ్మిశ్రితము; ఇంకొకటి సత్యతత్త్వాన్వేషణము, వస్తువిమర్శ, సాదృశ్యనిశ్చితను. కళ జన్మించినది. పిదప శాస్త్రము పుట్టినది. కళాశాస్త్రభాగములుగ విఱిసి పోఁజేసిన వేదసరస్సునుండి వాల్మీకి ప్రవిన మార్గమువెంట కావ్యనది నడచినది.

కావ్యము కళామయ మని తేలినది. వేలకొలఁదివత్సరముల కాలము గడచినను ఆర్యులనాగరకతను గంగాసింధుపరిసరములను మన మనశ్చక్షువుల యెదుటకుఁ గొనివచ్చు బుక్కులను పరికించి ప్రజాప్రకృతిసమాలోకనముచేఁ గల్గు నిసర్గపారవశ్యమును, ఆనందతత్త్వమును యథాస్థితిగా ప్రదర్శించి పాఠకుల కట్టి యావేశమునే పుట్టించు చమత్కృతిని 'కళ' యందము. ఈ చమత్కృతి—కళ—యుండవలయు ననియే లాక్షణికులు "రసాత్మకం వాక్య" మ్మనియు, "కవిశ్చశక్తిస్తు రసాత్మకవాక్యనిర్మాతృత్వ" మ్మనియుఁ బల్కిరి. ఆ రసమును నిఘంటుకారులు "రస్యతీతి రసః, రస ఆస్వాదనే" యని నిర్వచించిరి. తద్రసము భావావేశమునఁ గాని జనింపదు. వస్తుసందర్శన మునఁ బుట్టిన మనోవికారమే భావము.

"సుఖదుఃఖాదికై ర్భావై ర్భావ స్తద్భావభావనమ్."

భావమును సజీవముగా సాకృతిగా సాక్షాత్కరింపఁజేయునది 'కళ.'

[1]కళాధర్మము రసోత్పాదనమైనది. ప్రకృతిని జూచి యానందించి యా ఆనందమును బ్రదర్శించి తల్లీనతను ఘటించినది గాన, కళ మూలాను కరణప్రతిసృష్టి యైనది. అట్లగుటవలన అనుభూతానుభూతవిషయైక్యము నకు సాక్షాత్కారపరికరములతో నవకాశ మిచ్చినది. "అనుకరణమునకు పరి శీలనము ముఖ్యము. భావనాబలము సృష్టికి ప్రధానము. భావనాబలపరిశీలన ములు పరస్పరాశ్రితములు. ఇవి జీవికాప్రధానము లగుచో ఫలితకళలకు నైత మావశ్యకములు. ప్రతిఫలము నిచ్చునది ఫలితకళ. ఆ ఫలప్రేప్సు కర్మ కాస్పదమైనది లలితకళ. ఫలితకళ విహితవ్యాపారప్రయోజనమునకును, లలిత కళ జీవితత్త్వపరమఫలానుభవసౌందర్యానందమునకును నేర్పడినవి. కాన ఫలితలలితకళలు భుక్తి ముక్తి వరుసలో నున్నవి.

[2]కొందఱు కళను ఆదర్శక మనియు, కాల్పనిక మనియు, యథామాత్రైక మనియు విభజించిరి. ఈ విభజనను బట్టియే కళను అనుభూతాదర్శప్రదర్శక మనియు, సృష్టి యనియు, ననుకరణ మనియు నిర్వచించిరి. కని దృశ్యమో అదృశ్యమో ఏదైనను సరే మూలభూతమగు భావమొకటిని గైకొనియే, [3]కార్యకారణశ్రేణీబద్ధమైన యూహతో పునస్సృష్టిగా మార్చుచున్నాఁడు. ఉత్తమకళయందు సత్యసౌందర్యములు (Truth and Beauty) రెండును ఇమిడి యున్నవి. అనుకరణపరిశీలనము లేక సత్యమును, ప్రతిసృష్టిభావనా బలములు లేక చిత్తవశీకరణప్రణవ మగు సౌందర్యమును పుట్టవు. కవుల భావ తారతమ్యములంబట్టి యథామాత్రైకకల్పనాచర్మము లుత్తోత్తమము ముక్తమ లగువానిలో పూర్వోక్తములు గర్భితములుగాన నుత్తరోత్తరము శ్రేష్ఠములు.

---

1. ఆంధ్రపత్రికా సారస్వతానుబంధములో దుందుభి మొదలొక్కని ప్రకటింపఁబడిన లలితకళలపై వ్యాసములు.

2. Ideal, Creative & Realistic arts.

3. Imagination disciplined by reason.

1 రెండు మూడు నొక్కచోఁ గలియఁట సహజము. కాన నీ విభజన

---

1 "నిన్న వలపులఁజిమ్మిన నేఁ డేఁడు
క్రొత్త వికేశియలరాక నొత్తిగిలితి
వనిని విచ్చిన భావుగా పరిభవిల్లి
ప్రబలకాలవశంబున పాడువడితి. ౧
సంజకెంజాయ నింగిలో జాఱువేళ
జవ్వనులు నన్నుఁ గాంచి విచారగీత
ములను బాడుచుఁ బాతిరి భూమియందుఁ—
లలితసౌందర్యరమణీయలయ్యె వీరు
నావలె వడుము రని నేనె నవ్వుకొంటి? ౨
నళినమిత్రుని యరుణాగనవ్యకాంతి
చూప సెలకేటి మర్మరస్వనము లుర్విఁ
బ్రసవనాళంబులను డించు ఫలరసంబు
నిప్పు డనుభూతవాగ్ధన స్మృతికిఁ దెచ్చె
కర్ఫల మొక్కటియె శక్తిఁ గాలధాటి
క్షితరములు నిల్వ వేమియు నింతులార!
మీదు పరిణామ మిదె యని మిన్నకుంటి" 3

ప్రథమభాగము యథామాత్రకము; ఉన్నదున్నట్లు చెప్పినది. ద్వితీయ భాగమున భావనాప్రపంచములోని యొకానొక మరణసాదృశ్యము బుప్పపతనమతో మేళవించి కవి యభూతకల్పనకుఁ బాల్పడియె. ప్రశాంత సాయంసమయను తోఁచినది. ఊహజ్ఞ లేని కళ యస్వారస్యముగదా! కృతీయములో అనుభూతావలోకనమైనది. ప్రసవనాళములో ఫలరసమెక్కి ఫలో త్పత్తియే పుష్పాంతమై పరిణామతత్త్వము నిరూపితమై యాదర్శము వెల్వడి నది. అనుకరణకల్పనాదర్శము లొక్కచోఁ గూడలేదా? ఇది వ్యక్తికావ్య పరంపరలోని కథనము.

మును విషయవిభజనముతో నైక్యమొసర్చి [1]నిర్గుణైకభావయుతమును, స్వాహృద యాందోళనమాత్ర ప్రదర్శకమును నగు భావగీతమును, లోకవృత్త ప్రవర్తనముచే సగుణమై వివిధభావసంఘర్షణపరిణామమును దెల్పుకావ్య మును, జాతీయాదర్శజీవితధర్మభావసర్వస్వసంయోజికమం బగు మహాకావ్య మును, నుత్తరోత్తర ముత్తమంబు లనవలయు. (ఘటకర్పరము, అభిజ్ఞానశాకుం తలము, రామాయణము దృష్టాంతములు.)

కావ్యకళ సుఖదుఃఖచక్రదర్శనానుభవభావపరిశీలనమునఁ దేలిన విశ్వ కల్యాణైకసత్యమును, తత్సత్యమందలి జీవికాభావుక మగు నానందమును సువ్యక్తపఱిచును. ఇతరులకు మఱుఁగైన ప్రకృతిసత్యముల వెల్వరించును.

"విశ్వశ్రేయఃకావ్యమ్" అని కదా జనశ్రుతి.

క. "కలిమి గల లోభికన్నను, విలసితముగఁ బేద మేలు వితరణి యైనన్
జలిచెలమ మేలుగాదా, కులనిధి యంభోధికన్న గువ్వలచెన్నా."

యను కందములోని భావ మెందఱికో సముద్రమును, చెలమను జూచిన వారికయినను స్ఫురించి యుండదుగదా! కాఁబట్టియే

"రవి గాంచనిచోఁ గవి గాంచునే కదా."

యను చాటూక్తి కెడమైనది. అట్టి ప్రకృతిరహస్యదర్శనదక్షత లేకున్నఁ గవియే కాఁడు.

ప్రకృతము ననుసరింతము. వాల్మీకి యొక రాజకుటుంబమును గొని, విష యముఁ బెంచి, దానిలో భారతవర్షజీవితమును బ్రతిఫలింపఁజేసెను. రామ కథ విఖ్యాతము. కథన మవసరము లేదు. సామాన్యగృహచిత్రములోఁ దలి దండ్రులు, భార్యాభర్తలు, అన్నదమ్ములు, ప్రభుసేవకులు ఎటు లుండవలసి నదియు, ప్రీతి భక్తి ధైర్య పరాక్రమాదిప్రవృత్తులను మహోజ్జ్వలనుగా

1. Essays in Criticism—M. Arnold (Abstract and Subjective Lyric, Objective Poetry, Epic.)

నిమిడ్చినాఁడు. గృహధర్మ మార్యులకు మూలధర్మము—ఈద్దీప్తమైనది. శాంకరసాత్మకము, కరుణాశ్రుప్రవాహాలలితము, సుప్రతిష్ఠితగృహసింహాస నమునైన రామాయణము వివిధప్రకృతివర్ణనలతో మేళగింపఁబడి, పాత్రల స్వభావానుగుణములతో నడచి, మానవసైసర్గిక ప్రకృతుల సత్యమును, దాని యందలి విశ్వకల్యాణైకానందమును భారతీయుల కొడఁగూర్చినది. కావుననే ఘటనాపరంపరలచరిత్రమువలె శిథిల మై భరతఖండచిరంతనేతిహాస మైన రామాయణము విస్మరింపఁబడలేదు.

రామాయణమున భారతీయగృహధర్మము ధ్వనించుచున్నది. కాస కావ్యము ధ్వనిప్రధానము. కావ్యమునకు ధ్వని జీవము. వ్యష్టికవితలలో నుండి విశేషముచే ధ్వని గల్గుచున్నది. కాంతాసమ్మితములగుటచే కావ్యములు కళా మాధుర్యముచే మఱిపించి నీతిధర్మశిక్షను జేయుచున్నవి. (నీతిశిక్ష కళా స్ఫూర్తియే. కళ కవితకు పరమోద్దేశ్యము గాదు. నీతిశిక్షయు నొక కావ్యాం గము.) ధ్వనిచే మన యూహాప్రపంచము నెలిగింపఁబడి యనుభూతములు స్మృతికిఁ దట్టి ప్రకృతి నీతితత్త్వములు విస్పష్టము లగును. ధ్వనినిబట్టియే—

"చమత్కారజనకభావనావిషయార్థప్రతిపాదకశబ్దక కావ్యమ్."

అనిరి.

జగద్విహితకల్యాణ [1]సౌందర్యములను విశ్వభావనావిలాసమును ప్రజ విస్మరింపదు; విశ్వభావము లేనిచో సత్యము స్ఫురింపదు. ప్రకృతిసత్య మెప్పుడును నొకేవిధముగ నున్నది. కాలదేశరూపనులు మారవచ్చును కాని భక్తుఁడు ఆరాధించుచునే యున్నాఁడు. తల్లి శిశువును ప్రేమించుచునే యున్నది. కాలవశము గాక ఱక్కనేని యా కావ్యము బృహత్తర మైనదే! వాల్మీకి రామాయణము వోలె హోమరుని 'ఇలియడు' (Illiad), 'ఓడిస్సీ'

1. శుచియైనది సత్యము. సత్యసౌందర్యము లనిభౌజ్యములు; నిత్యసం యుక్తములు.

(Odyssey) యను కావ్యద్వయి పాశ్చాత్యహృదయాంతరాళములఁ బొంగి తజ్జాతిని బునీతము సేయుచున్నది.

పైచర్చనుండి కావ్యమునకు, [1]కళ, ధ్వని, విశ్వమానవభావమువలన గల్గు స్థిరత్వ, ప్రపంచకాంతికి సూర్యచంద్రప్రకాశములవలె నావశ్యకము లని సూత్రింపవచ్చును.

కవి కావ్య కళాశబ్దము లింతవఱకు నుత్తమకవికావ్యకళయందే ప్రయుక్తములైనవి. కావ్యములు రెండు విధములు: వ్యక్తిసంబంధములు; జాతిసంబంధములు. జాతిసంబంధములగు ఇతిహాసముల (Epics) లో వ్యక్తి గాన్పింపఁడు. రఘువంశాంధ్రభారతములలో కాళిదాస తిక్కనల సిద్ధహస్తములు గన్పడినట్లు రామాయణభారతములలో వాల్మీకివ్యాసులు మచ్చునకేని గాన్పింపరు. [2]అసంపూర్ణలక్షణముపపట్టిన కావ్యములను, గుణలోపములనుబట్టి విభజింపనగు. అప్పకవీయము ననుసరించి వివేకి, వాచిక, రౌచి, కార్ష్ణ, శిల్ప, భూషణార్థి, మార్దవులను కవుల కావ్యములు ఐదు విధంబు లయినను, దోషాధిక్యతచే విలువ తగ్గుచున్నది. రసాపకర్షంబు లన్నియు దోషములే. మిగిలిన కావ్యశల్యపరీక్ష పాఠకులది.

కాలక్రమప్రవర్ధిత మగు నిట్టి కావ్యాదిగ్రంథపరంపర వాఙ్మయమగుచున్నది. వాఙ్మయము వాక్కులచే నండిసది. (వాక్కు లర్థవంతములు గావల యునని నుడువనక్కఱలేదు.) శాస్త్రములు, శ్రుతిస్మృతులు, చరిత్రము మున్నగు నన్నిరచనలు వాఙ్మయములో నీయర్థము ననుసరించి చేరును. తుదకు క్రిమినల్ లా ప్రొసీజరును, గజేంద్రమోక్షము టీకయును చేరవలసి యుండును. వాక్కు లన్నియు వాఙ్మయ మనుట నిరాకృతముగానేరదు; కాని సమూహర

---

1. Art Suggestiveness and Permanence.

2. రామాయణభారతము, లేక కర్తృకములు గావని భావములు గలవు. రామాయణముమాత్ర మొకనిదే యగవచ్చును. విషయము విమర్శనీయము.

ణీయము గాదు. అర్థవత్తర మగు వాక్సముదాయ మన్నను గణిత వేదాంతము లను విడుచుటకు లేదు. విడువకున్న కళాశాస్త్ర విభాగమే యవసరము కాదు. కాన నించుక సంకుచితదృష్టి యవసరమగుచున్నది. కళాకాంతితో జికిలి యొనర్చి యున్నతభావసుమములతో గైసేసిన గ్రంథకలాపమే వాఙ్మయ మన నగు. అది చరిత్రగాని, శాస్త్రముగాని, పద్యముగాని, గద్యముగాని కళాభిజ్ఞున కొక్కటే!

(కవులు సాధారణముగా పద్యమును వాడిరి. కవిత కదియే ఎక్కు డను గుణ మనియేమో! అయినను బాణునికాదంబరి నేమనవలయును? భావనా శక్తికాని పద్యరూపము గాదుకదా కవితను నిర్ణయించునది!) మహాకవికి మాటలే ఛందోబద్ధములై రానగును. రసహీనమైన రచన ఛందోబద్ధమైనచో గావ్యమగునా? భావశూన్యత గల్గినప్పుడే పద్యగద్యముల గడబిడ. ఇండ్లన్నిం టికి వాస్తుశాస్త్రావశ్యకత యున్నను భారతీయశిల్పమున కజంతాగుహాని శిల్పములే ముఖ్యమై ధనికులవైనను నగరములోనివి లెక్కింపబడనట్లు వాఙ్మ యమునకు నుత్తమభావగ్రంథశ్రేణియే గణనీయమైనది.

విశ్వైక్యభావమును, సుశ్లిష్టయు నుత్తమ వాఙ్మయలక్షణములు. విశ్వైక్యభావ మున్నచోనికాని సర్వమానవాంతఃప్రకృతిప్రకటీకరణ మలవడదు. వాఙ్మయమున విశ్వభావనము విషయ సామ్యమును జూటుచుండగా, శ్లిష్టి ప్రత్యేకముగ వ్యక్తిప్రత్యేకతను సూచించుచున్నది. తిక్కన వ్రాసిన యభి మన్యుమరణసందర్భమును జదివి కన్నీరుగార్వని వీరప్రసు వెవతె? "మోహా కలంగి జీవనపుటోలమునంబడి"న తత్త్వజిజ్ఞాసు వెవఁడు గజేంద్రాక్రందన ఘట్టమునందలి పోతన్నకవితను బరించి పారవశ్యమును వహింపఁడు? సుఖ దుఃఖ ప్రేమద్వేష మోహతాపములు మొదలగు మనోవికృతులు సర్వసమ ములు. కాలనియమము లేక పాత్రుల నవ్యైభావములు తారసిల్లిన కథానకము లందు పిలీనులఁ జేయుట. వాఙ్మయపరమావధియందు ప్రత్యేక వ్యక్తుల

మనస్థితులు ప్రత్యేకములే కాన ననుభవములు వేఱుపడుచుండును. వాని యనుభవము లవ్యక్తముగాఁ బ్రతిఫలించుచుండును. ఆప్రత్యేకతను శైలి రూపించును. ఉక్తివిశేషమును శైలి యనుట లెస్స. ఉక్తివిశేషమే కావ్యమను నిర్వచనముఁ దిలకించిన శైలి ప్రాముఖ్యము దెలియును. "శైలి భావప్రకాశకము. శైలి భావము, ఇవి వియోగములేని ద్వంద్వము." స్వభావము ననుసరించి యొకనిది యుపమాసక్తము; ఒకనిది స్వభావోక్తిప్రాచుర్యము. కాన రచనాసంవిధానమే శైలి. వివిధకవిశైలులను పరీక్షించియే యాలంకారికులు, ధ్వనిని, కైశికాద్యి వృత్తులను, వైదర్భీప్రభృతి రీతులను, పదసన్నివేశ నిష్కంపతయే లక్షణముగాఁగల ద్రాక్షాది పాకములను, శ్లేషాదిగుణములను ఇవ మిళ్ళ మని శాసించిరి. లాక్షణికుల శాసనములనే తలఁదాల్చి వాని కొఱకై కవిత్వసేత రసాభాసము. రసావేశముతోఁ గూర్చుచు, దానికి తోడుగా మాత్రమే లక్షణనులను పరిగ్రహింపవలెను.

భావవిస్పష్టతకై సాదృశ్యోద్దీపకము లగు నుపమాద్యలంకృతులు గావలయును. కాని, యలంకారముల గారడీని జూపుటకుఁ గృతి యేర్పడఁ గూడదు. సందర్భోచిత్యభంగముగూడ లక్షింపని "యలంకారము లనావశ్యకములు." కళాపుష్టిపైఁ గవిదృష్టి నిలిచినచో నలంకృతులు దమంత వచ్చి యుండును. భావములను వీడి లక్షణములకు వెతపడువ్రాత నేల విడిచి చేసిన సాముపంటిది.

ప్రాచీనులు భావతత్త్వమును మథించి నవరసములను, దశావస్థలను, త్రయస్త్రింశద్భావములను కనుఁగొనిరి. కావ్యాలంకారగ్రంథము లన్నియు శైలి, భావము ననుసరించినవి: కావ్యలక్ష్మికి శబ్దార్థములు తనువు, ధ్వని జీవము, అలంకారను లలంకారములు. ఏసొంపు వలయునో, యేగుణము సైసర్గికమో, యేవృత్తి యుచితమో తెలిసి విషయానుగుణ్యముతో నుడువు రసాత్మకవాగ్విధానమే శైలి: భావమే విషయము

గాన నదియ కావ్యశరీరము. కవిత్వతారతమ్యనిర్ణయము శైలిపై నాధారపడి నది గాన, నదియ కావ్యాత్మ.

కవిస్వభావసిద్ధ మైనదగు శైలిని కావ్యాత్మ యంటిమి; కావ్యములో కవి యున్నాఁడు. కవివెనుక జాతి యున్నది. ఆ జాతిని సాంఘిక భౌతిక వాతావరణము లండఁగొని యున్నవి. కవిజీవితముతోపాటు కవికాల దేశపరిస్థితులను గమనించినచో కావ్యసందేశను బయల్పడును. కవికృతి వ్యక్తిజీవికాప్రతిబింబిత సంఘజీవన మే గదా!

"చరిత్రమున్నది గదా జీవికానిర్వహణమునకు! కావ్య మనావశ్యక" మని యందురు. ఇట్లనుట లోకవిరుద్ధము. ఏలన, ద్వివిధమగు మానవస్వభావ ములలో బాహ్యప్రకృతిని చరిత్ర విశదీకరించును; కాని, యంతఃప్రకృతిని వర్ణించుటకు తనకుఁ దెలియకయే సంఘశీలమును జిత్రించు కవియే దక్షుఁడు. అంతఃకరణములలో నణఁగిన యాపర్యము లే మానవచరిత్రలోఁ గ్రియారూప మునఁ బరిణతి నందినవి. ఉద్దేశము తర్వాత క్రియ. సంకల్పమునకు పూర్వము కర్మ మెక్కడిది? సంకల్పస్వప్నపరంపరలో మానవుని యర్థజీవిత మంతర్హిత మగుచున్నది: పడవపాటలు, పంటకోఁతపాటలు, పల్లెటూరి యక్షగానములు, రాత్రిళ్ళఁ దందానపదములు—ఇవన్నియు మూహాగానములలో మానవునకుఁ గల మక్కువను దెల్పవా? కావుననే కావ్యములు చరిత్రకన్న నుత్కృష్ట ములు.

వాఙ్మయము కేవల మూహాగాన మని దానిప్రాముఖ్యమును గొందఱు నిరసింతురు. ఎంత యవివేకము! భారతీయరాజ్యభాగుఁడు పశ్చిమదిశఁ జేసి వేయి సంవత్సరము లైనవి. బుషులు లేరు; యోధులు లేరు; చక్రవర్తులు లేరు; కాలచక్రము గిట్టునఁ దిరిగి పోయినది; భారతీయనాగర కతము వాఙ్మయ మొక్కటే వజ్ర పేటికయై పదిలపఱచి యున్నది. ఉపనిష త్కర్తల యూధ్యాతి కోసినతి, చాణక్యుని రాజనీతి, శంకరుని ప్రజ్ఞా

తీవ్రత, భాస్కరునిగణితశాస్త్రపాండిత్యము, అది యిది యన నేల? భారతీయ విజ్ఞానకీర్తివాసనల వెదచల్లునది వాఙ్మయము గదా! ప్రాచీనార్యుల పవిత్ర సందేశములు, దివ్యాదర్శములు నుపనిషద్రామాయణములవలనఁ గదా నేఁటికిని వినఁబడుచున్నవి? ఒక్క ఆదర్శభావమే జగతిలో శాశ్వతమైనది. కావ్యననే రామాయణోపనిషత్కళాజ్యోతి ధన్యమై సుసేవ్య మగుచున్నది.

వాఙ్మయా సాక్షాత్కారసిద్ధికై సక్రమ విమర్శనాంజన ముండవలయును. కావ్యమువలె సత్యాన్వేషణ మూహాగానము గాదు. ఈ క్రిందివి లక్ష్యము లగుట సమంజసమే మో!

1. విమర్శనము కవియాదర్శనములనేకాక, కావ్యప్రతిబింబిత మగు సంస్కృచరిత్రమును వ్యక్తీకరింపవలయును.

2. పిల్లల జోలపాటలు నేఁటి విస్తృతగ్రంథజాలముగ చెట్లు పరిణమించెనో, వృద్ధిక్షయము లెయ్యవియో, యయ్యె యుగపరిస్థితులనుబట్టి స్పష్టపఱుపవలయును.

3. ముఖ్యముగా కావ్యవిమర్శనమునకు, పాఠకునిఁ దత్పఠనమునకు బురికొల్పుట లక్ష్యము గాని విమర్శనమే ప్రధానము కాఁగూడదు.

ఁ. జాతీయౌజ్జీవనమునకుఁ దోడ్పడినచారిత్రకాంశములయొక్కయు, సాంఘికాదర్శములయొక్కయు సంగ్రహము; ఎ. వివిధయుగములు వాఙ్మయపరిణతికిఁ ద్రోవఁజూపిన విధము; 3. ప్రతిప్రధానకవీంద్రునిజీవిత మందలి ముఖ్యాంశములు; ర. కవియుద్దేశ్యములపట్టియు, వైని నిర్వచించినకళాతత్త్వముపట్టియు కృతి యెంతవఱకుఁ గృతార్థతఁ జెంది వాఙ్మయమున నే స్థాన మాక్రమించుకొన్న దన్న విషయము నావశ్యకములై యున్నవి.

ధీరోచిత బుద్ధిసంస్కారము గల రససిద్ధుఁడు కవి యనియు, కావ్యము, కళా, ధ్వని విశ్వైక్యభావనాసముత్కర్షమనియు, వాఙ్మయము,

ప్రత్యేకవ్యక్తిస్వభోధకము ,లయ్యును, మానవాంతఃప్రకృతి ప్రకటీకరణ సమర్థము లైనగ్రంథముల సముదాయ మనియు, సారస్వతమున జాత్యున్న తికిఁ దోడ్పడు నాదర్శముబును, విశ్వకల్యాణైకాశయముబును నిమిడి యుండుటచే నది పూజ్య మనియు సంఘజీవితతత్త్వము ప్రతిబింబిత మగు టచే [1] చరిత్రకన్న సుష్కృష్ట మనియు, వాఙ్మయసందేశము మన మావశ్యకముగ నాలకింపవలసిన దనియుఁ దెలిసికొంటిమి. ఇంకను నా చరిత్ర కారంభింపఁడే యని కన్నవ కెంపుగదుర నీయెడ నవలోకించుచున్న, ను వియ్యని పల్కు బంగారముఁ గొంగుసఁ గట్టుకొనియున్న మనతల్లి నాంధ్ర వాఙ్మయిని దర్శింతముగాక!

3. అజ్ఞాతయుగము

క్రీ. పూ. 2౩—క్రీ. శ. 500

[2] క్రీస్తునకు 800 సంవత్సరములు పూర్వమే భారతభూమికిఁ బరిచిత మైన బ్రాహ్మీలిపిలోండి యాంధ్రలిపి జన్మించిన దని చరిత్రబోధకుల యభి ప్రాయము. జావాద్వీపమునకు సైతమీ బ్రాహ్మీలిపి వ్యాప్తమైన దండ్రు. ఇదియే యశోకుని ప్రాకృతశాసనముల వర్ణస్వరూపము. వర్తమానాంధ్ర వర్ణవిన్యాసమునుబట్టి బిందుజనిత మని కొంద ఱూహించుటకు సాధ్యమగు చున్నదిగాని, నందంపూడిశాసనము ముస్నగువానిలోని యాకృతిని పూర్వ శాసనలిపికిఁ బోల్పఁగా సంధికాలము నది సూచించుచున్నది. ఆంధ్రలిపి రేఖాజన్య మని విజ్ఞుల యభిప్రాయము. దీనికిఁ జిత్రలిపి యాద్య మనియు

---

1. చరిత్రలు, శాస్త్రము లొక్కొక్కప్పుడు, శైలిప్రభృతి కావ్య గుణముల నేవైన నొకటి పట్టుటచేతనే వాఙ్మయములలోఁ జేరుచున్నవి.

2. ఆంధ్రవాఙ్మయచరిత్రము.

వాద మున్నది. గ, మ, ప్రభృత్యక్షరసమూహామునకును సంస్కృతలిపికిని చాల సంబంధ ముండుటచే సంస్కృతాంధ్రులపు లేకగర్భజనిష్ఠము లని చెప్ప వచ్చును.

లిపికి ముందే సారస్వతమండవచ్చును గాని, యిది కేవలము గ్రామ్య పదములో, వీరులపాటలో, యక్షగానములో, మోహాపుంగాసటనీసటయల్లి కలో యై శ్రుతిపరంపరాగతము లైయుండును. లిపిమూలమున వాఙ్మయము విస్తారముగా వర్ధిల్లుటకు వీ లున్నది. అందును దెనుఁగున వాఙ్మయము లిపి నిర్మాణానంతరమే యారంభమై యుండును.

"వృక్షములు పెరిఁగి యడవి యైనట్లు మాటలు పెరిఁగి భాష యగును. ఆ భాషయందే వన్యఫలములవలె వాఙ్మయము పుట్టును" అని వాఙ్మయచరిత్ర కారుఁడు వ్రాసెను. ఆ వన్యఫలము లదృష్టములై యున్నవి. ప్రాచీనాంధ్ర వాఙ్మయము లేకపోయినను, ఆంధ్రులు సూత్రము చాలకాలమునుండి కవు లుగా నుండి రిటు వారు కన్నడమున కొనర్చిన మహోపకృతిని దలంచినచో స్ఫురించుచున్నది. ఆంధ్రులగు పూజ్యపాదుఁడు ఆదిపంపకవి, నాగార్జునుఁడు, మోళిగయ్య, భీమకవి మొదలగువా రైదవశతాబ్దమునుండియు కర్ణాటకమున కావ్యములను, లక్షణగ్రంథములను నిర్మించుచు వచ్చిరి. స్వభాషనే విస్తరించి వీరు కన్నడులైపోయి రిటు సహజముగాఁ గన్పట్టదు. కాఁబట్టి వీరు స్వభాషా గ్రంథములను రచించిరేమో! గీర్వాణభాషాభిమానముచే స్వభాషను నిరసిం చిన ప్రాచీనపండితులవలె, స్వభాష యున్నత సంఘుబహూకృతియు, రాజా దరణమును అందనికలంబునఁ గన్నడము వారు గ్రహించిరేమో! ప్రాచీన కన్నడ గ్రంథకర్త లాంధ్రులే యగుటవలన, బ్రాహ్మణ "భారతాదులు" దెనుఁగునం బుట్టిన తరువాతనే కన్నడముఁగోనికి పరివర్తితములైయుండుటవలన, ఆంధ్రలిపియే కర్ణాటకులకు సైత మవలంబనీయ మైనందున, ఇప్పటికి నబలా నచ్చరిత్రరత్నమాల, కవిచరిత్రము మున్నగు కన్నడగ్రంథము లాంధ్రకవిత్వా

దగ్మములనే కన్నడు లనుసరించుచున్నట్లు సూచించుచున్నందున మహోజ్జ్వల మగు నాంధ్రమున నేగ్రంథములు నుండలేదనుట యపోహ గావచ్చుగదా !

అ ట్లయిన పూర్వగ్రంథము లేమైనవి ? బౌద్ధమత వ్యాప్త్యనంతరము గాని దేశభాషాప్రాబల్యము వెలయ లేదు. వేదవాఙ్మయగ్రీష్మభానుఁడు మధ్యాహ్నాంబరమున నుండినదాఁక దేశీయభాషాలతలు వాడువాటియే యుండినవి. దేశ్యముమూలమునసే ప్రజాప్రబోధమగు నని మొదటఁ గనిపెట్టినవాఁడు బుద్ధభగవానుఁడు. బుద్ధావతారమునకు ముందు ల్యాటిను, గ్రీకు, హీబ్రు, సంస్కృతములకే ప్రాశస్త్య మున్నట్లు లప్పటి నాగరికతాప్రపంచపు చరిత్ర వలన గోచరము కాఁగలదు. కాన నాంధ్రభాష ప్రత్యేకముగా నుండియు న్నచో ప్రథమశతాబ్దికే మహత్గ్రంథము పుట్టి "దేశీయకవిత" వైఁ బ్రీతి యుదయించియుండుటుగదా ? అట్టి యుత్సాహ మంకురించి యుండినచో సారస్వతమునకుఁ ద్రోవలు పడి యుండవచ్చును. బౌద్ధులకంటె జైనరాజులే యెక్కువగఁ గన్పట్టుటచే, దక్షిణాపథంబులో బౌద్ధమత మంతగాఁ బెరుఁగ నందున, జైనగ్రంథములే యగ్రజాతములై యుండవలయును. శ్రావణ బెల గోలగాథలును, ఆ పర్వతంబునందలి యుత్తుంగ జైనవిగ్రహమును తాటిసాక ఱేండేవ్వఁడును, మనదేశము జైనాక్రాంతమై యుండుటను సూచించుచున్నవి. నాలుగైదు శతాబ్దులలోనైనఁ బూజ్యపాదునికాలమునకు [1]రావణ కాణ్వ వ్యాకరణములు గల్గిన మన ప్రాచీనాంధ్రములోఁ గృతు లుండియుండనగు. 6-వ శతాబ్దమునుండి జైనుల యదృష్టము మరలినది. కుమారిలభట్ట, శంకరాచార్యుల వాదఘుష్ణములవలపు లెల్ల కెలఁకులకుఁ గ్రమ్మినవి. బౌద్ధజైనుల యాన్నత్యము మాటుమణఁగినది. చెట్లనీడలువోలె రాజు లు విముఖులై రి,

---

1. రావణుఁడు కానిష్కుఁ డనియు ద్వితీయశతాబ్ది వాఁ డనియు. కాణ్వుఁడు క్రీస్తుపూర్వము 28-వ సంవత్సరపువాఁడనియు నాంధ్రులఁ డనియు పరిశోధకుల యభిప్రాయము.

బాహిరముగాఁ జోళరాజులచే జైనాలయములు నాశమునొందినవి. ఆది జినేంద్రపురాణమను జైనగ్రంథస్మృతియు, స్వప్నదృష్టముగ నున్న యాంధ్రార్థకథాహ్వయముమాత్రము నిలిచినవి. పరస్పర మతాసహనమే వాఙ్మయ చ్యుతికి హేతువైనది. (పాశ్చాత్య లటులనే. విక్లిఫ్ (John Wycliffe) గ్రంథములను పరశురామప్రీతి చేయలేదా?) బౌద్ధజైనమత మేఘములు శంకరవాద ఝంఝామారుతమునకుఁ జెదరిపోగాఁ గురిసిన వైదిక గ్రీష్మాతప మునకు నెన్ని కావ్యసస్యములు వాడెనో? మతోద్రేకమునఁ గల్గిన యకాల ప్రళయములో నెన్ని మహగ్రంథములు నిర్నామములైనవో? లేకున్న భాషాభివృద్ధి యెంతయో యయి కృతు లుండి యుండవా? నన్నయభారతమువంటి యుద్గ్రంథ మాకసముండి యూడిపడి యుండు ననుట సత్యదూరము కాదా?

ఇంతదూర మిట్లు వాదించినను ఫలిత మేమో గన్పడదు. ప్రాత యుగపు కృతులు మందునకైన లేవు. కాన, పైవాదమునకు సమన్వయమే లేదా యన్నచో, నున్నదని ప్రత్యుత్తరము. ఏమన, ప్రథమ శతాబ్దికే అనఁగా చాళుక్యులకుఁ బూర్వమే హాళెగన్నడ తెలుగన్నడభేదములు పుట్టి యుండ నగు. ఆ తెలుగన్నడములోనిదే, యీ యూహావిజ్ఞాతమగు వాఙ్మయమై యుండనగు (పురాతనత్రిలింగ కన్నడము లిదివరకే నిర్ధారణచేసిన శ్లోకమూలము లగుటచే నప్పటికున్న ఛందోలక్షణ సాహిత్య గ్రంథసమితి చెంటికిని సమమ యగును. ఒకటి రెండవదాసి ననుసరించెననుటకును, ప్రాచీనార్వాచీనభేదములే లేనందున వీలుపడదు.) ఏకభాష రెండుగా చీలి తెలుగన్నడము ప్రత్యేకించిన పిమ్మట కొంత సారస్వతము పైవాదమున కను గుణముగ పెరిగి యుండవచ్చును. కాని యుత్తరమునుండి వచ్చిన యాంధ్రులు మాటలాడుచున్న ప్రాకృతములోఁ దెలుగు (తెలుగన్నడము) బెరసి పోవుచున్న కొలఁదిని సహజ మగు నూత్న మిశ్రభాషానిరసనముతో మొదట మిన్నకుండిన జైనులు, చాళుక్యప్రభుత్వారంభసూచనలు, బ్రాహ్మణమతా

ధిక్యము వర్ధిల్లినకొలది నాలోచించుకొని, కర్ణాటకము తమకు జన్మస్థానము వంటిది గాన నక్కడకే వలసపోయి యుండవచ్చును. వేఁగినాడు వీడిపోవు చున్న జైనులలో నప్పటి కున్న జైనత్రిలింగసరస్వతియు నాంధ్రసీమను బూర్తిగా జయించి యుండవలయును. త్యజింపకున్న బ్రాహ్మణమఠప్రవిష్టులు బలవంతపెట్టి వారిని వెళ్లఁగొట్టియుందు రనుట యనుభవవిరుద్ధము గాదు. బ్రాహ్మణులు దీనిచే నింద్యులు గారు. మతాపేక్ష మెట్టిపనినైనఁ గావించును.

హళెగన్నడ మప్పటికి నిప్పటికి నిజేపేరున వ్యవహరింపఁబడు చున్నది. తెలుఁగుమాత్రము ప్రాకృతసంపర్కమును కారణముగా, నయిదవ శతాబ్ది-కనఁగా చాళుక్య ప్రభుత్వారంభకాలమునకు, నాంధ్రముగా మాఱి యుండ నగును. గాన [1]చాళుక్యులకు పూర్వ మున్న శుద్ధదేశీయపదప్రచుర మగు [2]తెలుగాంధ్రము నాంధ్రమనియు వ్యవహరింపము.

ఆంధ్రములోఁ బరిణమించిన తెలుగు - బ్రాహ్మణులకు సంస్కృతమే ప్రధానము గావున మొదట జానపదులలోనే యుండి, క్రమక్రమముగా రాజపోషణ నంది యుండును. గ్రామ్యములలోనికి జారిపోయి యుండుటచే నూత్నసంస్కారములు జరిగి యుండవలయును. "ఆంగ్లోసాక్సను" 1000 నుండి 1500 వఱకు సంస్కారముల నందియంది నేఁటి ఇంగ్లీషుగా మాఱి నట్లే పూర్వాంధ్రము (తెలుగు) ను 500 నుండి 1000 వఱకును మార్పు లను జెంది యుండవచ్చును.

---

1. పూర్వాంధ్రసీమలోఁ బుట్టినదియు, పూర్వకాలమున నుండు నదియుఁ గాఁబట్టి పూర్వాంధ్రమను టుచితము.

2. తెలుఁగు శబ్దములో బ్రాహ్మణవాసన, దేశనిర్ణయము గన్పడు చున్నది. కాన నర్వాచీనము. అందుచే తెలుఁగాంధ్రముగా ననంతరస్థితిని జేర్కొనుట టుచితము.

తెలుగన్నడ హాలెగన్నడము లేకపై యుండిన ప్రాచీనకాలపు గ్రంథములతో మన కవసరము లేదు. కాని, క్రీస్తుశకారంభమునుండి ప్రత్యేకించి 500 వఱకు నెగడబాతి, జైనసారస్వతమునకు నిలయమైన పూర్వాంధ్రము (తెలుగు) యొక్క చరిత్ర తెలియవలసియున్నది.

ఊహకందిన పూర్వాంధ్రభాష (తెలుగు) లక్షణము లే వనగా:—

1. ఆర్యావర్తమున సామ్రాజ్యమును స్థాపించి గాథాసప్తశతి మొదలగు గ్రంథములను సైతము గూర్చి ప్రాకృతమునకుఁ జేయూతనొసంగిన కర్ణ తెల్లంగురాజుల మాతృభాష ప్రాకృతము గావున ఆపదములే ఎక్కువ యుండును గాని శుద్ధసంస్కృతసంబంధ మంతగా నుండదు. ఆ ప్రాకృతమైన నుత్తరమునుండి రాజ్యమునకై వలసవచ్చిన వారికే కాని, అసలు తెల్గనీనుండో ముందుగనే వచ్చియున్నవారిమాటల కంతగా నంటి యుండ వనియగును.

2. అప్పటికి బౌద్ధజైన ప్రాబల్యమే తెనుఁగుసీమలోఁ గలదు గాన సారస్వతము వారిదే యై యుండవచ్చు ననిగుఁ జెప్పవచ్చును.

ఇట్టి పూర్వాంధ్రము నేఁటి యాంధ్రముగా మాటునప్పటికి 14814 తత్సమములు వచ్చిచేరినవి. ఉన్న 12337 దేశ్యపదములలో సంస్కృతము 2000. తురక, ఇంగ్లీషు పదములు 1500. రూపములు నూటి వికృతిఁ జెంది దేశ్యములే యనిపించునట్టివి దాదాపు 4000. కాన శుద్ధ దేశ్యము నాల్గువేలకు మించినను, నైదింటి నతిక్రమింపదు. ఈ నాల్గువేలను లోక వ్యవహారమునకుఁ జాలును. ఈ నాల్గువేలే పూర్వాంధ్రములోని పదజాలము గావచ్చును.

లబ్ధసారస్వతము

(500 - 1000 క్రీ. శ.)

నూతన వైకృతములను, అంతకన్నను మించి యెక్కువ సాంస్కృతిక ములను, సంఘమునందలి యున్నతశాఖవారు ప్రవేశపెట్టుచే తెనుగు

నవీనశైశవావస్థ నొంది పూర్వవాఙ్మయవాసనను విస్మరించి తెలుఁగు కాఁగా పండితులు, వాడుకభాషకే, గ్రాంథికస్థితిని గల్పించుటకై, నూత్నవైలక్షణ్యములను సమన్వయము చేయుటకై లక్షణములను సూత్రించి శాసించి యుందురు. [1]నాల్గువేల వైకృతపదములు [తుదకు మూఁడవభాగము నేఁటి తత్సమపదజాలము నన్నయనాఁటికిఁ జేరియుండె నన్నను] ఐదువేలు సాంస్కృతికములును గ్రొత్తగా సమ్మేళనమగుసప్పటి కెన్ని తారుమారులు, నెన్ని వైలక్షణ్యములును గలిగియుండవలయును? పై చర్చనుబట్టి 500 నుండి దాదాపు 1000 (క్రీ. శ.) వఱకు నైదువందల సంవత్సరములు పూర్వాంధ్రాంధ్ర ముల (తెలుగు తెలుంగుల) సంధికాల మగుచున్నది. ఈ సంధికాలము నుత్తర భాగములోని దగు లభ్యసారస్వత మెట్లుండె ననుట నింక విచారింతము.

ఉన్నవి మూఁడుశాసనములు: అందు గుణగవిజయాదిత్యుని (844—889) రెండు శాసనములలోని విషయను లివి:

౧

సీసపద్యములు. 1. [2]శ్రీసిరవద్యున్ను సిత్తజాతనమున్ను
శివపదవ (ర) రాజ్యసేవితున్న

---

1. ఇంగ్లీషులో ముఖ్యముగా వచ్చు నాఙ్మయపదసామగ్రి 30 వేల కున్నది. విద్యావిషయమై అమెరికాలో, నింగ్లాండులోఁ జేసిన శోధనలవలన ప్రజాసామాన్యమునకు లోకవ్యవహారముకొఱకు నైదువేలపదములే యావశ్యకము లనియు, నవన్నియుఁ బ్రధానముగ నాంగ్లోసాక్సనునకుఁ జేరిన దేశీయములే యనియు, నుత్తమవక్త లని పేరుపడినవారికి 11 వేలపదము లించుమించుగా వచ్చు ననియు, ఆంగ్లమహాకవి యగు షేక్సుపియరు 18 వేల పదములు వాడె ననియు, నంతకంటె నెక్కు డెవరును వాడలే దనియుఁ దేలినది.

2. ఆధునికభాషాపద్ధతిని సంస్కరింపఁబడినవి కాని, లక్షణనిమిత్తము కొన్నిరూపము లటులనే యుంపఁబడినవి. సరియైన రూపమునకు చూ. Nellore Inscriptions Vol. 11 (8-1-1923 ఆంధ్ర ప. అనుబం.)

2. ళిలుడు నన్నతరిపు బలుడు న్నాహవరావ
రణ యోధ్య సిఘూనను న్నగణిత
3. దానమాన్యుణ్డు (దయాని)లయుండును
భణ్డన దణ్డన బొండురంగు
4. వ్వి.....చ్చణియు గాన్ధికోలడిలేని
కొట్టంబు ల్వాడిచి గొణకెనల్లా
5. తవిపక్షపాతి 6 సలలిత.....7.....
పదగ.....8 వ తారాన్ను విభవ గౌరవేంద్ర.

అ

మూ ల ము.

ఁ. ... ... [పుర ?]
ఆ. ... ... భూపాలకుణ్డు [II]
3. [1]పట్టంబుగట్టిన ప్రగ్గమంబునేణ్డు బలగర్వ్ ం బొ
ర. ప్పగ బైలేచి సేన పట్టంబు గట్టిఞ్చి ప్రభుం
ఱ. బణ్డరంగు [ం] బ [ణ్చి] న సామం [ం] త్త పదువతో బోయ [I]
ఈ. కోట్టంబు ల్వణ్డొణుం గొణి వేంగినాణ్డిం గొఱిల్చియ
ఉ. త్రిభువనాంకుశబాణ నిల్పి [I] కట్టిపు దుగర్ంబు గడు
ఊ. బయల్సేసి కణ్డుకు బ్బెర్జవాడ గావిఞ్చి మెచ్చి [I]
ఋ. పణ్డరంగు పరమ మహేస్వరుణ్డు అదిశ్యబటరని
ౠ. కి ఇచ్చిన భూమి ఎనుబొడివుడ్లు అడ్లు పట్టునేల [I] వ
ఌ. మ్మవురంబున దమ్ములు [I] విని రక్షిఞ్చినవారికి అస్వ
ౡ. మేదం[బు]న పలం[బు] [అ]గు [II]

---

1. "నన్నయకు పూర్వపు తెలుగు-శిలాశాసనము" మల్లంపల్లి సోమ శేఖరశర్మ గారు - భారతి, ప్రభవ ఫాల్గునమాసము. ౧౯౫౮. పు.

3

యుద్ధమల్లునిశాసనములోని విషయము (927-934) ?

అ మధ్యాక్కరలు

స్వస్తిశ్రీ నృపాంతశాఖ్యంక వత్సల సత్యత్రినేత్ర
విస్తరశ్రీ యుద్ధమల్లు డనవద్యవిఖ్యాతకీర్తి
ప్రస్తుతరాజాశ్రయుండు, త్రిభువనాభరణుండు సకల
వస్తుసమేతుండు, రాజ సర్వ భూవల్లభుండర్థి— ౧
పరగంగ బెజవాడ కొమరసామికి భక్తుడై గుడియు
నిరుపమమతి నృపధామునెత్తించె నెగిదీర్చె మఠము
గొరగల్గాకొయిందు విడిసి బృందంబుగొని యుండువారు
పరిగాక యబ్భారనాసిప్రచ్ఛిన పాపంబుగొండ్రు— ౨
వెలయంగనియ్యెట్టు [1]డస్సి మరియుపై విడిసిన బ్రోల
గలతానపతులును రాజు పట్టంబుగట్టినపతియు
నలియ బైవారల వెల్వరించిన నశ్వమేధంబు
ఫల ముపేక్షించిన ఎంగమడసినపాపంబు దమకు— ౩
జన(ను)తచేబోలనుండి బెజవాడ జాత్రకు వచ్చి
త్రిణయనుసుతుండుచోటు మెచ్చక తివిరి మున్నెలవ
యనఘుండు చేకొని యిందు ప్రత్యక్షమైయున్నసిచ్చ
గని మల్లడెత్తించె గుడియు మఠమును గార్తికేయునకు— ౪
రమణతో బెజవాడక్షేత్ర మెడగును రక్షయుంగాను
దమతాతమల్లభరాజు వేరడు దాను గట్టించె
గ్రమమునదా నిక కలశమిడ్డట్లుగా మొగనూడు
వమరంగ శ్రీ యుద్ధమల్లు డెత్తించె నమితతేజుండు— ౫
తనధర్మ మొడబపి కాచునృపులకుఁద

---

1. ఇది 'ఱ' అని యున్నది.

ఈ శాసనములేకాక చోడుండగు పుణ్యకుమారుని (750 సం.) పద్యశాసనము లున్నవనియు బర్నెట్‌గారి "తమిళ సంస్కృతశాసనము" లను వానిలోఁ గొంతతెలుఁగు కొంత సంస్కృతము గలసిన విష్ణువర్ధనుని దనఁబడు ప్రాచీనశాసనమొకటి [1] గల దనియు చరిత్రకారులు చెప్పెదరు.

వీనిలోఁ దెలియనగు భాషావిషయములు విచారింతము.

[2] (l) "ఱ" యను నక్షరమొకటి యఱవమునులోని "ళ్ళ" వంటిది యనేకస్థలములలోఁ గలదు. ఇది పదమూఁడవ శతాబ్దినుండి యంతరించికన్నడ

---

1. ప్రాచీనాంధ్రభాషాస్వరూపము. శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మ గారు.

2. ఎఒ చే జే అఱ లనుబట్టియు, క్రియాసంఖ్యాపదాదిముఖ్యపదములు సంస్కృతాదులఁ గన్పడమిచేతను, ఔపమ విభక్తికాది వ్యాకరణవైలక్షణములఁ జూచియు, తప్పక యాంధ్రకన్నడము లొకేజాతిని జేరియుండునట్లు చెప్పినను ఆ మూలజాతిచేరిన జాతికే తమిళము పుట్టి యుండనగును. ఇన్నిటికిని ప్రాకృతమే తల్లి కావచ్చును గాని, ఇవి మాత్రము పరస్పరము సోదరీమణు లనుట కేయాటంకమును గన్పట్టదు. Aryan Semetic అని పాశ్చాత్యు లన్నట్లే, పాణిని భాషలను పైశాచికాపభ్రంశాది భేదములుగా చెప్పియుండ నగు. ఇది విచారణీయము! క్రియలనుండి పదములన్నిటికి మూలరూపముల నేర్పఱచు పద్ధతి మొదట పాణినియే కనిపెట్టెను. తమిళ కన్నడ త్రిలింగములలో నున్న క్రియలన్నియు నేకమాతృకము లనుట సిద్ధము; సత్యము. ప్రాచీనకాలమునఁ దే యమోఘవ్యాకృతిని గల్పించి బొశ్చాత్యుల కెన్నియో పాఠముల నేర్పి ప్రాకృతభేదముల నిరూపించిన పాణిని కామాత్రము దెలియరా కుండదు! దేవభాషయే యెల్లభాషలకుఁ దల్లియైనను, కన్నడాంధ్రతమిళము లనోన్యపురాతనసంబంధములు గల వనుట కది ప్రతిబంధము గానేరదు. కాన, వాఙ్మయచరిత్రకారుని యభిప్రాయములు తాత్కాలికభ్రమ జనకములే కాని విమర్శనీయములు.

ములో 'ళ' గను, తెనుఁగులో 'డ' గను మార్పుఁజెందినది. (పూర్వధ్వని అి యవ లుచ్చరించినచోనే స్పష్టపడును. అది 'ళ,' 'డ,' 'ల,' మధ్య అికార ధ్వనితో మేళగించినట్లుండును) (2) ఔపవిభక్తికములోని రేఫము అి కారమై యుండెను. (3) హలన్త రూపానునాసికములు పరములగు నక్షరం బులఁబట్టి వర్గములను మార్చుకొనుచుండెను. (4) కొన్నిపదములు రూపుమాసి నవి: పంగము, పన్నస. కొన్నిరూపుమాఱినవి. పుఱ్ఱువ్వులు (పుర్రలు), రట్టళ్లు (రెడ్లు) కుట్రు (గుట్ట) (5) బహువచనము 'ళ' ప్రత్యయముచే నగుచుం డెను. కొడుకళ్, సంవత్సరంబుళ్. (6) కొన్నిచోట్ల 'డు' 'ళు' గా మాఱు టచే బహువచన రూపద్వయము గల్గుచుండె. రట్టడ్లు, రట్టళ్లు, డోడ్లు, డోళ్లు. (7) కొన్నిబహువచనములు 'న్ర' తో నగుచుండె. మగన్ర, అిచ్చువాన్ర. (8) నిండుసున్న లేకాని యరసున్నలు లేవు. (నెరసున్నలపై నున్న యక్షర ములకు జడ్డలు ప్రాప్తించెను గడ్డండ్లు.) ఇప్పు డరసున్నలు వచ్చుతావులలో నిండు సున్నలే వచ్చుచుండెను; గాని జడ్డలు రాకుండెను. (9) కొన్ని యపూర్వపదప్రయోగములు గలవు. రటకుట్టు (రాష్ట్రకూట)=రట్టగుడి=రెడ్డి; చంద్రాయత్త కాలము (అిచంద్రార్కము); రేవశర్మకశ్యపగోత్రునికి (కశ్యప గోత్ర. డగు రేవశర్మకు). తఱిచుగ విసంధులే యున్నవి. ముచ్చింతల, పెండెఱువు, ముయ్యేల్లలవంటి సంధులుసైత మున్నవి.

[1] ఇంక ఛందోవిషయములను గమనింతము. పదునొకండవ శతాబ్దిలో జేసిన 'యాప్పిరంగులం' అను తమిళగ్రంథములో తత్కర్త 'రేంచియార్' అను జైనుని తెనుఁగుగ్రంథమును జూచి రచించితి నని చెప్పియుండుటచే,

---

1. ఛందోవిషయములకు లేకుమళ్ల రాజగోపాలరావుగారి Comparative Prosody of Dravidian Languages' మున్నగునవియును, 14-10-1925 ఆంధ్రపత్రికను, వేటూరి ప్రభాకరశాస్త్రిగారి "నన్న యకుఁ బూర్వము ఛందస్సు" అను వ్యాసమును చూడుఁడు.

నన్నయకు ముందు లక్షణ గ్రంథ ముండెనా యని సంశయము పొడమును. ఈ 'రేంచియూర్' రేచన కాదుగదా! రేచన 13-వ శతాబ్దివాఁ డనిరి. పుష్పదంతకృత మనఁబడు 'సాహిత్యకౌముది' యు, 'హేమచంద్రీయము' సత్యములా, కల్పితములా? క్రింది లక్షణములను మాత్ర మేరొక్కొనఁగును.

(1) గణములు మొదట మాత్రాబద్ధములు. (2) ప్రాసయతులలో నేదైన నొకటి తప్పక యుండెడిది. (3) 'ము' విభక్తికయతి మున్నగునవి యప్పుడే పుట్టినవి. (4) యతి సంస్కృతములోవలె నూత్నపద ప్రగ్రహాక్షరము గావలయు ననిలేదు. (5) ప్రధానముగ సంస్కృతమున లేని సీసము, తరువోజ, ద్విపద, ఆక్కఱలు ప్రచురములై యుండినవి. (6) పాటలు, పదములు, 8, 7, $6\frac{1}{2}$, 5, ఈవిధముగా తుదకు 3 గణములకుఁ దగ్గి సీసమువంటి పద్యములకు దారి చూపినవి. (7) తమిళ కన్నడములలో నీ ఛందస్సునకుఁ బోలిక లున్నవి.

1 శాసనములేకాక నందంపూఁడి, దీర్ఘాసిశాసనము మున్నగునవి యున్నను, ఇవి భారతానంతరమువి గావున నిరాకృతములైనవి. దీనినిబట్టి తెలియు విషయములు భాషాసంబంధములే యైనను నన్నయకుముందే పద్యరచనయుండె ననియు, కృతులుగూడ నుండవచ్చు ననియు స్పష్టమగుచున్నది.

పైశాచికాపభ్రంశ ప్రభృతులు వివిధ ప్రాకృతము లని యార్యులు వ్యవహరించిన యాదికాలభాషలో నొకదానినే యాంధ్రదేశీయులు మాటలాడుచుండవచ్చు ననియు, నది సంస్కృతముతో నేకీభవించినది కాదనియు, శాస్త్రాలమున 'కరణ' భాష యేర్పడియె ననియు నది క్రమముగా హాలెకెఱ

---

1. ఈ శాసనములలో యుద్ధమల్లుని శాసనపు కాలమును గుఱించి వాదము లున్నవి. (ఆంధ్రపత్రిక - దుర్గాతి మార్గశిర సారస్వతానుబంధము లను, క్రోధనసారస్వతానుబంధములోని కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారి వ్యాసములను జూడుఁడు. వివిధవాఙ్మయ రత్నపేటిక లగు నాంధ్రసాహిత్య పరిషత్సంపుటము లవశ్యపఠనీయములు.)

గన్నడములుగా ప్రథమశతాబ్దికే చీలిపోయె ననియు, తెలుగన్నడమే పశ్చిమోత్తరముగఁ బ్రాఁకి యాంధ్రదేశమునంతయుఁ బ్రచారముఁ గాంచె ననియు, హళెగన్నడమందలి యాసక్తి, జైనమతాభిమానము, చాళుక్య బ్రాహ్మణాభిమానము మున్నగు కారణములచే తెలుగన్నడ వాఙ్మయము, కన్నడమునఁ జేరెయో, యంతరించియో యదృశ్య మైనదనియు, 'తెలుగు' ప్రథమ పులకేశికాలమం దుండి నూత్నసాంస్కృతిక వైకృతపద సంపర్కముచే మాఱుఁజొచ్చి, రెండవపులకేశి సత్యాశ్రయుని (608—640) కాలమునకే తెలుఁగైన దనియుఁ, హెచ్చుతగ్గుగా క్రీ. వె. 500—1000 సం. కాలము తెలుగాంధ్రసంధికాలముగా నుండునగు ననియు, కావునఁ దత్కాల మింగ్లీషులోని మిడిలింగ్లీషు (Middle English) యుగ మునందువలె, భాష ప్రస్తుత స్వరూపమం దుండెనని యూహించి, కార్య కారణసంబంధముచే నిర్ణయించుకొంటిమి. [1] సుప్రసిద్ధవాఙ్మయ మింకను గన్పడలేదు. చిక్కనిదానికై యంధకారములో తడవులాడుటకంటె, చెవ్రలకింపుగాఁ దెలుఁగుభారతమును "శ్రీవాణీ" యని మొదలుపెట్టి గోదావరీతీర రాజమహేంద్రమున, రాజరాజు సన్నిధిని, పాడుచున్న ప్రసిద్ధాంధ్ర ప్రథమకావ్యకవిని "నన్నయభట్టు" [2]ను జూతముగాక ! రండు.

---

1. పాల్కురికి సోమనాథుఁడు తన పండితారాధ్యచరిత్రములోఁ జేర్చిన 'తుమ్మెదపదములు,' 'ప్రభాతపదములు,' 'వెన్నెలపదములు' మున్నగునవి యీ కాలమున నుండవచ్చు ననియు, వానికంటెఁ బ్రాచీనములు జక్కులపాటలు (యక్షగానములు) అనియు, నవే ద్విపదగా మాఱె ననియు నొక ప్రసిద్ధ విమర్శకమహాశయుని యభిప్రాయము. వాస్తవముగా నట్టి భేదము పరిణామ మెద్దియో యుండునగు. [శ్రీపంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రుల వారి 'జక్కులపాటలు' అనువ్యాసము 12-వ ఊగాదిసంచిక.]

2. నందంపూఁడి శాసనము.

శ్రీ

ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము

ద్వితీయఖండము - పురాణకవిత్వము (1001 - 1350)

1. చాళుక్యచోడయుగము 1001 - 1200

౧. సంఘచరిత్ర

విమలాదిత్యునకు రాజరాజచోళుని కూఁతుర కుందవ వాంబాదేవియందు రాజరాజచాళుక్యుఁడు పుట్టెను. ఈ రాజ రాజనరేంద్రుఁడు 1022 ఆగస్టు 16-వ తేదినాఁడు సింహాసన మెక్కెను. ఈతఁడు చీకమార్యుఁడను బ్రాహ్మణునకు కోరు మిల్లియగ్రహారము నొసంగెను; పశ్చిమచాళుక్యులకు మంత్రియై యుండి, తర్వాత వార్ధక్యమున రాజరాజు నాశ్రయించి యాంధ్రభారతావతరణమునకుఁ దోడుపడిన నారాయణభట్టు నకు నంచంపూఁడిని దానమొసంగెను. పాఠలూరి మల్లన్నను నవఖండవాడతో సత్కరించెను. ఈ విధముగ బ్రాహ్మణ మత, గణితశాస్త్ర, భాషాకోవిదుల నాచరించిన రాజునకు "నన్నయభట్టు" కులబ్రాహ్మణుఁడు; పైని పురోహితుఁడు. రాజ రాజచోళునికొమార్తెకగు రాజేంద్రచోళసుతపుత్రి "అమ్మంగ దేవి" రాజరాజనరేంద్రుని భార్య. చాళుక్యచోళులక్ష్మము ఈ విధముగ ప్రేమపాశముతో బిగింపఁబడి రెండుతరములు గలసిపోయినవి. రాజరాజనరేంద్రునకు భోజుఁడు సమ కాలికుఁడు. (1013-1050), "నానామా" ను వ్రాసిన మహాకవి

"ఖిర్ఖాసి"ని పోషించిన గజనీమహమ్మదు సమకాలికుఁడు. గాంగులలోఁ బ్రసిద్ధుఁడగు కళింగరాజు వజ్రహస్తుఁడు సమకాలికుఁడు. పశ్చిమ చాళుక్యసార్వభౌములు జయసింహ, సోమేశ్వరు లీతని సమకాలికులు. శంకరాచార్యుని ప్రచ్ఛన్న బౌద్ధమతము, జైన బౌద్ధమతములు నూటాఁబదింటిని ప్రశాంతగోదావరీజలము లేప్పుఁడును సంక్షుభితములు కాలేదు. అప్పుడు మత్తకల్లోలము [1]వేఁగిలో లేదు. కృష్ణానది కేవల తుంగభద్రా పినాకినీతీరపరిసరగ్రామములే యొకొక్కప్పుడు, వీరశుష్టినములకు, మత్తోద్రేకములకు నెల్లలనాఁదఁచుఁబడినది. [2]అష్టికాలమును దూరముగనే యుండెను. నిక్షాఖపట్టణపుజిల్లా చీపురుపల్లితాలూకా, నెల్లూరి మండలములోని కావలి, కర్నూలు భాగములోని మార్కాపురము, నిజాములోని [3]కుక్కనూరు సరిహద్దులుగా నుత్తరదక్షిణ పశ్చిమోత్తరములఁ గల [3]విశాలపూర్వచాళుక్య సామ్రాజ్యము ప్రశాంతముగనుండెను. [4]రాజ్యాంగపద్ధతులు సక్రమములైనవి; రాజరాజున కమ్మంగదేవియందు రాజేంద్రుఁడు పుట్టెను. అతఁడు యువరాజయ్యెను. కాని అతనికి చోళసామ్రాజ్యముమీఁదనే కన్ను. మేనమామ యగు రాజేంద్రదేవచోళుని కూఁతురు మధురాంతకను పెండ్లాడెను. ఎప్పుడును చోళమండలమున నున్నవాఁ

---

1. వేఁగి పరరాజులచే నొకానొకప్పుడు దగ్ధము గావింపఁబడుటచే నాపేరు వచ్చినదండ్రు.

2. ఆంధ్రులచరిత్రము, రెండవభాగము. [ఇప్పుడిది శ్రీకాకుళము జిల్లా లోనిది.]

3. చాళుక్యరాజ్యవిస్తీర్ణము, శ్రీ లక్ష్మీనరసింహంగారు.

4. కీ. శే. కే. వి. లక్ష్మణరావుగారు. పట్టాభిషేకసంచిక.

డగుట, నాతఁడు రాజరాజు (1063) మరణించినపుడు దగ్గఱ లేఁడు. గాన, రాజ్యమును పినతండ్రి యాక్రమించెను. అతనిని మన్నించి 1070 లో చోళసామ్రాజ్యము నధిష్ఠించి, పశ్చిమ చాళుక్యుల నోడించి రాజేంద్రుఁడు, కులోత్తుంగచోళదేవుఁడను బిరుదమును దాల్చెను. పినతండ్రి మరణానంతరము తన కొమఱకులను వేంగికి ప్రతినిధులుగ నంపెను. తండ్రితాతలనాఁటి శైవము నవలంబించి యధికాభిమానముతోఁ గాపాడెను. అంతతోఁ బోక యామునాదులతో నారంభమైన వైష్ణవమును, వీరవైష్ణవముగ మార్చి యద్భుత సంస్కరణమునకుఁ దోర కొనుచున్న రామానుజుని వెడలఁగొట్టెను. కావుననే శ్రీవైష్ణవులకు తిరునారాయణపురము (ఇదే ఇప్పటి మేలుకోట) ముసల్మానులకు 'హిజరా' తర్వాతి "మదీనా" పట్టణమువలెఁ బూజ్యమైనది. ఈ కులోత్తుంగునికాలమునఁ గొంత అఱవవాగ్గాలము వచ్చియుండ నగు. ఇతని కుమార్తెను కళింగరాజు వజ్రహస్తుని మనుమఁడైన 'రాజరాజచోడగంగు' వివాహమాడెను. కులోత్తుంగుని ప్రతినిధిగా వేంగిని పాలించిన విక్రమచోడుఁడు తండ్రితర్వాత చోళచక్రవర్తి యయ్యెను. విక్రమచోడుఁడు వేంగిపై సశ్రద్ధమాపుటచే నది 1120 లో పశ్చిమచాళుక్యులవశ మయ్యెను. 1127 లో మఱల విక్రమచోడుఁడు దండెత్తి వచ్చునఱకు నెలనాటి చోడులు వేంగిలో పశ్చిమచాళుక్యుల ప్రతినిధులుగ నుండిరి. విక్రమాదిత్యుఁడు 1126 లో పరమపదించెను. ఆర్వేలనాటి కధిపతి యగు భద్రభూపతి యా పశ్చిమచాళుక్యులకు సామంతుఁడఁట. కాకతి

---

1. ఆంధ్రకవులచరిత్రము, ప్రథమభాగము.

ప్రోలరాజుగూడ సామంతుఁడే. భూలోకమల్లునితో పూర్వ పశ్చిమ చాళుక్య కీర్తిని, విక్రమునితో దక్షిణచోళవైభవము నంతరించినవి.


[1]భూలోకమల్లునకుఁ దర్వాత యుద్ధనుంత్రగ నున్న [2]బిజ్జలుఁడు, కాకతి ప్రోలరాజు సహాయముతో 1162 లో చాళుక్యసామ్రాజ్యము నాక్రమించుకొనెను. ఈతనికాలమున నుండంగి మాదిరాజను బ్రాహ్మణునకు వీరశైవమత స్థాపనాచార్యుఁడగు బసవేశ్వరుఁడు పుట్టి బిజ్జలునకు మహామంత్రియై, అతనికి బంధువై తుద కతనిని జంపించెనఁట! ఈ మహామత విప్లవ మే రీతి నయినను, వీరశైవ మీ కాలమునఁ దలయెత్తి జైనమతమును నాశనము చేసిన దనుమాట సత్యము. ఈ బసవేశ్వరుని యల్లుఁడైన చెన్నబసవఁ[3]డే మతగ్రంథములను రచించి శివాంశుఁడని పే రందినవాఁడు.

---

1. ఇతఁడు విక్రమాదిత్యుని కొడుకు. 'మానసోల్లాస' మను నుత్తమ గ్రంథమును వివిధశాస్త్రయుతంబుగ రచించిన మనీషి.

2. ఆంధ్రులచరిత్రము, సంపుటము 2.

3. జైనులవ్రాతప్రకారము, బిజ్జలుని మంత్రి మాబలదేవుని సోదరి మదాలాంబిక మాదిరాజును వివాహమాడెను.



వెలనాటిచోడులను వేంగిలో పశ్చిమచాళుక్య విక్ర మాదిత్యుడు ప్రతినిధులుగా జేసినట్లు తెలిసికొనియుంటిమి. వీరు కరికాలచోడుని వంశము వారట! (వీరినే వెలనాటి కులోత్తుంగచోడుడు తన ప్రతినిధులుగా జేసినట్లు మఱొక్కచోట నాంధ్రచరిత్రకారుడు వ్రాసియున్నాడు.) చోడు లనేక శాఖ లుండిరి. ఈ వెలనాటిచోడులు గాక పాకనాటి పొత్తపి చోడు లనువారు కొందఱు పర్తిస్థిరి. వీరికే యొర యూమపురాధీశ్వరు లనియును, వేంకణాదిత్యు లనియును బిరుదులు గలవు. రాజరాజనరేంద్రునిమృతినెంటనే కల్గిన [1]గృహకల్లోలముల సమయములో దాసనర్మ యను నతడు రాజ్యము నాక్రమించి కొణిదెన రాజధానిగ నేలె నట! ఆతని తరువాత 110ఏ పఱకు నేమియుఁ దెలియదు. కాని, అప్పు డొక బల్లియచోడదేవమహారా జుండినట్లు తెలియుచున్నది. మన్నేపల్లిలో వొరకీన శాసనములో నితని వంశము.

"శ్రీమత్పొత్తపి నన్నెచోడతనయః శ్రీవేంకభూపాలకః,
తత్పుత్రోఽరిపదాచలాపహ పవిః కామక్షితీనాయకః,
సూనుః సూర్యకులాన్వయాంబుధి శశీ శ్రీబల్లిభూపాలకః
గౌరీనాథపదాబ్జవందితగణ స్సాజన్యరత్నాకరః."

అని వర్ణింపఁబడినది. కొణిదెనశాసనము లీతని తర్వాతి వంశ మును వర్ణించినవొప్పుననే, కామచోడదేవుఁడును అతనికి తనూజుఁడగు నన్నెచోడమహారాజును పాలించిరి. బల్లియ చోడుఁ డాదిగాఁ గల నల్వురును క్రీ. 1100-1170 మధ్య

1. రాజరాజనరేంద్ర పట్టాభిషేకసంచిక.

నుండినవాఁగ శాసనములు చెల్పుచున్నవి. [1]ఇంక మన్నేపల్లి శాసనములో నుదాహరింపఁబడినట్టివారును బల్లియచోడు నకుఁ బూర్వులును నైన నన్నెచోడ వేంకభూపాల కామట్టి తీగుల కాలములు చెలియవు. వాఙ్మయమునకుఁ జేరిన నన్నె చోడుఁడు పశ్చిమ చళుక్యయుద్ధములో నిహతుఁడైన విష యము శ్రుతపూర్వమగుటచేతను, రాజరాజనరేంద్రుఁడు మృతుఁడైన తోడనే విజయాదిత్యుఁడు రాజ్యము నాక్ర

1. కొణిదెన మన్నేపల్లి శాసనములవైరుధ్యము ఇట సమన్వయింపఁ బడినది. కొణిదెనశాసనముల ప్రకారమే బల్లియచోడుని తర్వాతివాశాసన ములు సమర్థించుటవలన నది పశ్చాత్సంతతి యనియు, మన్నేపల్లి శాసనక్ర మము పూర్వసంతతిలోని దనియుఁ జెలియవలసినది.

బల్లచోడుఁడు (ఇతనిభార్య శ్రీసతి)

|

నన్నెచోడుఁడు

|

వేంకభూపతి

|

ఁ-వ కామభూపతి

|

అ-వ బల్లిభూపతి

|

అ-వ కామచోడుఁడు

|

త్రిభువనమల్లుఁడు (ఇతనిభార్య మాబల)

|

అ-వ నన్నెచోడుఁడు (1070—1023?)

మించుకొన్న కాలములో నాఱవ పశ్చిమచాళుక్య [1]విక్రమా
దిత్యుడు వేంగిపై దండెత్తి వచ్చుటయు నాతనితో యుద్ధము
చేసి కులోత్తుంగుడాతనిని జయించుటయు జరిగెను. ఆకాలము
ననే (అనగా) రాజరాజ నరేంద్రుని మృతికిని విక్రమచోడుని
ప్రాతినిధ్యమునకును మధ్య 1063 పైని 1070 లోగా నిత్తడు
మరణించి యుండవలయు నని తేలుచున్నది. (కడపటి నన్నె
చోడమహారాజే కని గాడా యన్న నిత్తడు మాబలదేవీ వల్ల
దేవుల తనయుడు. 1106 లో నున్న బల్లియచోపుని కుమా
రుడు గాగూడదా యన్న నతని కోమలి శ్రీదేవియో
కాదో! ఇంతకు నతని తనూజుడు కామచోడుడు; ఇంకొక
తనూజుడన్న నీత్తడు రాజ్యపరిపాలనము చేసినటు లెక్క
డను లేదు. కాపున శ్రీసతి కుమారుడతను "అధిపతి" యు
నగు నన్నెచోడమహాకవి *1070 లోపుననే యుండినవాడును

(1. విమలాదిత్యుడు 1015-1022)

విజయాదిత్యుడు (1063—1065)	రాజరాజనరేంద్రుడు (1022—1063)
శక్తివర్మ (1065—1070)	కులోత్తుంగచోళుడు (1070—1118)
	విక్రమచోడుడు (1118—1135)

విక్రమాదిత్యుడు రెండవసత్యాశ్రయుని మునిమనుమడు.

*ఇత్తడు నన్నయ, తిక్కనల సడిమికాలపు వాడనియు, తిక్కనకుఁ దర్వాతివాడనియుకూడ వేర్వేఱు విమర్శకులు తలంచుచున్నారు.

బల్లియదేవుని ముత్తాతయు నగును. యుద్ధనిహతుఁడు గాన నతి ప్రాయమునసే వీరమరణశయ్య నంది యుండును. తర్వాత 1036-1150 వఱకును వేంక, కామభూపతులు క్రమముగాఁ బాలించి యుందురు. ఈ నన్నెచోడుఁడు మొదటి శ్రీబల్లి చోడునకు శ్రీసతియందు జన్మించి యుండనగు. ఆ బల్లి చోడుఁడు చళుక్య, శక్తివర్మ, విమలాదిత్యుల సంధికాలమున 1011-1017 లో పాకనాటిరాష్ట్రమును స్థాపించి మండలేశ్వరుఁడై యుండవచ్చును. వీరసోత్కర్ష మైన పలనాటి వీర యుద్ధ మీ కాలమునసే జరిగినది. సంఘ సంస్కర్తయై తనరిన బ్రహ్మనాయఁ డీ యుగమునసే జీవించి యుండినది. ధరణికోటను 12-వ శతాబ్దమున కోటకేతరాజు పాలించెను. ధరణికోటలోనింకను బౌద్ధమతలేశ మున్నట్లు బుద్ధదీపారాధన నిమిత్తదాన దానములు చెప్పుచున్నవి. చక్రకోట్యమండలము (బస్తరు రాజ్యములో) ధారావర్షుఁడు, రాజరాజునకు సమకాలికుఁడు. అతని కొడుకు సోమేశ్వరుఁడు, వజ్రపురము (Wairagarh) నాక్రమించి, మధురాంతకునిఁ జంపి యేగిని దహించెనఁట. ఈతని రాజ్యములో దక్షిణభాగము నెల్లు సీసులై యుండెను. పొత్తపిచోళులుగాక నెల్లూరి తెలుఁగుచోడు లని కొంద ఱుండిరి. వారు నెల్లూరు ప్రాంతమున సామంత మండలేశ్వరులై యుండిరి. 12-వ శతాబ్ది కడచువఱకు వారిలోఁ బ్రసిద్ధి లెవరును గానరారు. 12-వ శతాబ్దారంభమునం దుండిరు కాకతి ప్రోలరాజు, పేరుగు మండలేశ్వరుల గెల్చుచు పూర్వము పశ్చిమ చాళుక్యులకు సామంతుఁడుగా, మహాప్రధానిగా నుండిన వాఁడైనను స్వతంత్రించి త్రిలింగసామ్రాజ్యమునకుఁ బునాది

వేసెను. 1140 నుండి 1193 వఱకుఁ బాలించిన యతనికొమ్మకు
శ్రీపృథ్వీవేవమహారాజు కర్ణాటకచోడులను, పశ్చిమాన
పులకేశులను, తైలపుని జయించి, పూర్వచళుక్యచోడ
సామ్రాజ్య మంతయొండినవాఁడు సంపాద్యమగుచున్న పశ్చిమ
చళుక్యరాజ్యాంధ్రదేశమున కంతటికిని చక్రవర్తి యయ్యెను.
కాకతీయాంధ్రభానూదయముతో సామంతస్వామిద్రోహ
జ్వాంధకారములు చెదరిపోయినవి. చాళుక్యచోడనిభవ
చంద్రిక లడఁగిపోయినవి.

ఇఁక సూచింపఁదగిన యొక్కఁటియ. 1193 లో మధ్వా
చార్యుఁడు జనించెను. ఇతనిత్రోఁ బ్రస్థానత్రయభాష్య
త్రయము సాంతమైనవి. న్యాయధర్మశాస్త్రగ్రంథపరిశీలనము,
నిబంధనగ్రంథరచనము నారంభమునైనవి.

---

2. వాఙ్మయచరిత్ర

ఈ యుగమునందలి సారస్వతమును విషయమునుబట్టి యైదు భాగము
లుగా విభజింపనగును. 1. బ్రాహ్మణశైవకవిత్ర, 2. వీరశైవకవిత్ర, 3. శాస్త్ర
కవిత్ర, 4. కావ్యకవిత, 5. నీతికవిత అని. ఇ ట్లేర్పఱిచుకొన్నచో, నన్నయ
భీమన లొక్కప్రక్కను, నన్నిచోడ సోమనాథు లొకవంకను, మల్లన యొక
దిక్కునను, భాస్కరుఁ డొకక్రేవను, భద్ర ప్రతాపరుద్ర లొక్కొకడను
నిల్తురు. కాలమునుబట్టి చూచిన ఆదిభాగమునకు నన్నయ మల్లనలును, మధ్య
భాగమునకు సోమన నన్నెచోడులును, అంత్యభాగమునకుఁ దిక్కనవారును
జేరుదురు.

చాళుక్యరాజులు సాధారణముగ మతోద్రేకమునకుఁ బాల్పడక సామాన్యస్మార్తశైవను నవలంబించి యుండిరి. తదాశ్రితుఁడగు నన్నయయు కేవల బ్రాహ్మణమతోద్ధరణకి దీక్షగొనినట్లున్నదిగాని, వీరశైవ మించుకేని లేదు. తెఱగు విభేద మేర్పడిన తర్వాత నాంధ్రముగ మాఱినకొలఁది నూత్న వ్యావహారికభాషానిరసనముచే కవులు పెక్కుఁడు వలసపోవుటవలనను, పుట్టినకొన్ని గ్రంథములును విమతమతగ్రంథములై, ప్రవర్ధమానమగు వైదిక మతమువలన నణఁపఁబడుటవలనను, వర్తధర్మప్రాధాన్యము గల యాదిగ్రంథము లన్నియు సంస్కృతమునఁనే రచింపఁబడు పద్ధతినే కలవగుటచేతను, దేశీయకవితలో గ్రంథములు, మతార్థమై యనివార్యమగుటచేతను, భారత ముండిసను మఱుల దానినే వ్రాసె నుటయు సమంజసము గావునను, నన్న యకు ముందు గొప్పకావ్యములు లే వనియు, నుత్తమగ్రంథరచనయందు నన్నయచే మొదటివాఁ డనుటయుఁ దేలుచున్నది. కాఁబట్టియే అతఁడు "విద్యాదయితుం" డైనాఁ డాంధ్రకవితకు. "అధ్వరవిధానపుణ్యసమృద్ధి" మున్నగు విశేషణములఁబట్టి ఆంధ్రుఁడగు "కుమారిలభట్టు" ప్రచురించిన పూర్వమీమాంసా వైదికపద్ధతియే నన్నయమతమును సందేశమును నై యున్నది.

భీమేశ్వరభక్తుఁడగుటయే [1]భీమనకవిని శైవబ్రాహ్మణుఁ డని చాటు చున్నది. ఈతఁడు "రాఘవపాండవీయము"ను, నృసింహపురాణము'ను రచించెనఁ ట్రు. అవి గన్పడవు. చాటువులు మాత్రమే మిగిలినవి.

---

1. భీమునిచేఁ బేరొక్కనబడినవా రనఁబడు 'మారన, ఏఱ్ఱరాజుల' విషయములు కాలవ్యత్యాసముఁబట్టి సందిగ్ధములు. ఆపద్యములలో "భీమన" యని లేదు. తరువాతి యే రామకవియో, సూరకవియో చెప్పియుండనగు. కన్నడబసవపురాణకర్త తండ్రివేఱు. ఇంతకు నతఁడు తెనుఁగులోఁ గవిగాఁడు. నన్నయకాలమునాఁ డను జనశ్రుతి కేవల మసంగతము కానేరదు. నన్నయ

ఈతనిచే. బేరొక్కనఁబడి సంఘచరిత్రలో ముక్తుఁడైన రాజకళింగగంగు 1077 లో రాజ్యపాలకుఁ డయ్యెను. కాన నిర్వురును సమకాలికులు. ఈతఁ డీ క్రిందిపద్యమునఁ దనస్వభావమును, నాకాలమున జనులకుఁ గవిత్వమునెడఁ గల భయమును స్వకీయమును స్వకీయశైలిని గన్పఱిచినాఁడు.

"ఘనుఁడన్ వేములవాడవంశజుఁడ దాక్షారామభీమేశనం
దనుఁడన్ దివ్యవిషామృత ప్రకటనానాకావ్యధుర్యుండ భీ
మన నాపేరు వినంగఁ జెప్పితిఁ గళింగాధీశ! కస్తూరికా
ఘనసారాదిసుగంధవస్తువులు వేగం దెచ్చి లాలింపురా."

సుప్రసిద్ధుఁడును, నానారాజాస్థానవర్యటనశీలుండును నైన ఈ కవి కృతులు లేనందున చాటువులంబట్టి "యుద్దండలీలావిలసితముగ", సామాన్యముగ నీ యుగమునకు లక్షణమగు సంస్కృతపదాధిక్యముగలిగి యీతని కవిత ప్రవహించుచున్నదసి మిన్నకుండవలసియున్నది. ఇతఁడు జ్యోతిష విద్యాపారంగతుఁడు, నవితథవచనుఁడు నఁట.

1150 తర్వాత వీరశైవము పుట్టినది. అంతకుముందే [1]మల్లికార్జునుఁడను నైగమికారాధ్య బ్రాహ్మణుఁడు (పూర్వము పశ్చిమ చళుక్యులకడ

దనఁబడు భీమునిస్తుతించు పద్యమొకటి కలదు. ఈ భీమనకవిగాక ఇంకొకండు 'కవిజనాశ్రయ' కర్త గానోపు (కవిజీవితము, ప్రబంధరత్నావళి పీఠిక చూడుఁడు) ఆనుమానికములు నిజములగువఱకు నీతనిని నన్నయకాలనులోనుంచుట మంచిది.

1. ముందు చెప్పినయది నిజమగునేని సరియే. "మాబల" శబ్దమున కర్థభేదమును గల్పించిన కవిచరిత్రకారుని మాట నొప్పుచున్న 1160-వ సం. వచ్చును. ఆంధ్రచరిత్రకారు ననుసరించి చెండవ బల్లిచోడుని కొడుకన్న 1120-వ సంవత్సరపువాఁడగును. ఇదియుఁగావచ్చును. ఎట్లయినను దిక్కనకుఁ బూర్వుఁడు, సోమనాథునికాలమువాఁడు నగుట తప్పదు. కే. శే. లక్ష్మణ

దండనాథుఁడుగా నుండి) సన్న్యసించి శ్రీశైలములోఁ దపస్సు గావించుచు ననేకశిష్యుల కుపదేశకర్తయై యుండెను. ఈతఁడు 1030 మొదలు 1140 ప్రాంతమువఱకు నుండి యుండును. ఈతఁ డనేకవత్సరములు జీవించి యున్నట్లు కనేక నివర్తనములు గలవు. ఏలయన, 1060 ప్రాంతమున నున్న నన్నెచోడుఁడు, ఈతనిని గురువుగాను, కృతికర్తగాను చెప్పుకొన్నాఁడు. 1130 ప్రాంతమున యౌవనదశయందున్న పాల్కురికి సోమనాథుఁ డీతనికి శిష్యుఁడే. ఇతఁడు శివతత్త్వసారము అను కందపద్యగ్రంథమునకుఁ గర్త. అది ఇప్పుడు ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమును వీడి ముద్రణ గాంచుటకు, కీ. శే. కే. వి. లక్ష్మణరావుగారివలన నోచుకొనినది. ఈతనికవిత్వ మించుక యన్వయకాఠిన్యము గలదయినను అనేకులకు మార్గదర్శకమైనది. ఈ జంగము మల్లయ్యతో మండంగి మాదిరాజు సంభాషించినాఁడు. బసవేశ్వరుఁ డీతని బోధనామృతమును గ్రోలినాఁడు. ఇమ్మహాత్ముఁడు శైవవాఙ్మయమునకు బ్రహ్మ వంటివాఁడు. ఇమ్మహనీయుని ప్రథమ కవిశిష్యుఁడు నన్నిచోడుఁడు. నన్ని చోడునకు కర్ణాటకవిత్వ మాదర్శమైన ట్లున్నది. వైని, రాజకవి కావున కన్నడచ్ఛందోవైచిత్ర్యములును, వీరయువకుల బుద్ధివికాసమును, శృంగార రసోత్కర్షమును ఈతని కవిత్వకుఁ బట్టినవి. ఇతనికి మతాపేశమును కన్న సాహితి ఎక్కుడు. బసవేశ్వరునకు ద్వితీయకవిశిష్యుఁడు పాల్కురికి సోమన. ఇతఁడు బాల్యయౌవనారంభముల మల్లికార్జునుని తత్త్వబోధను, ప్రౌఢవయఃపరిపాక ములో బసవ చెన్నబసవయ్యల మతోద్రేకమహిమను వినాఁడు; చూచి

రావుగారివాదము ననుసరించిన మల్లికార్జును లిర్వు రగుదురు. 'శివతత్త్వ సార' గ్రంథకర్త యగు పండితారాధ్య మల్లికార్జునుఁడు, నన్నిచోడుని గురువు మల్లికార్జునయోగి వేర్వేరని యందురు. ఔ నేమో !

1. బసవపురాణమును (శతకకవులచరిత్రలోని) పండితారాధ్యచరిత్ర ము జదువుఁడు.

నాఁడు. ఇతనికి కన్నడ వైదుష్యము సహజము. కావుననే కన్నడకవి సోమరాజు (1222) ఇతనిని "సముదంచదృషభస్తవామరమహీజారాముఁడు" అన్నాఁడు. ఇతఁడనేకగ్రంథములఁ జేయుచుండినవాఁడు. ప్రౌఢవయోంత్యము నుండి బసవపురాణాదుల రచించి గురువైనాఁడు. [1]సంస్కృతమునఁ బండితుఁడై, వేదవేదియై, "అన్యవాదకోలాహలము," "బసవనపంచగద్య," "సోమనాథభాష్యము" నను వానిని రచించెను. "బసవపురాణ," "పండితారాధ్య చరిత్ర"ల ద్విపదగాను, "అనుభవసారము"ను బద్యముగాను రచించెను. [2]ఇరువురి కవిత్వములకుఁ బోలిక లున్నవి.

"నెట్టన నేలకు నింగికి సూత్రపట్ట" నను దానితో నారంభమగు "సోమన్న" ద్విపదతో "నేలయు నింగియుఁ దాళము ల్వాయింప" నను "నన్నిచోడుని" సీసమును బోల్చి చూడుఁడు. ఇర్వురును కవిరాజులే. ఇర్వురును "భాషావ్యుత్పత్తిలో సమధికులే." 1180 ప్రాంతమునకు సోమన్న పరమపదించి యుండును.

మల్లన పావ్రలూరికి కరణము. ఇతఁడు గోదావరీమండలమువాఁడు. బ్రాహ్మణుఁడు. "మహావీరాచార్యుల సంస్కృత గణితసారసంగ్రహమును ఆంధ్రీకరించెను. పద్ధతులే పరివర్తితమై యుండునవి. లెక్క లన్నియు మల్లన్న కష్టించి చేసినవే. సంస్కృతశ్లోకముతో గ్రంథమారంభమైనది. కవి స్తుతి లేదు. శాస్త్రగ్రంథము బద్యములలో నిముడ్చుట కష్ట మని శత్రుజ్ఞు లెఱుంగుదురు. అట్టిదానిని సరసముగ రచించుట, వ్యర్థ పదావళి లేమి ఘటించుట కష్టతరము. అట్లయ్యును మల్లన, సులభమును,

---

1. సోమనాథుని దీక్షాగురువు గురులింగార్యుఁడు; వేదగురువు వేమనారాధ్యుఁడు; కవిత్వగురువు కరస్థలము విశ్వనాథుఁడు.

2. ప్రబంధరత్నావళి పీఠికలో వేటూరి ప్రభాకరశాస్త్రిగారు వ్రాసిన కాలనిషయికచర్చఁ జూడుఁడు.

సుశ్రావ్యమును నగు శైలిని గన్పఱిచినాఁడు. ఇట్టఁ డొక సాహిత్యకృతి నొనర్చియుండినచో విమర్శకు పాత్రుఁ డయ్యెడివాఁడే. శాస్త్రగ్రంథ మగుట నేమి యని చెప్పక కవిచరిత్రకారుఁ డుదాహరించిన పద్యమును పాఠకుల కందిచ్చెదను.

చ. "చెలికి షడంశమున్ బ్రియకు శేషములోపలఁ బంచమాంశమున్
బొలుపుగ దాని శేషమును బోదకు నాలవపాలు నిచ్చి యం
దులఁ దనపాలు దాఁ గొనియె దొమ్మిది జేనలు రాజహంస మీ
నలిన మృణాల మెంత సుజనస్తుత! మాకెఱుఁగంగఁ జెప్పవే."

భారతము పంచమవేద మని ప్రసిద్ధికెక్కినది. అది ఇతిహాసము. చతుర్విధపురుషార్థదాయకమైనది. గాన 'జయ' మనఁబరఁగినది. వేదతుల్యమైనది గాన 'సంహిత' యైనది. వేదములకంటె బరువు గాన భారతమైనది. రామాయణము పురాణము గాదు. క్రమక్రమాగతధర్మోపదేశము[1] గాదు. కేవలము కావ్యము; కవితాక్షీరసముద్రము; రసనందనోద్యానము. పౌరాణికమతావేశియగు 'నన్నియ' కది యంతగా నచ్చలేదు గావలయు. నన్నయచోడునికి భాషాంతరీకరణము వలనుపడదు. సోమనాథునికి మత్తవైరుద్ధ్యము. మల్లనకు శాస్త్రరుచియేకాని, కావ్యరుచి కాఁ బట్టలేదు. ప్రతాపరుద్రుఁడు "విద్యాభూషణుఁడే" కాని విరామము చాలదు. ఇంతకు నతనికి నీతిపైని దృష్టి. కావున, నియోగియు, ప్రభుత్వాధికారవిలసితుఁడు, సరసుఁడు బ్రాహ్మణుఁ డయ్యు శ్రోత్రసంపద వెలయుచున్నది కాన, ప్రశాంతగంభీర శృంగారరసాత్మక మగు రామాయణము భాస్కరుని మానసము నాకర్షించినది. "శాపానుగ్రహశక్తియుక్తుఁ డమలాచారుండు సాహిత్యవిద్యాపారీణుఁడు" యైన భాస్కరమంత్రి తగినవాఁడు కాఁడా? "సారకవితాభిరాము గుంటూరి (కొట్టూ?) విభుని, మంత్రిభాస్కరు మత్పితామహుని

---

1. కవులచరిత్ర.

దలఁచి, యైన మన్ననమెయి లోక మాదరించు, న"న్నని తిక్కన చెప్పకొన వలయు నన్న నితఁడు సామాన్యుఁ డైయుండునా? [1]మంత్రిభాస్కరుని తండ్రి కేతన; త్రిభువనమల్లచోడదేవుని (1155) ప్రెగ్గడ. నెల్లూరి తిక్కనభూపతికి (1216) భాస్కరుని తృతీయ తనయుఁడు సిద్ధన యాప్త సచివుఁడు. తండ్రి కొడుకులకు నిరువదేఁడ్లు భేదము చెప్పినను 1170-1200 లోనివాఁడై కన్నడు నితండు రామాయణము నంతయు రచించెనో లేదో కాని కవిత్వమును బట్టి (హుళిక్కి భాస్కరాదు లెవ్వరి కవిత్వమునకుఁ బోలిక లేమిని, సాహిణిమారుని వనఁబడు పద్యములు ప్రక్షిప్తము లని చెప్పఁబడి కొన్ని ప్రతులఁ గానరానందున, నాశ్వాసాంతపద్యములు, ప్రథమ ద్వితీయాశ్వాసములుగఁ గన్పట్టుటచేతను, గ్రంథాదిని సంస్కృతశ్లోక ముండుటచేతను శైలి పూర్వకవులనే తలపించుటవలనను) ఆరణ్యకాండము నితండు రచించె ననుట సత్యము.

మిగిలినవాఁ డొక్క ప్రతాపరుద్రుఁడు. ఇతఁడు (1140-1196) కాకతీయాంధ్ర ప్రథమచక్రవర్తి. (ఇతని తండ్రియగు ప్రోలరాజుకాలమున నింకను సామ్రాజ్యనిర్మాణము జరుగుచుండెను.) విద్యాభూషణుఁడను బిరుదముఁ గలవాఁడు. సంస్కృత 'నీతిసారరచయిత' యని ప్రతీతి. తెనుఁగు నీతిసారము మన ప్రస్తుతాంశములోనిది. ఇతని రాజకీయశీలమును గుఱించి పరిస్ఫుట మగుచున్న పద్యములోని భావము గనుఁడు.

"ఆజ్ఞ లేని నృపుఁడు నరయఁ జిత్రర్వులో
నున్న రాజుఁ జూడ నొక్కరూప;
యాన ద్రోయు సుతుని సైనసు దండింప
కున్న రాజ్యమేల నుండుఁ జెడక?"

---

1. ఆంధ్రులచరిత్ర. 66-69; 333-339 పేజీలు.

తంత్రజ్ఞతను గుఱించి

"తోడులేక యధికుఁ దొడరుట యంబుధిఁ
గలము లేక యీఁద గడఁగినట్లు."

అన్నాఁడు. ప్రజలను గుఱించి చెప్పుచు

"చేపట్టి విడువవలవదు, భూపతికి కుటుంబమన్న భూమియకాదే"

యనినాఁడు. ఎంత యుదారభావము ! స్వకృత్యమే కృతముగాని భృత్యులపై విడిచి సోమరి గాఁగూడదు రాజను భావముతో

"ఎంత వొదలియున్న నేరండములు జీలు
గులును, దారుకృత్యములకు నగునె?"

యని ప్రశ్నించినాఁడు దూతలను నలంచి కాఁబోలు

"వైరము ప్రియవాదులకును వసుమతి గలదే?"

యని తేల్చినాఁడు. ప్రపంచానుభూతి కలవాఁడు గావుననే

"ధనమును బ్రాతశ్చాయయు,
వనితాజనయౌవనంబు, వఁడిన యన్నం
బును, గడుమూర్ఖస్నేహం
బును నిల నివి యల్పకాలభోగ్యము లరయన్."

అని తర్కించుకొన నిశ్చయించుకొన్నాఁడు. మనమును దానికిఁ దలయూఁప వలసినదే కదా ! నీతి లోకానుభవ ప్రతిబింబము. లోకోక్తులే క్రమముగా నీతు లగుచున్నవి. వైశద్యము లోకోక్తిగుణము. సాదృశ్యభావము దానికిఁ దోడునీడ. కార్యకారణవిమర్శ దాని కాధారము. రాజ, కోశ, రాష్ట్ర, బల, దుర్గ, విద్వజ్జన, భృత్యాదిపద్ధతులను నిజానుభవముతో విమర్శించి, తేల్చనుగాని రాజనీతినే యండఁగొని యుండఁడు. సహజములగు నుపమలతో భావములను బెంపొందించినాఁ డనుట యిటని గ్రంథపాశస్త్యము. ఇటని

కటకతోఁబాటు కర్ణాట, కాంధ్ర సంస్కృతభాషలయం దిత్తనికిఁ గల యభిమానమును, పాల్కురికి [1] సోమనాథున కితఁ డిడిన యగ్రహారములను, నిఁక నీ సామ్రాజ్యధౌరంధర్యసాహితీ పటిమలను స్మరించి ధన్యుల మగుదుము గాక!

ప్రతాపరుద్రునిఁ దడవ్వటలో మహామండలేశ్వరుఁడు బద్దె [2](భద్ర) భూపతి స్మృతికిఁ దట్టినాఁడు. కాలమున నెట్లో కాని కవిత్వంలో నీ యిరువురు నొకే శాఖలోనికిఁ జేరినవారు. (ఇఁకడు 12-వ శతాబ్దిని దాటి 13-వ శతాబ్దార్ధము వఱకు జీవించి యున్నట్లు నిదర్శనము లుండుటచేఁ దిక్కన యుగమునకుఁ జేరినవాఁడనవచ్చును. కాని, వాజ్ఞ్మయ సామాన్యలక్షణమును బట్టి వాజ్ఞ్మయయుగ మేర్పడి ఖండితముగా నిన్నవ సంవత్సరమునుండి యింత వఱకే యని చెప్పుటకు వీలులేనందునను, రాజకవి యగుటవలనను, ప్రతాపరుద్రుని ప్రక్క నుండఁదగినవాఁడు.) బద్దెభూపతి, 'పరభైరవ, నన్నెచోడ

---

1. ఇతనిని గణపతికాల మని కాసె సర్వప్పన్వీపద చెప్పెడు. కాని సోమన కాలమువాఁడు ప్రథమ ప్రతాపరుద్రుఁడే.

2. "సన్నయగంధవారణంబునకు" నను నుపమాన్వితమగు పదంబు నన్నయవారణుఁ డని దేఁచి కవిచరిత్రకారుఁ డెట్లో 1240-50కి బద్దెన నీడ్చెను. 1116 లో నున్న సూరనసోమయాజికి పౌత్రుఁడైనంతమాత్ర మున సిద్ధయమంత్రి 1250 వాఁ డగునా? తాతమనుమలకు నూఱేండ్లు భేదమా! దీని నాధారముగఁగొని చర్చింపవలసినదే లేదు. శాసన మున్నది. దానిలో 1261 లో బద్దెన యున్నట్లు నిశ్చితమైనది. బిరుదావళి సరిపోయినది. ఇది భద్రభూపతి యవసానకాలము గావచ్చును. కవిత్వము సహజముగ యౌవనప్రౌఢవయస్సులలోని దగుట ప్రతాపరుద్రుని తర్వాత 13-వ శతాబ్దియాదిని గ్రంథము రచితమై యండనగును. ఉదాహరణపద్యములను కవి చరిత్రలో చూడుఁడు.

నరేంద్రా, నన్ననగంధవారణా' యను వివిధనామములతోఁ దన్నే సంబో ధించుకొని 'నీతిశాస్త్రముక్తావళి' యను గ్రంథమని యాంధ్రలోకసర్వస్వము నకుఁ బరిచిష్టమైన సుమతిశతకమును రచించెను. ప్రతాపరుద్రుని నీతిసారము లోని పద్యములకు 'నీతిశాస్త్రముక్తావళి' లోనివానికి దగ్గఱి పోలిక లున్నవి. ఇతఁడు తన గ్రంథమును బద్దెన నీతి యనియు, ప్రతాపరుద్రుని గ్రంథ ముతో పాటు పఠింపఁదగిన దనియుఁ జెప్పుకొనియె. ఇతని * 'సుమతిశతకము' లోని పద్ధె మొకటియైన నేర్చుకొనని యాంధ్రుఁ డొక్కఁడును నుండఁ డనవచ్చును. ఇతఁడు వ్రాసిన రెండవగ్రంథము మిగుల సులభమైనను పేల వముగాని యల్లికతో నొప్పారును. విసుట కింపు గొల్పును. పదములమృదు త్వము భావరమ్యత వెలయుచున్నవి. మహామండలేశ్వరుఁడై, చోళ చాళుక్యాస్తమయము, కాకతీయోదయము చూచినవాఁడు కావునసే యిట్లనియె :

"ఉ. ఎత్తినకాలకాని సిరి కెన్నఁడు నిచ్చినకాల నిల్వఁగాఁ
జిత్తము లేదు గాన సిరిఁ జెందినవాఁడ పరోపకారముల్
హత్తిఁ గడంగి చేయుఁ డెడరైన బదంపడి వేఁడుకొంద మ్మ
చిత్తమె కాని యిత్తమను చిత్తము పుట్టునె యెట్టివారికిన్."

"కోఽతిభార స్సమర్థానాం, కిం దూరం వ్యవసాయినాం."

అను శ్లోకార్థమును.

"దూరము వ్యవసాయకులకు,
భారంబు సమర్థులకును వసుమతిఁ గలదే."

యని 'మహారాజ ప్రతాపరుద్రుఁడు రచింపఁగా దానిలో మొదటిచరణమునకు

"పటుశ్వమగలవానికిఁ గొలువు తద్ద కురంగట"

యని బద్దెన వ్రాసెను. "కిం దూరం వ్యవసాయినాం" అనుటకు

---

* ఇప్పుడు ప్రచారములో నున్న సుమతిశతక మితని రచనయైనట్లు తోఁచదు.

† ఇదియే నీతిశాస్త్రముక్తావళి.

"దూరము వ్యవసాయకులకుఁ గలదే" యని వ్రాసినదానినిఁ బోల్చి చూచి బద్దెన పలుకే యర్థ సులభమై యొలిచిన యరఁటిపండువలె నుండ లేదా? ప్రతాపరుద్రునికడ రాజనీతిలోఁబలె కవితలోను సంగ్రహరచన. బద్దెన కర్థపుష్టిపై దృష్టి. సంగ్రహరచనలోను సమర్థుఁడని 'సుమతిశతకము' చెప్పుచున్నది. ప్రతాపరుద్రునందు రాష్ట్రవిమర్శనము. బద్దెనలో రాష్ట్ర ప్రజావర్తనములు రెండును గలిసినవి. రాష్ట్రప్రజాతత్త్వములతో వేదాంత తత్త్వమును జేర్చి స్థిరకీర్తిఁ గనుట వేమనయోగికి లభించినది.

3. కావ్య విమర్శ

ఈ యుగమునకుఁ జెందిన నన్నయ, మల్లన, నన్నెచోడ, భీమన, సోమనాథ, ప్రతాపరుద్ర, భాస్కర, భద్రభూపు లైన దిమండియును. నాంధ్రమహాగ్రంథప్రథమయుగమున దనేకశతాబ్దములకుండి యణఁగి మణఁగి యొక్కసారిగ సాక్షాత్కరించిన యాంధ్రవాఙ్మయ రాజీమణికి అష్టప్రధానులువోలె నున్నారు. నన్నయ పురోహితుఁడు. మల్లన శోశాధికారి. ప్రతాపరుద్రుఁడు యువరాజు. భాస్కరుఁ డమాత్యుడు. నన్నెచోడుఁడు దండనాథుఁడు. భీమనకవి సేనాంగమంత్రి. బద్దెన నర్మసచివుఁడు. సోమనాథుఁ డేమి? "శుక్రనీతిసారము" చొప్పునఁ బేర్లు పెట్టిన సరిపోవునేమో? పాఠకులు నిర్ణయింతురుగాక!

1 "ఛందోనిబంధనచాతురీధౌరేయుఁడు"ను, "వాక్సంతోషితదక్ష నాటీమహాస్థాన భీముఁడు"ను" నగు భీమనకృతులు దొరకలేదు. ప్రతాపరుద్ర, భద్రులనుగురించి చర్చించుకొంటిమి. మల్లన శాస్త్రకవి. ఇఁక మిగిలినవారు నన్నయ, నన్నెచోడ, సోమనాథ, భాస్కరులు. వీరి కృతుల నించుకఁ దిలకింతముగాక!

---

1. చూడు కవిరాక్షసుని విషయము.

"వాచా మాంధ్రమయీనాం యః ప్రవక్తా ప్రథమోఽభవత్,
ఆచార్యం తం కవీంద్రాణాం వందే వాగనుశాసనమ్."

నాఁగ నుతింపఁబడిన నన్నయయొక్కకృతిని నేను విమర్శించుటయా? ఈగ్రఁడు వ్రాసిన వనఁబడునవి: [1]చాముండికావిలాసము, [2]ఇంద్రవిజయము, లక్షణసారము, [3]రాఘవాభ్యుదయము, [4]ఆంధ్రశబ్దచింతామణియునై యున్నవి. ఇవేవియును నన్నయకవివి గావనుటవలన, నింకను కవిత్వమునుబట్టి ఇవేవియు శ్లాఘింపఁబడనందున వీనిని స్మరింపనక్కరలేదు. భారతములో మూఁడు పర్వములు నన్నయకృతములు (మూఁడవపర్వములో సగము ఎఱ్ఱనది. ఆ భాగము తప్ప)

"ఆ మూఁడు పర్వములలో
నా మాన్యుఁడు నుడువు తెలుఁగు లరసికొని కృతుల్
దా ము రచించిరి తిక్కసు
ధీమణి మొదలైన తొంటి తెలుఁగు కవీంద్రుల్."

'ఆ మూఁడుపర్వముల రచనకు [5]కవీభవజ్రాంకుశుఁడు, సంస్కృత, ప్రాకృత, పైశాచి, కాంధ్ర, కర్ణాటభాషా కవిరాజశేఖరుఁడునగు. [6]నారాయణభట్టు

---

1. ఈగ్రంథమున నన్నయ యుగలక్షణములుగాక తద్విరుద్ధము లుండుటచే బరిత్యాజ్యము. 2. ఇంద్రవిజయ లక్షణసారములు నన్నయరచిత మనఁబడుచున్నవి. 3. రాఘవాభ్యుదయము మృగ్యము. 4. దీనిని పూర్వలాక్షణికు లుదాహరింపక అప్పకవిమండి ఇటీవలివారే పేర్కొనుట చేత, నన్నయ తరువాతి లాక్షణికులు దుదాహరింపఁబడుటచేత, కొన్ని భారత ప్రయోగవిరుద్ధము లుండుటచేత, నన్నయభట్టీయమును తన గ్రంథమునకు ముందటి దని కేతన పేర్కొనఁడు గావున, నీ వ్యాకరణము నన్నయది కా దన బడినది. (చూడుఁడు: కవులచరిత్ర.) 5. సందంపూడి శాసనము. 6. నారాయణభట్టు, మల్లికార్జునపండితుఁడు వాసవవంశసంభవులు. ఇరువురకును బాంధవ్య ముండెనేమో!

"పాకశాసనికి భారతఘోరరణంబునందు నారాయణునట్లు
దన కిష్టుఁడుగ సహాధ్యాయియు నై"

భారతరచనకుఁ దోడ్పడినాఁడు. (కృతిలోఁ దోడ్పాటన్న సగము కష్ట మని తత్‌జ్ఞులు తప్పక యెఱిఁగియుందురు కాన, భారతమును స్మరించునప్పుడు నారాయణభట్టును విడుచుట దోష మగుచున్నది.) నారాయణభట్టు మన కృతజ్ఞతలో నెన్నవవంతున కర్హుఁడో చెప్పఁగాకున్నది.

కావ్య ముత్పాద్యము (Original) కాదు. కావున విషయసంబంధులగు భావములనుగుఱించి తలపెట్ట నక్కఱలేదు. మిగిలినది శైలి. [1]శైలి సాహచర్యముచే భావము నూఱి, విషయము సొంతమైపోవుట మహాకవి లక్షణము. కాళిదాసుని 'అభిజ్ఞానశాకుంతలములో,' షేక్స్పియరు 'హామ్లెట్' నాటకములో నిదిపుడే పరిస్ఫుట మగుచున్నది. కాని నన్నయలో నా చమత్కృతి యంతగా లేదు. విషయము భాషాంతరీకరించిన ట్లుండమియే కదా సొంతమైనట్లు! ఇది స్వవచనవ్యాఘాతము కదా! యని శంకింపకుఁడు. స్వచిత్తవృత్త్యనుకృతి యగుశైలీపాటవముచేఁ గల్గు సంస్కారమువలననేకాక, తాదాత్మ్యమువలనను భావము, తదంగమగు విషయము మాఱును. ఆదిభాషలో భారతరచన మనర్గళధారానిబిడమైనది; ప్రశాంతమనఃప్రదర్శకమైనది; నానావిషయ విపుల మైనది. బ్రాహ్మణుఁడయ్యు నుద్ధురరణభూమిని సందర్శించిన వ్యాసుఁడు కవి. తెలుఁగుభారతరచన మవిచ్ఛిన్న వాక్ప్రవాహము గలది;-ప్రశాంతగోదావరీగర్భమున ప్రతిధ్వను లీనినది. వివిధభాగ్యకరమైన రాజమహేంద్రుని కాలము! విపుఁడయ్యును, రాజకీయకార్యముల నెన్నింటిలోనో పాల్గొన్న నన్నయ కవి! వ్యాసుఁడు నన్నయలో నైక్య మొందియుండె ననుట సాహసము కాదు. సులభగ్రాహ్యమైన సాంస్కృతిక

1. ప్రథమఖండము (అ) శైలి నిర్వచనమును జూడుము.

శైలియు" దానిలో నతిమనోహర నిరర్గళవాగ్వేగము నన్నయదే! సముద్రుని వెన్నంటి

"అలఘు ఫణీంద్రలోక కుహరాంతరదీప్తమణిస్ఫురత్ప్రభా
వలి గలదాని, శశ్వదుదవాసమహావ్రతశీతపీడితా
చలమని సౌఖ్య హేతువిలసద్బడబాగ్నిశిఖాచయంబులన్
వెలిఁగెడుదాని,"

భార. ఆది. ఁ. ఁలఁ.

నను సమాసము లెట్లు పరుగిడినవో చూడుఁడు. ఇట్లు పరుగిడు ధారయే

"బహుపవనపాదపాబ్ధికులపర్వతపూర్ణసరస్సరస్వతీ
సహిత మహామహీధర మజస్రసహస్రఫణాళిఁ దాల్చి దు
స్సహతరమూర్తికిఁ జలధిశాయికిఁ బాయక శయ్యయైన య
య్యహిపతి దుష్కృతాంతకుఁడనంతుఁడుమాకుఁ బ్రసన్నుఁడయ్యెడున్.

భార. ఆది. ఁ. ఁంర.

అనుటలో నెంత గంభీరమైనది? ఆ గాంభీర్యమే

1 'ఏల యమ్మని నాకు నిచ్చె నిమ్మంత్రమిమ్మంత్ర శక్తియే నెఱుఁ
గంగ వేఁడి'యేల పుత్రకుఁ గోరి యెంతయు భక్తి నిసుఁ దలం
చితిఁ బ్రీతి నిసుఁడును నాకు, నేల సదోగర్భ మిచ్చెఁ?"

భార. ఆది. ఴ. ఁలఁ.

నను కుంతీవిలాపములో మిశ్రమై పాత్రోచితభావప్రకటనకు దొరకొన్నది. ఈ పాత్రోచిత మిశ్రవాగ్విన్యాసమే శకుంతలకళ్లలో "ఏచి తలిర్చి"న లతా కుంజములలో దాఁగుడుమూఁత లాడినది. పిదప నలోపాఖ్యానములో "తలిరులపాన్పులన్, చందన చారుచర్చలన్" బొంపిరివోయినది. అసభ్య

---

1. ఈ కుంతీవిలాపమును నన్నయ యొక పద్యమున ముగింపఁగా నెఱిగిన యనేకపద్యములు చేసె. అని యర్థపుష్టములైనను పదాడంబకముఁ జూపక మానవు.

శృంగారమునకుఁ దావే లేదు. "శుచి సౌందర్యములు నిత్యసంయోగము" లన్న లాక్షణికోక్తి కీతని శృంగారరస మాదర్శము. శృంగారవర్ణన మౌచిత్య శోభితము. ఈ శృంగారమే యొకచోటఁ "గలసి యాడు - చున్న యెలు కలుఁ బిట్టలు నొండుఁ సహజ, వైరివర్గంబులయు సహవాసము"ను "జూచి మునిశక్తి కెంతయుఁ జోద్య మంది" యనుమాటలో నెంత శాంతిమయ మైనది? జనమేజయ సర్పయాగములోని సభాషణాసహ్యము, కథాగమనస్వీకరణము చూడుఁడు. ఇతని "ప్రసన్నకథాకలితార్థయుక్తి" కన్నడము. 'దృశ్య లక్షణము లన్నియుఁ బట్టఁబడినవి. ఘటులలే శకుంతలాచారిత్రము, నలకథ, కిరాతార్జునీయము, సౌగంధికాపహరణము మున్నగుచోట్లలో 'ఇతివృత్తము' కన్నులకుఁ గానవచ్చుచున్నది. కావునే భారతారంభము నన్నయవంటిప్రతిభాశాలికి చేపడుటఁ మన యదృష్ట మనవలసియున్నది. ఇతని కవితాస్రవంతి వాటిలింగములచుండి ధవళేశ్వరమువఱకుఁ బాఱుచున్న గోదా వరివలె. ఏల యన నాదిపర్వములో నతుకులు గొన్ని దిద్దుకొని, సభాపర్వ మున నిస్సారముల నరిచేసికొని రాజసూయాంద్రమున నేపారి, కుచుచూపు మేరలో నారణ్యకాండమున నిడుపసంబు నొందియు నెట్టో మఱుగుపడినది. తరువాత [illegible] గానవచ్చుచున్నది. శేషానుప్రాణితములు [illegible] వెల్లివిరి

నన్నెచోడుని కుమారసంభవము పండ్రెండాశ్వాసముల కావ్యము. కాళిదాసోద్భటుల కృతుల ననుసరించినది గాన నిదియు భారతమువలె ననుత్పాద్యమే. కాని, మూలానుకృతి నియమము లేక స్వతంత్రరచన యగుటవలన మిశ్రమ మనవలసి యున్నది. ఈతని పద్యములలో "ఓ మ్మునం జేయుడి నిద్రవోయిరి" "ఱఅపోఅగు" "తొడి" యను ప్రయోగములు నన్నయ నీతఁ డెటుంగి యుండిన్కనో, లేక తద్భారతము నీతఁడు చదివి యుండు టనో సూచించుచున్నవి. ఈతని పద్యములు భారతమున కన్నను సంస్కృత భూయిష్ఠము లనవలయును. కొంత కాఠిన్య మట్టిచోట్ల నున్నను పదసౌకర్యము వెలయుచున్నది. భారతప్రయోగము లున్నను, మొత్తము పైని కవి కర్ణాటకగ్రంథపఠనము మిక్కిలి గలవాఁడై తత్కవిత ననుసరించినట్లు స్పష్టమయ్యెడిని. [1]ఇతని పోకలను సమకాలికులో తర్వాతివారో యగు కన్నడ కవులు కొందరు నేర్చుకొనిరి. (1105 లో నున్న నాగచంద్రుఁడట్టివార లలో నొకఁడు కావచ్చును.) వేంచెయొళ్, కండవడము, కొలవేళ్లు, వెంచలు మున్నగు పదములు దొర్లినవి. ఎఱుదనేరలి, పోండిగ, మూండు, ఊంగు టము ఊన్నాతఁడు మున్నగు చిత్రప్రయోగములు చిక్కుకొన్నవి. గణపతి

---

1. కవిచరిత్ర[illegible] కన్నడ[illegible]ల్లుని

(1127

జనన, సతీదహనములతో రెండాశ్వాసములు ముగిసినవి; పశుపతితపము, పార్వతీకృతశుశ్రూష మూడవయాశ్వాసము; వసంతాది పరివారసన్నాహము, రతి వలచుని యుగ్రని బలమును బ్రశంసించుట, పార్వతీసాన్నిధ్యమున మిషగా గల మదనాటోపము. కామదహనము, నాలుగయిదాశ్వాసములు నైనవి; పార్వతి నడక సౌందర్యముతో ఆటవిక స్త్రీరూప సౌందర్యముతో బుషికుమారికాలావణ్యముతో గౌరీవసగౌరీరూపసామ్యనిరూపణముతో జిగిమీఱిన షష్ఠసప్తమాశ్వాసములు పార్వతి తపస్సును వర్ణించినవి. తక్కిన యాశ్వాసములు పార్వతీవివాహ, కుమారోదయ, తారకాసురసంహార, విశ్వకల్యాణములతో నిండుకొన్నవి. ఇతని వర్ణనాదులత్యద్భుతములు. "మెఱుఁగిచ్చి తీర్చిన" సజీవచిత్రములు. ఈ మహాకవి కవిత్వములో "పొలసి+ఆడు = పొలసాడు", "తొడరి+ఆడు = తొడరాడు" ప్రభృతి క్ష్వార్థక సంధులును, శసప్రాసయు, "పుడమిపుడుట" అనుప్రయోగమును "ఆచ్చెరు" వను నపరూపమును బొటింపఁదగినవి కావు. విషయనివేదనమైనది.

శైలి ప్రబంధలక్షణ సామాన్యమైనది. ఒక్కచో "హరహాసాకాశగంగాత్యమల జలమరాళాబ్జనీహార"ములతో నర్థపుష్ట మగు పదాడంబరమునతులఁదూఁగి, "ఱిక్కతలకు మొగములు రెండైనపగిది," "ప్రియులగాఢాలింగమునకుఁ జిక్కి" "వీఱిడిపాఱుఁడు వీఁడు సర్వావధ్యం డెడసేయకుండు, శివదూషకు నాలుకఁగోసి యుప్పు నింపు"డని, మఱొక్చోట్ల మునకుఁ బొల్పడి, "ఏసియు వైచియుఁ బొడిచియుఁ గేశాకేశిం జెనఁగి;" "యతనికి నీకు హస్తిమశకాంతర మెమ్మెయి," నన్న రతిసాంత్వవచనంబులతో మెత్త నయి, "దొలఁకాడ మిన్నేరు వెలికిరిసెనో" యున్న ట్లున్న వెన్నెలలో నోలలాడినది. కాన నీక్రిందిఫలితార్థము లిందు లేలినవి. భావి త్రిఱంగకావ్యప్రబంధలక్షణము లన్నియు నించుమించుగా నీ శైలియుందుఁ గలసి యున్నవి. అంత్యప్రాసలు, స్త్రీప్రత్యంగవర్ణనలు, విపులభావప్రకటనలు నిండు

కొన్నవి. నన్నయ పురాణకవితకు మార్గదర్శి యయ్యెను. తర్వాత తిక్కన, మారన, ఎఱ్ఱన, సూరన, నంది మల్లయ్య, ఘంట సింగనలు పురాణకవితాస్వీకారణిని బెంపొందించిరి. నన్నెచోడుఁ డటులనే కావ్యప్రబంధకవితాపద్ధతికి మార్గదర్శి యయ్యెఁ. దీనికిఁ జేరి శ్రీనాథుఁడు పెంపుఁ గూర్చెను! పెద్దన విపులీకరించెను; తర్వాత భట్టుమూర్త్యాదులు శ్లేషను జేర్చి కూర్చిరి; మార్చిరి; ఇంకను నర్వాచీనులు చెఱిచిరి.

పాల్కురికి సోమనాథుఁ "డప్రమాణ బసవద్విపద పురాణ" మని బ్రాహ్మణు లీసడించుకొన్నను విడువక ప్రతాపరుద్రునిఁజూచి, శత్రులఁ జయించి, యగ్రహారములు సంపాదించి, ద్విపదనే వృద్ధిచేసిన ఘనుండు. "ఆరూఢగద్య పద్యాదిప్రబంధ - పూరితసంస్కృతభూయిష్ఠరచన, మానుగా సర్వసామాన్యంబు గామి - జానుదెనుఁగు విశేషప్రసన్నతకు, నట్టులుగాక కావ్యప్రౌఢి పేర్మి-నెట్టన రచియింప నేర్చినఁ జాలు, నుపమింప గద్యపద్యాదాత్తకృతులు ద్విపదయు సమము" అని యా కాలపుటూహను సంస్కరించినాఁడు. సమకాలికుల యభిప్రాయమున కెదురీదినాఁడు. కవిత యేరూపమున వ్రాసినను ఒకటే యని యుద్ఘాటించినాఁడు. సమర్థులకు కార్యసిద్ధి సత్త్వమునందుండునే కాని యుపకరణముల లేదుగదా? చంపువులకన్న ద్విపదలో నొక విశేష ఘన్నది. ద్విపద పాటగాఁ బాడుట కనుకూలమైనది. అనుష్టుప్పుతో నారంభమై, వృత్తముతో మాఱి, గద్యపద్యవిమిశ్రముగా చంపువులో పర్యవసించిన సంస్కృతసారస్వతము నన్నయాదు లవలంబించిరి గావున, తెలుఁగుభాషయు, ప్రాసములు, ఛందము, చంపువులకుఁ బూర్తిగా నవకాశ మిచ్చినందునను, పురాణములు పఠనమున కుద్దేశింపఁబడి వ్యాఖ్యానముల కాస్పదములు గావునను, నాటకకళ చంపువులో నిమిడి యుండుటవలనను, చంపువులే ప్రధానముగా నుండు నవసరమున సోమన్న ద్విపదలో రచించు టేమి బాగందురా? సోమన స్వకృతత్రయము; కర్ణాటక

భాషాభిజ్ఞతయం దసమానుఁడు; నూతనమతోద్రేకసంపూరితుఁడు; వైలక్షణ్య ముప్పఁగాని యాకర్షణము గలుగ దని యెఱింగినవాఁడు. ఇంతకును మత వ్యాప్తి, పామరజనానుకూల్యము. స్వమతచరిత్రరచనోత్సాహము ముప్పిరిఁ గొన, కావ్యసిద్ధికై యాలోచించిన వివేకశాలి. గీర్వాణమున కనుష్టుప్పు వలె, తెల్లనకు ద్విపద యాది, యాధారము నని గ్రహించెను. కాన, ద్విప దంలో "పండితారాధ్యచరిత్రము"ను, 'బసవపురాణము'ను రచించినాఁడు. సామర్థ్యనిరూపణనిమిత్తము కాఁబోలు పద్యములలో 'అనుభవసారమును' వ్రాసెను. విపులవర్ణనావైశద్యపటిష్ఠ మగు 'చిత్ర' ప్రదర్శనకౌశలమును, తేటతెనుఁగులొలుకు కులుకుందనమును, పాదములలో నర్థపటిమతఁ జేసిన విజుపుఱుకు, జాతీయములగు నుడికారముల సొంపును, నేటికాలమున వేంకట పార్వతీశ్వరుల రచనములఁ గానిపించుచున్న ఏకపదపునఃపునరావృత్తియును నిత్రని కవితలోఁ గుమురుకొనినవి. పాత్రముల కుచితములగు భావములను భావోద్దీపనమును జేయఁగల పదముల వన్నెచిన్నెలను నితఁ డసమాన ప్రజ్ఞతోఁ బ్రదర్శించెను. ఆంధ్రమున నాద్యమైన యనుష్టుప్పువంటి ద్విపద గంగావాహిని యజ్ఞాతమగు ప్రాచీనాంధ్రసారస్వతాంబరంబున నెట డాఁగి యుండెనో మన మెఱుంగము గాని, శివజటాజూటమునుండి - వెలువడినట్లు, సోమనాథుని బసవపురాణ, పండితారాధ్యచరిత్రలద్వారా, అనర్గళముగఁ బ్రవహించినది. ఆ గడుసుపోకలను, ఆ భావతరంగములను, ఆ జాతీయముల మర్మరధ్వనులను, తర్వాతికవులలోఁ బెక్కుఱు సంగ్రహించికొని రనుట వాస్తవము. ఇతని ద్విపదలో

"తొలికోడి కనువిచ్చి నిలిచి మై మ
జలజల ఱెక్కల సడలించి నీల్గి
గ కు

లెక్కించి మెడసాచి నిక్కి మి న్నూచి
కొక్కొరో కుర్"

అని కూఁత వెట్టి కవులను ప్రబోధించినది. చౌర్యద్యూత్యవిటత్వప్రభృతి వివిధ విషయములను, తన కాలములోని చండాల యాదవ [గొల్ల] ప్రముఖజాతి వేషముల నితండు వర్ణించి యుండు విధానము జూచిన నితని సర్వాకష ప్రజ్ఞ ఎవరికేని గోచరింపకపోదు. ద్విపదకవితలోఁ బ్రాసయతిని జూపి స్వాతం త్ర్యమును గాన్పించిన దిట్ట. ద్విపదకవిత్వము నల్లువా రెల్లరు నితనికిఁ విద్య నభ్యసింపవలసినదే! శ్రీసీతారామాచార్యులఫక్కి కితఁ డైదవతరగతిలోఁ జేరియున్నను, కవిసార్వభౌములలో నితఁడు సేరఁదగినవాఁ డనియుఁ, నీ యుగంబున నీతఁ డొక్కరీతిగా నధ్యక్షుఁ డనియుఁ దీర్మానింప నగు.

ఇతని కవిత "మధురోక్తి లింపడర, మెచ్చులు దీటుకొనంగ, నర్థ సంపద దళుకొత్త సొంగముగ పామరుల యుల్లములు పల్లవింప" నెగడినది. ఒక్కొకచో

"దానానేకమహాతపోనిచయ సద్ధర్మాఘతీర్థాఖిల
స్థానస్తోమజపవ్రతప్రణుతయజ్ఞవ్రాతమంత్రోక్త ని
త్యానుష్ఠానవితాన"

నిరసనములలో దీర్ఘముగా సాగిపోయినను సాధారణముగా చిన్న చిన్న సులభ సాంస్కృతిక దేశీయసమాసములుగా నెడతెగని ధారాశుద్ధి గలది యీతని శైలి. "పెద్దలజేఁడు, పెన్నిద్దుల మొదలు, బుద్ధులపోక, విబుధనిధానంబు, అమితవచోరాశి, సుమనోనురాగుఁ" డగు జంగమదేవర యితనికి గురుఁడు. "బసవ కింకరుఁ" నవి. ఈ వ్యములు సుప్రసిద్ధములై కన్నడింపఁబడి బడినవి. ఇతఁడు గౌరన, కోనేరు కి విద్యా

ఇంక నాచనసోమన, పోతన, మడికి సింగనాదు లే ఫక్కీకిఁ జేరినా రను ప్రశ్న పుట్టకమానదు. వీరు భాస్కరునితో నారంభమైన విపులకావ్య కవితకుఁ జేరినవారు. భాస్కరుని కవిత్వము ప్రబంధముల తలత్రిప్పుడు వర్ణనలకుఁ బోలేదు కాని, ప్రబంధములకు సంబంధించిన యలంకృతులను మాత్రము గైకొన్న దనవలయు. ఇతని రచనలు ప్రబంధములలోని వర్ణన లలంపునకుఁ దెచ్చునే కాని, హద్దులేని కష్టలబ్ధధారాసహ్యాతకుం బొల్పడి సందర్భౌచితిని విడువలేదు. పురాణకవితలో సందర్భౌచితియు, రసావేశమును బెనఁగొనినవి; రెండుగా చీలిపోయిన పిదప వస్తువిషయమే విస్తృతమై వర్ణ నమే లక్ష్యమైపోయి, యష్టాదశపర్వములు శాసనములై శుద్ధప్రబంధముల సృష్టించినవి. అంతటితోఁ గవిత యూగి 19-వ శతాబ్దియందుఁ బూర్తిగా దృష్టి గద్యముపై నిగిడ్చినది. ఆ గద్యమున కాది నన్నయభారతములోని సలలిత వచనభాగములే! చిన్నయసూరిగ్రంథముతోఁ బోల్చినవారి కీ యుగమునందే గద్యరచన కాది యని తేటపడుచున్నది.

భాస్కరుఁడు వ్రాసిన యొక్క పద్యమును జూడుఁడు :

"పుణ్యచరిత్రుఁ డత్రిమునిపుంగవు వీడ్కొని రాముఁ డంచితా
గణ్యగుణాభిరాముఁ డుపకంఠమునం జని కాంచె దండకా
రణ్యము సిద్ధసంయమివిరాజితచారుతపోఘుజాత స
త్పుణ్యము, నిర్మలాంబువరపుష్కరపూర్ణసరోవరేణ్యమున్."

ఆ పోతన్న తలంపునఁ దట్టుటలేదా? పద్మపురాణకర్త మడికి సింగన్న స్మృతికి రాఁడా? ఇది కేవల శబ్దచ్ఛాయ. శ్రీరాముఁడు విరహవేదనాతురుఁ డైన సందర్భమును జదువ్రాఁడు. మాయామృగంగకథనముం బరిపుఁడు. [1]జిగిబిగి

---

1. "పాటితదుష్టసత్త్వవనవాటిక" మొదలగు పద్యము లుత్పన్న ములై యివి యతని యితర కాండపద్యములా యనిపించును. సత్యము.

గల్గిన రసప్రవాహములు పాఱుచున్నవి. ఇట్టి పోలికలే కవి నాచన సోమునివి.

నాచనసోముని దివ్యమూర్ధమును మృదులముఁజేసి సాంగోపాంగము చేసినాఁడు పోతన్న. మువ్వురిధారలను బోల్చుఁడు. భాస్కరుని [1]కవికవి యన్న సాహసోక్తి కానేరదు. కావుననే భాస్కరుఁడు "సకలసుకవిజన విమతయశస్కరుఁ" డైనాఁడు.

౮. యుగలక్షణిసమన్వయము

1. ఈ కాలమున కవులకు గ్రంథాదిని సంస్కృతశ్లోకమును వ్రాయుట యాచారము. [తర్వాతి కవులలో విన్నకోట పెద్దన ఈపద్ధతిని బాటించెను.]

2. మధ్యాక్షరాలు విశేషముగా వాడుకలో నున్నవి.

3. సీసపద్యములు ప్రాసయతితో మొదలిడిన ప్రాసయతితోను, ఆద్యక్షరయతితోఁ బ్రారంభించిన నాద్యక్షరముతోను, పద్యాంతము వఱకు నుండును గాని మిశ్రిత మగుట లేదు. [చూ. నన్నయ సీసములు.]

4. ఆంధ్రవాఙ్మయములో నున్న నవవిధకవిత్వములలో నాటింటికి నీ యంగములో దిట్టము లగు పునాదు లేర్పడినవి.

---

1. 'కవికవి' యనుట 'సకలసుకవిజనవిమతయశస్కరుఁ' డనుటలోనే సిద్ధించినది. రసవిస్ఫురకవితావిలాసము' గలవాఁడనియే కాని నన్నయాదుల కన్న ఘనుఁడని తారతమ్యబుద్ధితో 'కవికవి' యని చెప్పలేదు.

'స్పెక్‌సర్' కవికవి యనఁబడెను; గాని 'ఛాసర్' కంటె గొప్పవాఁడందుమా? లేదు.

[1]పురాణ; విపులకావ్య, కావ్యప్రబంధ, ద్విపద, [2]శతక, గద్యకవితలు పేరొక్కనఁబడినవి. వీరగీత, నాటక, గేయము లుండెనో లేదో మనకుఁ దెలియదు.

5. సాధారణముగాఁ బ్రతిభకన్న వ్యుత్పత్తి యెక్కువగాఁ గన్పడుచున్నది. పాల్కురికి సోమనాథుని పండితారాధ్యచరిత్రాదులు దక్క స్వతంత్రప్రపంబును జాటు గ్రంథము లేవీ? గ్రంథములించుమించుగా నన్నియు ననుత్పాద్యములే.

6. సోమనాథ, నన్నెచోడులు షష్ట్యంతముల నారంభించిరి.

7. వాఙ్మయరంగము గోదావరీతీరము, రాజమహేంద్రవరము.

---

1. పురాణ, విపులకావ్య, కావ్యప్రబంధములు వరుసగా Myth, Epic, Romance లను బోలి యుండును. తెలుఁగులో లక్షణమిశ్రణము ఘటిల్లినందున, నవియే ఇవి యనుటకు వలనుపడదు; కాని, తత్తద్భావములు ప్రాధాన్యము వహించి యుండును. జాతులు భిన్నములు; వాఙ్మయములు నటులే.

2. శతకకవితకు సుమతిశతక ముదాహరణము. ఈయుగమున నాధ్యాత్మికసంపద నగ్రగణ్యుఁడు, పండితైంద్రుఁడు నగు 'పండితారాధ్యుని' శివతత్త్వసారమును శతక మంద్రు. సోమనాథుని వృషాధిపశతకము చక్కని ధారతో నెసఁగుచున్నది. ద్విపదకవితకుఁ బలె శతకకవితకు (నొకే మకుటము గల నూఱుపద్యముల కృతిరచనకు) నితఁడే ముఖ్యుఁడనవలసియున్నది.

ఎ. కాకతీయయుగము : (1201—1360)

౧. సంఘచరిత్ర

ప్రథమప్రతాపరుద్రమహారాజు 1140 మొదలు 1196 వఱకు పాలించెను. అతనికి సంతానము లేనందున గాఁబోలు, అతని తమ్ముఁడు మహాదేవరాజు (1196—1199) మూఁడేండ్లు రాజ్య మేలెను. ఇతఁడు జైత్రపాలుఁడను యాదవ రాజుచే వీరమరణము నొందింపఁబడిన తర్వాత నతని కొడుకును, చంద్రగుప్తాశోక, విక్రమాదిత్యాపులకేశి, హర్షవర్ధన రాజరాజ (చోళ) ప్రభృతిచక్రవర్తుల వంసలోఁ జేరిన వాఁడును, మహాకీర్తివంతుఁడు నగు శ్రీగణపతిదేవ సార్వభౌముఁడు సింహాసన మెక్కెను. కరికాలవంశపువాఁడగు బేలు రాజు సంతతికిఁ జేరిన మనుమసిద్ధిరాజునకుఁ బనయుఁడగు తిక్కతెల్గుచోడభూపతిచే, పేరుమాత్రము చాళుక్యచోడ సామంతుఁ డని యున్నను, స్వతంత్రుఁడై నెల్లూరు మొదలుకొని సింహాచలము దాఁక వేంగినాటి కధిపతులై యుండిన వెలనాటి భూపతులలోఁ గడపటివాఁడగు పృథ్వీశ్వరమహారాజు పండ్రెండవ శతాబ్దాంతమున, చాళుక్యరాజ్య మంతరించుట వలనఁ గాఁబోలు, బలహీనుఁడై యుండి నిహతుఁడయ్యెను. ఆ తిక్కభూపతి తనకు సార్వభౌముఁడై యుండిన రాజరాజ చోడుని ప్రనఃస్థాపితుం జేసి కీర్తిగాంచెను. ఈ తిక్కభూపతియే తిరుకాసఁ డనియుఁ బిల్వఁబడెనువాఁడు. ఇతని సభలోఁ బెద్దన (జక్కనతాత) యాస్థానకవి. తిక్కనమహాకవి పెద్ద తండ్రి - సిద్ధనామాత్యుఁడు మంత్రిగా నుండెను. తిక్కభూపతి

(1210—1215)కుఁ బిమ్మట నరసింహుకొండకు మన్మసిద్ధి నెల్లూరిలోఁ బట్టము కట్టుకొనెను. కాని, యభ్రష్టశాలి కాకపోవుటచే పదభ్రష్టుఁడయ్యెను. తిక్కనకవిద్వారా కాకతీయగణపతిచే రాజ్యము నొందెను. పసుల బీళ్లలో మేపుకొని పుల్లరి చెప్పెం పని కాటమరాజు ప్రజలవలన తగఫు గలిగి, సన్మూలముగా కాటమరాజుతోఁ బోరాటము గలిగి 1260 సార్వాత్తు మన్మసిద్ధి మడిసె నని యుంపవ. ఆ పోరిత్రములో సిద్ధన కుమారుఁడు ఖడ్గతిక్కన శౌర్యము అపూర్వముగ వర్ణింపఁబడినది. తెలుఁగు చోళులకును, గణపతి సేనానులకును పోరాటము లప్పుడప్పుడు కల్గియుండవచ్చును. ఎట్లయిన నేమి? గణపతికాలమున తెల్లు చోళులు లొంగిపోయిరి; అంత్యమున తద్రాజ్యమే గణపతి కైవస మయ్యెను. వెలనాటి చోడభూపతులు సమసినతోడనే చెవర యున్న వెలనాటి మండలేశ్వరు లెల్లరు లోఁబడిరి. ధరణికోట కేతరాజునకు గణపతిచెల్లెలు మేళాంబిక (కుండాంబ?) యొక్క కూఁతురు బయ్యలుదేవి భార్య యగుటవలన, నతవాటసీమ (నైజాములోనిదగు వఁధిరె జిల్లా)కు రాజగు రుద్రరాజునకు పై మేళాంబిక సతీమణి యగుటవలన వెలనాఁటి సులభముగా జయింపఁబడెను. కృష్ణామండలములోని తెనుఁగు వాయకులు వశులైరి. వెలనాటి చోడరాజుల సేనానులైన పిన్నచోడా దులను జయించి, పిన్నచోడుని కూఁతుండ్ర నారమ్మ పేరమ్మలను పెండ్లాడి వారి సోదరుఁడగు జయసేనాయకుని గజాధ్యక్షుని జేసెను. విశ్వేశ్వర శివదేవకుని (శివదేవయ్య) సచివాగ్రణిగాఁ బడసి శైవమతవ్యాప్తిఁ జేయుచు గోపరాజు రామయ్య, (బ్రహ్మణుఁడు) అనంతపురము బళ్లారి నెల్లూరు కర్నూలు

గుంటూరు ప్రాంతముల సర్వాధికారము నెఱపుచుండిన ప్రతినిధి గంగయ సోమాజి, తనకు నగరపాలకుఁడగు యేచమనాయఁడు మున్నగువారి నాదరించుచు రాజనీతితో నద్వితీయ పరాక్రమము, నౌదార్యము గలిపి గణపతి కర్నాటమ్ము డయ్యెను. గణపామాత్యుఁడు మున్నగు బ్రాహ్మణుల నసేకులఁ బోషించి యున్నతికిఁ దెచ్చిన దెట్లుండినను, జైనులను జంపించు టపకీర్తికి గొప్ప కళంకముగా నున్నది. [1]అద్వైతవాది యైనవాని కిది చెల్లునా? అద్దంకి రాజధానిగా నేలినవాఁడును, గణపతి సామంతుఁడును నగు సారంగపాణిదేవుఁడును బ్రాహ్మణ పక్షపాతియై యుండెను. వెలమపద్మనాయకు లితనికి సహాయులు, విధేయులు నై యుండిరి. (బొల్లి రాలూకా మోటుపల్లి యగు) వేలానగరమును రేపుగా నుద్ధరించి విదేశవాణిజ్యమును బెంపొందించెను. మొత్తముపై నితనిది ధర్మపాలన మని ప్రశస్తి గన్నది.

ఇతని కూఁతురు రుద్రాంబ (1261-1295) గణపతికిఁ బిదప రాజ్ఞి యయ్యెను. "చతుర్థపుత్రుఁడు" యైన నాయకు లెల్లరును రాజుపరమేశ్వరుని చాతుర్యముచే నైకమత్యము గలవారుగఁ జేసుచుఁ యుండిరి. పృథ్వీశ్వర పురణానంతరము పూర్వము చాళుక్యవంశజుఁడై పిఠాపురమున నభిషిక్తుఁడైన మల్లప దేవున కీమె భార్యయై రుయ్యమ్మ, ముమ్మక్క యనువారలఁ గని యుండెనని ప్రతీతి. ఈమె సేనానులు ప్రసిద్ధులు. వారిలో గోన గన్నా రెడ్డి యొకఁడు; [అతని తమ్ముఁడు విఠలనాథుఁడు; అతని కొమారుఁడు బుద్ధరాజు; అతని కొమారుఁడు లచ్చన, విఠలయ

---

1. ఎనమదలలోని గణసాంబశాసనము.

కాటయ(చ)య; కూఁతురు కుప్పాంబ, గుండమండాధీశుని భార్య] నెల్లూరు సీమను పాలించు నాగదేవమహారాజు కొడుకు. (ఇతని కుమారుఁడు గన్నమంత్రి.) వీరశైవులగు త్రిపురాంతక-అంబయ లప్రతిమానవిక్రములు....

ముమ్మడమ్మకు చాళుక్యవీరభద్రునకు జనించిన రుద్రుఁడు ద్వితీయప్రతాపరుద్రుఁడై 1295 లో పట్టాభిషిక్తుఁ డయ్యెను. నవలక్షధనుర్ధరు లతని క్రింద నుండిరి. నాగయ గన్నయ ఇతని మంత్రిగా నెగడెను. ఇక్కనమంత్రు లింగలూరి రుద్రరాజు, బెండపూఁడి యన్నామాత్యుఁడు (ఈతఁడు విప్రుఁడు). సాహిణిమారఁ డశ్వసైన్యాధ్యక్షుఁడు, బుద్ధారెడ్డికిఁ గొడుకు. శ్రీశైలప్రాధాన్య మెడతెగకయే వచ్చుచుండెను. శైవమతాచార్యుల బాధల కనేకులు జైనులు వలస పోయిరి; కొందఱు వైష్ణవు లైరి; కొంద ఉత్కలమహారాజుతోఁ గుట్ర చేసి ఢిల్లీచక్రవర్తుల దాడి వెడలుటకుఁ బ్రోత్సహించిరి. మైలారు దేవుని పూజయు, ఏకవీరామహోత్సవమును, భైరవార్చనలు నాఁటి ప్రజామతోద్రేకమునకు లక్షణములు. వీరపూజలు స్వర్గమున కేఁగిన వీరుల ప్రతిమలకుఁ జేయఁబడుచుండెను.

దేశములోని జైను లంటిశత్రువులు. దేవగిరి రామదేవుఁడు సమకాలికుఁడు. మనస్పర్ధలు పెరుఁగుచుండెను. ఇంతలో అల్లాయుద్దీను దండయాత్ర సాగినది. రామదేవుఁడు సామంతస్థితికి వచ్చెను; ఓడిపోయెను. రెండవయాత్ర సాగినది. రెండవసారి జయము తుష్క మహమ్మదీయులను వరించెను. అయినను రాజ్యము భగ్నము గాలేదు. నాల్గవసారి తుగ్లఖు కొడుకు అలూఫ్ఖానుఁడు పండెత్తెను. మహమ్మదీయులకు పరాజయము

గ్గొనెను. అది యుద్ధంబము నవమానకరమైనది. ప్రతాపరుద్రుడు బంది యయ్యెను. రేచర్ల సింగమనాయుడొకవంకను, ఒక్కరాబోక ప్రక్కను, కంపభూపతి యొక దెసను, హరిహరభూపతి యొక ద్రవను, రాజ్యము లాక్రమించిరి. ఇరువది సంవత్సరముల తర్వాత ఆక్రమింపబోవున్న మీప కళ్ళికలోని యుజ్జ్వలనమువలె ప్రతాపరుద్రుని కొడుకు ఓరుగల్లును జయించి రాజయ్యెను. కాని, యల్పకాలమే.

ఇక రాచకొండ పద్మనాయకులను, కొండవీటి రెడ్లను విచారింతము.

కాకతీయయుగము న్యాయముగ 1:121-వఅకే. ఓరుగల్లు పునస్సంపాదనమువఅకు నెత్తికొన్న 1:341-వఅ కగును. సింగమనాయని కొడుకు అనపోతభూపాలుడు (1341-1350). రాచకొండ రాజధానిగా, నోరుగల్లు ప్రాంతమును పాలింప డొడంగెను. ఇతడు శైవమతావలంబి. ఇతని తమ్ముడు మాధవభూపాలుడు. పెద్దనమంత్రి కొడుకగు పోతరాజు (గౌరనకు బెద్దతండ్రి) సాహాయ్యమున దక్షిణభాగమున దేవరకొండ రాజధానిగా యువరాజుగ బాలించెను. రెడ్లతో నీ రాజులకు వైరము. దేసటి వేమారెడ్డి (1341—1350) కృష్ణానదీతీరమున పూగినాటి సీమలో రాజ్యము చేయుచుండెను. రాచకొండ యేలిక అనపోత నాయుడు; కొండవీటిరాజు వేమారెడ్డి. వీరుడగు నిశ్శంకు, మాధవానపోతనాయుల్గను, ధరణికోటపై దండెత్తినపుడు గెల్చి నిలువరించెను. కాకతీయ సామ్రాజ్యానంతర మేర్పడిన కటకసామ్రాజ్యమున కధిపతులు గజపతులు (ఉద్ధములకు రాగా వారి నోడించెను. రామా

ప్రెగ్గడ యిరువి మంత్రివర్యులు. అనిని మునిమనుమడు వల్లి నాథుడు తర్వాత మంత్రి యయ్యెను. వేమారెడ్డి తమ్ములను ప్రసిద్ధసేనానులు 1 మల్లారెడ్డి, 2 అన్నారెడ్డి యనువారు. అవచి దేవమనేట్టి యను ధనికుడు వేమారెడ్డికి ప్రాపుగా నుండెను. శౌర్యయుతుడగు మల్లారెడ్డికి ఎట్టాప్రెగ్గడ అమాత్యుడు. ప్రథమవేమారెడ్డి మరణానంతరము కొమారకుడు అనపోతరెడ్డి (1353-1364) రాజ్యము గైకొనెను. ఇతని కాలమున సముద్ర వ్యాపారము చక్కగా జరిగినది. అనపోతరెడ్డి తర్వాత అనవేమారెడ్డి అన్న కుమారుడు రాజ్యము గైకొనెను. ఇతడు 1363 మొదలు 1380 దివరవరకు 17 ఏండ్లు రాజ్యము నేలెను. హెల్లుసీమలలో రాచకొండ (నిజామాబాదు) దేవరకొండల నేలుచున్న అనపోతన, మాధవనాయళ్లు మఱియు దండెత్తి వచ్చిరి. కాని, పరాజితులైరి. అనవేమారెడ్డి రాజధానిని కొండవీటికి మార్చెను. శ్రీశైలసింహాచల మధ్యాంధ్ర దేశ మంతయు నితని పాలనకు లోబడి యుండెను. ఇతడు విద్యాభిమాని; పండితులను పోషించెను.

సంగమరాజపుత్రులచే స్థాపింపబడిన విద్యానగర రాజ్య కర్ణాటక సామ్రాజ్యములలో 1355 లో హొసపట్టణమునకు బుక్కరాజు రాజధానిని మార్చె నట. అంతకు ముందు; విద్యానగరము (అదే విజయ నగరము) రాజధాని గాపనియా? ఆంధ్ర చరిత్రములో నన్నియు సందేహాములే! అది యట్లుండ ప్రథమహరిహర రాయలు 1336 నుండి 1356 వఱకు పాలించెను. రాజ్యములు పరస్పరము. ప్రక్కలోని బల్లెములుగా నుండిన వని

తెలిసిన విషయమే! హరిహర, బుక్కరాయల పిమ్మట వీరబుక్కరాయలు మాధవమంత్రిసహాయుఁడై 1377 వఱకుఁ బాలించెను. అతని కొడుకు కంపభూపతి గొప్పవీరుఁడు, రాజ్యము నాలు ఖండములుగా విభజించెను. ఉదయగిరి, పెనుగొండ, అరగమలై, ములువాయి, తుళువ, రాజగంభీరము ల్ మండల ముల పేరులు.

కాకతీయసామ్రాజ్యోన్నతి పోయినతోడనే దాని యుగము మాఱినది. 1340-50 చరిత్ర మిం దేల యనవచ్చును. కాని, ఈనలువది సంవత్సరములును నశించిన యాంధ్రసామ్రాజ్య మే తీపన తల్ పొత్తినదియు నింపు ప్రసరింపఁబడుచుండెను, నూతనయుగాశయములు కావ్యపుష్పములలోఁ బరిణమించి పరిమళముల వెదచల్లినవి దేని తర్వాతనే యైనంపనను, చాళుక్యచోడయుగములలో మొలకొత్తిన వాఙ్మయబీజ ములు, పంటకంటి 1340 వఱకుఁ గోత పూర్తికానందునను, ఇది నూతన రాజ్యములు యీవనారంభమువఱకే నడచిన సంధికాల మగుటవలనను ఇది యీవర్ణిక యైనది.

కాకతీయసామ్రాజ్య మస్తమించిన దాదిగా నిపుడు నాల్గవ శతాబ్దాంతము వఱకు రెడ్డిరాజులు, పద్మనాయకులు, సంగమరాజపుత్రులు, మహామ్మదీయులు నాల్గు రాజ్యముల నిర్మించిరి. ఇవి సుస్థిరము లైనవి; కాని యుద్ధభేరి యేమో యొక వంక మారుమ్రోగుచునే యుండెను. ఈ నాల్గురాజ్యములును కాకతీయాంధ్రసామ్రాజ్యములోనివే. గతవర్ష మొనలుకొని ఇంతవఱకును పూర్వమువలెనే శైవమతప్రాబల్యము గన్పట్టు చున్నది. వీరశైవమును కాకర మగు సీ కాలమున నన్యోక

బ్రాహ్మణమంత్రులు సేనానులుగా విరాజిల్లిరి. మూఁడవ విషయము - ఈ కాలమున గమనింపఁదగినది యుత్తరముసుండి మహామ్మదీయవాహిని దక్షిణాపథమును ముంచివేయుటయై యున్నది.

---

౨. వాఙ్మయచరిత్ర

"ఇదం బ్రాహ్మ మిదం క్షాత్ర" మను వీరమంత్రుల వాక్సింహాసన మును తెనుఁగుభారతి యెక్కినది. నన్నయభట్ట కేవలము రాజ్యతంత్రజ్ఞుఁడే కాదు, రాజ్యతంత్రమును నడపుచుండినవారును కవులైరి. విద్వాంసులు, విబుధజనమనోహారము లగు మహోద్యోగులు వాఙ్మయమునఁ బొల్గొనిరి. రాజకీయదేశీయైశ్వర్యవిజృంభణముతో భాషాభివృద్ధియు నొడఁగూడియుండు నందురు. దేశోన్నతి వాఙ్మయోన్నతి కాధార మని యర్థము. ఇట్లనుటకన్న దేశీయోద్రేకస్థితిపరిణామ మగు ప్రశాంతభావమే కవితోదర్శమున. బ్రదర్శిత మగుచుండు నను టింకను సత్యమునకు సమీపము గావచ్చును. భావసము త్కర్షయేకదా కవితాబీజము! దేశ మత్యంతాందోళనమునఁ గన్నఅచు చున్నను, అనంతాతిశయమును వెలువఱిచుచున్నను ప్రజాహృదయ ముద్రిక్త మగును. ప్రజానుభవము తన యనుభవముగాఁ జేసికొను మహోదగ్రబుద్ధియు నట్టియెడ నైశిథిల్యము వడయుట సహజము. సత్కావ్యసృష్టి కట్టి తీక్ష్ణాను భూతియే యాధార మగుచున్నది.

మొదటఁ బుట్టినది శివదేవయ్య యను నై యోగికారాధ్య బ్రాహ్మణుని "పురుషార్థసారము" అను నీతిగ్రంథము. ఈ శివదేవయ్య గణపతికి మంత్రి. ఇక్కఁ డా కాలమున యశోవంతులగు విశ్వేశ్వరశివదేశిక, పరిపూర్ణ శివమహాములను తండ్రి కొడుకులలో నొకఁడుగ నుండవలయును. వీ రీ

తిక్కన మహాయుగంబునకు నన్నయ యుగపు మల్లికార్జునయోగివంటివారు. కావునసే తిక్కన సైశము—

"...ఈశ్వరుఁడు గాని మనుజమాత్రుండు గాఁడు. పల్లాటి నిశని యనుమతంబున నీవు రాజ్యంబు నెమ్మినేలు" మని గణపతిచక్రవర్తితోఁ జెప్పినాఁడు. పై ద్విపదభాగములు కాసె సర్వప్ప యనునతఁ డొనర్చిన సిద్ధేశ్వరచరిత్రంబులోనివి. సిద్ధేశ్వరచరిత్రము ద్విపదకావ్యము; ప్రతాపరుద్రునిచరిత్రమును వర్ణించునది. కవులచరిత్రలోఁ గాలనిర్ణయము కాలేదు. కవిత్వము లాక్షణికసమ్మతము గాకపోయినను ధారాళముగానే యున్నది. ఇంతకు నిది చరిత్ర; కవి యీ యుగమునకుఁ జెందినవాఁడే! యుగాంతభాగమునకుఁ జేరినవాఁ డందురా? కావచ్చును. యుగారంభము నీతిశాస్త్రముతో, యుగాంత్యము తచ్చరిత్రరచనతో విలసిల్లుటయు శోభయే!

"ప్రజఁ జెఱిచి కూడఁ బెట్టిన
నిజ ధన మది వలయు వ్యయము నిచ్చలుఁ జేయన్
బ్రజయును ధనమును బొలిసిన
భుజబలమున నిలువఁదలమె భూపుల కెందున్."

అని శాసించెను మహామంత్రి శివదేవయ్య. ద్వితీయప్రతాపరుద్రుని "ప్రధాన మంత్రి" శివదేవయ్య యనునాతఁ డింకొకఁడు "శివతత్త్వరసాయనము" అను గ్రంథమును రచించెనఁట. [1]సర్వేశ్వరశతకమును హృద్యముగా రచించిన యథావాక్కుల అన్నమయ్య వీరశైవమతావలంబి. ఇతని ధార తర్వాతివారికి మార్గదర్శకమైనది.

శైవమతాధిక్యముఁ జూపిన యుగము గాన శివభక్తస్మరణఁ జేసితిని. కాలమునుబట్టి నిర్ణయింపఁ దొరకొనినచో నాదిభాగమునకు [2]భాస్కరుని

---

1. ఇది యనేక శతకములకు మాతృకయనియు, కని 1241 లో నుండు ననియు, శతకకవిచరిత్ర నుడుపుచున్నది.

2. భాస్కరుని కొడుకు, తిక్కన పెదతండ్రి.

కేతన, కవిభల్లటుఁడు, కవిరాక్షసుఁడు, భవ్యభారతి, బయ్యన, తిక్కనసోమయాజి, కేతన, అధర్వణుఁడును జేరుదురు. మధ్యభాగమున 1గోన బుద్ధారెడ్డి, భాస్కరుఁడు (హళిక్కి), కుమార రుద్రదేవుఁడు, అయ్యలార్యుఁడు, మల్లికార్జునభట్టు, మంచన, మారన గొల్వుండిరుదురు. అంత్యభాగమునందు బుద్ధారెడ్డి కొడుకులు, ఎఱ్ఱాప్రెగడ, విన్నకోట పెద్దన, నాచన సోమనాథుఁడు చిమ్మపూఁడి యమరేశ్వరుఁడు, రావిపాటి తిప్పన్న సారస్వతము నలంకరింతురు.

సారస్వతవిభాగమును బట్టి చూచినచో శాస్త్రకవితకు కసిభల్లటుఁడు, అధర్వణుఁడు, కవిరాక్షసుఁడు, విన్నకోట పెద్దనయుఁ జేరుదురు; ద్విపద శాఖకుఁ గోన బుద్ధారెడ్డియు, నీతని కొడుకులును జేరుదురు; విపులకావ్యభాగమునకు భాస్కరాది రామాయణకవులు ఎ, నాచన సోమనాథుఁడును, సమరేశ్వరుఁడు రామణీయకమును గూర్చిరి; ప్రాసయ కేతన, మంచన, భాస్కరునికేతన, తిప్పన లించుమించుగా ప్రబంధశాఖకుఁ జేరువనున్నను వారిని మిశ్రకవులనుగాఁ బరిణమింపఁ జేయవలసియున్నది. ఇఁక పురాణ సారస్వతమునకుఁ దిక్కనయు, మారనయు, నెఱ్ఱనయుఁ జేరినవారని పేర్కొనక తప్పదు గదా!

శైలినిబట్టి కవిచరిత్రలోఁ గాలనిర్ణయము గాని కవులలో 2భోజరాజకృత చారుచర్య నాంధ్రీకరించిన యప్పనమంత్రి యీ యుగాంత్య భాగ

---

1. 1284 లోఁ గోన గన్నారెడ్డి యున్నాఁడు. అతనికొడుకు బుద్ధారెడ్డి. (పుత్త్రుఁడా? దత్తుఁడా? క్షేమునికొడుకగుటఁ బుత్త్రుఁడా?) బుద్ధారెడ్డి కూఁతురు శాసనము 1277 లో నున్నది.

2. శ్రీ ప్రభాకరశాస్త్రిగారి ప్రబంధరత్నావళిని జూడుఁడు. వీరే ఇతనిని మడికి సింగనకుఁ బూర్వుఁడని వ్రాసిరి. (ఆంధ్రపత్రికానుబంధము. దుందుభి.)

మున ండుండవచ్చును. ఎంద అప్పనమంత్రులో! ఈ యనుమానము నిశ్చిత మగునా? ఇంతకును శాస్త్ర (వైద్య) గ్రంథముగాన, కవిత్వ సమున్నతికి కీడును జేయదు; తోడునుం జూపదు!

కాలనిర్ణయము తేలువఱకును బాలభారతమును రచించిన గంగా ధరుఁడు (కాకత్రాని), నందచరిత్ర కర్త యగు గంగరాజు చౌడప్ప, ప్రద్యుమ్నచరిత్రమును రచించిన పెమ్మనభావన, నీ యుగాంతమునకుఁ జేరినవా రని మాత్రము చెప్పనగును. ఇదియు శైలినిబట్టి వక్కాణించిన మాటయేకాని నిక్కువము గాదు. భావిపరిశోధకులపై నిర్ణయ మాధారపడి యున్నది.

పద్మకవి జినేంద్రపురాణమును, సర్వదేవుని యాదిపురాణమును, ప్రాచీనాంధ్రుల వాఙ్మయములోని వని వాఙ్మయచరిత్రకారుఁడు తలఁచినట్లు న్నది కాని, పద్మకవి నీసపద్యము ప్రబంధశైలిని బోలినది. సర్వదేవుని యూహలు ప్రబంధములోని యతిశయోక్తుల నుపమించినవి. కాఁబట్టి ప్రాచీ నాంధ్రశైనసారస్వతమున నాదిజినేంద్రపురాణము లుండియుండ నగును గాని, యది యత్యుత్కృష్టకములో? పద్మకవి, సర్వదేవులు కడపు నన్నయ కాలమువారు గూడ కా రనియుఁ, తిక్కన తర్వాతివారు కావచ్చు ననియు విన్నవించుచున్నాను. (విజ్ఞులు పిన్నల గుణమును గ్రహించి దొసంగు లున్న ఱుమించి విద్వదు రని నమ్మిన నా యూహలకుఁ గినియక సంస్కరింతురనియే తలంచుచున్నాను.)

ఇక నొక్కొక్కటిగా నీయుగసారస్వతశాఖలను బరిశీలింతము. అథర్వణుఁ డాద్యుఁడందురు. "కుత్ర చిత్సంస్కృతీయోఽపి ప్రాణోఽప్యత్ర చ్యుతో భవేత్" అను సూత్రమును లక్షించినచో 1530 కి తర్వాతివా డగును. కాని, యిట్టి సూత్రము లప్పటప్పటికి వికృతివివేకకారికావళిలోనికిఁ బ్రాకి యుండవచ్చును. కాని, యహోబలపండితునికి పూర్వ మెవ్వరును

గారికలను బ్రస్తావించి యుండలేదు. అంతయుఁ జూడఁగాఁ గవిచరిత్ర కారుఁడు నుడివినట్లు తన కవిశిరోభూషణమునకు వన్నెచెచ్చుటకై [1]యహో బలపండితుఁడు వ్రాసిన గాథ యిది!

నన్నయభట్టీయమును సిట్టిదియే. చిన్నయసూరినాఁటికి నిదే కన్ను మరల వచ్చినది. మిగిలిన విషని వనఁబడు [2]త్రిలింగశబ్దానుశాసనము, అథర్వణ చ్ఛందస్సు. భారతము. మొదటి రెండును లక్షణగ్రంథము లనుట నామములే చెప్పుచున్నవి. ఇతని భారతకవిత్వము గీర్వాణపదజటిలంబుగా నున్నది.

"నక్షనానావనినాథయూథమకుటన్యస్తాబ్జరాగోజ్జ్వలద్
ద్యుతివిభ్రాజితపాదపీఠ లలనాదోశ్చామరోద్ధూతనూ
రుతలోలాలవినీలకుంతలుఁ బ్రభారుద్ధాముఁగేయూరశో
భితబాహాపరిఘుఁ సువర్ణధరణీభృద్ధైర్యు దుర్యోధనున్."

అను పద్యమును విరాటపర్వములోని తిక్కనకృత దుర్యోధనవర్ణన మున్నగు వానితోఁ బోల్చిచూచినఁ దిక్కనలోని తెనుఁగుఛాయలు లేవని బోధపడును.

"గంధర్వగంధర్వగంధర్వనగరంబు, నాగపున్నాగపున్నాగవనము" నను సమాసము ఫక్కిని, పద్మకవి జినేంద్రపురాణములోని

"హరినిలయంబును హరినిలయంబును, విషధరాధ్యంబును విషధరాధ్య" మను సీసపాదముతోఁ బోల్చి చూచిన నిర్వురును కన్నడకావ్యముల

---

1. కీ. శే. నీలేశలింగముగా రొనర్చిన యపూర్వవ్యాఖ్యాన సిద్ధాంతము లథర్వణకారికలవిషయమునను, శబ్దచింతామణివిషయమునను, కార్యకారణస్వభావజ్ఞు లెల్లరును, కప్పక సత్య మనియే చెప్పనెలసియున్నది.

2. త్రిలింగశబ్దానుశాసనము నన్నయకంటె ప్రాచీన మనియు, విరాట పర్వాదులను రచించిన యథర్వణుఁడు తిక్కర్త గాఁదనియు కొందఱివాదము.

లోని ప్రబంధరీతుల నుపక్రమించి రన్నట్లు కానవచ్చుచున్నది. సర్వజ్ఞని యామిపురాణములోని,

"హరినీలిమణివిరాజిత
సురుచిరగోపురముఁ జూచి.....(?) తమిస్రా
కరుఁడు విభుంతుదమండల
పరిశంకంజేసి పురముపైఁ జన నోడున్."

అను కందము నన్నిచోడుని యతిశయభావములను దలఁపించుచున్నది. వీరు మువ్వురును జైనులై యుందు రనియు, కన్నడరచనాసంవిధానముల నుసరించి రనియు, తిక్కన కాలమునను, తర్వాతి కాకతీయరాజుల కాలమునను నోడఁగొట్టబడి [1]హింసితులైన జైనులలోఁ జేరినవా రగుటచేత, వీరి కృతులు బహిష్కృతములై యుండవలయు ననియు, లేక తిక్కన భారత ప్రభారాశిలో, చెలరేఁగుచుండిన శైవసాహిత్యోద్రేకములో నివి ప్రచ్ఛన్నము లైపోయి యుండు ననియు, వీరు సమకాలికులో, లేక, నొకరొకరికి దగ్గఱి కాలమువారో యై యుందురనియు నూహించుట కెడము గల్గుచున్నది. ఎటులైన నగుఁగాక! వీరి మువ్వురి కవిత్వము మొత్తముపై రసవంతమైనది. కవి భల్లటుఁడు శైవుఁడు. ఇతని దొక విక్రమార్కచరిత్ర మున్నదట. దీనిలో "నీవు చన్నవెరుక నిలువ లేవు" అని యొక గీతపాద మున్నట్లు విక్రమార్కచరిత్రము గవి "చన్నవెరుక నిలువలే" నసినది. పైగా నితఁడు సంస్కృత నిఘంటుకర్త. కవిభల్లటునివలెనే కవిరాక్షసుఁడు ద్రాక్షారామ సీమవాఁడే. [2]ఇతఁడు కవిరాక్షసీయమునే కాక 'ఆదినారా

---

1. ఆంధ్రుల చరిత్రము మధ్యయుగము.

2. కవిరాక్షసుఁడే వేములవాడ భీమన యని కొంద ఱండ్రు. వర్ధమానపుర (వడ్డమని, వనపర్తిదగ్గఱ) చోడులలోనివాఁడగు భీముని సోదరుఁడు గోర్టుఁడు కవిజనాశ్రయము (కళ్యాణపురాధిపతి చళుక్యజగదేకమల్లునకు

యణ చరిత్రము'ను సైతము వ్రాసిన ట్లున్నది. "భానుమరీచివిస్ఫురత్తోయజ కాంతితోడఁ దులఁదూగెడు" నైనియే ఇతనిది కావచ్చు. కాని, గ్రంథ మేదీ? వీరివలెనే విన్నకోట పెద్దనకు లాక్షణికుఁ డంటిమికదా? 'పెద్దన' [1]రాజమహేంద్రవరమువాఁడు; కావ్యాలంకారచూడామణిని రచించెను. ఛందోవ్యాకృతి గ్రంథములవలెఁగాక అలంకారగ్రంథము లుదాహరణ సముపేతము లగుటచే నేటికిని కవు లనపలయునో, లాక్షణికు లనవల యునో? ధార ధారాళముగ నున్నది. తెలుఁగుపదముల తీరుతీయములు కవికిఁ జక్కఁగ దెలిసిన ట్లున్నది. కాని, కావ్యము లేవియు లేసియెడ నుదా

సేనాపతి యగు) రేచభూపతి కంకితముఁజేసె ననియు, 'వాగీంద్రచూడా మణి' యను జైనాచార్య శిష్యుఁడు గోకర్ణుఁడనియు, వాగీంద్రుఁడు తెన్గులో "నాది పురాణము"ను రచించెననియు, నాంధ్రచరిత్రకారుఁడు (16-వ పుట, మధ్య యుగము) చెప్పెనాఁడు. ఇది 12-వ శతాబ్దిలోని కథ. చాగి పోతరాజు "హయమది" యను పద్యములో నెన్నఁబడినవాఁడు. 12-13-వ శతాబ్దముల సంధిలో నుండినవాఁ డఁట. కుమారసంభవపీఠికలో మానమన్ని రామకృష్ణకవిగా రిచ్చిన "వాండిమి నల్లసిద్ధిరాజు" 12-వ శతాబ్దమున నుండుటవలన వేములవాడ భీమకవి యప్పటివాఁ డగును. కవిజనాశ్రయము లోని ప్రక్షిప్తపద్యములఁ దీసివైచిన దానిని భీమన దనవచ్చు నని కొందఱు. కవిజనాశ్రయము గోకర్ణఛందస్సులగాఁ లె ట్లున్నను వేములవాడభీమకవి 12-వ శతాబ్దపువాఁడగుచున్నాఁడు. చాగి పోతరాజు, కళింగ గంగు, నల్ల సిద్ధి మొదలుగాఁగల 12-వ శతాబ్దిలోని సమకాలీకు లగుచున్నారు. చాటువ్రలుగూడ నదేవిషయమును జాటుచున్నవి. నన్నయయుగమువాఁ డనుట కిది చాలదా?

1. కావ్యాలంకారచూడామణి నంకితముగొన్న కృతిభర్త విశ్వేశ్వర రాజు వాసస్థలమును గుఱించి వాదము గలదు. విశాఖమండలములోని "పంచ ధార" లను గ్రామ మని యొకరు స్పష్టపఱిచిరి. (16-వ సంవ. సంచిక.)

హారణపద్యములను జూచి యిట్లు వ్రాసియుండఁదగినవాఁడని యూహలు పుట్టుటంత యుచితము గానేరదుకదా? రసాత్మకవాక్య మొక్కటే చాలు నన్నచో పెద్దన యుత్తమకవికోటిలోఁ జేరఁదగినవాఁడే!

సాధారణముగ మానవస్వభావ మాత్మస్తుతిపరాయణము కాన, బుద్ధా రెడ్డి 'కవిలోకభోజుండ" నని చెప్పుకొనుటలో నాశ్చర్య మేమియును లేదు. నన్నెచోడుఁడు భద్రభూపతి శ్లాఘించి దాము పొగడికొనలేదా? ఆత్మస్తుతుల కలరియేగదా భోజుఁడు వదాన్యచక్రవర్తి యయ్యె. కాని, రంగనాథ రామాయణ మనుపేరు సమసి పోలేదు. జనశ్రుతి పరంపరలో సాగివచ్చు చున్న ఈపేరున కొక కారణ ముండి తీరును. రంగనాథుఁడను కవియే రచించి వారిపేర పొట్టకై వ్రాసెనో, లేక "రాముపావనచరిత్రము దివ్య భాష, లోకానురంజనశ్లోకబంధములఁ, జేకొని వాల్మీకి చెప్పెన జాడ" రంగ నాథుఁడను పండితుఁడు వ్యాఖ్యానముఁ జేయుచుండఁగా వీరు వ్రాసిరో, లేక వారిచే వ్రాయించుచు రంగనాథుఁడు దిద్దుచుండెనో యథార్థము మాత్రము మృగ్యమైనది. [ముందువచ్చు విమర్శలకు కష్ట మగు నని కవులకుఁ దెలియదు. లేకున్న సింగన లెంపటో యుండినను తమ సింగనయే సింగ నగాఁ దలఁపడు నని "సింగనాత్మజుఁడ" నను విశేషణముల వ్రాయుదురా? 'వర్తమానకవుల బహూకరించి' యనుచో వర్తమానకవులు వారికిఁ దెలిసి యున్న నంతియ సరి. మనకుఁ దెలియుటతో వారి కేమి పని? 20-వ శతాబ్దిలో శ్లాఘ్యగుణించి చర్చింతు రని యేరికిసైన స్వప్నమునఁ దట్టియుండ రాదా?] పాల్కురికి సోమన్న చూపిన రాజమార్గమును బుద్ధారెడ్డియు, రంగనాథుఁడు, [1]నతసికొడుకులు భద్రపటిచరి. సిడలకై చెట్లు నాఁటిరి.

---

1. ఆంధ్రులచరిత్రము. మధ్యమయుగము-కోన బుద్ధారెడ్డికి మల్లయ, బుద్ధయ, కాటయ (కాచయ), పిడుగు గుండయ యనువారలు కొడుకులు.

వార్నీసుతో గట్టిచేసిరి. ఏమి యా మధురగానము! చంపూకావ్యములలో నింత మాధుర్యము గన్పడదు. వాస్తవముగా ద్విపద క్షీరవారాశిలో

"పాలుపొందు కలువల పోరానివిందు
కలసిన జక్కవకవ బొపు మందు
పాలవెల్లిని ద్రచ్చి పడసిన వెన్న
తూలి యాందలపువ్వు చుక్కలనవ్వు
నెఱి చకోరములకు నెలనెలపంట
యఱిపేది విరహుల నుడికించు మంట
హరిహరబ్రహ్మల యానందవృష్టి
సరసిజరిపుడైన చంద్రుండు పొడిచె."

వీరి సందర్భోచిత వర్ణనావైశద్యముం జూచి

"చలియింపకున్నవి సకలపృక్షములు
మెలఁగవు వనభూమి మృగసమూహములు
నెఱి విహంగంబులు నీడముల్ చేరి
మఱచి యున్నవి తమ మంజులధ్వనులు."

వీరిపదములు రసానుగుణముగ మాఱుచు, పాదము లెక్కడి కక్కడ బాడిసెతోఁ జెక్కినట్లు కుదురుకొనుచున్నవి. ప్రాసానుప్రాసములు మెండుకొని, శబ్దసరణి నుద్దీపనము చేయుచున్నను, నర్థవంతములగు పదంబు లగుటచే, కన్పట్టైనే దృష్టి నెట్లు నిమగ్నము చేయుచున్నవో!

"కపటవృత్తులఁజిక్కి కడముట్టస్రుక్కి
జీవంబుపై రోసి చెలువంబుఁ బాసి

కాచయ, వితలయ లుత్తరకాండకర్తలు: గ్రంథస్థమైనది. వారిసోదరుఁడు బుద్ధయయే సాహిణి మారని భండ్రి బుద్ధారెడ్డి యగు నేమో? అటులైన రామాయణ (ద్విపద) కర్తయైన బుద్ధారెడ్డికి మారన మనుమఁడగును.

పులులలో నావ్రనుబోలె దుర్వార
ఘోరరాక్షసవధూకోటిలో నున్న
నారీశిరోమణి నలినాయతాక్షి
.....హస్తము ల్లొగిచి
నడుకుచు నాపల్కు నాల్కకు రాక
కడుదూలి గద్గదకంఠియై పలికె."

నను నివి మొదలగు ద్విపదలను జదివి వాల్మీకిసుధామధురకవిత్వమందలి తేటఁ గొంతవఱకైన తెల్లులోఁ దేర్చినవా రెవ రన్న రంగనాథుఁడు, (బుద్ధరాజు?) మంత్రి భాస్కరుఁడే యనిన నతిశయోక్తి, లేక, సాహసోక్తి గానేరదు. బుద్ధారెడ్డికొడుకులు కాచయ, విఠలయల కృత మనునది యుత్తరకాండము మాత్రమే!

విపులకావ్యకవితాప్రపంచమునకుఁ జేరిన రామాయణము ననేకులు పూరించిరి. అరణ్యకాండము దక్కఁ దక్కినభాగము లుత్సన్నము లయ్యె ననిరి: కావచ్చును. సాహిణిమారన వాని పునరుద్ధరణమునకుఁ బూనుకొనెను. సుప్రసిద్ధకవి హుళక్కి భాస్కరుఁడు చేపట్టెను. అతనిమిత్రుఁ డయ్య లార్యుఁడు, కొడుకు మల్లికార్జునభట్టు, ప్రభుసుతుఁడు, తన శిష్యుఁడు నగు కుమారరుద్రదేవుఁడు దోడుసూపిరి. కోనబుద్ధారెడ్డికొడుకులకు దాయాది వంశములోనికిఁ జేరిన సాహిణి మారన అశ్వాధ్యక్షపదవి నుండినవాఁ డగుటఁ దన పేర నొక రామాయణమును గల్పించుకొనుట వింత గాదు. కీర్తిమత్సరము ప్రభువ్రలకు సహజము గదా! తనకొడుకే యొక భాగమువ్రాయుటకుఁ దొడఁగినప్పుడు తండ్రి యుత్సాహ మే మనవలయును? కొడుకునే పూర్తిగ వ్రాయు మనుట కెంతకాలము పట్టునో? కావ్యనే యందఱును జేరిరి. ఉత్సన్నమగు [1]ఆరణ్యకాండభాగమును భాస్కరుఁడు మొద లిడెను. బాల

---

1. ఈ విధానము గుఱించిన యూహ యంతయుఁ గవిచరిత్రకారునిది; సమంజసముగ నున్నందున వివరించితిని.

కాండము మల్లికార్జునుఁడు గైకొనెను. బాలకాండము వ్రాసి ముగించిన మల్లికార్జునుఁడు కిష్కింధను మొదలుపెట్టెను. ఇంతలో భాస్కరుఁడు దానిని తానే గైకొనియె. సుందరకాండము వ్రాయుచుండినప్పుడు పనిలేమి దానిని రచియించుట కుద్యుక్తుఁడై శేషముకొడుకు రచింపఁగా భాస్కరుఁడు యుద్ధకాండము రచింపఁ దొడఁగెను. మధ్యను అయ్యలార్యుఁడారంభించి యుద్ధకాండమును బూర్తి చేసెను. హుళక్కిభాస్కరునిశైలి సులభము. అర్థము నసుసంధించి కఠినముగా మాఱినను సౌలభ్యము విడనాడదు. "మనోహరముగా" నుండును. ప్రతాపరుద్రునాస్థానములో భాస్కరకవితో సమముగా నాస్థానపండితుఁడైన శాకల్యమల్లభట్టునకు సంబంధించిన యయ్యలార్యుని సరణి కొంచెము బిరుసువారి వైశద్యగుణముచే లయించుచున్నది. కుమారరుద్రదేవుని ఫక్కి యెడతెగసి ధారగాక, మఱిచి విఱిచి సులభగ్రాహ్య పదములతోఁ జేర్పఁబడి యున్నది. ప్రశాంతగంభీరోదరము బురుడించును. మల్లికార్జునభట్టారకుని పదరీతి హంసమంతుని వేగోల్లంఘనముతో యుద్ధులు గట్టినది; శరధాటిని దూకులు వేయుచున్నది; ప్రౌఢమై రసోదంచితమై యెఱిన్నను దలఁపించుచున్నది. విపులకావ్యపరంపరలో మొదటిదైన రామాయణానువాదము కవిపంచక మొనఁగూర్చినది.

తర్వాతిది హరివంశము. దీని నిర్వురు రచించిరి. యథామాతృకముగా తనవ్యక్తిత్వమును విడువక నన్నయతిక్కనలవలె కొన్నికొన్నిమార్పులతో నెట్టాప్రెగడ రచించెను. అతనిని బురాణకవిశలో నందుకొందము. ఆతని తరువాత నిరువదేండ్లపై యున్న నాచనసోమనాథుఁడు (1370) మాతృకము నూతనాంశములతో "నధికప్రసంగములతో" రసానుగుణ్యముగ మార్చి, కథాప్రణాళిక నేర్పఱచుకొని యద్భుతకవితావిలాసముతో నుత్తరహరివంశమును రచించి నెల్లూరునంది హరిహరనాథుని కంకితమొనర్చెను. [1]ఇతఁడష్టభాషాకవిత్వవిశారదుఁడఁట! అష్టాదశపురాణార్థవిదుఁడఁట! ఇత

---

1. తామ్రశాసనము.

నికి సర్వజ్ఞుఁడను బిరుదము కలదు. ఇ వన్నియు నుండనిండు! కవులలో నిశ్చండు సరోన్నతకృష్టుఁడని శబ్దరత్నాకరనిఘంటుకారుని మతము. (చిన్నయ సూరి దాని నారంభించెను. వీరేశలింగము దానిని బలపఱిచెను. శ్రీ అనంత కృష్ణశర్మ దానిని సమూలముగాఁ బెఱికివై చుటకు యత్నించెను. సత్య మేది? కాని, "లోకో భిన్నరుచిః" అన్నారు పెద్దలు! అట్లఁ డాంధ్రకవిరాజ పట్టికలోనివాఁడని మాత్ర మొప్పుకొనక తప్పదు. కాని, తిక్కనకన్న నధికుఁడనుట పాడిగాదు. (కళా, ధ్వని, స్థిరత్వ లను లక్షణత్రయమును, విశ్వమాన ైక్యభావశైలులను నుపలక్షద్వయమును జూచుకొన్నప్పుడు తిక్కనవన్ని యును సరియేకాని, విశ్వకల్యాణైకాశయసముద్దీప్తమగు ధ్వనియు, విపుల ప్రచారమూల మగు స్థిరత్వయు సోమునికవిత్వయం దేవీ? భారతములోని నైతిక శిక్షగాని, భాగవతమునకున్న ప్రచారముగాని యున్నవా? ఎందులకు మీరంద ఱును పఠింపరని ప్రజల నడుగుటకు మనకు హక్కులేదు. ప్రజాభిప్రాయమే ప్రజానందమే కావ్యస్థిరత్వకు హేతువు, మంచిది చదువుఁడని హెచ్చరించుట మాత్ర మే విద్వాంసుల పని. తారతమ్యవిచార్చ మన కవసరము గానిపని. నాచనసోమన పండితాగ్రేసరుఁడు, సాహితీక్షుకుఁడు. కవితారసికత్వయందు మిన్న సమయోచితధార, రసోచితమగు వాక్పౌష్టిమ. ప్రపంచానుభూతికిఁ బ్రతిబింబములైన సమగ్రభావనులు గలవు. కొలఁది తేటమాటలతో, లలి తోక్తులతో, మృదుమధురశబ్దవిన్యాసముతో విషయమును వ్యక్తీకరించు సామర్థ్య మీతనికిఁ జక్కఁగఁగలదు. కాని, తిక్కనలోని విషయబాహుళ్యము, సర్వంకషప్రజ్ఞ, సందర్భోచితగాంభీర్యము, తెలుఁగుపలుకులఁ బ్రయోగించుటయందు మార్గదర్శకములగు ప్రసాదప్రాగల్భ్యములు నంతగా లేవు. ప్రబంధముల త్రిప్పట, రసావేశముచే నొడలు మరచుట ఇతనియందు యీవనముఁ బొల్చినవి. కావునచే నిసర్గధార పోయినది. ధార యలంకార

ముల బరువ్రతో గల్లుగల్లు మనుచున్నది. [1]కవిబ్రహ్మ కొక తెరువు; సర్వజ్ఞున కొక దోవ. (ఎఱ్ఱన పదంబులకుఁ గొన్ని చోట్ల వన్నెపేసినాఁడు. తత్సాంకేతిక పదంబులకు నైఘంటుకంబుల నుడివినాఁ డని కవితకు గొప్ప కాదు. పూర్వా పరముల గుర్తెఱుంగ లేదు. అనతిగూఢార్థశైలి, స్ఖలాపసౌమనస్యము లేమి ఇతని దోషములు. కవితామాధుర్యము మంచిదే కాని అవసరములేని కవిశక్తి ప్రదర్శనము మంచిదె ట్లగును? ఇట్లని కొందఱు వాదించిరి.) ఎఱ్ఱనతోఁబోల్చ టకు వలనుపడదు. ఒకరిది పురాణకవిత; ఇంకొకరిది కావ్యకవిత. ఎటులైన నేమి ? ఆంధ్రకవిసార్వభౌములలో నితఁ డొకఁడు. ఇతని రెండవకృతి 'వసంతవిలాసము'గూడ నతిప్రౌఢమై యున్నది. గడుసుపోక లల్లిబిల్లిగ నల్లుకొని యున్నవి.

ఇతనికాలమువాఁడే, యిట్టివాఁడే [2]చిమ్మపూఁడి యమరేశ్వరుఁడు. "పేరన్నికకెక్కినట్టి" యమరేశ్వరుని "వచఃప్రభావసంసిద్ధుఁ" డని కవ్వులు వర్ణించిరి. సోమని "సుకవిసోమని" గాను, "బుధసన్నుతుని" గాను కవ్వులు పొగడిరి.

"చరమాచరమాద్రులపైఁ
సరిపున్నమఁ దోఁచుసూర్యచంద్రులభంగిన్."

కాకతీయమహాయుగాంత్యదినంబున బుధసన్నుతుఁ డొకవంకను, వచస్సిద్ధుఁ డొకవంకను వెలుఁగుచుండిరి. అమరేశ్వరుఁడు తెనుఁగునకు హర్షుని (నైషధ కావ్యకర్త) వంటివాఁడు. వ్రాసినది, చూచినది, తలఁచినది సంతోషించి

---

1. శ్రీ నడకుదుటి వీరరాజు, అనంతకృష్ణశర్మ మున్నగువారి వ్యాసము లాంధ్రసంచికలోను, పరిషత్సంచికలోను చూడుఁడు.

2. ప్రబంధరత్నావళిలోని పద్యములు, చాటుపద్యమణిమంజరి 2-వ. భాగములోని పద్యములు చూడుఁడు.

నది, సర్వమును శృంగారమయమే! తెలుఁగు గ్రంథములలోని శృంగారరస సర్వస్వమును దులఁదూచిన, నమరేశ్వరుఁ డొక్కఁడే తన విక్రమసేనముతో బరువ్వగాఁ దోఁచునేమో! నవరసములలో శృంగారరసస్థానము సిరుపసూన మైనది. కాని యితర రససాన్నిధ్యముననే దాని సౌభాగ్యము అనుభవనీయము. రమణీయతను, కేవలతాదాత్మ్యమును బొందిన శృంగారరసాధిదేవత యగు నిత్తనికఁతి చక్కెరవలె చాల వెక్కసమై విసుగునకు దారిదీయునేమో! కాని యా యనర్గళమంజులపదధారామార్దవమాధుర్యముల కెట్టివాఁడు ముగ్ధుఁడు కాఁడు? మంచి దృశ్యములఁ జిత్రించినాఁడు!

"పూవులపొవ్వులై చిటుకబోదలు కోయిలపిండుమందలై
తావులకొవ్వులై యవివితానముగానము తానకంబులై

కావను బండఁజాలుఁట త్రికాలముగల్గు వరంబు గన్నయ" ట్లున్న వనరా? ఎవని కెంపుగాదు? "చేలలోపలఁ, దిరిగి యొకింతవంత వడఁ దేఁపెను మోమునఁ జెమ్మ సేయుచుఁ, బిగిగొని క్రొమ్మదృగ్రుచుల పెల్లునఁ జీఁకటి నెల్లఁ జూచినఁ, దెరువరు లర్థిఁగూడఁ బరలేరఁగ మూపవు నంతకు" మఱియు పావన భూమి నీ జను లెవరికి దర్శనీయులఁగారు? "వెలఁదుబు ముదమున విహరించుచో- సోయగంబున వీథుల వ్రాలి వ్రాసి, పవలు రేయును నుడుగక తవిలి తిరుగు, మిండఁడుబోలె" నుండు మంచానిఁ నేమందురు?

"తరుణుం డగు శీతలకరు, న్నరగి విజయలక్ష్మి తమ్ముఁ జూచి ముదుకఁడుఁ
ఖరకరుఁడును నని ద్రొబ్బిన, కరణిఁ రవి పశ్చిమాద్రికడఁ గ్రుంకెఁ"

గాన మనము ఇంక నట్టని కవిత్వశ్లేషాది ప్రబంధలక్షణములకుఁ బట్టుకొమ్మయనియు కథాసంవిధానమునకు బదులుగ, వర్ణనావైచిత్ర్యమే లక్ష్య మయిపోయిన దనియు, కావ్యప్రబంధయుగంబు రాకను దెల్పి తంజాపూరాధిక్షపసిద్ధ మగు మేళ మనియుఁ దీర్మానించుకొని చాలింతము.

విపులకావ్యభాగమైనది. [1]మంత్రిభాస్కరుని కుటుంబములో మువ్వురు కవులు జన్మించిరి. ఈ భాస్కరుని తనయుఁడు కేతన, కాదంబరి నను వదించెను. నవసరభావుకుం డనియును, కవితకు ముఖ్యుఁ డనియు, నీకేతన ప్రౌఢ ప్రాఢనయకేతనచే వర్ణింపఁబడియెను. తెనుఁగు పద్యములపైఁ బ్రీతిఁ జూపుచు, సన్నసన్నసంస్కృతసమాసములతో నింపుఁగూర్చు పద్యము లల్లఁ గలవాఁడై కాదంబరిని, * కువలయాశ్వచరిత్రమును రచించెను. తిక్కసనసోమ యాజి ఇతని సోదరునికొడుకు గాన కుమారుఁ డగును. తిక్కన్నకు దశకు మారచరిత్రము నంకితముగా ప్రాఢనయకేతన రచించెను. తిక్కన మెచ్చుకొన్న కవిత సామాన్యమా? అట్టి కవిత గల కేతనకంఠీ ప్రాఢనయ్య. ఇంటిపేరు మూల ఘుటికవారు. దశకుమారచరిత్రమును [2], నిజ్ఞానేశ్వరీయ మను యాజ్ఞవల్క్య ధర్మశాస్త్రమును తెన్నించెను. ఆంధ్రభాషాభూషణ మను చిన్న వ్యాకృతిని సంగ్రహించెను. అభినవదండి ఇతని బిరుదము. "అంచితభావరసోదయముగా రచించుట కవియొక్క యుద్దేశము. ఆతనికి భావములను యథామూలముగా చిత్రించు నైపుణ్యము గలదు. తొట్రుపడక నెమ్మదిగా నడచునట్టి ధారాశుద్ధి స్వభావవర్ణన యధికము. ఇతని రాజహంసుఁడు,

"నిర్మలమణిమండనద్యుతినిరాకృత హంసుఁడు."

ఇతని నిదాఘవేళలో

"వడవడగా సీకు లుడికెన జలచరుల్
వనచరవృత్తి మే లని తలంప
వాత్యాభిహతి లగ్గవాడి వియచ్చరు
లవనిపై జనుల మే లని తలం"చిరి.

---

1. ఒకటే యుగమునకుఁ జేరిన 1. Spencer, 2.Sydney, 3.Shakespeare లవలె నీ 1. మంత్రిభాస్కర, 2. కేతన, 3. తిక్కన లేకకుటుంబము నకుఁ జేరిన వారై యాంధ్రసారస్వతము నలంకరించినారు. * కువలయాశ్వ చరిత్రమును రచించినవాఁడు నండూరి-కేతన మంత్రియే మో అని కొందఱు.

2. పుష్పోద్భవ, సోమదత్త, అపహారవర్మ చరిత్రలఁ జదువ్వుఁడు.

అట్టి నిదాఘములో "సురగాడ్పులెసఁగె నీక నిలువరాదు." నెల్లూరినుండి బయలుదేరిన భారతి రాజమహేంద్రమువంకఁ జూచినది. కొంతవడి మంచన కేయూరబాహుచరిత్రకు చెవి యొగ్గినది. నన్నయ పెద్దనలతో పాటు మంచనయు రాజమహేంద్రవరమువాఁడే! నండూరి గుండనమంత్రి యాజ్ఞనిని బోషించువాఁడు 1300 ప్రాంతమున నున్నవాఁడు.

"దలముగ నెల్లప్రొద్దును లతానివహంబుల రాలు పుప్పొడుల్
పులినతలంబులై చెలువుపూనఁగ మీఁదటఁ దేరి కేతకీ
దళముల మొత్త మోడల విధంబు నటింపగఁ బొట్టుఁ బెద్దలై
ఫలరసవాహిను ల్పొరి యుపాంతవనంబుల."

ఇంకేమి గావలయును?

"...ఇంటిదెసఁ బోవ్వట మాని విభుండు మున్ను చే
సినయుపకారము ల్మఱచి చేడియ చింత యొనర్చి"

నాఁడు. ఇట్టిసంఘటనములకుఁ బుట్టినిల్లగు కేయూరబాహుచరిత్రమును నాఁటు గాశ్యాసముల గ్రంథమును దెనుఁగుపదముల యరవిరివలపులు గ్రమ్మఁజేర, సరసుల కింపుఁ బెంప రచించినాఁడు; చరిత్ర కెక్కినాఁడు. భారతి నవ్వి వెనుదిరిగినది. రావిపాటి త్రిపురాంతకుఁడు (త్రిప్పన్న) "అంబికాశతకము"తో స్తుతించి నాఁడు. చంద్రతారావళి, మదనవిజయములను వినిపించినాఁడు. 1380 ప్రాంతముల నున్న యీకవి రాయనభాస్కరుని దర్శించినాఁడు. అతని దాక్షిణ్య మభినందించినది. శశికోత్పలికలతో నింపినాఁడు గ్రంథమును. పండితులు మెచ్చలేదు. దానిచేత నుదాహరణముల వీడి

"సౌగంధికషండకుట్మలకుటీరాజీసముద్భూటన
క్రమనిర్వాణఝరీఝరీకుంచికయె నాఁగ బెంపు వహించు చంద్రుని"

కళారమణీయత్వము నభినందించినాఁడు. సరిపోలేదు.

"జెప్పలబోరుఁదల్పు లిసిరింతలు వాజెడు చూపుగుంచియుం
ద్రిప్పి తళుక్కునం దెఱచి తిన్ననిమోమునఁ గాయువెన్నెలల్
ముప్పిరిగొన్న వేడుకలు మూసినసి గ్గసియాడఁ బ్రీతితో
వప్పరమేశుఁ జూచి తను వర్ధముగొన్న"

యంబికబాల్యము,

"...క్రొమ్మొలక చన్నులు మించుదొలంక సిగ్గునం
జూడఁగ నేరము ల్మెఱుఁగుఁజూపుల నీన హిమాద్రి యింటిలో
నాడుట శూలికిఁ మనము నాడుట"

యని యూహించినాఁ డంబికాశతకమునందు; తుద కాంధ్రము గా దని గీర్వాణములోఁ గ్రీడాభిరామసులోఁ దన శృంగారచిత్తవృత్తిం ప్రదర్శించి నాఁడు. అయిన నంత్యమునకు

"ధర్మభూషణముఁ గల్గి పతివ్రతామహిమ మించఁ
గల్గినేఁ దత్సతీ సణి, చింతామణి"

యని మదనవిజయములలోఁ దీర్మానించుకొన్నాఁడు. యథాదృష్టముగాఁ జిత్రించు నేర్పు గలదు. శృంగారరసమున మక్కువవలన భావోన్నతికి తావు లేదో? అంగాంగవర్ణనములో చంచలమైనమనస్సు, మనమెక్కడ చరించుచుమో యనిపించుచున్నది. వాస్తవముగా నిది కళయే; కాని ధర్మదూరమై పోయినది.

నన్నెచోడుని శృంగారమునుండి వెనుదిరిగి తిక్కనకావ్యసూక్తి సముద్రపుటలలలలో నలయై యాంధ్రభారతి జిగిదేటి యుండినది. త్రిపురాం తకునకు నూటేండ్ల ముందు తా నుత్తమభావములలో నుయ్యెల లూఁగిన వైభవము స్మృతికిఁ దట్టినది. మేను జలదరించినది. అహో, తిక్కన యెట్టి వాఁడు!

"అభినుతుఁడు నుతమహావిభు
సభఁ దెనుఁగున సంస్కృతమునఁ జతురుండై తా
నుభయకవిమిత్రనామము
త్రిభువనముల నెగడ మంత్రి తిక్కఁడు దాల్చెన్."

అంతియే కాదు. "సకలవిద్యాకళావిచక్షణుఁ డెవ్వఁడనినఁ జూపుటకు గుతి యైనవాఁడు, మనుమసిద్ధిమహీశ, సమస్తరాజ్య భారధౌరేయుఁడు"— "పరమేశ్వరుంబోలె లీలావినిర్జితకుసుమసాయకుండు"— "వితరణ శ్రీయుతుఁడు"—తుదకు

"తనకావించిన సృష్టి తక్కొరులచేతఁ గాదు నా సమ్ముఖం
బునఁ దాఁ బల్కిన పల్కులాగమములై పొల్చె కవిబ్రహ్మ"

యైనాఁడు. కవిబ్రహ్మనుగుఱించి యెట్లు పల్కినఁ బొసఁగునో!

ఈ కవిబ్రహ్మకు శిష్యుఁడు మారన. మారన మార్కండేయపురాణమును రచించినాఁడు. ద్వితీయప్రతాపరుద్రుని సేనాని నాగయ గన్నయకు కృతి నిచ్చెను. ఇతని కవిత్వము మృదులము. నిదానముగ సాగిపోవుచుండును. విషయనివేదనమాత్రతృప్తము గాని, రసోద్దీపనంబునకు సొంతపథంబు తలపెట్టదు. పురాణమునకుఁ గావలసిన యన్వయసౌలభ్యము, ఆశుధార గలవు. అక్కడక్కడ శబ్దాలంకృతులు శ్రవణపేయము లైనవి. మొత్తముమీఁదఁ గావ్యము విషయప్రధానమై, వస్తుపరిశీలనాసమంచితంబై తనరినది. భావోద్ధతవాతములు మందములై రాత్రిల్లు వెన్నెలలో పురాణాకర్ణనమున కనుకూలించినవి. శైలి తదనుగుణముగ నున్నది. మనుచరిత్రమును మనస్సులో నుంచుకొని ఈక్రింది పద్యమును జదువుఁడు.

"ఎక్కడనుండి వచ్చె నతఁ డీ తుహినాద్రికి వేడ్క నూని యే
నక్కడ నక్కుమారు రుచిరాకృతి యాదట నేల చూచితిన్
మక్కువ నేల నాదుమది మన్మథుఁ డేచఁ దొడంగె నా కయో
దిక్కిక నెవ్వ రిచ్చట మదీయము లటంచు దురాశ యేటికిన్."

హరిశ్చంద్రోపాఖ్యానము, (గౌరన, శంకరకవుల ద్విపద, పద్యకావ్యముల) జ్ఞాపక ముంచుకొని యీ పద్యమును జదువుఁడు.

"తురగముచేతఁ జచ్చిన తనూభవునిఁ గని శోకవేదనా
భరవశయు న్వికీర్ణ కచభారయు, నుద్గతబాష్పపూరయుఁ
కరతలతాడితాస్యయును గద్గదికానికలార్తనాదయుఁ
జరణ విపర్యయాపగత సత్వరయానయు నై పొరిందొరిన్."

ఎటు లున్నను పురాణకవుల యౌచితియు, స్వభావవర్ణనములును, కావ్యప్రబంధకవులకన్న నుత్కృష్టము లని కొంద ఱండ్రు; పాఠకులు పరిశీలించి తీర్మానించుకొందురు చాక!

నెల్లూరిమండలములోనివాఁడే ఎఱ్ఱాప్రెగ్గడ. ఆతని భావకవితారీతులు

"స్ఫురదరుణాంశురాగరుచిఁ బొంపిరివోయి నిరస్తనీరదా
వరుణము లై దళత్కమలవైభవజృంభణ ముల్లసిల్ల ను
ద్ధురతరహంససారస మధువ్రతనిస్వనము ల్చెలంగఁగా
గరము వెలుంగు వాసరముఖంబు..."

లను బోలినవి. నన్నయకోకిలము రాజరాజరాజ్య పసంతమాకందముచివుళ్ళకు పాడినది. నన్నెచోడాదులు గానము నందుకొనిరి. అంతలో కవిబ్రహ్మ గ్రీష్మాతపముతో కవితాప్రపంచమును మిలమిల నాడించినాఁడు. ఆ దుస్సహతేజస్సంపదలో నితరులు వాడిపోయిరి. కాని, యాషాఢమాపఘుజడివానలు రంగనాథరామాయణముతోఁ గురిసినవి. ఎఱ్ఱనతో శరదృతువాసరముఖంబు లారంభము లైసవి. సోమునియందు శరద్రాత్రి పూర్వభాగము జనులకు వెన్నెలలఁ బంచిపెట్టినది. సౌందర్యలహరియైన యాశ్వాయుజపుఁ బున్నమనాఁటి యఱిరేయి యమలేశ్వరునియందు వ్యక్తమైనది. నన్నయతోఁ బ్రారంభమైన భారత మెఱ్ఱనతోఁ బూర్తియైనది. ఎఱ్ఱనకవిత్వము సోమయాజులను దెఱఁగు పోకలలోఁ దలంపునకుఁ గొనివచ్చుచు, సంస్కృతసమాసములలో నన్నయను

బోలుచుఁ గదళీపాకమునకు దిగినది. తక్కిన యిర్వురి భాతినే యితని భాషాంతరీకరణముకూడ [1]మూలానుసరణము గాదు. సాధారణముగ సమాసము లస్థానపతితములు గావు. ఏకార్థపదంబుల ప్రాసాడంబరమునకు మొదలిడ లేదు. కథాగుంభనమున పాఠకునిమనస్సు మఱపించుటలో నిపుఁడును మంచి వివేకశాలియే. అయినను నన్నయ, తిక్కనలతో సముఁ డంద మన్న కొందఱు విమర్శకులకుఁ గంటగింపు. ఎటులన్నను, భారతములోని యితని యంశకు "కనఁజాలనంతటి పనివానినైపుణమును" గన్నఅచుచునికి సత్యము. ఇపుఁడు కొండవీటిని పాలించిన ప్రథమ వేమారెడ్డియాస్థానములోని కవి. (ఈవేమారెడ్డి ఇంటిపేరు దేసటి యని తెలిపి యుంటిమి గదా!) కాన, ఎఱ్ఱన పదునాల్గవశతాబ్దిని బూర్వభాగమున నుండినవాఁడు. ఎఱ్ఱన "నిత్యసౌమ్యమతి, సాధుసమ్మతుఁడు." అపైని సకలభాషాకవిత్వవిశారదుఁడు. వ్రాసిన గ్రంథములలో భారతపరాంశమగు హరివంశము వేమారెడ్డి కంకితమైనది. భారతరచన ప్రజా గౌరవమునకుఁ బాల్పడినది. నృసింహపురాణ మహోబలనరసింహుని పాదమునఁ కెఱఁగినది.*

ఇపుఁడు చెవల్వాడ నిలయుఁడు; శంభుదాసుఁడు. లాక్షణికులగు పండి తాగ్రణు లెట్టి గ్రంథము నైనను తెరిసికొందురు; అభినందింతురు. పామరుల కట్టివాని సన్నిధి లభింపదు. ఇర్వురకును రాయబారము నడుపువాఁడు రస జ్ఞుఁడును, అల్పాపేక్షలు లేని సమపాండిత్యము గలవాఁడును నగు పాఠకుఁడు. ఈ పామరశ్రోతలకు, పండితలాక్షణికునికి సమన్వయముఁగూర్చు చదువరి; లక్ష్య వేది. రంధ్రాన్వేషణ మాతనిది గాదు; రసానుభూతి యతని పని. కాన కథ! యందే చిత్తవ్యగ్రత; కథను, రసమును జూఱగొను నితనికి కథలో జత పడిన యలంకృతులు తప్పఁ దక్కినవి దవ్వు; తత్కాలవిచార్యములు గావు. కావుననే యుత్తరహరివంశ వసుచరిత్ర లాతనికడఁ జాలకాల ముండనేరవు.

---

1. కవులచరిత్రము. * ఇతని రామాయణ మింతవఱకు లభించలేదు.

ఉత్తరరామాయణ, భాగవత, భారతములయెడఁ గల మక్కువ, ప్రేమ వాని యెడఁజూపఁడు. గౌరవభావ ముండవచ్చును. కాని, గౌరవప్రేములు భిన్న భావములు. భార్యయం దున్న ప్రేమయు, గురువునెడ నుంచిన గౌరవము నొక్కటి యగునా? కావు. ఈతత్త్వమును భారతకవులు చక్కఁగ గమనించిరి; కావుననే వా రతిశయోక్తులు, శబ్దచిత్రములు, అర్థాంతరములు గల్గియున్న ప్రబంధపక్కికి దూరు లైరి. కొన్ని మిక్కిలి సాధారణములైన భావములు తటస్థించినను వానిని వేషాడంబరములోఁ గప్పిపుచ్చుటకై యుంకింపలేదు; వైశద్యమును బొడుచేసికొనలేదు. ఎట్టిన, నన్నయ తిక్కనల పాపచ్ఛాయల ననుసరించెను; కృతార్థుఁ డయ్యెను. పూర్వభారతకవీంద్రుల యశ్శేషోపమ లీతని యందును దళుక్కు లీనినవి. చూడుఁడు - మొదటిదగు రామాయణములో

"కోఱలు నుగ్గునుగ్గయిన క్రూరఫణీంద్ర గతిన్ దరంగముల్
మాఱిన భూరివారిధి క్రమంబున రాహుకరాళవక్త్రముల్
దూఱిన తీవ్రభాస్కిరణ దుర్బలసైన్యతఁ బుత్రహీనతన్
గీఱి పరాభవాధిగతిఁ గీడ్వడి భూపతి నెమ్మనంబునన్."

రెండవ గ్రంథమగు హరివంశమున విషయనివేదన చమత్కృతిని గనిచెను. మూఁడవదగు భారతారణ్యపర్వశేషమున సులభసాంస్కృతికసనూసగాంభీర్యమునే చ్చెను. నాల్గవదగు నృసింహపురాణమున నన్నింటిని జతపఱచి స్వతంత్ర పథము నవలంబించి ధన్యుఁ డయ్యెను. కవిత తక్కిన యన్ని గ్రంథములలోఁ కంటె నృసింహపురాణమున నుత్కృష్టతఁ గాంచి రసోపంచిత మైన చనువు లయ్యెను. చదువుఁడు :

'ఇది చనువెంచేఁ జైత్రుఁ డని యెల్లవనంబులకున్ బ్రమోదముల్
పొదలఁగ మేలివార్తఁ గొని పోరన వచ్చిన దాడికాఁడనన్

మృదువనదేవతాముఖసమీర మెదురొక్కిన నుల్లసిల్లె ని
పొదవంగ దక్షిణానిలమనూనమనోహరఖేలనంబునన్."

పూర్వ సంస్కృతపదజటిలత తగ్గినది.

"పొగడమ్రాకుల మొదలను బుష్పరసము
తొలగి నెత్తావియందున నెలయ నొప్పెఁ
బూచుకొలఁకును మున్ను నింపులు దలిర్పఁ
గడఁగి వనలక్ష్మి యుమిసిన కళ్ల యనఁగ."

అదరిపాటున వేసవి పొదలి కొనిన
కలఁగి కవలి పోనేరక మలయపవమఁ
డిందుఁ దలమార్చుకొనియెనో యిప్పు డనఁగ
నమరు వాళవృంతముల మందానిలంబు."

ధారాకాఠిన్యము సమసి సమసి లేఁతయై

"పరమాత్మపదములఁ దొరఁగిపాఁకెడు నేటి,తరగలపై లీల దాటిదాటి"

నిగ్గదేఱినది కాని, యప్పుడప్పుడుమాత్ర మురవడి గానవచ్చుచునే

"శ్రీస్తనకుంకుమద్రవనిషిక్తభుజాంతరభాగవిస్ఫుర
త్కస్తూభనూతనార్కరుచిగర్వితనాభిసరోజసౌరభ
ప్రస్తుతమత్తభృంగకవరాగరసోల్బణభోగిభోగక
ల్పాస్తరణుఁడ్ దలంచు సుకృతాత్ము లపాస్తసమస్తకిల్బిషుల్."

అనియుఁ బల్కించెడి.

కాలము తెలియని కవుల నించుక స్మరింతము.

1. కాకమాని గంగాధరుని శైలి సమగ్రసాహిత్యపటిమను సూచించు చున్నది. సంస్కృతపదములతో మెండుకొని యున్నది. 2. గంగరాజు చాడపునఁ జెలుఁగు నుడికారములు బొగుగాఁ బరిచితములైన ట్లున్నవి.

3. పొన్నాడ పెద్దిరాజుకవిత పూర్ణముగా విరాటపర్వమును దఱిం చి, దాని లోని వాక్సరణిని గొనినట్లు తనరుచున్నది. ఇట్లడు సుకవిసుమంబులఁ జేరఁ దగువాఁడు

"గజయాన మెలఁగిన గతియైనఁ బైఁడ
గద్దించి తర్కించి కలఁకనొందు"

"నెలఁతుక చూడ్కివెన్నెల గాసినఁ గుమారు
వీక్షణాంభోనిధి వెన్నివిరియు"

నను పాదము లేమనుచున్నవి ?

"వేగిరింపకు నీకు వెలఁదివెన్నెలకొవ్వు
గుడిపింతుఁ జిన్నారికడుపునిండ.

అని యొక తల్లి యనుచున్నది.

"పర్జన్యసత్కృతిఁ బసిఁడి పండెడిచేల
నంగఁ జేర్చిన రాజనంబులకును"

కవిదృష్టి పోరినది. స్వభావవర్ణనలు ఇతనికి నచ్చినట్లున్నది. 4. [1]పెమ్మన భావన నాచనసోమని తర్వాతివాఁ డైనట్లు లిఖని పోకడలు నుడువుచున్నవి.

"అర్జునప్రీతియు నర్జునఖ్యాతియు, నిగుడింప మగుడింప నేర్పు గలిగి,
కుబ్జావలేపంబు కుబ్జావరూపంబు, ధరియింప విరియింప నెరవు గలిగి"

యను సీసపాదము లేమనుచున్నవి? వసుచరిత్రకు పుత్రిక లుదయమైనట్లే యుత్తరహరివంశానుకృతు లేస్నెయో పుట్టియుండు టాశ్చర్యము కాదు. ప్రతిభ లేనిచో ననుకరణయే శరణ్య మగుచున్నది.

---

1. ఇతని యనిరుద్ధచరిత్ర మతిప్రౌఢకవితావిలసితమై యున్నది. సోమునిది చదివి దీనిని జదువుటచే విపరీతము చక్కఁర విసుగెత్తించినట్లయినది. పెమ్మన యనునది పెమ్మయ యై యుండునా ?

"చెలువము లొప్ప రాజనపుఁజేలకుఁ గావలియున్న కాఁపుఁగూఁ
తుల నిడువాలుఁగన్నులను దోరపుఁ జన్నులుఁ జూచి ధైర్యము, ల్వలపల"

నైనవట! పోనిం డట్టివానితో నేమి? ఇఁక మిగిలినవాఁడు త్రిలింగ "కవితా ప్రపంచ రవి తిక్కవరేణ్యుండు."

3. కావ్య విమర్శ

ఒక్కసారి కావ్యజాలముం దడవితిమి. మిన్న లైనవారే యెల్లవారును కాని, వారెల్లరలోను తిక్కన్న (తిగ+కన్న) యుత్కృష్టుఁ డని యెల్లరు నొప్పుకొనిన విషయము. తిక్కన్న ప్రాశస్త్యము మూఁడుత్రోవల ప్రశస్తమైనది. సంక్షేపవిక్షేపసాహాయ్యములఁగొని మాతృకలో నుండు నసందర్భ ప్రయోజనములఁ దీసివైచి కవిత నాంధ్రదేశీయముగ నుద్ధరించుటయందును, స్వభావోక్తి ప్రభృతిగుణసంబద్ధమగు నమోఘ ప్రపంచానుభూతి (వ్యుత్పత్తి)తో భాషాంతరీకృతి యను మాట మఱిపించి, స్వకపోలకల్పితకావ్యమువలె భారశ్యమును నిరుపమాన నిరర్గళ ధారామహిమచేత తెనుఁగువారి సొంతవగఁగా మార్చివైచుటయందును, మహాకవిత్వమును నెరపినది; మొదటిది తెనుంగు పదములను, నందులో వాడుకలో నున్నవానిని, చేఁబట్టి భాషను విపులము చేసి పదప్రయోగవైచిత్ర్యములకు మార్గదర్శి యగుట రెండవది; విజయసేన మందును, కీచకకథయందును భవిష్యచ్ఛృంగారకావ్యసృష్టికి హేతు భూతుఁడైనది మూఁడవది. ఈ మార్గదర్శిత్వమును బట్టియే నాచనసోముఁడు తిక్కన్నను వెన్నంటి యున్నాఁడు. శబ్దార్థాలంకారగతులను, తీరుతీయములు గలిగిన సొగసు నుడికారములను, శ్లేషానుప్రాణితమైన ప్రౌఢకవితాపద్ధతియును జూపి ఇంతవఱకును కథాసరస్సులో లీనమై యుండిన కవిశక్తిని ప్రధానముగా మార్చి కన్ను (లేక, వస్తువునందలి స్వారస్యము,

ఐక్యము మున్నగువానిని) అప్రాధాన్యముగఁ జేసినఁదున, వానిని తర్వాతి యుగములోని కవు లనుసరించుటచేత సోమనాథుఁ డొకవిధముగా నితర కవులకన్న విలక్షణుఁడై వేఱుపడినాఁడు. ఇతని ఫక్కి మంచిదేనా? కాదా? యని విచారింపఁ నక్కఱలేదు. ఏలయన నితని సామర్థ్యమే యందఱి కున్న నడొక్కతీరు. అట్లు లేమిచే నితఁడు సూపిన యాదర్శము మంచిది గాదేమో! ఎట్టులైనను వాఙ్మయతత్త్వము ననుసరించి వైలక్షణ్యముచే సోముఁడును, ప్రతిభావ్యుత్పత్త్యాధిక్యముచేఁ దిక్కనయు నీ యుగమున యుగలక్షణ సమన్వయమునకై ముఖ్య విమర్శనీయు లగుచున్నారు.

తిక్కన్నను కాలమునుబట్టి, గుణమునుబట్టి మొదట స్మరింతము—భావగీత మొకం డేమి చెప్పుచున్నది? విందుము:

'పూజాతిసాంద్ర కర్పూరమ్ములందు
ప్రాజ్ఞ పాథోధి లవమ్ములయందు
మడుగు సన్ననిపాట
పొడుచు వెన్నెలతేట
కలవు తిక్కన పల్కు తెఱఁగు పల్కులకు.'

ఘను లెందఱో విమర్శించి యుండ వారిదిగా దని నాకుఁ జెప్పుట కేమియును నెక్కువ తోఁచదు. కావున వారి విమర్శనముల నిట నందిచ్చువాఁడను.

1

"ఏన సొంపగు పలుకుబడులు, భావార్థబోధకమగు పదప్రయోగము, పద్యముల చిక్కఁదనము, గడుసుపోకడలు, జిగిమెఱయు శైలీసౌకుమార్యములందు నీతని కీడ్చఁడే సాటి. రాజనీతి యుద్ధవర్ణనము మున్నగుచోట్ల మంత్రియగుట నతినేర్పుతోఁ జెప్పును..... నన్నయవలె సంస్కృత వాక్యక్రమమునే స్వీకరింపలేదు. తెలుఁగు భాష ప్రాణమును సచలనమగు భాషలో వ్రాసి చూపినాఁడు."

(వాఙ్మయచరిత్ర)

II

"తిక్కన కవిత్వము ద్రాక్షాపాకమై మిక్కిలి రసవంతముగా నుండును. ఈతని కవిత్వమునందు పాదపూరణమునకై తెచ్చిపెట్టుకొనెడు వ్యర్థపదము లంతగా నుండవు. పదముల కూర్పుమాత్రమే గాక యర్థసందర్భమును మిక్కిలి పొందికగా నుండును. ఏ విషయమును జెప్పినను యుక్తియుక్తముగా ప్రౌఢముగా నుండును. కవిత్వము లోకోక్తులతో గూడి జాతీయముగా నుండును. ఈయన పదలాలిత్యమును, యుక్తిబాహుళ్యమును, అర్థగౌరవమును, రచనాచమత్కృతియు, శయ్యావిశేషమును, సందర్భశుద్ధియు, కల్పనాకౌశలమును అన్యులకు రావు...ఒకవంతు సంస్కృతపదంబులును, రెండు వంతులు తెలుఁగు పదములు నుండును.....మూలమునకు సరిగాఁ దెనిఁగింపలేదు."

(ఆంధ్రకవులచరిత్ర)

III

"ఈ మహాకవి గ్రంథమును జూచి నేర్చుకొనవలసినవిషయము లెన్నియేని గలవు. ఆంధ్రభాషాకవిత్వమర్మ మాతనికిఁ దెలిసినట్లు మఱియే యాంధ్రకవికి నిప్పటికిఁ దెలియదు."

(శ్రీ శతఘంటము వేంకటరంగశాస్త్రులు)

IV

ఆంధ్రమహాభారతము సంస్కృతభారతమూలమునుండి కథామాత్రము గ్రహించి దానికంటె వేయిరెట్లధిక మనోహరముగా రచించిన స్వతంత్రమహాకావ్య మని చెప్పక తప్పదు. మూలములో లేని యర్థాలంకారములును, రసభావములును, మానవస్వభావ వర్ణనములును తెలుఁగుభారతమునం దెచ్చటఁ జూచిన విచ్చలవిడిగాఁ గానవచ్చును.

మూలములోని విసుగుపుట్టించెడి యనేక దీర్ఘ కథానకములును, వర్ణనలును, వేదాంతఘట్టములును తెలుఁగునందు లేనేలేవ్ర. తిక్కన నిజమైన కవి యగుటచే నిరంకుశుఁడై మూలములోని ముఖ్యకథను మాత్రము దీసికొని కడమభాగము నిష్టమువచ్చినటులఁ దగ్గించి, పెంచి, మార్చి వ్రాసెను.

సంస్కృతభారతము బంగారపు ముద్ద. ఆంధ్రభారత మా ముద్దలోనుండి వలయునంత బంగారమును దీసికొని స్వర్ణకారుని బుద్ధివైభవనుతోఁ జేయఁబడిన చక్కని సువర్ణకమలమువంటిది."

(తిక్కన భారతమునుగుఱించి కీ. శే. కే. వి. లక్ష్మణరావుగారు)

V

"అవతారపురుషుఁడు కాని కేవలమర్త్యుఁడా! యని యాశ్చర్యపడ వలసినంత ఘనుఁడు...పాత్రముల సహజప్రకృతుల నుద్ధరించుట యందు భారతమును మించిన గ్రంథ మీ ప్రపంచమునం దెక్కడను లేదు. విచిత్రచిత్రభంగులు గలసి భావార్ద్రములై స్వాభావిక ములై మెఱుంగు పెట్టఁబడినవి భారతపాత్రములు.....తిక్కన ప్రభావంబు అజేయంబు; అద్వితీయంబు. విరాటపర్వములోని తిక్కనవ్రాసిన శృంగారవర్ణన మనన్యసాధ్యము; ఔచిత్యశోభితము.

(కవిత్వ తత్త్వవిచారము. శ్రీకట్టమంచి రామలింగారెడ్డిగారు)

VI

"అద్వైత మతబోధ మాంధ్రభాషలోఁ జేసిన యాచార్యులలో సోమయాజి మొదటివాఁడని చెప్పవలసి యున్నది. ఆంధ్రులలోఁ దత్త్వరహస్య మఱియఁగోరెడు [1]నాంధ్రభాషాపండితు లందఱును

---

1. అనఁగా పండితులు గానివారికెల్లను భాగవత, సీతారామాంజనేయ ములు ముఖ్యము లనియా భావము?

"సోమయాజి మార్గము దెలిసికొనకయే యితరగ్రంథము లభ్యసింపరు."

(శ్రీగురుజాడ శ్రీ రామమూర్తిగారు)

VII

తిక్కన ఆంధ్రమహాపురుషుఁడు. కూలంకషప్రజ్ఞాధురీణుఁడు. శ్రీమంతుఁడు ..... ఆముష్యాయణుఁడు..... కావ్యకళాజని భూమి;.....అన్వయోద్ధారుఁడు. నిరతిశయనివేకోన్ని ద్రుఁడు... సోమయాజి బ్రహ్మవేత్త; కృతిభర్త. మంత్రి మాణిక్యము. దండాధీశుఁడు; సర్వాంధ్రలోక పూజనీయుఁడు."

(శ్రీ ఆంధ్ర శేషగిరిరావు, 16-వ ఉగాదిసంచిక.)

విపులగ్రంథ మగుటచే నొకచోటి పద్యమే మఱొక్కచోటను, తన యితరగ్రంథరచనలను భారతములోఁ జొప్పించుటయుఁ దటస్థించినది. ఉద్యోగపర్వమునందు సనత్కుమారోపదేశమును సంగ్రహించెను. ఉత్తరగీతలు మున్నగునవి పరిత్యక్తము లైనవి. భగవద్గీత యసలే లేదు. కావ్యదృష్టియే కాని పాండిత్య ప్రకటనకుఁ దొడంగలేదు. కథ వేగముగ నుండ వలసిన చోట్లలో నలంకృతులకు పోలేదు. సాదృశ్యము భావనమున కుద్దీపనము నిచ్చున ట్లుండినచో, మూలము లేకున్నను గల్పించినాఁడు. "సింగంబున్న" యను పద్యమును, "ఎలదీగె" యను సీసమును (విరాటపర్వము చూడుఁడు) అర్థపుష్టికై తనకుఁ దోఁచినట్లు వ్రాసెను. "వలలుం డెక్కడఁ జూచె" అనువృత్తము ! ఇది ఇతని భాషాంతరీకరణ పద్ధతి. "భావములఁ బ్రసిద్ధి ననుసరించి విశేషముఁ దాల్చినవాని నధికముగను సంక్షిప్తములగు గుణములఁ గొలఁదిగను వర్ణించి, నిక్షిప్తములగువానిని బేరొక్కనక విడుచుట కళకు శోభ." తిక్కన దీని తత్త్వమును చక్కఁగ గ్రహించినవాఁడు. కథకు భంగము గలిగించి వర్ణనపైకి పాఠకుని దృష్టిని మరల్చుటకు నితండు పూనుకొనక తన సందర్భశుద్ధిని ప్రకటించెను. రసోదయ

మునకై యితండు చేసిన చిత్రపదప్రయోగము లుచితములు. ఒక్క సుధేష్ణ నవ్వును వర్ణించిన వృత్తమును గనుఁడు. ఇతని సంభాషణావైఖరి పాత్రోచితము; సమయోచితము; రసోదంచితము; సహజము. భీష్మాది యుద్ధపంచక ములలో నొకరినొకరు నిందించుకొనినమాటలు, కలహాములు, పన్నుయుక్తులు విమర్శింపుడు. భీష్మని నిష్కపట్యము, ద్రోణుని పాండవాభిమానము. కర్ణుని రాజభక్తి, శకుని కుతంత్రము, కిరీటివిక్రమము, అభిమన్యుని యుద్యమశక్తి మన కన్నులకుఁ గట్టిన ట్లున్నవి. క్రోధమూర్ఛితయు, మహా మతియు నగు ద్రౌపదిపట్టుపల, స్త్రీశీలములోని మార్దవమునకు విన మ్రతకు భంగము లేకుండ నెట్లు వర్ణింపఁబడినది? అంతయు యుద్ధమయమే కదా! ఎక్కడనైనఁగాని విసుగు పుట్టదుగదా! కొంచెముపాటియుద్ధవర్ణన కిరాతకృతు లలో మనకసహ్యము గల్గుచుండును. కాని, తిక్కనవర్ణనము లెప్పటికప్పటికి నూత్నములుగాఁ గన్పడును. మనకంటికిఁ గట్టిన ట్లున్నదిగదా భారతయుద్ధానంతరము చూపిన వీరశ్మశానభూమి! మనమే ప్రత్యక్షముగాఁ జూచుచున్నట్లుండునే? ఒక గ్రంథమును భాషాంతరీకరించి మూలములో నున్నంత రససమృద్ధియే, కళయే కన్పఱుపవలె నన్న తొలికవియంతటినాఁడు నూత్న కవియుఁ గాక తప్పదుగదా! ఇఁక దిక్కన్న మ ఆంధ్రవ్యాసుఁ డనుట కేమి యాటంక మున్నది? మొదలిడినది మధ్య విడుచుటకు బుద్ధి పుట్టింపక తన్మయత్వము నొందఁజేయఁజాలిన తిక్కనకవి ధన్యుఁడు. భారతరచనకు అట్టి మహా కవియే యుదయించుట నాంధ్రభాషయు ధన్యతఁ గాంచినది.

విరాటపర్వములో శృంగారరసము పోషింపఁబడినది. (ఉన్నతభావ సమన్వితము నుచితసందర్భశోభితము గాని శృంగార మసభ్యము, అనుచితము.) అంగాంగవర్ణన లున్నవి గాని హృదయాందోళనావేశవేగములో మునిఁగి పోయినవి. "సుపతి! నీపైపై చక్కఁ జూచుట కోడెద" నని సహస్రభామినీ కందర్పుఁడగు కీచకుఁడే పల్కినపుడు ద్రౌపదీ సౌందర్యము స్ఫుటము, కాలేదా? ఆమె దెట్టి సౌందర్యమో?

"లీల నాముందట నాలేమ యొలసినఁ జూడ్కికిఁ జుబ్బనచూఁటిగాదె" అని యనుకొన్న కీచకుని యుత్కంఠాతిశయ మెట్టిదో ! (ప్రబంధకవుల చంద్రమలయానిలదూషణ లేనీ?) "నీసిగ్గుచెరయోల మేల నీకు?" అని కీచకుఁడన్నప్పటి మోహాంధకార మెట్టిదో? పాఠకుల కెట్టి భావము జనించునో?

"ఇంపైన ప్రియ కానరిచ్చి నిచ్చిన మధు, వాదట నామ మత్తాళి విభుని" మనము చూచుచునే యున్నాము ! ఏమి యీ యపూర్వకల్పనా గరిమ! నీచవర్ణన లేనే లేదుగదా?

ఉద్యోగపర్వములోని తిక్కన్న వేఱు. మన్మసిద్ధిశక్తిమాచక్ర మఱి చేఁ ద్రిప్పిన మంత్రిశిఖామణి కృష్ణునిలో లీనమై రాయబారము నడపు చున్నాఁడు. అహో ! ఆ కౌరవసభలో నఁట డాడినమాటలు హృదయమున ప్రతిధ్వనింపము లగుచునే యున్నవి. ధృష్టద్యుమ్నికౌటిల్యము, సుయోధను నుద్ధతి స్పష్టముగఁ జూచుచున్నాము. తెరపడినది.

భీష్మావేశముతో భీష్ముఁడు యుద్ధభూమిని సంచరించుచున్నప్పుడు తిక్కనదేహ మెట్టి వీరరసాతిరేకమున వడదేఱుచుండెనో! కృష్ణసారథ్యము మెఱసిపోవుచున్నది. రంగములు దాటిన ద్రోణుని వాగ్ధానఘట్టమున; విషా దాశ్చర్యములు పుట్టినవి. అభిమన్యువధలో ఫణించినవి. యుద్ధపంచకము నల్లు రచించు కవి యేఁడీ? భావములు నెమ్మది పడిసవి. పాండిత్యప్రకర్ష కవకాశము గల్గినది. స్త్రీపర్వములో ఛందోభేదములను జూపినాఁడు. మరల తెలుఁగు పదములు విసరుపాటున వచ్చినవి. తుదిపద్యములు శరవేగముతో దాటిపోయి నవి. చెప్పవలసిన దేమన - తిక్కనజీవితము భారతకథలోఁ దాదాత్మ్య మొందిన దనియే! అందునకే తిక్కన చిరకీర్తిని గడించినాఁడు.

చంపువు దృశ్యకావ్యరామణీయకము నిచ్చునని యనుకొంటిమి. కీచక వధ విషాదనాటకముగను, శ్రీకృష్ణనిరాయబారము రాజకీయనాటకముగను, అభిమన్యువధ శృంగారవిషాదపూరితరూపకముగను, కర్ణ ఘటోత్కచమృతులు

వీరదృశ్యములుగను, అశ్వత్థామప్రవర్తనకు ఈర్ష్యాలవాలయుగను గొని కరుణాబీభత్సరససమ్మిశ్రనాటికగను, భీమవిక్రమము వ్యాయోగముగను,తక్కిన ఘట్టములను దశవిధరూపకములలో నే యొక రూపకముగనో మార్పవచ్చును. ఆ యా భాగములను వేర్వేఱుగా విమర్శించి యందలి నాటకగుణదోషములఁ దిలకించుచోఁ దిక్కన షేక్స్పియరున కే విధమున దీసిపోఁడని నిరాటంకముగ నుడువవచ్చును. షేక్స్పియరు వ్రాసిన శృంగారకృతులను, సానెట్లను ఆంగ్లేయుల కెట్లో తిక్కన విజయసేనము మన కట్టిది. తనకవిత్వరీతులను దిక్కనయే "అమలోదాత్తమనీష" "ఇంపారెడు పల్కులక్" "లలితపదహృద్యపద్యంబులు" "సరసమధురవచోగుంభన" "ఉభయకావ్యప్రౌఢి పాటించు శిల్పము" "నిరతిశయానుభవానందము" "కవితావేశుండు" నను పదంబులలో నుద్ఘోషించినాఁడు. నన్నయ "అక్షరరమ్యత" "ప్రసన్నకథాకలితార్థయుక్తి" వెలయ రచించెను. తిక్కన "కావ్యప్రౌఢి శిల్పమును" నంతరించెను. "కథాకలితార్థయుక్తి"కిఁ దగిన మితభాషణము నన్నయకుఁ గుదిరినది. శిల్పానుకూలభావవిస్తృతి తిక్కన్నకు వచ్చినది. ఎట్లన్న ఈ భావవిస్తృతిని సందర్భము కోరునంతటికంటె నెక్కుడు చేసెను. భావక్షిప్తతలో కవిత్రయమునఁ బ్రథముఁడే ప్రథముఁ డనఁబలసి యున్నది.

తిక్కన యసాధారణపురుషపుంగవుఁడని యతని జీవితము, ముందుగా చరిత్రభాగమున వర్ణితములైన యతని గుణములును స్థిరపరచుచున్నవి. అతని జీవితము నాఁటి సాంఘికస్థితిలోని యౌన్నత్య మాతనికి సంక్రమించినది. అప్పటి శృంగారములోని పవిత్రత యాతనియందు ప్రతిఫలించినది. ప్రథమ ప్రతాపరుద్రుని శౌర్యము, గణపతిదేవుని రాజనీతి, విశ్వేశ్వర శివదేశికుని యాధ్యాత్మికసంపద, తన వంశములోని ఖడ్గతిక్కన సాహసము, తనతాత లోని కవితారామణీయకము కవితిక్కనలోఁ గలసినవి; పూచినవి; భారతాంధ్రీకరణమున ఫలించినవి.

ఇతని ఇతరకృతులు విజయసేనము. కవిఎ ంగ్బంధము. నిర్వచనోత్తర రామాయణము. విజయసేనము ప్రౌఢశృంగారరసాత్మకమైనది. దీనిని వ్రాయకుండిన బాగుండునేమో! కవితయేమో నవయౌవనమాధుర్యమును పాడుకొనుచున్నది. 'మదనశీకారమంత్ర దేవతను' సాక్షాత్కరించుకొనుచున్నాఁడు. 'సాక్షాత్కరింపించు' శబ్దమువలెనే యతివేలశృంగారమునకుఁ బోయిన సూచన లున్నవి. గ్రంథము అసమగ్రముగా దొరికినది. ఆరెండుమూఁడు పద్యములపోలిక లనేకములు తర్వాతిగ్రంథములలోఁ గన్పడుచున్నవి. మహాకవి వ్రాసిన వ్రాత లెట్లున్నను, స్వశక్తి ఎట్లున్నను అనుకరించుటాచారముగదా! తిక్కనశృంగారరసమున్నతి నందనేరక యీవలివారు 'చిల్లరశృంగారము' నకు మొదలుపెట్టిరి. 'కవివాగ్బంధము' విచార్యము గాదు. 'నిర్వచనోత్తర రామాయణము' తిక్కనకు విలువరాయి గాదు.

నాచనసోమునికాలమునకు యుగము మాఱినది. ద్వితీయప్రతాపరుద్రుని కొలువుకూటము జనులమనస్సులలో నున్నది. మాచల్దేవి వారాంగనగాథలు విశ్రుతము లైనవి. పూటకూళ్ల పొగరుఁబోతుతనము త్రిపురాంతకుని (తిప్పన) ప్రేమాభిరామములో రూపుదాల్చినది. నూతనకర్ణాటకరాజ్యోన్నతి యనఁదగు కృష్ణరాయని కాలము దవ్వున నున్నది. విశ్వనాథుని యలంకారశాస్త్రము సోమనచెవులలోఁ గింగురు మనుచున్నది. అందులో నష్టభాషాప్రవీణుఁడు, నవీనగుణసనాథుఁడునై తుంగభద్రను డగ్గరినాఁడు. అగ్రహారములు వీరబుక్కరాయలచే నందినాఁడు. 'నాకపురంబులో మెఱసి, నందనశేళిఁ జరించి' యను నొకపద్యములో నెఱిగినకవిత యాతయును తులఁదూఁగునా యను సందేహమును కలుగఁజేసినాఁడు. 'ప్రకరణోచిత్రమై, ప్రౌఢిమై యూహాతీతమై' యుండు 'తొలుకాఱు మెఱుఁగులతోఁటల'ను సృష్టించినాఁడు. గ్రంథపఠనానుభవము దూరదృష్టి శేముషీవిశేషము శేషము లేని విమర్శకుల కేమి, చదువరుల కేమి, దురవగాహముగా రచించి

నాఁడు. 'ఇక్కఁ డొక్కఁడే పదవాక్యప్రమాణజ్ఞుఁడు; పుట్టుకవి' యనిపించి నాఁడు. 'ఎట్టినయే అశ్లీలముగ నున్నాఁడు. చిత్రకళాకౌశలము లేదేమో' యను విమర్శనము బుట్టించినాఁడు. చూచి కవు లన్నారు గదా, 'ఔరా' హారిరసస్థితి ! యహాహా, శబ్దపాంపత్యము! అయ్యారే, పాదబుజుక్రమంబు ! భళి, శయ్యారీతు ! లోహో, చమత్కారం ! బద్దిర, జాతివార్తలు ! పురే, ధారాసమారూఢిమ ! మ్మారా, రాజదలంకృతుల్ ! కచ్చులలో మాన్యుండ వీ వన్నిటఁ.' సహజభావపోషణ మెట్టినలో నున్నది. కాని "యతఁడు రత్నఖని. సోమన్న రత్ననిధి" యని తీర్మానించినాము విమర్శకులు.

ఈ తీర్మానము సరియైన తీర్మానమే. ప్రజలకుఁ గావలసినది రత్నఖని గాని రత్ననిధి గాదు. పాఠకుఁడు సామాన్యవిజ్ఞాని గాని, లక్ష్యలక్షణవేది యగు పండితాగ్రణి గాఁ డని ముందే విన్నవించుకొంటిని. అట్టిచో పరిశ్రమ చేసి ఎవని కే రత్నము వలయునో యా రత్నము పరిశ్రమకు ఫలముగాఁ జనువరి తీసికొని సంతోషించును. రత్ననిధికడ లక్ష్యలక్షణవేత్త యగు పండి తుఁడే పనికి వచ్చును. వానికే విలువ నెఱియును. కాన, సామాన్యున కత్తం డనావశ్యకము. రత్ననిధితోఁ బని యేమి ? జీవమున కావశ్యకము కళానం దము; దాని నవలీలగాఁ బొందు త్రోవ యుండఁగా కష్టపడు టేల? సులభమగు దానిని విడిచి కష్టమున కుంకించుట సామాన్యమానవప్రకృతి గాదు. ఇంకొక సాదృశ్యముఁ జూడుఁడు - మనుచరిత్ర రత్నహారము; వసుచరిత్ర రత్నముల రాశి; రత్నఖని యొకటి, రత్ననిధి యొకటి. మనుచరిత్ర మెడయున్న ప్రజాప్రీతి వసుచరిత్ర మెడ లేదు గదా? [1]సోమన యధికుఁడే యగును.

---

1. ఉగాదిసంచిక (1918); శ్రీనడకుదుటి వీరరాజుగారు. ఎట్టిన యశ్లీల మట్టిదే యొకవేళ నైనను, పురాణకథానిమగ్నఁ జేఁజెందిన చదువరికిఁ గన్పింపదు. సోమనలో కవిశక్తియే మఱిగించునది కాన నశ్లీలము శీఘ్రముగా బయల్పడును. సోమన యెట్టినలఁ బోఁచి యెట్టిన పీన్న యపట యన్నా య్యఁడు. పురాణకావ్యఫక్కులు వేఱు. కాన, వారి యాపర్యములును వేఱు.

కాని, ఎట్టిన ప్రజాప్రీతిపాత్రుఁడు. ప్రజాలక్ష్య మేమి? పండితులు లేరా? యనుకొన్నచో పండితులకే పనికివచ్చు వాఙ్మయ ముండుఁగాక! అది కళా పరమధర్మమగు నానందము నొసంగి, ప్రాచుర్యముఁ గాంచక యడవిమల్లె యగుచున్నది. దానంజేసి కళాధర్మముతో విశ్వహృదయమును మేళగించి ప్రజాసామాన్యమునకు (పండితులకేకాని పామరులకేకాని ప్రత్యేకించి రచింపక) సుబోధ మగునట్లు కవితఁ జెప్పినవాఁడే ధన్యుఁడు. ఇక్కడికే పునరుక్తిదోషము పొసఁగినదేమో. కాన నిఁక యుగలక్షణసమన్వయమునకుఁ బనివిందుముగాక!

౪. యుగలక్షణ సమన్వయము

1. నన్నయయుగములో నాటిన వివిధకవితాబీజములు సంపూర్ణ పరిణతి నొందినవి. (తిక్కన భారతము, రంగనాథరామాయణము, ఉత్తర హరివంశము.)

2. గ్రంథము లింకను నుత్పాద్యములేకాని, కవులవ్యుత్పత్తి ప్రతిభా వికాసములకు ననువాదము లవకాశ మొసంగిన మార్గములు మాత్రమే యగుటవలన, స్వకపోలకల్పితములవలె నున్నవి.

3. అలంకారలక్షణగ్రంథము లనేకములు పుట్టినవి. (సంస్కృతమున విద్యానాథుఁడు ప్రతాపరుద్రీయమును రచించెను.)

4. శృంగారరసౌచిత్యము తన్మయతఁ గాంచి, క్రమముగా చిల్లర శృంగారమునకు దిగునట్టి శ్లేష్యసూచనలు గానవచ్చినవి.

5. ప్రబంధకావ్యరీతి ప్రబలమగున ట్లున్నది. కథాసంవిధానముపై నుండి కవితాశక్తి ప్రదర్శమునపై దృష్టిపాఱి, భావ మప్రధానమై శైలి ప్రాముఖ్యమునకు దారి సాగుచున్నది.

6. పురాణఖండములు ప్రత్యేకకావ్యములుగా మాఱుట కారం భించినవి.

7. షష్ట్యంతములు, స్వప్నవృత్తాంతములు విశేషప్రచారములోనికి వచ్చినవి.

8. కవులమాహాత్మ్యము, రాజాదరణము హెచ్చుగుచున్నది. కవిత వృత్తిగా మాఱిపోవున్నది.

9. [1]ఆంధ్రసారస్వతములో నీయుగ ముత్తమోత్తమమనఁదగియున్నది.

10. వాఙ్మయరంగములలోఁ బినాకినీతీరమున నెల్లూరు (విక్రమ సింహపురము) ప్రధానపీఠము. రాజమహేంద్రవరము, ఓరుగల్లు, అద్దంకి విద్యానగరము ఇవి యితరములు.

---

1. ప్రతిభాషకు నేదో యొక కాలమున నత్యధికరాజాదరణము లేక గ్రంథరచనము తటస్థించుచున్నది. అట్టి మహాయుగముతోనే యుత్తమోత్తమ సారస్వతయుగము ఒకానొకప్పు డేకీభవించుట గలదు. రోముసామ్రాజ్యము నకుఁజెందిన లాటినుభాషలో Augustus చక్రవర్తికాలమున నట్టి సమన్వ యము గుదిరి సుప్రసిద్ధ మైనది. సంస్కృతములో కాళిదాసుని విక్రమాదిత్య యుగ మట్టిది. కాని, ఇంగ్లీషులో Augustan Age అనున దొకటి, ఉత్త మోత్తమసారస్వతయుగమగు షేక్స్పియరుకాల మింకొకటిదైనది. తెలుఁగున నట్లే దైనది. ఉత్తమోత్తమయుగము తిక్కనదైనది. మహాయుగము శ్రీకృష్ణ దేవరాయల దైనది. కాలసామీప్యము ప్రభుత్వలక్షణైక్యమునుబట్టి పెద్ద యుగము కాకతీయములోఁ జేర్చిన (షేక్స్పియర్ మిల్టనులపలె) తిక్కన పోతన లొక్కచోఁ గూడుదురు. కాని, యుగనిర్ణయమున కంత విచారణ యేల? నీటిపైని గీఁతలవంటివి సారస్వతవిభాగములు. ఇంగ్లీషుతో మనభాషకు బోల్చి నాపేక్షకత లేదు. ఉభయభాషావేదుల కట్టి జిజ్ఞాసలకు వీ లున్నది. కాని మన తిక్కన్న, పోతన్న లింగ్లీషువారి షేక్స్పియరు, మిల్టన్లపలె నని మనవి చేసి కొనుచున్నాఁడ.

11. శతకకవిత నన్నయయుగములోనే పాల్కురికి సోమనాథుని 'వృషాధిప' శతకముతో, యథావాక్కుల అన్నమయ్యగారి సర్వేశ్వరశతక ముతో నారంభమయ్యె నండ్రు. త్రిపురాంతకునిలో నది స్ఫుటమై భావరం గము విస్మృత మైనది. అతని తారావళియు, నంబికాశతకయును శతకములు ఒక్క భక్తికే కాక శృంగారమునకు సైతము దావలమైన వని వెల్లడిచేసినవి. పుట్టుకలో శతకము నీతి, భక్తి, వైరాగ్య, దేవతాస్తుతులకై వీర్పడె ననవలయు.

12. విషయప్రధానము లగు శాస్త్రగ్రంథములు, హృదయానుకూలమగు గద్యయందుఁగాక యిటీను పద్యములోనే వ్రాయఁబడుచున్నవి. అప్పన కవి చారుచర్యశైలి శాస్త్రకవిత కాదర్శకమై పటికపుఁదేటను బురుడించుచున్నది. ఈగ్రంథ మిప్పుడు ముద్రిత మైనది.

శ్రీ:

ఆంధ్ర వాఙ్మయచరిత్ర సంగ్రహము

తృతీయఖండము - కావ్యప్రబంధకవిత్వము. (1331 - 1650)

రెడ్డి, నాయక, కర్ణాటయుగము: కావ్యము (1330 - 1500.)

౧. సంఘచరిత్రము

ఆంధ్రసామ్రాజ్యస్రవంతి యోపగల్లు పడినతోడనే చీలి తుంగభద్రాతీరమున నున్న విద్యానగరము వైపునను, ఉత్కళములోని కటకమువైపునను, కృష్ణాతీరమునలోని యద్దంకి వైపునను, పశ్చిమోత్తరముగ రాచకొండవైపునను నాలుగు పాయలుగా ప్రవహించి, కర్ణాటకులచెంతను, గజపతులప్రక్కను, రెడ్లపొంతను, పద్మనాయకుల సన్నిధిని వెలసి కాలగతి ననుగమించుచుండె నని తెలిసికొంటిమి. [1]రెచర్ల సింగమనాయఁడు ఏకశిలానగరము (ఓరుగల్లు) మొదలుకొని శ్రీశైలమువఱకు రాచకొండ రాజధానిగా జయించిన పెనుక

---

1. సర్వజ్ఞబిరుదము విషయమై గాథ లనేకము లున్నవి. వేదాంత దేశికుఁడో (1270-1370) మాధవాత్మజునికి గ్రంథముల రచించెను. సర్వజ్ఞకృతమగు రసార్ణవసుధాకరము 14-వ శతాబ్దపు టుత్తరభాగమునఁ బుట్టిన దఁట? ఎటులైన దేశికుని యపరవయస్సులో నితఁ డుండియుండునగు. ఇది విచార్యము! ఎటులయినను నాకేమో ఇతఁడే సర్వజ్ఞుఁ డనిపించుచున్నది.

నతని జ్యేష్ఠపుత్రుఁడనపోతనాయకుఁడు (1340-1330), తమ్ముఁడగు మాధవభూపతితోఁ గూడ ఆంధ్రదేశాధీశుఁడై యుండి యద్దంకి కధీశ్వరుఁడై కొంతవీ ప్రసీమను బాలించియున్న ప్రోలయవేమారెడ్డి కొమారకుఁడగు ననపోతభూపాలుని (1350-1362) తోను, అనవేముని (1363—1393) తోను పోరాడుచుండెనని యు, అనవేమునిచే రాజధాని కొండవీటికి మాఱె ననియు, నీ యనవేముని విక్రమోక్తి విఖ్యాత మైనదనియుఁ గన్నొని యుంటిమి. గోదావరీసీమ కోసుకొండ రెడ్డలచేతను, విద్యానగరము మొదట హరియప్ప, బుక్కప్పగార్లచే రాజ్యమారంభమై మాధవవిద్యారణ్య మహిమవలనఁ బెంపువడసి ప్రథమ హరిహరరాయలు, (1336—1356) వీరబుక్కరాయలు (1356—1377) అనువారిచేతను బాలింపఁబడె ననియు, వీరిచే సోమన బహూకరింపఁబడె ననియు గ్రాసికొని యుంటిమి. ఈకాలమునఁ దురుష్కసామ్రాజ్య మొకవంకఁ బెరుఁగుచుండెను.

అనపోతనాయని తర్వాత రెండవసింగమనాయఁడు (1330—1400) పితృవ్యపుత్రుఁడగు పెదవేమగిరినాయని సాహాయ్యముతో శత్రులను గెల్చి రాజ్యము పాలించెను. ఇంతవఱకు నీ చేచర్లవంశము శైవమతప్రనిష్ఠమై యుండినది. ఇతనికి [1]సర్వజ్ఞబిరుదము లభించినది. ఇతనిపుత్రు లనపోత మాధవభూపాలు (1400—1430) రితని తర్వాత పాలించిరి. వీరిలోని మాధవభూపతి రావుమాధవకాయఁ డనఁబడెను. (1417—1430). ఇతఁడు శ్రీమద్రామాయణమునకు "సమీచీ

1. శ్రీసదాశివశాస్త్రి, చి. వీరభద్రరావుగార్ల రచనలు.

నముగ నర్థబోధకమవుగు 'రాఘవీయ' మను వ్యాఖ్యాన మొనర్చెను." (వైని సర్వజ్ఞుడని పేరొందినబడిన సింగమనాయనికి రాజసింగకుమారుడు డనుపుత్రుడుండి మెదకుసీమను బాలించి రాజమహేంద్రవరమును జయించె ననియు, నతనికి జ్యేష్ఠతనయుండు సింగమనాయుడనియు నందుపు.) ఈ పద్మనాయకరాజులలో పెదవేపగిరి మనుమండు సింగమనాయుడు బహుపరాక్రమశాలిగాడు గన్పడుచున్నాడు. ఇతనిపై చాటుపద్యములు వెలసినవి. ఈ విధముగా నోరుగల్లు నాశనము మొదలొనర్చి నూఱేండ్లకాలము రాచకొండ వృద్ధినొంది తర్వాత గజపతులకు లొంగిపోయినది.

అనపేమారెడ్డికి బిమ్మట, నతనికి బూర్వము పాలించిన యనపోతారెడ్డికొడుకు (అన్నకొడుకు) కుమారగిరి భూపాలుడు (1383—1400) పాలించెను. ఇతడు ప్రభుత్వుడు గాన నితని తోడబుట్టువు మల్లాంబికకు మగడైన కాటయవేమారెడ్డి యధార్థమైన పాలకుడై యుండెను. వసంతోత్సవము లప్పటి కాలమున మెండైయుండెను. వానియందు పరమానురాగము గలవాడు గాన కుమారగిరి వసంతరా జనబడియె.

ఈ వసంతరాజునకు బ్రాపు అనచిదేవయసెట్టి. ఈ సెట్టి కొడుకు చామిసెట్టి సముద్రాంతరముపోయి ఓడవ్యాపారము సేయు దిట్ట. అవచి దేవయ పెద్దకొడుకు, నింబయజసూనుడు తిప్పయసెట్టి. కాటయ వేమారెడ్డి మిక్కిలి సహాయముచేసి నవాడగుటచే

"ప్రాదా త్పశ్చిభువం రాజమహేంద్రనగర ముఖ్యా"

అను మల్లాంబశాసనములోని శ్లోకము ననుసరించి రాజ

మహేంద్రవరరాజ్యముతో సత్కరింపఁబడియె. ఈ కుమార గిరి విద్వాంసుఁడై వసంతరాజీయ మనఁబడు నాట్యశాస్త్రమును రచించెను. ఈతని తర్వాత రాజమహేంద్రవర ప్రాంతము బావమఱఁదియగు కాటయవేమారెడ్డికిని, తక్కినభాగ మితని పెదతాత (ప్రోలయ వేమారెడ్డియన్న) మనుమఁడగు కోమటి వేమారెడ్డికిని జెంది రాజ్యము రెండుగాఁ జీలినది. కాటయ వేమారెడ్డికొడుకగు కాటయ రెండవ హరిహరరాయల కుమార్తెను బెండ్లాడెను.

కోమటి వేమారెడ్డి బలాత్కారముగ రాజ్యము గ్రహించె నని తోఁచుచున్నది. ఇతనికి ననవేమారెడ్డి మంత్రి యై యుండిన పెద్దన కొడుకైన మామిడిసింగన ప్రధానిగా నుండెను. కోమటి వేమారెడ్డికి పెదకోమటివేమఁడనియుఁ బేరు. ఇతఁడు చక్రవర్తియు, విద్వాంసుఁడు నై రాజ్య మును కాపాడుకొనుచు "యమునక" కావ్యమునకు 'శృంగార దీపిక' యను వ్యాఖ్య రచించెను; ఇతనికాలమున (1400-1420) నున్న వామనభట్టు, వీరనారాయణచరిత్ర మను నితనిచరిత్రను గీర్వాణమున వ్రాసెను. ఇట్టి పూజ్యుఁడైన నృపతికిఁ బుట్టిన యపూజ్యుఁడైనకొడుకు రాచవేమారెడ్డి (1420-1424) నాలు గేండ్లు పాలించి మృత్యువువాతఁ బడెను. ఇప్పటినుండి యస్వా తంత్ర్య మేర్పడినది. ఈ వంశపురాజులలో నెవఁడైనా డగు ప్రోలయవేమారెడ్డియన్నవంశములోని పెదకోమటినృత్తము పైని వ్రాసిరి. తమ్ముఁడు మల్లారెడ్డివంశములోనివాఁడును, కందుకూరు దుర్గము రాజధానిగా పూంగినాటసీమను బాలించు చుండినవాఁడును నగు శ్రీగిరి కోమటిరెడ్డి రాచవేముని

తర్వాత ప్రభుత్వభారము వహించెను. ఇతనికి కొమ్మనామాత్యుడగు సోమయాజి మంత్రి యయ్యెను. వీరు విద్యానగరరాజులకు లొంగి వశంవదులై పోయిరి.

రాజమహేంద్రవరమును జేరిన కాటయవేముఁడు శత్రుభీకరుఁడై, అనవేమారెడ్డి మనుమఁడు భక్త యగు నల్లాడ రెడ్డి సహాయముగల్గి 1410 వఱకుఁ బాలించెను. తర్వాత నల్లాడ రెడ్డి రాజ్యము నాక్రమించుకొని, కాటయవేముని కూఁతురు 'అనిత్తల్లిని' తనరెండవకొడుకు వీరభద్రారెడ్డికి భార్యగాఁ గైకొనెను. (కాటయ వేమనకొడుకే మయ్యెనో) బెండపూఁడి లింగనామాత్యుఁ డీతనిమంత్రి. ఈ మంత్రి నిరుపమానశౌర్య రాజనీతి ధురంధరుఁడు. అల్లాడభూపతి 1426 లో మరణింపఁగా నాతని జ్యేష్ఠపుత్రుఁడు వేమారెడ్డి రక్షకుం డయ్యెను. కాటయ వేముని యల్లుఁడు వీరభద్రారెడ్డి రాజయ్యెను. రాజమహేంద్ర వరమునకు మఱల మునుపటిదినములు ప్రాప్తించినవి. వీరభద్రా రెడ్డి ఇతరసోదరులును, వొడ్డనృపతి, అన్ననృపతి సేనానులుగ నుండువారు. లింగనామాత్యుని తమ్ముఁడు అన్నామాత్యుఁడు వీరికి మంత్రి. ఈతఁడు శ్రీనాథకవికి బంధువు. ఈ రాజ మహేంద్రరాజ్యము గోదావరినుండి మహానదివఱకు వ్యాపించి యుండెను. కాబ్రనదే గజపతులకు ప్రక్కబల్లెమై యుండినది. వేమారెడ్డి, వొడ్డభూపుఁడు నీవలై కాచియుండ నేమిభయము? కాని, కాలగతి కేది యడ్డము? దురాగతములైన రాజసంపదలు చంచలములు గావా?

1435 లో కటకపురమున విప్లవము జరిగినది. ఆ విప్లవములో కళింగగాంగవంశ మంతరించఁగా, మంత్రిగా నుండిన

కపిలేంద్రగజపతి రాజ్యాధిపతి యయ్యెను. ఇతఁడు మహాపరాక్రమవంతుఁడు, రాజ్యతంత్రజ్ఞుఁడు గాన, కర్ణాటకరాజ్యమునకుఁ, దనరాజ్యమునకు మధ్య నున్న ఈరాజమహేంద్రపుర రెడ్డిరాజ్యమును కబళింపఁ బఱతీ వేచియుండెను. 1444 లో దండెత్తెను. కాని, కర్ణాటకుల బలిమిచే రెడ్డిరాజులు నిల్వఁగల్గిరి. 1446 లో ప్రతాపదేవరాయలు గతించెను. ఇదే సమయమని మరల దండెత్తివచ్చెను. ఈమధ్యలో చోడవంశ్యుఁడగు అన్న దేవుఁ డనువాఁడు, మహావీరుఁడై తురుష్కసేనా సహాయమున రెడ్డి రాజ్యములోఁ గొంత యాక్రమించెను. ఇంతలో కర్ణాటక సామంతులు, పద్మనాయకులు సమరమునకు విచ్చేసిరి. పూర్వవైరులగు పద్మనాయకులును, కటకపతియును, యవనసేనయును జుట్టుముట్టుకొనఁగా వేమ, వొడ్డ, వీరభద్రభూపులు పోరాడి స్వర్గము నలంకరించిరి. గొంతకాలమునకు నన్నదేవచోడుని వంశమునసుంచి, తుదకు గజపతులకు రాజమహేంద్రవరము లొంగిపోయెను.

వీరబుక్కభూపాలుని తర్వాత రెండవ హరిహరరాయలు విద్యానగరములో (1377-1404) నిర్వదెనిమిదేఁటులు పాలించెను. గోవానగరము తురుష్కులచే గెల్వఁబడెను. కొండవీటి రాజులతో నక్కటు మైత్రి నెఱపెను. విద్యారణ్యభాష్య మప్పుడు ముగింపఁబడెను. ఇతనికొమ్మకు దేవరాయలు వయోగిరిని పాలించుచుండెను. 1404 ఆగష్టు 31-వ తేది హరిహరరాయలు దివంగతుఁడయ్యెను. దేవరాయలితనియనంతరము విద్యానగర రాజ్య మేలెను. (1404-1421). ఇతఁడు కవులను బోషించెను.

ఇతని మనుమఁడు ప్రౌఢదేవరాయలు 1423 మొదలు 1447 వఱకుఁ బాలించెను. ఇతనికే ప్రతాపదేవరాయ లని పేరు. ఇతని కాలమున కొండవీఁడు వినుకొండ రాజ్యములు పద్మనాయకులు, కందుకూరి రెడ్లు లోఁబడిరి. కృష్ణానదీపర్యంతము రాజ్యము పెరిఁగినది. తెలుఁగురాయఁడును, మైలాపు రెడ్డియు నితనికి రెండుభుజము లైయుండిరి. ఇమ్మహారాజునొద్ద 225 కోట్ల రూపాయలు నిలువయుండెను; కన్యాశుల్కాదివిరాచారములు మాన్పి సేనను వృద్ధిచేసెను. తరువాత నితనికి పొన్నలదేవి యందు జన్మించిన మల్లికార్జునరాయలు 1465 వఱకును, సింహళ దేవియందు జన్మించిన విరూపాక్షరాయలు 1465 మొదలు, 1473 వఱకును బాలించిరి. వీరిపురి కాలములో రాజ్యము చాలవఱ కన్యాక్రాంతమయ్యెను. 1473 లో విరూపాక్ష రాయలు చిద్దికొడుకగు రాజశేఖరునిచే జంపఁబడెను. ఈ సంక్షోభములో సంగమ రాజవంశ మంతరించి దండనాథాగ్రజుఁడై యుండిన సాళువ నరసింహరాజుచే సింహాసన మాక్రాంత మయ్యెను.

గజపతులకథ నించుక చూతము. రాజమహేంద్రవరమును జయించి కపిలేంద్రగజపతి యుదయగిరివఱకు నరిగి యక్కడి వఱకుఁగల కర్ణాటకరాజ్య మాక్రమించి పద్మనాయకుల రాజ్యమున తనప్రతినిధుల నిలిపి, పినుకొండను లోఁబఱుచుకొని, 1460 లోపల మూఁడుపంతులాంధ్ర దేశమునకు సార్వభౌముఁ డయ్యెను. తర్వాత విజయనగరమునే ముట్టడించెను. కాని, మల్లికార్జునునిచే నోడఁగొట్టఁబడెను. ఇంకను దక్షిణ

ముగా నేఁగుటకుఁ గాలెత్తునంతలో విజయనగర సామ్రాజ్య ప్రాచీఖండము నేలుచుండిన సాళువ నరసింహమండనాథుఁడు మిక్కిలి బలవంతుఁడు గాన నాతని నిలువరించెను. 1467 లో కపిలేంద్రుఁడు దివంగతుఁడు కాఁగా నతని కొడుకు పురుషోత్త మునుఁ ఉదయగిరిని బాలించుచుఁ దనకుఁ జేయూఁతగా నున్న బసవభూపుఁడు తోడు చూప, కాంచిని జయించి, ఒకానొక సమయమున నిమ్మపాఁటి రాయల విద్యానగరమును దోఁచుకొని పోయెనఁట! కాని, సాళువ నరసింహుఁడు విద్యానగర సామ్రాజ్యాధినాథుఁ డైనపిమ్మట నుదయగిరి, రాయచూరు, కొండవీటి దుర్గములు తప్ప దక్కినభాగములను జాలవఱకు సంపాదించు కొనెను. కాని, ఈతఁడు రాజేంద్రుఁడుగా జీవించినది స్వల్ప కాలమే.

తుళువ కుద్ది నిచ్చినవి నాల్గింటికి రెండు. పద్మనాయక రెడ్డి రాజ్యము వీరిరువురికిని శంకకము లైనవి. కటకవిద్యానగరముల రెండును కటకమువైపు ముట్టుసూపుచున్నది. కటకములోని ప్రథమరాజవంశము 1436 లో మాఱినది. విద్యానగరములో ప్రథమరాజవంశము 1437 లో నంతరించినది. హరిహర రాయాదివీరులును, కపిలేంద్రునివంటి చక్రవర్తులును, సర్వజ్ఞుని వంటి భూపతులును, నిరుపమానవిద్యావిభవయుతుం డగు విద్యారణ్యయతీంద్రుఁడును ఈ మిశ్రయుగంబున జన్మించిరి. వీని నన్నింటినిఁ జూచుచు తుదముట్టఁ సామ్రాజ్యచంద్రుఁడు కాలాంతరమునంచు మెల్లఁగా జరిగిపోవుచున్నాఁడు.

2. వాఙ్మయచరిత్ర

కాటయ వేమారెడ్డి కాళిదాసనాటకత్రయమునకు వ్యాఖ్యానకర్త. పర్వజ్ఞ సింగమభూపతి యమూల్యగ్రంథరాజం బగు రసార్ణవసుధాకరము నకుఁ దండ్రి. మాధవరాయఁడు "రాఘవీయ" వ్యాఖ్యానకారుఁడు. వెద కోమటి వేమారెడ్డి సాహిత్యచింతామణిని రచించినాఁడు. అనవేమ, హరి. హరరాయలు రసజ్ఞులు. సాళువనరసింహరాజు రామాభ్యుదయమును వ్రాసిన కవి. కోలచల మల్లినాథసూరి, వామనభట్టు నిమ్మహాయుగంబుననే ప్రకాశించిరి. ఈనూటయిర్వదేండ్లలో సుప్రసిద్ధాంధ్రనాయకు లనేకుల తలలు మాఱినవి. విఖ్యాతాంధ్రసభలు తటిల్లతవలె నిరంతరయుద్ధజీమూతములలో మెఱసిపోయినవి. పరస్పరమారణప్రయత్నాంధకారమధ్యమున, భవ్యగ్రంథ కరదీపికాసహస్రములు పరిఢవిల్లినవి. ఒడ్డెరాజులపరాక్రమ హేలాహేలము లుర్వైఁ బర్వకాలమునసే సాళువనృసింహపరమేశ్వరుఁడు దాని నడ్డు కొనఁగా దానినుండియే విజయనగరసామ్రాజ్యద్వితీయవంశామృత ముదయించు చున్నది. ఈమృతాంశుఁ డుదయించునప్పటి కీయుగ మంతరించి నవీనయుగ ముద్భవించి యారంభమైనది. ఆదినుండి గొనవఱకు నన్నిటియందు నారితేరిన శ్రీనాథుఁడు నిలిచి చూచుచునే యున్నాఁడు.

[1]పాల్కురికి సోమనాథుఁడు ప్రథమయుగమునకుఁ బ్రతినిధి. ద్వితీయ యుగంబున నాచన సోమనాథుఁడు, సార్వాధ్యక్షుఁడు. ఈతృతీయుగంబు నకు శ్రీనాథుఁడు ప్రతిబింబము. మువ్వురను వరుసగా కవిసారసార్వభౌము లైరి. కావునసే తద్గుణత్రయనిర్దేశ లోకరు [2]

---

1. 10-వ సంవత్సరాదిసంచికలోని శ్రీపంచాగ్నుల ఆదినారాయణ. శాస్త్రిగారి "ద్విపద" అను వ్యాసము.

2. 13-వ సంవత్సరాదిసంచికలో శ్రీబండారు తమ్మయ్యగారి సోమ. నాథుఁడు.

కమ్మని తెల్గుబాసయుడికారపుసొంపు రసంబు పెంపు, పా
త్రమ్ముల రూపవర్ణన, సుధామయసంస్కృతమంజువాక్పరీపూ
రమ్ములధాటి, భావముల రమ్యతయున్ గనిసార్వభౌమ! నీ
సొమ్ములు"

అని స్తుతించినారు. ఇతఁ డించుమించుగా యుగారంభమునందుండి 1460 వఱకు ననఁగా నంత్యభాగము వఱకు జీవించియుండి యాంధ్రవాఙ్మయిని తెల్గు సీమలో నంతట నూరేగించి కనకాభిషేకముతో బహూకరించినాఁడు. "సర్వాంతర్యామి" యగు శ్రీనాథు నటుంచి ఇతరుల నరయుదము.

కవిచరిత్రకుఁ దెలిసినవా రగుట ముఖ్యులైన మడికి సింగన, బమ్మెర పోతన, గౌరనమంత్రి, జక్కనకవి యుగాదిభాగములకు, భైరవ, నిశ్శంకు కొమ్మన, అనంతామాత్యుఁడు, విసుకొండ వల్లభరాయఁడు మధ్యభాగమునకు; నందిమల్లయ ఘంటసింగనలు, దగ్గుబల్లి దుగ్గనకవి, [1]నాగనాథుని పశుపతి, దూబగుంట నారాయణకవి, [2]తాళ్ళపాక అన్నమయ్యంగారు, మసుమంచి భట్టు. పిల్లలమఱ్ఱి పినవీరన్న, ఘణిభట్టు, పెదపాటిసోమయ, యంత్యభాగ మునకుఁ జేరుదురు. వెన్నెలకంటి సూరన 1520 ప్రాంతమువాఁ డైనను నీయుగశిల్పశేష మవతలిదాని కెందు కెక్కింపవలయు ననియుండే చేర్చి నాఁడను. ప్రథమభాగములోని నల్వురును, మధ్యభాగములోని యైదుగు రును, అంత్యభాగములోని పదునొకండుగురును గాక కవులచరిత్ర కెక్కని వా రనేకు లిందు చేరవలసియున్నారు. 2-ఇట్టికవులనామముల నుద్ధరించిన ప్రబంధరత్నావళి (శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రి యాంధ్రలోకమునకుఁ

---

1. వా రుదాహరించిన గ్రంథకర్తలను బట్టి నిర్ణీతము. ఉదాహృత గ్రంథకర్తలో తెనాలి రామలింగయ్య తుదివాఁడు. ఇతఁడు పశుపతి నాగ నాథకవి.

2. ప్రబంధరత్నావళిపీఠికను జనువుఁడు.

జేసిన మహోపకృతి) గ్రంథసంధాత క్రీ. శ. 1600-సంవత్సరమునకుఁ దరువాతివాఁడు గానందున నందలి కవులెల్లరు నప్పటికిఁ బూర్వులై యుందురు గదా ! అట్టివారిలో పెదపాటి సోమయ "నవ్యకవితాసనాథు శ్రీనాథుఁ దలఁచి" యన్నాఁడు గాన తరువాతివాఁ డగును. శ్రీనాథునిత్తరువాతివారినిఁ దడవలేదు. తరువాతి వారిలో నిన్ని గ్రంథములు రచించినవారు హరిభట్టు, తిమ్మన, కొందరు తప్ప నరుదు.) కొందఱి నెట్లో పూర్వయుగమున నిరిపితిని. వారిస్థిరత ఇంకను నిశ్చితము కాలేదు. ఇఁక గొందఱి నిచ్చటికి రప్పించెదను.

అమరుకము వ్రాసిన కానుకొలను అన్నమరాజు, కుమారనైషధము, మల్లాణచరిత్రము వ్రాసిన పెదపాటి ఎట్లాప్రెగడ, నాసికేతూపాఖ్యానము వ్రాసిన చందలూరి చిక్కయ. కాంచీమాహాత్మ్యకర్తయగు తిప్పరాజు, శైవా చారసంగ్రహమును రచించిన కుంటముక్కల తిమ్మయ, అనంతమహాత్మ్యము, సూర్యశతకము, పద్మినీవల్లభము, శంకరవిజయము, మంగళగిరివిలాసము రచించిన బొడ్డపాటి పేరయ్య. పర్వతపురాణముల పేర్వేఱుగా రచించిన పోలమ రాజశేషనాథులు. ఇందుమతీకల్యాణకర్త యగు నంగదబసువయ, సావిత్రీ కథవ్రాసిన తులసిబసువయ్య, హరిదత్తోపాఖ్యానకర్త యగు నండూరి మల్లయ, విష్ణుకథావిధానమునకుఁ గర్తయైన ముమ్మయ బైతరాజు, బృహ న్నారదీయము రచించిన వాసిరాజు రామయ, విష్ణుకాంచీమాహాత్మ్య రచయిత యగు నాంధ్రకవిరామయ్య, త్రిపురవిజయగ్రంథకారుఁడగు పోత రాజు వీరయ్య, శ్రీరంగమాహాత్మ్యకర్త యగు చెనమల్లు శ్రీగిరన్న, (కువల యాశ్వచరిత్ర రచించిన దామరాజు సోమయ్య యనువార లీకాలమునకుఁ బేరెనవారేమో! ఏకోనవింశతిసంఖ్యాకు లగు నీ కవుల కాలము సరియైన దిడియే యని బయలుపడు టెప్పుడో !

సారస్వతుల భాగమును ననుసరించి విచారించుచో విపుల కావ్యభాగ మునకు సింగన పోతనలును, పురాణకవితాశాఖకు వెన్నెలకంటి సూరన యును, శుద్ధకావ్యభాగమునకు శ్రీనాథ, కొమ్మన, జక్కన, అనంతామాత్య, నంది మల్లన, ఘంటసింగయ, పినవీరభద్ర, సోమ, దగ్గుబల్లి దుగ్గనలును; నీతికవితకు దూబగుంట నారాయణకవియు, శతకకవితకు తాళ్లపాక అన్నమయ్య, మొదటిదేవరాయలకు మంత్రియై యుండిన సిద్ధనయు: జేయుమరు. ద్విపద కవితకు గౌరన పట్టుగొమ్మ. భైరవ మిశ్రకావ్యకవితకుఁ జేరినవాఁడు.

కాలము దెలియనికవులలో పెదపాటి యెఱ్ఱాప్రెగ్గడ, అన్నమరాజు, చందలూరి చిక్కయ్య, పేరయ, అంగదబసువయ, తులసి బసువయ్య, మల్లయ, బైకరాజు, వీరయ్య, సింగయ, యనువారు కావ్యకవితకును సోమయ్య శాస్త్రకవితకును, మాహోత్సాహము రచించిన ఘక్కినవారు మిశ్ర కావ్యకవితకును జేరినవారు.

మిశ్రకావ్య మని, విపులకావ్య మని, కావ్యప్రబంధ మని పదములు వాడుచుంటిమి. విపులమై నానాకథాకావ్యముల కాకరమై, కావ్యశిల్పము జిత్రించునది విపులకావ్యము అని యుదాహరణములఁబట్టి తెలిసినది. పురాణ మునకు విపులకావ్యమునకును, విషయాధిక్యము మొదటివానిలో నుంటయు, రసమునకన్న అర్థపుష్టి యెక్కువ గావలసివచ్చుటయును భేదములు. (ఇంచు మించుగా రెండు నీవైలక్షణ్యములఁ దప్ప సముము లనఁదగును). ఆంధ్రసార స్వతములో పురాణకవిత తిక్కనయందును, విపులకావ్యకవిత పోతనయందును పరమావధిని గాంచినవి. భారతరచనమునకు రెండున్నర శతాబ్దములు పట్టినది; ఒక్కకవి పూర్తిగా పురాణములను తెనిగించుట కష్టమనిపించినది. భారతపాత్రలగుణవిశేషధర్మశిక్షణలు తెలుఁగుప్రభువుల ప్రేవుల కంటు కొనిపోయినవి. ఇతిహాసమును తెనుఁగువారికిఁ బురాణపఠనమున కుపక రించుట చేత పురాణమును దిక్కనచే ననేకసృష్టములు ప్రత్యేక

కావ్యమువలె స్వరూప ముండుటచే విపులకావ్యమును నై పురాణేతిహాస కావ్యరూపత్రయ మొక్కచోఁ బొందుగుదిరిన భారతామ్నాయము ముగింపు నకు వచ్చినదాదిగా కాలవిలంబమునకు లోగికాఁబోలు ఖండములుగా రచింపఁదొడంగిరి. కమలనాభానూత్యకవి పూర్వఖండమును రచించుటను బట్టియో, లేక, ప్రజాప్రీతికి పాత్రములుగా ఖండములు గ్రాలుటంబట్టియో మడికి సింగన యుత్తరఖండమును మాత్రము పద్మపురాణమున రచించెను. ఈఖండపురాణరచన నాచనసోముని 'యుత్తరహరివంశమునో' నారబ్ధ మైనది. స్కాందపురాణ మతివిశాల మైనదియును భరతఖండములో నున్న మాహాత్మ్యకథానకము లన్నియు నందే తలదూర్చుకొని యుండుటచే నపరి మితమును నగుట, భాగములు గాఁ జీల్చి శ్రీనాథుండు మున్నగువారు రచించిరి. శ్రీనాథుఁడు ఖండములఁ దెసంగించుటకు ముఖ్యకారణము-అతని దేశాటనము, కుటుంబభారమును నై యున్నవి. శ్రీనాథునియందు కవిత యందరపోషణవృత్తిక్రింద పరిణమించిన దని ముందే కనుంగొనియుంటిమి. కాఁబట్టియే పొట్ట నమసరించి, ప్రభువుల మన్నన్నరణి వెన్నంటి సంఘమునకు దాసుఁడై కాలమునకు లోఁబడెను. తుపకు: దేలినది విపులము కానిదగు కావ్యరచన-కావ్యకవిత యగుట, ఈ కావ్యకవితకు ప్రబంధపరమేశ్వరబిరుద విభ్రాజి యగు శంభుదాసుని వచస్సరణి యాధారమై, నాచనసోముని పోక డలు కలిపికోలునకుఁ బనికి వచ్చినవి. సంస్కృతమున వస్తుక్షీర మున్నది. (అన్ని కావ్యములకు ఇతివృత్తము, పురాణేతిహాసోద్భవము.) దానిని స్వకీ యోహాగ్నిచే నుడికించిరి - దానిలో ప్రబంధపరమేశ్వరుని సంస్కృతపద గుంభన మను కాఫీపొడిని గల్పిరి. అందు పాలుక్రిక్కి నాచన సోమనాథుల గడుసుపోక లను ఖండశర్కర నలగఁగొట్టి పడవేసిరి. సాంఘిక వాతావరణ ములో నుడుకుఁ జల్లార్చుకొనిరి. కవితామధురిమతో పాండిత్యము గలుసు కొన్నది. కావుసనే చేదు తీపువంటి మిశ్రమమగుకాఫీరుచి యొకటి పుట్టినది. ఈమిశ్రమరుచి నంటియు నంటక శ్రీనాథుఁడు నిగ్రహించుకొనెను. తక్కిన

వా రట్లు చేయఁజాలకైరి. సంస్కృతపదప్రాచుర్యమునకుఁ దగిన యర్థపుష్టి కలి
గినది. అర్థపుష్టిపోయి యలంకారపుష్టి కుచియఁదొడంగినది. అంతటితో ప్రబం
ధము మొదలైనది. కాఁబట్టి పురాణవిపులకావ్యకవిత్వకును ప్రబంధకవిత్వకును
మధ్యకాలము మిశ్రకావ్యఘక్కి యని తోఁచినది. మిశ్రకావ్యపరిణతికి
కేతనయును, ముఖ్యముగా త్రిపురాంతకుఁడును మూల మైరి. మదనవిజయ,
దశకుమారచరిత్రలు శృంగారవర్ణనకు, నుపాఖ్యానసంబద్ధములగునవి
మాహాత్మ్యకథానకములకు దారితీసినవి. వివిధకావ్యలక్షణము లించుమించుగా
నీ మాహాత్మ్యములలోఁ జేరినవి. అష్టాదశవర్ణనలకుఁ జేయొగ్గిన దీ మిశ్రకవి
తయే. దీనిపరిణామమే ప్రబంధము.

ఈ యుగమునసే అయ్యలరాజు త్రిపురాంతకుఁడు ఒంటిమెట్ట రఘు
వీరబానకీపతిశతకమును పోతనసారాయణశతకచ్ఛాయల ననుసరించి రచిం
చెను.

పూర్వయుగమునకుఁ దిక్కన, యెఱ్ఱన, సోమనలు క్రమముగా నధీ
శ్వర మహామంత్రి, సార్వభౌము లైనట్లే యీకావ్యమునకుఁ బోతన, పిన
వీరన, శ్రీనాథులు నెగడియున్నారు. పోతన్న నటుంచి మిక్కినవారిని
గుఱించి ముచ్చటించుకొందము. "అధీశ్వర" శబ్దమును కావ్యవిమర్శలో
వితర్కించుకొందము.

విపులకావ్యకవిది పూర్వయుగకవితాశిల్పశేషము. వాసిష్ఠరామాయణ
మును, పద్మపురాణోత్తరఖండమును, రచించిన మడికి సింగన, తిక్కన సోమ
యాజికుమారుఁ డైన కొమ్మనకు దౌహిత్రుని పుత్రుఁడు (తిక్కనకుటుంబము
లోనివాఁ డితఁడె యుదివాఁడేమో కవిత్వరచనకు!) బాంధవ్యము స్పష్టము
కాలే దనిన, తిక్కన మనుమరాలి మనుమఁ డని చెప్పుకొందముగాక. క్రీ. శ.
1420-వ శార్వరి మార్గశిర శుద్ధ పంచమీ బుధవారమునాఁడు పద్మపురా
ణమును ముగించెను. తర్వాత వాసిష్ఠరామాయణము చేయఁబడినది. వీనికి

మధ్యకాలములోఁ గాఁబోలు భాగవత దశమస్కంధము రచితమైనది. తన కవిత్వోత్కృష్టతయందు కవికి పూర్ణముగ నమ్మక మున్నది. కాఁబట్టియే, "పరమేశ్వరమకుటవ్యాపిత గంగాప్రవాహావరకపితాసల్లాపుఁడ" నని చెప్పుకొని, "శునకమార్గమునం జనియించుచున్న సత్పపకవులార! మత్కవితం దప్పులు పట్టక యూరకుండుఁడీ" అని హెచ్చరించినాఁడు! రెండు, మూఁడుసారు లొకే యంశమును ఛాందసవృత్తితోఁ బెప్పు పురాణమును సంగ్రహించి కవిత్రయము ననుసరించెను. వాసిష్ఠరామాయణము "యథా వాల్మీకీయ" మని రచించిన యర్వాచీనకవి, యులచనాఁడు వేంకటరమణ కవి వ్రాసిన

"గురుని నేకతమునఁ గూర్చున్న వాల్మీకి
సిఖిల దర్శనములు నపుడు గాంచి
ప్రబుతి సల్పి యా భరద్వాజుఁ డిటు మృదు
స్వరము గరము వెలయ సరగ నడిగె."

అనుదానిని సింగన వ్రాసిన

"అతుల తపస్వాధ్యాయ
వ్రతశీలుఁడు బోధనిధి భరద్వాజుఁడు వి
శ్రుతకీర్తి యొక్కనాఁ డే
కతమున వాల్మీకినూనిఁ గని సంప్రీతిన్."

అను పద్యమునుతోఁ బోల్చి చూచిన యథానూత్నకము లనఁబడు నట్టు వాక్రవ ఘక్కికిని పురాతనానువాద కవితాపటిమకును, హస్తిమశకాంతర మని చెప్పఁగూడదా? కవిజీవితకర్త ఇట్లనిని రామగిరి సింగనఁగాఁ బేర్కొని నాఁడు. సమకాలికుఁ డగు పోతన్నకవిత నితఁ డెఱుంగి యుండెనో! లేక యితనికవితనే ఆతఁడు మెఱుఁగు దీర్చెనో! శబ్దరీతిసామ్యమునకు మచ్చు

"ఆ తరుణీలలామము ప్రియంబుగ వేచని కాంచె నాజగ
త్ప్రాతము, నక్షయార్తిపరిభూతి విధానసమర్థసఖ్యల
బ్రాతము, సవ్యపుష్ప మకరందవిలోలుపమ స్తషట్పదో
ద్ధేశము, దత్తనిర్భరసమోహితజాతముఁ బారిజాతమున్."

పద్మపురాణకవిత యించించుగ భాస్కరునిమార్గమును సూచింపఁగా నితని రామాయణధారావేగము భారతమును దలఁపించుచున్నది.

"ఆరాజన్య లుదగ్ర లుగ్రగతి ననోన్యప్రహారార్థులై
వీరానీకము పిచ్చలింపఁగ భుజావీర్యం బవార్యంబుగాఁ
గ్రూరాస్త్రంబులనొండొరుల్ బొదివిదిక్కుల్ వ్రయ్యఁబెల్లార్చుచుల్
బోరాడంగ."

మనకు భయము గదురుచున్నది గాన సంగ్రహానైపుణియు, పోషణ యందు పదధారారససమ్మేళనము సూచించు చాతురియుఁ, గల యితనిశైలి నభినందించి, సూరన విష్ణుపురాణ మింక నాలింపుము.

వెన్నెలకంటి సూరనార్యునితో నీయుగాంత్యము. సింగనతోనాది. వీ రాద్యంతకవులు. ఈకవికవిత పోతనయండి పదసౌకర్యము నేర్చినది; శ్రీనాథునికడనుండి "యయ్యాలలో నూఁగు నప్పటి"వలె నూఁగు తూఁగుఁగఱిచినది; విశేషపదప్రాసముల విడనాడినది; ప్రౌఢాతిదీర్ఘసమాసముల ప్రక్కకీక్షించుట మానినది; భారతకవులలోని పూర్ణోపమూలకుఁ బ్రతిగా నలవాటులోనికి వచ్చుచున్న రూపకాలంకృతులను జేపట్టినది. "కలఁతియలఁతిత్తు నియ" లని యెఱిగినవిషయమై యభిమానావేశముతో నున్న యొక విమర్శన మితనికి "సన్నన" సరిపోవుచున్నది. కావునఁనే, ఇతని వాగ్రంగమునకు

"కారుమెఱుంగులో మెలపుఁ గైకొననేర్చిన పైఁడిబొమ్మలో
మారునిదీములో కలికిమాటల చంద్రికలోఁ జెలంగు శృం

గారరసాధిదేవతలో కమ్మని క్రొవ్వారితీవలో యనక
వారిజపత్రలోచనలు వచ్చిరి మోహనివాసమూర్తు లై."

ద్రౌపాకము, సలక్షణనిరర్గళధార.

"ఆపద లెల్ల మాన్చి సుఖమైనపదంబుల నెల్లఁ బూన్చి సం
తాపము లెల్లఁ బుచ్చి విదితంబగు సంపద నిచ్చి భక్తులం
దేపయుఁ బోలె దుఃఖజలధిం బడకుండఁగ దేల్చి ప్రోవ ల
క్ష్మీపతి యున్నవాఁడు మదిఁ జింతఁ దొఱఁగుఁగు."

డను విష్ణుపురాణసందేశము శిరసావహింతము. ఇతనికృతి బసుఱయ్యరాఘవుని కంకితము.

ద్విపదలో గౌరన హరిశ్చంద్రోపాఖ్యానమును, నవనాగ్నచరిత్రమును రచించెను. పద్మనాయకుల ప్రాపుసఁ బెరిఁగిన యీ మంత్రి "లక్షణదీపిక" యను ఛందశ్శాస్త్రమును సైతము రచించెను. ఇతని హరిశ్చంద్రకథ మార్కండేయ పురాణరీతిగాఁ గాక స్కాందపురాణము ననుసరించి యున్నది. నవనాగ్నచరిత్రము ఒకానొక రాజకుమారుని వలచి, ఆమె యింటనుండిన కులనాశ మగునని చెప్పి, యామెను మండపమున నుంచి వానిని నదీప్రవాహమున విడువ నాపెట్టె నొక రాజపుత్రుఁడు తెఱఁచి, తత్కన్యను వివాహమాడి, దానిలో నొక భల్లూకము నిడి మరల నీట విడువ, దానికై యొకప్రదేశమున నింతయుఁ చెలియక వేచియుండి మండపముఁ దెఱచి వానిలోని జంతువుచే హింసింపఁ బడిన యొక భూర్తవిపుత్రనిచరిత్రము. సులభశైలిలో నలంకారములకై పెనఁగు లాడక, కథావైశద్యమునకే కవి యత్నించినాఁడు. ఇతని హరిశ్చంద్రకథను శంకరకృత పద్యకావ్యకథతోఁ బోల్చిచూచిన సామాన్యగ్రహణీయంబును పరిశ్రమ లగుటకు ద్విపద చాలినట్లు మహాకవులు దక్కఁ దక్కినవారియెడ పద్యములు సమర్థములు కావని తోఁచెడిని. ఇతఁడు విడిపడి పలుకులతో స్వభావానుగుణముగా లోకోక్తుల నండగొనుచు, భావములఁ జిత్రించుట

యందు సమర్థుఁడు. శబ్దవిస్తృతియు, వర్ణనాబాహుళ్యము నితనికడ లేవు. ఇతఁడు నవగ్రహస్తవ మను పద్యమాలికను రచించిన ట్లున్నది. శరభకవి, మల్లారెడ్డి, చంద్రమౌళి మున్నగు వా రీ హరిశ్చంద్రకథనే పద్యములో వ్రాసిరి.

ఇఁకఁ గావ్యరంగము బ్రవేశింతము. నిళ్ళంక కొమ్మన రాజమహేంద్ర వరపురెడ్లకడ నుండి, దొడ్డభూపతికి నంకితంబుగా 'శివలీలావిలాసంబును' రచించెను. ఇతని రెండవగ్రంథము 'వీరమాహేశ్వర' మనునది. ఇతని 'శివలీలావిలాసము' కవి మంచిధారయు, తెలుఁగుపలుకుల కలికిఁదనముఁ గల వాఁడని చెప్పుచున్నది. వీరమాహేశ్వరములోఁ బ్రబంధపుజాడలు విరివిగ నున్నవి.

"సంసారకేళిప్రసక్తిఁ బోఁదట్టియు, సంసారకేళిప్రసక్తి గలిగి" మున్నగు పద్యములు కావ్యశైలిని విడనాడియుఁ బ్రబంధముల తెరువ్రనకుఁ బూర్తిగాఁ బోకయు నున్నయవి. విక్రమార్కచరిత్రమును వ్రాసి సిద్ధన మంత్రికిఁగూర్చిన పేరమరాజు జక్కనయొక్క వాగ్వైఖరి, ఆశుమహిమ చక్కనివి. విక్రమార్కచరిత్ర మద్భుత కథాసన్నివేశము గలది. కవిత్వము గూడ నద్భుతపదప్రయోగకళాసమంచితమైనది. కథల నింత ప్రౌఢముగా, నింత చమత్కృతితో, నిట్టి పాండిత్యప్రకర్షతో రచించినవారు పూర్వమునఁ బరమునందు నాంధ్రములో నరుదు. రసోచితంబులై, గడుసుపోకలు పోపకయే, నిర్మలమగు సెలయేటినీటియురవడింబోలి యాపాతవేగముగఁ బోఁ నీఁగని పద్యంబులు హృద్యంబులు. కథాకావ్యకవితలో నితనిది ప్రథమపీఠము, ప్రబంధరీతులు దక్కువ. మంజులపదపుంజములకుఁ దక్కువ లేదు. వలసియున్న శృంగారైకదృష్టితో

"కలువల గండుమీల దొలుకాఱుమెఱుంగుల నిండువెన్నెలఁ
వలపులరాజుతూపులను వారిరుహంబుల నొక్కయెత్తునఁ

గెబుపుగొనంగఁజాలు మృగనేత్రయపాంగనిరీక్షణద్యుతుల్
బలువ్రగ ధైర్యమూలమగు పా దగలింపవె యీశ్వరాదులన్."

అని పల్కఁగలఁడు. స్త్రీమనస్సును జొచ్చి యాస్త్రీవలెనే జక్కనయున్నై

"చెప్పఁదలంచు, సిగ్గు తనుఁ జెప్పఁగనీమికి సంచలించుఁ దా
జెప్పెడుమాట యెవ్వరికి. జెప్పకుమీ యనుఁ జూచు నంతటన్
జెప్పక యుండరాదు మఱి చెప్పఁగరా దని కొంకు నెమ్మెయిన్
జెప్పకపోదు పొమ్మంచుఁ జిత్తము నూల్కొనఁజేసి యిట్లనున్."

లోకోక్తు లతిరమణీయముగ నిర్చియున్నవి. "ఏమిటికిఁ జల్లకు వచ్చియు ముంత దాఁపఁగన్" జక్కన "కావ్యరచనచాతుర్యంబునన్ జక్కన." జక్కన విక్రమార్కకథలను బవ్యమునఁ గూర్పఁగా "ననంతామాత్యుఁడు" భోజరాజకథల నట్లు చేసెను. అనంతుఁడు బయ్యన మనుమఁడు. ఇతని చందో గ్రంథము ప్రసిద్ధము. ఇతని దింకొక గ్రంథము 'రసాభరణము' మంద మలయానిల మెడతెగక విసరినభంగి నితనిశైలి కుంటువడక, సంస్కృత జటిలత కాసవడక, సులభమై యుద్ధతి దక్కి, యతివినమ్రమై యున్నను మనోహరమై యున్నది! వీ రిర్వురికిని చాలకాలము తర్వాత నిట్లే మనోహరకవితాప్రవాహమున, శ్రీనాథునికడ, బావ యగుటచేఁ జనవుతో నీఁదులాడనేర్చి, 'దగ్గుఁబల్లి దుగ్గన' నాచికేతూపాఖ్యానమును, శివకాంచీమాహాత్మ్యమును రచించెను. 'చందలూరి చిక్కయ' యను నతఁడు నాసికేతోపాఖ్యానమును రచించెను. 'చందలూరి చిక్కయ' కవిత "నిండారు పండు వెన్నెలసోయగము నవ్వుపసిఁడి కమ్ముల వెల్లపట్టుఁగట్టి"నది. "హరికథాలాప శోభితమైనయట్టి యాననమ్ము ప్రసన్నత నలరు" చున్నది; శైలి ధారాళముగా నున్నది. దుగ్గనశైలియు సర్వజనసమాదరణీయమై యున్నది. "జిలిబిలిముద్దుచేఁతలకు" నిలయమై యితని కావ్యకన్య లలితభావ "మందహాసములఁ దొంగలి జెప్పలలోన" దాఁచినది. "కళాధరఖండభృజ్జటావ్యూహము

లోపలం దొరఁగుచుండెడు వేలుపుటేటికైవడిఁ", కథాక్రమోపయోగము లగు సంశతులనే గమనించుచు, కావ్యనియమములకు లోఁబడి యుండె నని చెప్పఁదగుచు—'దుగ్గన తన కావ్యము నుదయగిరిరాజు, గజపతిసామం తుఁడు బసువరాజునకు మంత్రిగా నున్న 'గంగయ' కంకిత మిచ్చెను. ఈ బసువరాజు మంత్రి కవిపోషకుఁ డనిఁ బేరెన్నికఁ గన్నవాఁడు. ఇతనికే 'నంది మల్లయ, ఘంటసింగయ' యను కవిద్వయము (మేనమామ మేనయల్లుం డ్రు) 'ప్రబోధచంద్రోదయమును' కాన్క యొసంగిరి. ఈ ప్రసిద్ధుఁడైన 'గంగయ' యనంతామాత్యుని పుత్రుఁడు 'గంగయమంత్రి'. ఇట్లు నాచికేతూపాఖ్యాన ప్రబోధచంద్రోదయము లను కృతిద్వయికి భర్తకాఁగా బసువరాజు 'దూబ గుంట నారాయణకవి'చేఁ 'బంచతంత్రమును' రచింపించెను. ప్రబోధ చంద్రోదయ' మా పేరుగల సంస్కృతనాటకమునకు కావ్యరూప మగు నాంధ్రీకరణము. తక్కర్తలగు కవులు శ్రీనాథునకుఁ దరువాతివా రగుట శ్రీనాథుని స్మరించి కావ్యారంభము గావించిరి. కవిత్వమాకంద మింకను ప్రాఁతయూరుఁగాయగాన, ప్రబోధచంద్రోదయమున మాఱులేదు. సామాన్య ధారకుండి రసవద్భోగపద్ధతికి నడ్డొత్తుచున్నది. భావములు సుప్రసిద్ధనాటకము లోనివి గాన వీరిఘనత యేమియును లేదు. వీరిర్వురును చేసిన మఱొక్క గ్రంథము 'వరాహపురాణము' మడికిసింగన పద్మపురాణమునకుఁ దర్వాతి దియే యనఁబగును. ఇవ్వరాహపురాణము శ్రీకృష్ణదేవరాయలకుఁ దండ్రియై, సాళువనృసింహభూపతికి సేనానిగ నున్న నరసరాజున కంకిత మొయఁబడి నది. 'ఘంటసింగయకు' 'మలయమారుతకవి' యని మాఱుపేరు. 'నంది మల్లయ' ప్రత్యేకముగా 'మదనసేన' మను కావ్యమును రచించినట్లు 'ప్రబంధ రత్నావళి'లోని పద్యములు సాక్ష్యము నిచ్చుచున్నవి. ఆ పద్యములను జూడఁగా "ఘంటసింగనన్నయే ప్రసిద్ధుఁ" డను కవిచరిత్రకారుని యూహ సత్యదూర మనవలసి వచ్చును.

మదనసేనములోని మల్లయ కవిత రసవంతమై

"పరిఫుల్లహల్లక ప్రభలు నిండినచోట. సాంధ్యరాగద్యుతి చౌకళింప
నిర్నిద్రకుముదవనీప్రదేశంబులఁ, దేటనెన్నెలపిల్ల తీపులాడ
దనరు విమలసరసిని"

సృష్టింప నేర్చినది. ఈ రసవత్కవిత వ్రాయఁగలవాఁడు ప్రసిద్ధుఁడు గా లేదా? ఏమో దురదృష్టశాలియై యుండి 'సింగన' కలముకచేఁ గీర్తిమంతుఁ డయ్యెనా? అట్లును కానవచ్చును. మణికిఁ గడలియడుగున నడఁగియున్కి సహజమైనది. వరాహపురాణమున వీరిసాహితి "అతివిశదప్రభావిలసనాస్పద మైనది." వీరిశయ్యలోని మాధుర్యము.

"కమ్మనితేనియల్ తఱిచు కాలువలై ప్రవహింప మీఁద జుం
జుమ్మని మ్రోయు తుమ్మెదల జొంపము"

లను బోలి రసజ్ఞులానందించినారు. మొత్తమ్మీఁద వీరిశైలి "నాతికథినము గాను శ్రావ్యముగాను" నున్నది. రుక్మాంగదచరిత్రమును వ్రాసిన ప్రౌఢకవి మల్లనయందు శబ్దాలంకారములు మెండు. శైలి సులభము. ఇతనికాలము సరిగా నేదియో? వీరివర్ణమునకే చేరినవాఁడైన దూబగుంట 'నారాయణకవి' పంచతంత్రము నాంధ్రభాషఁ, గర్ణామృతముగాఁ గూర్పఁబలయు నను బసువ రాజు నానతిని రచించెను. ఇతనిశైలి యిట్టఁ డనుకొన్నట్లు

"సూరిసభాంతరయోగ్యతామనోహరసరసార్థగుంభనల నంద"

మైనది. తెలుఁగుపదములు మెండు, కాని, కవి యనుకొన్నట్లు సోమనాథునికి సరిరానేరఁడు.

కాలమునఁ దుదికి జేర్పఁదగి, యుత్తమకవిత నల్లగలఁ డగుటచే కవితలో తుదిగానివాఁడైన 'పెదపాటి సోమయ,' అరుణాచలపురాణము, కేదారఖండము, త్రిపురవిజయము, శివజ్ఞానదీపిక' అను నాల్గు గ్రంథముల రచించెను. ఇతని గీర్వాణకవిప్రస్తుతినిఁ జూచిన ననన్యసాహితీపటిమ గలవాఁ డని

తోఁచెడు. "రాజులు విక్రమోగ్రమృగరాజులు" నను వాగ్వైఖరి యితనిని ప్రబంధవైఖరి కిత్తుమా యనుపించును. శ్రీనాథుని గడుసుపోకలు విరివిగ నున్నవి. ఇతని లక్ష్యము—

"పదలాలిత్యము వర్ణశుద్ధియును శబ్దస్థైర్యముఁ మంగళా
స్పదభావంబును రాజయోగ్యతయు దోషస్ఫూర్తిరాహిత్యముఁ
సదలంకారవిశేషముఁ గలిగి విశ్వప్రాణసౌభాగ్యసం
పదమై తేజియపోలి క్రాలవలదా! పద్యంబు హృద్యస్థితిన్."

అను పద్యంబువలన సువ్యక్తమైనది. ఇతఁడు నాచనసోమని కవితలో సొంపులు గొన్నింటిఁ గూర్చినాఁడు; కుకవిహేళనముఁ జేసినాఁడు. సాహిత్యపటిమనుండి భావములు దొరలుచున్నవి కాని. ప్రతిభవలనకాదేమో? మొత్తముపైన ప్రబంధశయ్య. ప్రబంధరీతులు బాగుగాఁ బట్టినవి. విద్వత్కవి యనుట కెట్టి సందేహమును లేదు, ఇతనిని 'కవిలోకబ్రహ్మ' యందురఁట!

కాలము దెలియనికవులు "కంగారు" కొంత చవిచూచి, పినవీరన్నను జేరుదము. (పినవీరనకృతికి భర్త యగు సాళ్వనరసింహరాజేంద్రునకు ముందిట్టి కల్లోలమే విద్యానగరమునకుఁ బట్టినది.)

1. అన్నమరాజు 'శివనుతి' బాగున్నది. 2. పెదపాటి యెట్లాప్రెగడ సోమయ కేవిధమైన బంధువో? శృంగారనైషధమును జూచి కుమార నైషధము రచింపఁబడియెనేమో? శైలిమాత్రము శ్రీనాథుని కేమాత్రముఁ దీసిపోదు. సీసముల తూగు, మంజులసంస్కృతసమాసముల దైర్ఘ్యము, జాతీయముల పలుకుబడి యద్భుతములుగా నున్నవి. మచ్చున కొక సీసము.

సీ. "మన్మథ దివ్యాగమమునకోంకారంబు, భూతేశునాదలపువ్వుదండ
అల్పశృంగారరేకార్గళకుంచిక, యధికత మోడంతి కంకుశంబు
విరహిణీజనమర్మ విచ్ఛేదకర్తన, యంబరక్రోడదంష్ట్రాంకురంబు
తారకావాక్తిక తతికి నంచితశుక్తి, దగు నంబునిధికి ముత్యాలజోగు

తే. మారు పట్టాభిషేకాఖ్యవారికుంభి
చిత్రజునికోట లగ్గదంచెనపుగుండు
నాగ నానాటి కభివృద్ధి నారుకొనిన
చంద్ర డుదయించె కాంతి నిస్తంద్ర డగుచు."

గ్రంథ మసమగ్రముగా నున్నది. ఆతని మల్లాణచరిత్ర మిట్లే ప్రాశస్త్యమై "కువలయకమలాభినవమనోజ్ఞబయ్య్య బంకజీవనవిప్లవంబుగాక" యనునవి మొదలగు శ్లేషానుప్రాణితములు గనబడుచున్నవి. 3. చిక్కయ నప్పడే స్మరించియున్నారము. 4. కుడిచెర్ల తిప్పరాజు కాంచీమాహాత్మ్యము శ్లేషాద్యలంకారంబులం గూడి సంస్కృతసమాససంఘటితమై యున్నది. 5. కుంట ముక్కలతిమ్మరాజుదొక్కసీసము గన్పడినది. * 6 పశుపతి నాగనాథుడో యుగమువాడేకాని గ్రంథను మృగ్యము. ఆతని విష్ణుపురాణములోని దొక్క పద్యమే యుదాహృతము. 7. షోడశరాజచరిత్రమునుండి యొక పద్యము మాత్రమే చిక్కె మనకు విజ్ఞాతుడైన ఆమదూరి నరసింహభట్టప్పటి వాడో? 8. బొడ్డపాటి వేరయ సూర్యభక్తుడుగా దోచెడు. ప్రబంధ వర్ణనలు బలిసినవి. ఇతడనేక గ్రంథముల, సురుచిరపదప్రయోగసామరస్యము వెలయించి, వివిధవర్ణనావైదగ్ధ్యము మెఱయఁగా రచించిన ప్రౌఢ. ఇతని సూర్యశతకము, శతకములు ప్రాచుర్యము గాంచుచున్కిని విశదముచేయు చున్నది. పెద్దలు శతకగ్రంథముల క్షుద్రములుగా పరిగణింపలే దనుట కిది సాక్షిగాదా! 9. శ్రీనాథుని గాథాసప్తశతి చిక్కలేదుగాని, పోతరాజు వేతాళపంచవింశతిలోని కొన్నిపద్యములు ప్రకాశితములైనవి. 10. పర్వత పురాణములఁ జిక్కిన దొక్కటికెండుపద్యములు ఇప్పటికి తక్కర్తలు పోలమ రాజు శేషనాథులు నామమాత్రావశిష్టులు. 11. అంగదబసువయ్య పద్యము లైదుమాత్రంబు "సిఱుదేదమోఁద నిర్నిద్రసంపదవోలె" లభించినవి. కవిత సలక్షణము, నిర్దుష్టము. 12. తులసి బసువయ్య సావిత్రికథలోని పద్యము లనే.

---

* శైవాచారసంగ్రహ మను 3 ఆశ్వాసముల పద్యకావ్యము నితఁడు రచించెను.

కము లున్నవి; శైలి నానాలంగారముల కాకరము. తెలుఁగులోను, గీర్వాణ జనితములలోను పదముల గడుసుసోకలు నిండియున్నవి. కాని, వర్ణనావైపుల్యము తాండవించినది. 13. నండూరి మల్లయ యేకపద్యమాత్రస్మరణీయుఁడు. 14. జైత్రరాజు నుమ్మయ విష్ణుకథానిధానము నించుమించుగాఁ బోతనపదనూర్ధవమును భజించుచున్నది. సులభములై, నిగ్గులుదేఱు సహజోపమలు దనరి యున్నవి. నాచనసోమని మాహాత్మ్య మించుక యితని సీసములపై వ్రాలినది. గూఢచతుర్థి యితనికవితయం దొక వైచిత్ర్యము. "జయ నారాయణ" యని పెద్దనామాత్యుని ఘోరణిలో నొక పద్య మల్లినాఁడు. మొత్తముపై నితనిది పరిగణింపఁదగిన కవిత. 15. వాసిరాజు రామయ్యయు నాంధ్రకవి రామయ్యయు నొక్కరేనా? "సూక్తిసుధాము నాచనసోముఁ దలఁచి" నాఁడాంధ్రకవి! అందుకనియే "శ్రుతులును నిర్జరస్థితులను మగిడింప, నిండింపఁజాలు నీ నేర్పుకలిమి" యను సీసమును రచించినాఁడు.

"సంతతాక్రాంతమదననితాంతతాంత కాంతకాంతాకదంబకస్వాంతములకు,
సంతసము సింప వచ్చె వసంత మంత"

"రసికతసోలిసోలి యనురాగరసంబునఁ దేలితేలి యా
కసమలు మెట్టిమెట్టి తమకంబున కాంతలఁ బట్టిపట్టి యా
దొసకులఁ జిక్కిచిక్కి కడుచూరముగాఁ జని తక్కితక్కి పై
కొసరెసఁగఁ జొక్కెకలు గోరెక లీరికలెత్త మత్తిలున్."

ఉప్పకవి మతము ననుసరించి ఇతఁడు శిల్పికవి యగునేమో? వాసిరాజు రామకవిగ్రంథ మతిస్వల్పము కన్పడినది. అది సమాసజటిలము. 16. పోతరాజు వీరయ్యవాక్యములు "కపిలజటాజూటగంగాసముత్తుంగ, వీచీఘటలు మిన్ను వీఁకదాఁకి" నవి "చతురత సమకొనంగ జోడుమూటలు సరిపడనాడు నటఁడు." పదసౌరళ్యము బాగుగ నున్నది. ఇతనికృతి "త్రిపురవిజయము." 17. చెనమల్లు శ్రీగిరన్న శ్రీరంగమాహాత్మ్యము శ్రీనాథునెత్తుగడ నవలంబించినది. 18. శాకుంతలముల్లోని దగు సిద్ధనపైగడ దొక్కపద్యమే కనఁ

బడినది. ఈ సిద్ధనప్రెగడయె జక్కనకవిని బోషించినవాఁ డేమో! అయిన జక్కన తద్గ్రంథమును జేరొక్కనలేదు. 19. దామరాజు సోమయగ్రంథము. శాస్త్రసంబంధియైనను కవిత సలలితోక్తివిశేషములచే జాలువాఱినది. 20. కుశలవోపాఖ్యానమును రచించిన చిరుమూరి గంగరా జెప్పటివాఁడో? ఇతఁడే యైరావతకగ్గను వ్రాసినవాఁ డని కవిచరిత్రకారుఁ డూహించినాఁడు. 21. మలయమారుతము సర్వన్న షష్ఠస్కంధము తెన్గించెను. శృంగారషష్ఠ మెవరిదో? గౌరనకవితనయుఁ డని చెప్పఁబడిన గౌరనభైరవకవి, రత్నశాస్త్ర మును, కవిగజాంకుశమును శ్రీరంగమాహాత్మ్యమును రచించెను. శ్రీరంగ మాహాత్మ్యకర్త నాఁబడు పోతరాజు భైరవకవి యెవరు? కవిత్వ ముభయ భాషాప్రౌఢిని, శబ్దాలంకారకౌశలమును సూచించుచున్నది. (ఇతని రత్న శాస్త్రమువలెనే, హయలక్షణసారమను శాస్త్రమును మనుమంచిభట్టు రచించెను. ఇది శాలిహోత్రుని సంస్కృత గ్రంథమునకుఁ దర్జుమా యగును. చక్కఁగ నుండు శైలితో కంపనృపాలుని కీ కృతి యంకిత మొనర్పఁబడెను. వేదాంత తత్త్వరసాయనమను గ్రంథమును ఫణిబట్టు పంచాశ్వాసములుగా నుత్తమఫణి తిని నిర్దుష్టము, మనోహరము నగు వాగ్రీతితో రచించెను. ఈ యిర్వురికాల నిర్ణయ మింకను గాలేదు.) "మారయామాత్య పుత్త్రుఁడ నని చెప్పుకొన్న అన్నమంత్రికాలము 14-వ శతాబ్ద మనిరి. ఏమో! అతఁడు సౌమ్యద్రిక శాస్త్రమును వ్రాసెను.

ఇంచుమించుగా నందఱి సమక్షమునఁ జరించితిమి. మహామహి మాన్వితుఁ డని రూఢికెక్కిన నిబుధాగ్రణి పినవీరన, "భారతీతీర్థుల" శిష్యుఁడు. "వాణి నారాణి" యని చెప్పఁగల్గెనని ప్రజలచేఁ బొగడఁబడిన వశ్యవాక్కనంపన్నుఁడు. ఇతఁ డవతారదర్పణము, నారదీయము, మాఘుమాహా త్మ్యము, మానసోల్లాససారము, పురుషార్థసుధానిధి, శృంగారశాకుంతలము, జైమినిభారతాశ్వమేధపర్వము నను గ్రంథముల రచించెను. భారతాశ్వమేధ పర్వము సాళ్వ నరసింహభూపతి కంకిత మొనర్పఁబడినది. అందు భారతములో

లేని కథ యున్నది. హంసధ్వజావిరాజుల నర్జునుడు జయించుటయు, తామ్ర ధ్వజాదులను శ్రీకృష్ణసాహాయ్యంబుకల్మి వశీకృతులఁ గావించుకొనుటయు, మధ్య నుపాఖ్యానంబుగా నున్న శ్రీరామాశ్వమేధకథయు నను ముఖ్యభాగ ములు. కవిత్వము ద్రాక్షాపాకము. మధురపదగుంభనలతో సిగ్గుదేఱుచున్నది. పదముల పొందిక యమూల్యసందర్భసముచితము. కథాసంవిధాన మన్నిటి కన్న మిన్న. కథ యిట్లు మాఱునా యని మన మూహించునంతలో మనకన్న నత్యద్భుతకథాచమత్కృతి యేర్పడ, నూతన వృత్తాంతమును దెచ్చి గాథను పెంచుచుండును. ఉచితవీరరసప్రకటనావైచక్షణ్యమునఁ జిక్కనను దలఁ పించుచుండును. శృంగారశాకుంతలము, కాళిదాసురూపకమును భారతకథలోఁ బొదిగించి తేల్పఁబడినది. ఇది చిల్లర వెన్నమంత్రి కంకిత మొయఁబడినది. కవిత సుశ్రావ్యమై యర్థపుష్టికై భారతముతోఁ బెనఁగులాడి, దీనియందు రసోత్కర్ష కాలవాలమైనది. ధార యన్వయసౌలభ్యముగల్గి యనర్గళముగాఁ బ్రవహించుచుండును.

> "గొనకొని తావిమూర్కొనని క్రొవ్వికి, యెయ్యెడ వజ్రసూచి రా
> యని రతనంబు, జిహ్వ చవియానని తేనియ, గోడుమోపి గి
> ల్గని చిగురాకు లాలితవిలాసనికేతన మా లతాంగి; తా
> ననుభవకర్త యేమునుఁడొ! యావిధి యత్న మెఱుంగ నయ్యెడన్."

ఇత్యాది పదములును, కణ్వమహర్షి కూఁతునకు బుద్ధిగఱపుట, "గోరు వెచ్చైనపాలిండ్ల కొనలు దడుపు" హర్షసంతాపబలము, హస్తినాపురవర్ణనము, నారదుఁ డరుదెంచి రాజునకు పూర్వవృత్తస్మృతిని గల్గించి పరస్పరైక్యము గూర్చుటయును జదువఁదగినవి. ఎట్లయినను జైమినిభారతమువలె శాకుంతలము ప్రజాప్రీతికిఁ బాత్రము కాలేదు. ప్రబంధవర్ణన లండగొని యున్నది. ఈ శాకుంతలమ్ము ప్రబోధచంద్రోదయముతోపాటు నాటక భాషాంతరీకరణ స్వతంత్రోహాసమ్మిళిత కావ్యమై యున్నది.

సంస్కృతనాటకము లీ యుగములో నిట్లు కావ్యరూపమున బయ
ల్పడుటయేకాక, యథామూలముగా వల్లభరాయని వీథినాటకములోఁ
బ్రదర్శితమైనవి. (శ్రీబండారు తమ్మయ్యగా రొక్కచో నాంధ్రపత్రికాను
బంధములోఁ జర్చించినట్లు) రావిపాటి త్రిపురాంతకుని ప్రేమాభిరా
మము, భాషాంతరీకృతి భీమఖండరచనానంతరమే కావచ్చును. కాని,
శ్రీనాథునిసహాయమును గొని వల్లభరాయఁడు రచించినాఁ డనుట సహిం
పకున్న, నవకథవకగా వ్రాసియున్నదానిని పూర్తిగా సంస్కరించి మెఱుఁగు
దీర్చి ముక్కాలుకళ తనకళగాఁ గైసేసె ననుట లెస్స. అంతియకాని
వల్లభరాయనిచేతనే కాంచకున్నా మని తద్గ్రంథకర్త శ్రీనాథుఁ డనుట
సమంజసము గానేరదేమొ! హరిహరరాయల రత్నభాండాగారాధ్యక్షుఁ
డుగా వల్లభరాయఁడు విలసిల్లెనఁట! అతని తండ్రిమాత్ర మా పదవిలో
నుండినది సత్యము. 'క్రీడాభిరామ భీమఖండముల' రెంటను గస్పడిన
"గార్గ్యసిద్ధాంత ముషికాలకలన" మను గీతము స్కాందపురాణము
(మాహేశ్వరిక) లోని శ్లోకమునకుఁ దెనుఁగనుట సరియ. కవినాక్షేపబట్టి ఇది
స్వతంత్రానుసరణ మని తేలుచున్నది. మొత్తముపై శ్రీనాథుని సిద్ధహస్తము
వల్లభరాయని వాక్యసరణి నణఁచివైచి నామమాత్రావశిష్టను గావించి
యున్నిక్ష సత్యము. ఈ క్రీడాభిరామమునకు మాహేశ్వరిక ఇంకను జిక్కలేదు.
(చిక్కదనవచ్చును. గ్రంథమునకు మూలముండె ననుట కల్పితమేమో!)
కృతిమాత్రము సొగసుగ నున్నది. ఇది స్వతంత్రగ్రంథమైనచో, పాల్కురికి
వీరచరితమున కుద్దియై యీయుగంబున నుత్పాద్యగ్రంథద్వయి నొక్కటి
యగును. "మృదుమధురపదగుంభనములు" నిండుకొని, ప్రౌఢమై, రసవిస్ఫు
రదవిరచనాసముజ్జృంభితమై తనరారినది.

"ప్రక్కలు వంచు వంచి మునిపండ్లును బండ్లును రాచు, రాచి యో
మక్కలఁజేయుఁ జేసి తలయల్లనఁ గాళులనందు సందిలో

చెక్కిలి నొక్కు నొక్కి యిరుచంబడ గుమ్మడిమూఁటగట్టి వీఁ
పెక్కి దువాళిచేసి చేలి యిక్కడ నక్కడఁబెట్టు వేకువన్."

ఇది ఎట్టిచేలి? ఇందే నాయకుఁ డగు మంచనశర్మ యొరుగంటిపురంబున విహరించుచు కామెపల్లివారి భాగవతకలాపములోని లక్ష్మీనారాయణుని ప్రేమఘట్టమును వర్ణించుచు నృత్యముఁజేయు జక్కులవారి చిన్నదాని నిట్లు వర్ణించినాఁడు.

సీ. "ముద్రికా మాణిక్యములదీప్తి కెంగేలు, పెంచంబు గుంచెతోబిత్తరింప
ఊపవాసమున మున్నయువిదసన్ననికౌను, చనుదోయిభరమున జలదరింప
తోఁకచుక్కలఁబోలు తోరంపు తెఱకన్ను, లావైశమున సిగ్గునతకరింప
నిద్దంపువెలిపట్టు నెఱికదూలినయప్డు, తొడలమించులు నెలిఁదొంగలింప

తే. ఊరుముచప్పళ్ళకును బిళ్ళదొరుల మ్రోఁత
కంతకంతకుఁ బేరుబ్బ నావహింప
నాడెఁ బీఁటలపై నోఁడ గూడియున్న
యక్కలేడువ్వలిలో నొక్క యలరుఁబోఁడి."

ఈ యక్షగానములు సంగీతప్రధానము లని యంద్రు, నృత్తముకూడ నుండినది. నృత్యసంగీతముల కలయికలో నభినయ ముండకుండునా? అభినయప్రధానము లైనను సంగీతముతో విమిశ్రములైన నేటి నాటకముల కును, పల్లెటూళ్ళ ద్రౌపదీవస్త్రాపహరణము మొదలగు వీథినాటకములకును, బొమ్మలు, చెబ్బలు? రాగయుక్తముగాఁ బ్రదర్శింపఁబడుటకును యక్షగానము లాదియనుట యసమంజసము గాదు. శ్రీపంచాగ్నుల ఆదినారాయణశాస్త్రులుగా రన్నారు గదా: "ఆంధ్రవాఙ్మయరసాలము తొలుదొల్త యక్షగానములు మున్నగువానిరూపమున నంకురించి, కాలక్రమమున దోహదవిశేషము జరుగుకొలఁదిని వ్రేళ్ళు నాటుకొని, ద్విపదనాఁ బరిణమిల్లి అటుపైని గద్యపద్యాభయాత్మకముగా వెలసి, ఈ మననాఁటికి విశ్వరూపమున వెలయు

చున్న దని మా భావము." ఈ భావమువంటిదానినే శ్రీ తేకుమళ్ళ రాజ గోపాలురావుగారును వ్యక్తపఱిచిరి. కావచ్చును. శైవమతవిజృంభణమునకు ముందఱివి, తర్వాతివి, అధునాతనము లని వారు ముత్తెగలుగ వానిని వారు విభజించిరి. కాలక్రమము ననుసరించి జంపె, కందార్థాదులు, ద్విపద, ద్విపదార్థము, లాలి, జోల, దూపారతి, నిదురగడలు, వెన్నెలలు, విన్నపములు, ధవళము, త్రిభంగులు, మేలుకొలుపులు, మిగిలిన వివిధగాన ములు నైన పనిరి. హరికథలు, "భాగోతు బుచ్చిగాని" ప్రదర్శనమునుండి పరిణమించి యుండుననియు, వీనికిఁ బ్రత్యేకపాత్రనిరూపణ మలవరించి వేర్వేఱ నిల్పిన తోలుబొమ్మలలో కథావిభాగములు, సంభాషణములుఁ జూపించుట కలిగిన తర్వాతనే ప్రాచుర్యమునకు వచ్చి యుండు ననియు, వీని యన్నిటి సమ్మేళనమే నేటినాటకముగా ఫలించెననియు నూహించుట కెడ మున్నది. పై నుడివిన పదునాల్గు విధముల పాటలును, ఏలపాటలు, పడవ పాటలు నన్నియును చక్కని విశ్రాంతులతో, మంజులపదమధురిమతో జిగి దొలుకుచుండిన వనుట నిస్సంశయను. బాల్యములోని కథలు జీవితాం తమువఱకును పరమానందసంధాయకము లైనట్లులే, యీ జక్కులగానములు నవ్యకభావమాధుర్యము ననుభవింపఁగల చదువరికిఁ గల్గించుచునే యున్నవి. వీనినెల్లను విస్తరింపక సంధానకగ్రంథములలో పరిశోధకులు నేకరించుట లెస్స! సమర్థులు గాసిబాటు తర్వాత పూనుకొనుటవలన, నసభ్యశృంగారము ప్రాఁకి, జాతీయాచారములకు భిన్నముగ నగుటవలన నివి నశించిన పు స్త్రీ. పీమట నివి తోలుబొమ్మ లాటలుగ పరిణతి నొందుచుండ భాగవతులమేళము లింకొకవంక శాఖలై పెరిగి హరికథయై పూజ్య మైనది. ఒకశాఖ యధా పఠితము; మఱొకశాఖ అక్కడక్కడ కాలూఁదియున్నది; నాటకము మాత్రము పెద్దవాఁడై సంపదనొందిన భూర్త కనిష్ఠసోదరునివలె హరికథల కన్నను, యక్షగానములకన్నను, వీథినాటకములకన్నను మిన్నయై కులుకు చున్నది. ఇంకొకచోట తక్కిన కథను చెప్పుకొందము.

3. కావ్య విమర్శ

ఈ యుగమునకు సూర్యచంద్ర లిర్వురు కవు లున్నా రనుకొంటిమి. వారి నింప్రవఱకు ప్రస్తావింపమైతిమి. శ్రీనాథుని విధేయులమై సుదర్శింతము గాక.

బెండపూడి యన్నయమంత్రి గోదావరీతీర రాజమహేంద్రవర పురసౌధములో నేమనుచున్నాడు ? "భాషించినాడవు బహుదేశబుధు లతో, విద్యాపరీక్షణ వేళలందు." ఔ ననియో కాదనియో నవ్వ నవ్వ కొనుచు గోదావరీప్రశాంతతరంగమాలికలపై ప్రేక్షణ చంద్రికల నింపుచు, తన పూర్వచరిత్ర యంతయుస్మృతికి స్ఫురింపఁగా హర్షాశ్రువుల ధారవిడుచుచు కొండవీటిని దలపోయుచున్న యేఁబదేండ్ల బ్రాహ్మణపుంగవుఁడు మీకుఁ గన్పడుచున్నాఁడా ? అశనిమనస్సులో ఏఁబ దేండ్లవృత్తాంతము మెఱసి పోయినది. కృష్ణామండలమునందలి బందరు తాలూకాలోని దగు 'కలపటము'లో 1330 ప్రాంతముల జన్మించి "పండితపౌత్రుడై," తల్లిదండ్రుల యల్లారు ముద్దులతోఁ బెరిఁగి తాత యగు 'కమలనాభామాత్యుని' దివ్యవాణి నాలించి, యుభయభాషాసాహిత్యము నేర్చుకొనుచు, కవిత నభ్యసించినదినములు కనులకుఁ దట్టినవి. "చిన్నారిపొన్నారి చిఱుతకూఁకటినాఁడు" రచియించిన మరుత్తరాట్చరిత్రయును, యౌవనారంభములో శృంగారనైషధమునకుఁ బడిన పాట్లును, పల్నాటిచరితములోఁ బాము పోయినపోకలును, ఆరాధ్య చరిత్రము నంకితం బిచ్చిన రీతియు, పెద్దకోమటి వేమారెడ్డిదగ్గఱ విద్యాధి కారిపదవి కభిషిక్తుం డగుటయు, శాసనములకుఁ దన సంస్కృతశ్లోకము లెక్కటయు స్మృతము లైనవి. "జోటీ భారతీ" యనుట వినఁబడినది. కర్ణాటకరాజ్యమున కేఁగి డిండిమభట్టారకుని కంచుఢక్క నుద్భటవివాదస్పర్ధిని బగులఁ గొట్టించిన యుదంతముతోపాటు విద్యానగర ప్రౌఢదేవరాయరత్న సింహాసనసమక్షమునఁ గనకాభిషేకము నొందిన యపారగౌరవము మనశ్చ

క్షుద్రులకు వశ్యమై యొడలు జలదరించినది. కొండవీటిరెడ్డి రాజ్యము గోల్కొండయవనవిషయము కన్నుల నీరు తెప్పించినది. “వెనచన్నీడవు వికసత్కీర్తి స్ఫూర్తి, కర్పూరముల దిశాంగణములందు” అను మంత్రివచనము జ్ఞాపకము వీనులంబడి యోచనల కంతరాయము గల్గినది: “నాకుఁ గృతిసేయు నొక ప్రబంధము” అని కృతిభర్త యడిగినాఁడు. ఏగ్రంథమని యోచించినాఁడు. ఆంధ్రవల్లభుని (తెనుఁగురాయని) మైలారురెడ్డిని, సర్వజ్ఞసింగమనాయని దర్శించి యుండి యనేకకృతులను జెప్పినాఁడు. శ్రీశైలగిరికి యాత్రపోయి ముమ్మడి శాంతయ్యకు శివరాత్రిమాహాత్మ్యం బంకితం బిచ్చియుండెను. నన్న నరపతికి ధనంజయవిజయంబు సంకితంబు చేసెను. శాలివాహనసప్తశతి యైనది. భీమఖండము మనస్సునకు వచ్చినది. సరే యని యన్నమంత్రికి దాని రచించుచో నక్కడి యల్లాడ వీరభద్రారెడ్డిని కూడ వర్ణించినాఁడు. రాజునకు శ్రీనాథునిపై ననుగ్రహము తలసూపినది. కాని, “రాజమంత్రి” లోని పండితులు కవిసార్వభౌము నపహసించినారు. కోపముతో నన్నాఁడుగదా!

“బోధ మల్పంబు గర్వ మభ్యున్నతంబు
శాంతి నిప్పచ్చరంబు మచ్చరము ఘనము
కూపమండూకములఁ బోలె గొంచె మెఱిఁగి
పండితంమన్యులైన వైతండికులకు.”

రెడ్డితోఁగూడి సింహాచలము తిరునాళ్ళలోని కాంతల నందఱిని వర్ణించినాఁడు. రెడ్డియనుగ్రహము లభించినది. కాశీఖండమును దెనిఁగించినాఁడు; సుఖముగా నున్నాఁడు. కాని, శ్రీనాథుని దురదృష్టమేమో, రాజమహేంద్రపురము సైతము వినాశ మైనది. కృష్ణానదీతీరమున బొడ్డుపల్లె యను గ్రామము గుత్తకుఁదీసినాఁడు. ఒడ్డెవారి దొరతనము. గజపతు లూరక విడుచువారు గారు. గుత్తఁ జెల్లించుటకు కాసు లేదు. “కర్ణాటకక్షితిపాలమౌక్తికసభాగారాంతరాకల్పిత, స్వర్ణస్నాన జగత్ప్రసిద్ధకవి” రాత్రే, కష్టములకులోనై పూర్వదశను దలంచి యేడ్చినాఁడు. అతని యవసానదశయు, నతని చరిత్రయు నీ రెండు

పద్యములలో స్థిరపఱిచి 1460 ప్రాంతమున దివి కేఁగినాఁడు.

1. సీ. "కవిరాజుకంఠంబుఁ గౌఁగిలించెను గదా
పురవీథి నెదుఁగండ బొగడదండ
సార్వభౌమనిభుజాస్తంభ మెక్కెఁగదా
నగరివాఁకిట నుండు నల్లగుండు
వీరభద్రారెడ్డి విద్వాంసు ముంజేత
వియ్యమందెనుగదా వెదురుగొడియ
ఆంధ్రనైషధకర్త యంఘ్రియుగ్మంబునఁ
దగిలియుండెను గదా నిగళయుగము.

తే. కృష్ణవేణమ్మ గొనిపోయె నింతఫలము
బిలబిలాక్షులు దినిపోయెఁ దిలలుఁ బెసలు
బొడ్డుపల్లెము గొడ్డేరి మోసపోతి
నెట్టు చెల్లింతుఁ డంకంబు లేదు నూర్లు?"

2. సీ. "కాశికావిశ్వేశుఁ గలసె వీరారెడ్డి
రత్నాంబరంబు లే రాయఁ డిచ్చు
రంభఁ గూడెఁ దెనుంగురాయరాహుత్తుండు
కస్తూరి కేరాజుఁ బ్రస్తుతింతు
స్వర్గస్థుఁ డయ్యె విస్సనమంత్రి మఱి హోమ
పాత్రాస్న మెవ్వని పజ్జఁ గలదు
కైలాసగిరిఁ బండె మైలారు విభుఁ డేఁగి
దినవెచ్చ మేరాజు దీర్ఘంగలఁడు

తే. భాస్కరుఁడు మున్నె దేవునిపాలి కరిగెఁ
గలియుగంబున నీక నుండఁ గష్ట మచుచు

దివిజకవిపరుగుండియల్ దిగ్గ రనఁగ
నరుగుచున్నాఁడు శ్రీనాథుఁ డమరపురికి."

పై కథనమువలన శ్రీనాథుఁ డఖండపాండితీమహిమ నద్వితీయుఁ డనియు, బహుదేశరాజాస్థానబహూకృతుం డనియు, శివగ్రంథబాహుళ్య ముచే "తరుణేందుశేఖరుని వలచిన" భక్తుఁ డనియు, భోగైకలాలసుఁ డనియు, విపులప్రపంచానుభవతరంగితజీవితాంతరంగుం డనియు సత్క-విత్వప్రభాభాసమానుం డనియు "కావ్యమీమాంస" ననుగరించి "కవిరాజ" నియు, ప్రభుమతానుసారి యనియుఁ జేలినది. ప్రభువులు, పండితులు, శృంగారప్రియులు. క్రీడాభిరామమునందు, చాటుపద్యము లందు ప్రభువులకు మక్క-వ. కాలగతికి వశ్యుఁడై కవియును పాండిత్య ముసు సూచించు దీర్ఘసమాసముల నుపయోగించెను. ఏ సమయమున నెట్లు చెప్పవలయు నన్న నట్లు చెప్పువాఁ డగుటచే నొకవిధమైన యౌద్ధత్యము శైలికిఁ బట్టువడినది. ఈ యౌద్ధత్య మితనిశైలికిఁ బ్రాణము. ఆంధ్రసార స్వతములలో నేచోటఁగాని, నెంత మఱుగుగా నిఱికించినను, తిక్క-న, పోతన, శ్రీనాథ, నన్నయల శైలిభేదములను గుర్తింపనగును. నన్నయయందలి ధారావెగము, తిక్క-నయందలి యర్థపుష్టి, పోతనయందలి సుశ్రావ్య మధుర గానము. శ్రీనాథుని యుద్ధతశయ్య రుచిఁజూచిన తర్వాత మఱువరాని వని తద్భక్తు లెల్లరికిఁ దెల్లము. ఈయుద్ధతి కవియొక్క పాండిత్యప్రభాసమ్మేళన మునకుఁ బ్రతిబింబము. పల్నాటివీరచరిత్రము నిపండితుఁ డెట్లు రచించి యుండు ననికొంద ఉత్తమవిమర్శకమహాశయు లనుకొనుట గలదు. కేవల పాండిత్యమే యుండువాఁ డగునేని 'పార్వతీపరిణయకర్త' వామనభట్టార కునితో సమముగా పెదకోమటి వేమన యాస్థానమున నెగడి యుండఁడు.

శ్రీనాథునికృతు లగు శాసనములలో నైషము

"కల్యాణం జగతాం తనోతు స విభుః కాదంబినీమేచకః
క్రీడాక్రోడశుకః పయోధిపయసో విశ్వంభరా ముద్వహన్,

భారాపేక్షణాచివర్తనవశా న్నోదాయ యస్యాభవ
న్నిర్వ్యత్నా భుజగేంద్రమూళిమణిభిర్నీరాజనప్రక్రియా."

యని వ్రాయగల్గినవాఁడు, కేవల పండితుఁడా? చమత్కారోక్తియే కవి తాంకుర మైనవాఁడు, ఎక్కడఁ జూచిసను లెక్కకు మిక్కుటముగా నుడికార ముల సొంపుఁ గైసేసి, సాధారణముగా నెల్లయెడల తన స్వాతంత్ర్యపథం బును జూపి, సామాన్యభోజనము మొదలొక్కని చక్రవర్తుల రాజకార్యవివ రణముపఱకు, నిరాటంకముగా వర్తించిన యాశ్రనికలము పల్నాటివీరకథ రచింపకపోయినచా? ఆకాశములో నలసు చందమామ కడలిలోని సరస్సులోఁ జేరియాడు నేర్పు లేదా? శ్రీనాథుని కొక్కచోటనే ప్రజాశయము లోనికిఁ దొంగిచూచు నవకాశ మబ్బినది. అవకాశమును సార్థకపఱచు కొన్నాఁడు; తరించినాఁడు. భీమఖండములో కాశిని వీడి వ్యాసుఁడు వచ్చు సందర్భమును, హరవిలాసములో జంగముల విశ్వాసములను, చిఱుతొండని కథలోఁ బ్రతిబింబించిన నేర్పును జవిచూడుఁడు. ఈతని శివభక్త్యతిశయ ముచే భీమఖండములోని శ్రీకూర్మ సర్వవర కథ లొక్కటిన్నర పద్యములో సంగ్రహింపఁబడినది. 'దేవరాట్' శబ్దము దేవవేశ్యాభుజంగుఁ డైనది. క్రీడాభిరామములోని "భువన మోహిని చిన్నపోతి" "దివ్యగంధర్వికపరావతారంబు" గావునసే "వీథి నాటకము"లోని కామెపే చెక్కినది. తెలుంగు రాయని కస్తూరికావాసనలు "ద్రాక్షారామపురీవిహారవరగంధర్వాప్సరో భామినీ, పక్షోజద్వ్యయకుంభికుంభములపై" వాసించినవి. ఈ శృంగారమున కేమి కాని, శ్రీనాథునిలో రూపవర్ణనద్వయ మగ్గలించిన దనుట వాస్తవము. ఈ యంగాంగ నటనావిలాసప్రదర్శనము ప్రభుచిత్తవృత్తినిఁ బట్టియు సర సుఁడు కవి యనుపించుట కవశ్య మైన దనుటను, ఆశ్రయమునకై కవి యెప్పు డును దేవ్రలాడుచుండుటవలనను, ప్రాచుర్యమున గాంచి యప్పటి సంఘ జీవితమునందలి యొక కళంకమును బ్రస్ఫుటము సేయుచున్నది. 'చిన్నపోతి' 'మాచర్లని' వారాంగనవంటిదే మో?

"భీమేశ్వరపురాణము శృంగారనైషధమువలెనే సంస్కృతపద భూయిష్ఠముగా నున్నను, చక్కని లోకోక్తులతోను, భాషీయములతోను నిండి యుండి మంచి నవిశ్వాసిని నేర్చుకొనఁగోరువారి కుపకరణీయములైన రచనావిశేషములతోడఁ గూడి రసికజనహృదయంగమముగా నున్న"దను కవి చరిత్రకారుని వచనము ప్రత్యక్షరసత్యము. శృంగారవైషధము సంస్కృతపద జటిలము. కాని, భాషాంతరీకృతి యైయున్కి శ్రీనాథునిగొప్పతనము హృద యంగమంబుగా రచించుటయందును, మూలమునకు చెడుపు గలుగకుండ రక్షించుటయందును మాత్రమే కాననగును. శ్రీనాథతత్త్వనిర్దేశ లాంధ్రీ కరణవైచిత్ర్యమును వివరింతురుగాక! కాశీఖండము కడపటి గ్రంథమై నను తొల్లిటికవనావైశారద్యము తఱుఁగలేదు. ధారయు నటులే యున్నది కాని సూక్ష్మముగాఁ బరికించిన రసోత్కర్షకించుక పటుత్వము దప్పిన దనవల యును. లేక, యొక రూహించినట్లు భీమఖండము శీఘ్రముగాను, కాశీఖండము నిదానముగాను రచింపఁబడిన వగుటచే నుక్తిచమత్కృతి నధికముచేయు తలంపున భీమకథలోని రసోద్వేగము దీనియందు మందగించి యుండును. విశేషోక్తిచమత్కారలక్షణ మెప్పుడును. కథాసంవిధానమున కొక..... యుటఁ పాఠకులకుఁ గొత్తకాదు. కాకున్న 'లోకో భిన్నరుచి' యని యూరకుందము. ఎటులైనను పంచకావ్యములలోఁ బ్రథమ మను విఖ్యాతిని విద్వదౌషధమగు నైషధమునకు, నయశిపిండమగుట పాండిత్యాతిశయప్రక టనాసమర్థ మను నాయుడి కాశీఖండమునకు నంటఁగట్టి వానియుత్కృష్టత యంతియే యనుకొన్నచో నతని గ్రంథములలో తెనుఁగు నుడికారముల కిక్క యగు హరవిలాసమును, రసోదంచితకథాసంధాన కమనీయతకాటపట్టయిన భీమఖండమును, ప్రజాప్రీతిదాయక మైన వీరగీతమై విలసిల్లిన పల్నాడు గాసము బ్రశస్తము లనక తప్పదు. 'పండితారాధ్యచరిత్రము' ప్రెగ డయ్య (మామిడి సింగన్న యన్న) కంకిత మయినది. పాల్కురికి సోమనాథుని

గ్రంథమునకన్న నెట్లు మిన్నయో కానఁబడదు. శివరాత్రిమాహాత్మ్యము సమంజసమై యతని సామాస్యపటుత్వమును ప్రదర్శించినది. "కేలుదోయెత్తి మ్రొక్కినె పాశుపతులకు, శరణార్థి యనియెనే జంగములకు" నను నివి మొదలగు వచనము లాతని జంగమభక్తిగలవాఁడని చెప్పుచున్న వనిది. అతని పద్యములు, అతని భావములు స్వానుభవయుతములు నన్నచో నతనిని జంగమ భక్తుఁడని యన్నట్లే జారుఁడనియును, ధూర్తశృంగారధౌరంధర్యము గలవాఁడనియు నొప్పుకొనక తప్పదు. శ్రీనాథుఁడు ప్రభుమతానుసారియు, కాలమునకు పశ్చాద్వుఁడును, సరసపండితవిఖ్యాతికిఁ బాటుపడినవాఁడనియు నిర్ధారించుకొని యుంటిమిగదా? రాజ్యభోగముచే దుర్వృత్తిని జరించిన విద్వత్ప్రభువు లిప్పటికి నుండవచ్చు నన్న నప్పటికి లేకపోయిరా? వారి కది దుర్వృత్తిగాఁ గనఁబడదు. కేవలభోగవిశేషము; గతిలేనివానిలో నది దుశ్చర్య! నాగరకతాధిక్యముచే వెలింగినవార మని విజ్ఞులీఁగు నేఁటి మహాను భావులకే పేదవానిది పెద్దతప్పు, గొప్పవానిదోషము గోటితోఁ బోవునదియై యుండఁగా నప్పటి సరససంస్కృతశృంగారకావ్యాలోలురు భోగైకలాలసులు నగు ప్రభుపండితులచూపు లే వనితపైని రసికతకుమాత్ర మే పోయి యుండ వచ్చు నన్న తప్పు లేదుగదా! అట్టిచో శ్రీనాథునిచాటువులు ప్రభుసమక్ష మున తత్ప్రీతికై రచింపఁబడిన వగుటఁ గవినే జారునిఁగా జేయఁజాలవు. స్త్రీముఖమునే యెఱుంగనివారు వనితలను భావపటములోఁ జిత్రించుకొని, వర్ణించి, యహహా యనిపించినవా రెందఱో పిల్లకవులు కలరు. 'షేక్స్పియర్' మేక్బత్తును రచించెనుగాన, స్త్రీఘాతకుఁడని యతనిని దూషించుట కవ కాశ మున్నదా? కనికి స్వానుభవమే కాక, జనశ్రుతి, పూర్వగ్రంథపఠనము, పరానుభవవర్ణనము, విచిత్రసంఘటనాసందర్శనము నను వేర్వేరుమార్గములు విజ్ఞానము నిచ్చునని యున్నవికదా! 'చిన్నపోతి' బ్రాహ్మణామభిమేశ్వరు నెదుట నాడెడు వేశ్యయై ప్రతాపరుద్రునికి 'మాచల్దేవి' వలె రాజ మహేంద్రవర పురపాలకుల కత్యంత ప్రియురాలై యుండరాదా? ప్రసు

చిత్తవృత్తికి దాసుఁడగు శ్రీనాథుఁడు వారినిమిత్తమే యీమెను బొగడి యుండరాదా? కాఁబట్టి ప్రబలము లగు నితరసాక్ష్యములు చిక్కువఱకును శ్రీనాథుని జారుం డనుట పొసంగదు. అటులనే జంగమభక్తుఁ డనుటయు నటుంచఁదగినది. శివభక్తుఁ డగుటమాత్రము నిక్కువ మని భీమేశుని స్మరణ యొకటే ఘంటాపథముగాఁ జాటుచున్నది.

1. "కవిని సీసము లొయ్యారపునడక గలవి," అన్నారు. ఒయ్యారపు నడకలే కాక, సీస మెన్ని నడకల మెఱుఁగుఁదీఱినదో యన్నియును శ్రీనాథుని చాగ్నిశేషములే! కనుఁడు:

"లోలాడ్కునకు నీకు లోలోన నేమేని, పోటుపుట్టదుగదా మాటమాట."
"కల్పింప నేర్చిరి గంగమట్టియమీఁదఁ, గస్తూరికాపుఁద్రక్కములు నొసల."
"వరరాజ్య పరదుర్గ పరవైభవశ్రీలఁ గొనకొని విడనాడు కొండవీఁడు."
"ఏమంత్రి సౌభాగ్య మిగురుఁ గైదువుజోదు, లాలిత్యలీలకు మేలుబంతి."
"దీనారటంకాలఁ దీర్థమాడించితి, దక్షిణాధీశు ముత్యాలశాల."
"సకలసంపత్ స్ఫూర్తి చాతుర్యమహిమల, నిందిరకాఁబోలు నిందువదన."
"గొజ్జంగి పూఁదేనె కులికిమేదించిన, కమ్మకస్తురి మేనఁ గలయ నలఁది."

సామాన్యముగాఁ జెప్పఁబడువానిలో నిన్ని భేదములుగా నున్న నింకెన్ని విధముల పోలిక లాతని గ్రంథగర్భమున నున్నవి? ఎన్ని భావికవుల కవలంబనీయము లయినవి? వీని నన్నిటి నుండు ముఖ్యగుణములు, పద్యములతూఁగు, ప్రౌఢపదోద్ధతి యనునవి. సీసముల శ్రావ్యతలో, గడుసుఁదనములోఁ గులుకు నడకలో శ్రీనాథుఁడు సూపిన శిల్పము "న భూతో నభవిష్యతి" యన్న సాహసోక్తి గానేరదు.

2. సీసములతో నితని దీర్ఘసమాసరచనము గమనింపఁదగినది. అత్రఁ డర్థవంతముగా వానినిఁ జొప్పించెను; పెప్పించెను. వాని భావిరచయిత కొక దుర్బలపక్షము సూచించెను. శ్రీనాథునిలో నెచటనేని నపార్థకములు

నసమర్థకములు నగునవి యంతగా లేవు. కాని, తర్వాతివారిలో నస్థానపతిత ములై యాడంబరములో దిగిపోయి కాగితపు పూలు, నీడవ్రాలు నైనవి.

3. తెలుఁగుసామెతలు, లోకోక్తులు, తెలుఁగునుడికారముల నిగ్గులు సంస్కృతపదములమధ్యను గలసిపోయినవి. "ఆవగింజంత పైబూది పైనలమి కొనిన వెలఁది గుమ్మడికాయంత వెఱ్ఱిపుట్టు"—"మగవాఁడో మానో"—"కోటికిఁ బడగయెత్తిన"..."ముండ్రావమునకు నోమోట లేదే"... "పరుల యెంగిలి కాసపడితి"—మొదలగునవి యెన్నియే నుదాహరింప నగును.

4. సందర్భసాక్షాత్కారవిచక్షణ మగు చిత్రరచనాశిల్ప మితనియం దుత్తమగుణము. ఇతని యుద్ధక్షేత్రి కది చక్కఁగఁ గుదిరి యున్నది. "అదె వియద్వాహిని యదె మణికర్ణిక, యదె కాశి నిఖిలకళ్యాణరాశి" సంభాషణ లెపుడు జరిగిన ట్లుండును. భీమఖండములోని వ్యాసాగస్త్యసంభాషణంబును," హరవిలాసములోని "చిఱుతొండనికిని వృద్ధజంగమునకును నైన సంవాదము," పల్నాటికథలోని "వాచములు" మున్నగున వెన్నియో రసవంతముగా నున్నవి.

లాక్షణికకవి యని ఇతని ప్రమాణముల నితరు లంగీకరించిరి. 'ఎన యున్నిట,' 'వినువించె న్నశరీరభాతి' మున్నగు ద్రుతసంధులును, "చ, ర్లాట లకు సెలవులు మధురాపురిచెంత" ప్రభృతులలో నఖండయతియు, 'స సార,' 'వంశ'ములకు శ, సప్రాసమును, ల, డలకుఁ బ్రాసము 'నేడు' 'గగ్గోలు' శబ్దనులయందును నిత్తం డుపయోగించెను. పండితులు వీని నెట్లో సమర్థింతురు. పోతన్న కవిరాజు నని చెప్పుకొనక, సహజపండితుఁ డనుటచే నలాక్షణికుండై పోయినాఁ డప్పకవికి! 'కవిరాజు' కాలమునకు లొంగెను; 'మహాకవి' కాలమును జయించెను. మహాకవి పోతనా! నమస్కృతి.

చూచుచున్నారా పోతన్నను? "రాకానిశాకాలంబున నభ్రంకష శుభ్రసముత్తుంగభంగ యగు గంగను జని క్రుంకు లిడి వెడలి మహనీయమ

జులపుటనప్రదేశంబున మహేశ్వరధ్యానంబు సేయుచు, కించిదున్మీలిత లోచనుండై ....వల్లీయుతతమాలవసుమతీజముభంగిబలుసిల్లిమూపుల బరగువాని...జూచుచున్న మహాభక్తునిఁ గన్నులారఁ జూడుఁడు. ఆ ముఖమున నెట్టిశాంత ముట్టిపడుచున్నది! ఎన్నఁడో చిన్నవయస్సులో నల్లస [1]భోగినీదండకము వ్రాయఁబడినది. భోగినీదండకమునాఁటి 'పూర్వవయస్సు' చెల్లిపోయినది. అప్పటి చలనము లణఁగిపోయినవి. నిత్యనిర్మలజ్ఞానసంపదచే మనస్సు నెమ్మదికి వచ్చినది. రాజ్యము చేయవచ్చిన కాలాంగన పరాభూతయైనది. పార్వతినిఁ జూచినప్పుడు శివుఁడు చలించినది సత్యమే. కాని, యది క్షణికము. మదనుఁడు దగ్ధుఁడైనాఁడు. దారిద్ర్యపుచేఁదు రాజాశ్రయశర్కర నభిలషించినది. భోగసుముఖ మగు యౌవనారంభము వాంఛనుఁ జేయూఁత నిచ్చినది. కాని, ఈ సంచలనము గొంతకాలమే, సర్వజ్ఞుఁడు పరమపదించినాఁడు. సర్వజ్ఞసింగమనీనిపతిపాలనము 1400-న కంతరించినది. ఆర్యావర్తములో పఠాణరాజ్య మంతరించినది. దక్షిణహిందూరాజ్యము చీలికలై యోరుగల్లు పూర్వవైభవముఁ గోల్పోయినది. దక్కను పీఠభూమి యనఁబడు మధ్యభరతఖండము భామినీతురుష్కాక్రాంత మైనది.

మొగలుల మూఁక, తైమూరుచే నడుపఁబడి దేశమును దోఁచుకొనుచుండెను. రామానంద, కబీరుల గానామృతబోధన లుత్తరమునుండి వినవచ్చుచుండెను. పూర్వాంధ్రవైభవమును స్మరించినాఁడు. అంతయు నంధకారమున మున్గియున్న వర్తమానమును పరీక్షించినాఁడు. భావిపరిణామ మూహించినాఁడు. రాజుల దుర్వృత్తములను దిలకించినాఁడు. మున్ను దానొనర్చిన పని తప్పని పశ్చాత్తాపపడినాఁడు. చిదానందయోగి కరుణ గల్గి

---

1. భోగినీదండక మితనిది గాదని పలువుర యాశయము. నాయాశయముంగూడ నదియే. కాని, దానిలోని శైలిమాత్రమించుక సంశయమును, కర్తృత్వము నిశ్చితమగుటఁ గాక కల్గించుచునే యుండును.

నది. కాలము శాశ్వతముగాదు. జగత్స్వరూప మెప్పటికప్పుడే మాఱిపోవు చున్నది. ఆత్మావలోకనముచే చిత్తశాంతి చేకూరినది. పరతత్త్వసందర్శనమున శివవిష్ణుభేదము సన్నగిల్లినది. "ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ" యను శ్రుతి యవగాహమైనది. కాఁబట్టియే 'రామకృష్ణ హరే' త్యాదినామములు పర్యా యము లైనవి. తన మతము "చేతులారంగ శివునిఁ బూజించు" టయు, "నోరునొవ్వంగ హరికీర్తి నుడువు" టయు, "దయయు సత్యంబు లోనుగాఁ దలఁచు" టయు నైనది. శివపూజ మనస్సులో నిత్యము జరుగుచున్నది. దయాసత్యములు తన నిర్హేతుకపరోపకారప్రవర్తనలో, ప్రాపంచికభోగనిరసన ములో సిద్ధించినని. కాని, వాక్కునకు నిర్ణయించిన పనిమాత్రము సాగలేదు. యోచించినాఁడు. "పదిరెండు భాస్కరుండులు, లేదా, బుడ్డ కెక్కింప నా రామాయణంబు" నని తర్కించుకొని తెల్లఁబోయినాఁడు. ఇంతలో సోమో పరాగము గల్గినది. చల్లనివెన్నెలలో గోదావరి ఇసుకతిన్నెలలోఁ బరతత్త్వ మును మహేశుని ధ్యానించుచున్నాఁడు. మనమును జూచుచుంటిమి. "శ్రీమహాభాగవతంబుఁ దెనుంగుసేయుము. నీకు భవబంధములు తెగు" నను చున్నాఁ డా పగంజ్యోతిమూర్తి! అందుకనే అప్రయత్నముగాఁ బోతన యనుకొన్నాఁడు.

> "ఒనరఁ నన్నయ విక్కనాదికవు లీ యుర్వీ బురాణావళుల్ దెనుఁగుఁ జేయుచు మత్పురాకృతశుభాధిక్యంబు దా నెట్టిదో తెనుఁగుఁ జేయరు మున్ను భాగవతమున్; దీనిం దెనింగించి నా జననంబున్ సఫలంబుఁ జేసెద. బునర్జన్మంబు లేకుండఁగన్."

పునర్జన్మము తనకును లేదు; కృతికిని లేదు. [1]యథామూల మని తెనిఁగించుట పద్యరూపమున భారతమునకుఁ దటస్థించినది. రామాయణమున కన్ననో

---

1. తెనుఁగుభాగవతము 30 వేల గ్రంథ మని తజ్జ్ఞులందురు. సంస్కృత మిర్వది వేలు.

లెక్కయే లేదు. ప్రతిపండితునికి నదే పనియే; కాని భాగవతమున కట్టి గతి లేదు. మహాత్మునివాక్యము లమోఘములు. భారతరామాయణములకుఁ గల్గిన పునర్జన్మము భాగవతమునకు ముమ్మాటికిని లేదు. హేతు వేమనఁగా నది భాగవతమగుటయే. మాళ్కకంటె పదివేల గ్రంథము తెనుఁగులో హెచ్చియుండుట వీన్యాసకృత్తర్కోక మొక్కటేని మొక్కపోక యుండుటయే. మహారాష్ట్రమునకును తెనుఁగునకును భాషాసంబంధ మున్నది. ఓరుగల్లునకును మహారాష్ట్ర దేశమునకును దగ్గఱ మహారాష్ట్ర దేశస్థుఁడనఁబడిన బోపదేవుఁడనుకవి సంస్కృతభాగవతమునకు గర్త యండ్రు. వ్యాసభాగవతము దేవీ భాగవత మండ్రు, కావచ్చును. ఆబోపదేవుఁడే యీపోతనగా నవతరించెనా? ఇట్టి యూహలను గా దందురా? పోనిండు.

[1]భగవత్తత్త్వార్థప్రతిపాదనంబునందు "గీతకుఁ" బిమ్మట "భాగవతము" లోకోత్కృష్టమైన గ్రంథరత్నము. దానిని మూలానుసారముగఁ దర్జించుటకు నిస్తులమేధావిస్ఫూర్తినిరంకుశకవితాశేషంబు గల మహాకవికిఁ దప్ప ఒరుల కసాధ్యము. నిజమైనభాషాంతరీకృతి మూలములోని మనసృష్టికవితయే. కాని, "చ" అనుటకు 'ను' వచ్చినదా లేదా యని చూచుకొనని చ్చునట్టికవి వ్రాసిన నీరసరచన గానేరదు. పోనన్నగాని భాషాంతరీకృతి యెట్టిది?
1. మూలార్థములు గూఢముగా నున్నచోట శ్రీధరీయవ్యాఖ్య ననుసరించి వానిని లేటతెల్లము గావించుట. 2. వలయుకడలఁ బెక్కువ్యాఖ్యానపదంబులనే తెలుఁగునఁ జొప్పించుట. 3. సరసంబులుగాని కథాంశముల సైతము రసవత్తరంబులుగా రచించుట. 4. కవితావైచిత్ర్యమునకు ననువుపడని వేదాంతఘట్టముల మృదుపదఘటనచేఁ దెనుంగున మనోరమ్యముగఁ జేయుట. 5. మూలమునంతయు సుంతేనియు విడువక, విపులీకరించియు, అర్థబాహుళ్యము

---

1. పదునారవ యుగాదిసంచికలోని "మహాకవి పోతన" యను వ్యాసమునుండి కొన్నివిషయము లుద్ధృతములు.

వర్ణించియు, పాఠకులచిత్తము నాఁచికొనుసులభపదంబులతో భావంబుల సంగ్రహించియు మొత్తమునిండ కావ్యఫక్కి కనుకూలించునట్లు మూలా నిరుద్ధముగా ననన్వయసౌలభ్యము, దీటుకొన రచించుట యను సైదుసూత్రం బుల నతని కవిత్వమునబట్టి నిశ్చయింపవచ్చును.

1, 2, 4 సూత్రము లావశ్యకంబులు కాని, యూహాధీకరణంబునకు 3, 5 సూత్రములలో దేలిన కావ్యరచనాశిల్పమును, భావవైశద్యోత్కర్ష రస సౌభాగ్యసంపాదకంబు లగు నుచితపదంబులఁగూర్చి మూలాతిక్రమణము సరకుఁగొనక, వ్యర్థవిశేషంబులను విస్తరించి, స్వకీయకల్పనావిజృంభణపార వశ్యముచే ప్రత్యేకవ్యక్తిత్వమును సంతరించుటయును ముఖ్యములు గావు. సహజకవితామృతతరంగిత ప్రతిభాసముద్రునికిఁ గాసి సాధ్యములు గావు. కావున భాగవతము కేవలము ఆంధీకృతము గాక స్వతంత్రమహాకావ్య రూపమునఁ దాల్చుటచే పోతన "మహాకవి" యగుట నిస్సందేహము.

మహాకవి పోతనకే "ఇమ్మహజ్జేశ్వరాధముల" నని యప్పటి నరనాథు లను తిరస్కరించుట చెల్లినది. ఈవ్యత్యస్తమున కాంధ్రభారతి తలయూఁపి నది. నరపతుల నాశ్రయించి వారి నమరమూర్తుఁజేసిన గుండలింద్రాదు లగు నాపెకవులు విస్మయచకితులై యాశీర్వదించినారు. అగర్భదారిద్ర్యబాధ మూలకుఁ జ్రోయఁబడినది. అహో! స్వాతంత్ర్యశీలుఁడే మహాకవి యని తేటపఱిచిన పోతనా! అని ప్రతినపట్టితి, వెట్లు నెరవేర్తువో!

నిడుదలు నన్వయసులభంబులగు నన్నయను "సూరి" యనియును, ప్రౌఢసందర్భార్థసముచితపదప్రయోగసామరస్యమునకుఁ బెన్నిధియైన తిక్క న్నను 'మనిషి' యనియుఁ బేర్కొని వాని యర్థసారస్యాన్వయసౌలభ్యంబులఁ బన రస ప్రవాహమునఁ గల్పుకొన్నాఁడు. సోమన భాస్కరుల రససౌభాగ్య మాత్రనియందు, రాకాశశాంకసందర్శనసముద్రిక్తసముద్రంబుభాతి భవ్యైక్యసాక్షాత్క్రియంబుచే సహజసముల్లసనమును బడసి యున్నది. యతిప్రాసముల

యందు వెదకికోలు గాన్పింపక, సరసపదాభినివేశము వెలయ పద్యాదిసుండి పయింబయి రసపుష్టి నొనర్చుటలో నిక్క డసమానుఁడు. రసానురూపముగఁ బద్యములు సువిభక్తములై యుండును. సంగీతపరిజ్ఞానమును రసౌత్కట్యముతో మేళగించి ప్రతిపద్యంబును, సౌకుమార్యమెందును గుంటువడనిధారతో శ్రావ్యముగా ఘటించినాఁడు. కావునసే భావసుభగత్వము నిండారినది.

పోతన కమనీయకవితాకల్పశాఖి భాగవతప్రథమస్కంధమున నశ్వత్థామావమానకలినిగ్రహంబులలో భయానకబీభత్సరసంబులను, కృష్ణస్తవశుకసందర్శనంబుల శాంతరసంబునను, కృష్ణనిర్యాణఏర్తాదుఃఖసంచర్భమున కరుణరసంబును, బ్రోదిసేయ మొలకెత్తి యుత్సన్నంబుగాక నిల్చిన ద్వితీయ తృతీయ చతుర్థస్కంధభాగంబుల మైత్రేయ విదురసంవాద ధృవాద్యుపాఖ్యాన కపిలజనకథాదికంబులందు వెలయు తత్త్వసుట్రంబులందలి భక్తిభావైకదోష్యకంబగు నద్వైతసరణి నిరూపించుటలోని విషయవిశదీకరణ నైపుణ్యంబులచే బలిసి...సప్తమస్కంధంబున నవరసంబులకుఁ దావలంబైన ప్రహ్లాదచరిత్రయందలి మంజులతామహనీయ పద్యజాలంబుల నిగ్గులుదేఱి పల్లవించి, అష్టమస్కంధంబున శబ్దార్థాలంకార విశిష్టదుర్వారశైలి శాఖోపశాఖలం బెఱిఁగి నానావిధానూనకల్పకోరకంబుల జిగిచే రహించి,—నవమస్కంధమున వివిధరాజవంశచరిత్రమూలోత్తకోమలవాక్యకలకంఠమధురిమ నెసఁగి—గంగాప్రవాహావతరణ రామకథామృతవిధులందలి మధురశబ్దమకరందమును వహించిన భావపుష్పములఁ జూచి, సురభిళమై—దశమస్కంధంబున సర్వరసౌత్కట్యముఁ బ్రదర్శించుచు, భరతశాస్త్రాదికపరిచయమును, శిశులీలాదికమానవప్రకృతి విజ్ఞానధౌరంధర్యమును, యుద్ధప్రభృతి రాజకీయకార్యవిజ్ఞానము నొక్కుమ్మడిఁ గ్రుమ్మరించుచు, రాసలీలా, జరాసంధవధ, గోపికాలాప, రుక్మిణీకల్యాణ, ముచికుందకథాది సత్ఫలంబులఁబండి, పండిత పామరభేదంబు లేక, నాంధ్రమహాజనుల కందఱికు సర్వకామదంబై చెన్నారినది.

ఇతని మహాకవితలో నుభయరేఫమైత్రియు, ద్రుతసంధియు నను వ్యాకరణదోషములును గల వండ్రు; వ్యాకరణదోషము లిత్రసివి గా వనియు నితర పూరితకృతుల నున్న వనియు, [1]కూచిమంచి తిమ్మకవియు, గుప్తార్థప్రకాశికా కారుడును నిరూపించిరి.

పదాడంబరము [2]రసావేశపారవశ్యంబునకై, శ్రావ్యతకై, సందర్భోచితికై కలిగినది. సమయస్ఫూర్తికొఱకు పదాడంబరము రసోద్దీపకముగాఁ గవులు ప్రయోగింతు రని శకవీర (Shakespeare) కవిహ్యామ్లెట్ (Hamlet) నాటకమున నిర్వచించెను. ఇంతకు నవి రంధ్రాన్వేషకులకే కాన్పించునుగాని, పాఠకులకు, భక్తులకు 'సుధావర్షములు' గా నుండును.

పోతన్నయందలి ముఖ్యవిషయంబులలో వర్ణనావైశద్యమొకటి. 'ఇంతింతైవటుఁ డింతయై' యను పద్యంబుం జూడుఁడు. భావము ననుసరించి శైలి నడచు టింకొకటి; 'వరగోవిందకథాసుధా' యను పద్యమును జదువు తీరు తీయములతోఁ బరింపుఁడు. 'ఏకో రసః కరుణ ఏవ' యను భవభూతిరచనమునకు నిదర్శనమగు రచన మఱి యొండు: గజేంద్రునిమొఱ నాలింపుఁడు. సోమ

---

1. పుట్టినవాఁడు మొదలగు రెండుమూఁడు ప్రమాదపతితములు. పోతన్న వనఁబడునవి నారాయణశతకము, భోగినీదండకము, వీరభద్రవిజయము. వీరభద్రవిజయకర్త సోమేశ్వరునకు శిష్యుఁడు. వేమన సమకాలికుఁడు. 16-వ శతాబ్దిలోనివాఁడు. భోగినీదండక కర్తృత్వ మనిశ్చితము. భాగవతపు ఛాయలు పెక్కు లందుండుటవలనను, కవిత చక్కఁగా నుండుటవలనను నారాయణశతకము పోతన దనియే యననగును. (చూడు: నారాయణశతక విషయమై 10-వ ఉగాదిసంచిక.)

2. వీరభద్రవిజయము గద్య వేఱుగా నున్నది. ఇది బమ్మెరపోతన కృతము కా దని నమ్మకము.

నాథుని కల్పనాసౌష్ఠవము మఱియొక్కటి: సత్యభామాయుద్ధఘట్టమును బరికింపుఁడు. పద్యములు పాదపాదమునకు విఱిచి తూఁగుటుయ్యాలలలోని బాలికలంబోలి, రసావేశముతో భావముల తారతమ్యము సరిదీర్చుట యొకొకటి: రుక్మిణీదేవికి వివాహోత్పూర్వము గలిగిన యూఁదోళనమును వినుఁడు. 'ఘనుఁడా భూసురుఁ డేగెనో?' అంత్యనియమాదిశబ్దాలంకృతుల కితఁడు పుట్టినిల్లు. ఇతని తాదాత్మ్యము 'కుచేలోపాఖ్యానము'నఁ గనుఁడు. శరత్కల్పుఁడైన భీష్ముఁడు కృష్ణుని స్తుతించుఘట్టములో తిక్కనపోతన్నలను బోల్చి చూడుఁడు. దేవయానిని పైకెత్తు సందర్భములో నన్నయపోతనల భేదమును దిలకింపుఁడు. సత్యభామాయుద్ధఘట్టమున పోతన సోమనల నిర్వురం బరీక్షింపుఁడు. సర్వజ్ఞ ప్రబంధపరమేశ్వరులతో నితండు తుల్యుండు. రసోత్కట్యమున వారికన్నను దిక్కనకన్నను మిన్న. అర్థపుష్టిలో నితరులకుఁ దీసిపోకున్నను దిక్కనకుఁ దగ్గును. ఈ క్రింది పండితాభిప్రాయములం జూడుఁడు:

I

ఈ కవి సంస్కృతపదరచన లించుమించుగా నన్నయకవనంబునందుఁ బోలె లలితముగా నుండును. అయినను అర్థ సారస్యమునను, పదవాక్యసౌష్ఠవమునను నితనికవనంబు తిక్కనవానియంత ప్రౌఢము కాదుగాని, రసోచిత రచనావైచిత్ర్యమందు ఇది యతనికవితకు వెనుదీసినదికాదు. ఎక్కువ యని చెప్పుటయును సాహసము కాదు. తిక్కన కర్థసారస్యమునందుఁ గన్ను; పోతనకు రససౌభాగ్యమునందు దృష్టి.'

కీ॥ శే॥ కం. లేవఁ బెరుమాళ్లయ్య
(ఆనందముద్రాలయ భాగవతము)

II

ఇతనిపదము లతికోమలములు; అలంకారములు; మనోజ్ఞములు; రచనలు సరసములు; పాకము మధురము; ఇతనియెడఁ జూపట్టు హార్దభక్తి యగ్గలము;

వాఙ్మయ—11

పాండిత్యము మిక్కుటము; లోకానుభవం బహీనము; వేదాంతార్థచింత నంబు మెండు. ఇతండు సాపాయంబగు కాయంబు దొఱంగియు జీవించియే యున్నాఁడు. ఇతని భాగవతము ఆంధ్రదేశీయు లెల్లరుఁ బెల్లుగాఁ జదివి భవరుగార్తులు నిర్లేపత్వమును భాషాజ్ఞానార్థులు భాషాజ్ఞానమును సుకవిపుంగవులానందమును, భాగవతులు దృఢభక్తిని, ముముక్షువులు మోక్షమును బొందుదురు. (శ్రీనాగపూడి, కుప్పుసామయ్య, బి. ఏ.,

(ఆనందముద్రాలయ భాగవతపీఠిక)

III

భక్తిరసమున నాంధ్రవాఙ్మయమునఁ బ్రధానపీఠము పోతరాజుదే. అతని నా పీఠమునుండి తొలఁగింపఁగల కవి 'న భూతో న భవిష్యతి' యని సాహసముతోఁ జెప్పవచ్చును. నవరసములలో భక్తిరస మొకటి కాకపోయినను దాని నొక రసస్వరూపముగ నిర్ణయించి సజీవము చేసెను. పోతన రసోవైస' అను సూక్తి వెలిఁగినవాఁడు.

శ్రీ సేపూరి, లక్ష్మీనరసయ్య, యమ్. ఏ., యల్, టి.,

(16-వ ఉగాదిసంచిక)

IV

పోతన్న శబ్దార్థములు రెంటికి సమానగౌరవముల నిచ్చి సామర్థ్యాతిశయముతో శబ్దార్థాలంకారము లుపయోగించెను.

'ఆత్మ గౌరవము గల కవిసత్తముఁడు.'

శ్రీ ఆంధ్ర శేషగిరిరావు, (14-వ ఉగాదిసంచిక)

V

"రాజరాజేంద్ర సామ్రాజ్యభోగములందు, నన్నయభట్టు పాల్గొన్నవాఁడు
మనుమసిద్ధీశుమాచక్రమరుదారఁ, దిక్కన్న తనచేతఁ ద్రిప్పినాఁడు
వీరభద్రారెడ్డి విరివియౌ విభవంబు, శ్రీనాథుఁ డెంతో భుజించినాఁడు
... ...

తే. వెఱఁగుపడనేల వాని కవిత్వమునకు ?
బ్రదుకుపై నాస కూడను బాడుసేయు
ఘోరదారిద్ర్యదుఃఖంబు గుడుచు చకట
యేగతిని బల్కి పోతన్న భాగవతము !" శ్రీవసురాయకవి

పోత్రనయొక్క సందేశము భక్తిప్రధానై కేశ్వరోపాసనావైవిత్తత్త్వ విశిష్ట మగు నిష్కామకర్మయోగము.

స్వకీయకల్పనావిశ్వభావనకళాకౌశలములు మూఁడు నున్నను భాషాంత రీకరణకళంకం బొకటి తిక్కనపోత్రనలను వేధించెను. ఎటు లయిన నేమి ? ఆంధ్రసరస్వతికి రూపకల్పనఁ జేయుట తటస్థించెనేని అర్థపుష్టిగల తిక్కన శీర్షంబనియు, రసగభీరతయు, పదప్రసన్నత్వయుగల సోత్రన హృదయమనియుఁ జెప్పవలయు. ప్రపంచభాషామత్తల్లు లెల్లరును నొక్కసమూహేశమునఁ గలియు టయే ఘటిల్లిన నాంధ్రవాణికి ననపాయులై వెన్క నడుగుట కిర్వు రర్హులు: తిక్కన్న ప్రథముఁడు; పోత్రన్న ద్వితీయుఁడు. సోమన్న, వేమనలు వారి నీడ లగుదురేమో ! కావునఁ దిక్కనపోత్రనల నధీశ్వరు లని యనుకొని యుంటిమి. భాగవత ముత్తన్నము కాఁగా, వీరూచరి సింగన షష్ఠస్కంధముఁ బూరించెను. ఇతనికవిత పోత్రన్నకు శిష్యత్వము నెరపినది. పోత్రనప్రియశిష్యుఁడగు వెలిగందల నారయ్య ఏకాదశద్వాదశస్కంధములను బూరించెను. వీరందఱి భాషాంతరీకరణకృతి, మూలమునకు సరిగా నుండక కొన్ని చోట్ల న్యూనముగా, కొన్ని చోట్ల భిన్నముగా నుండును. కవిత్వము స్వభావసుభగ మగుదు. సింగన మాత్రము రసవంతముగానే చెప్పె ననవచ్చును. భాగవత ముత్తన్నము గాక మొదటనే భాస్కరరామాయణముభంగి నల్వురు కవులచే నారంభింపఁబడి యుండఁగూడదా?

---

౪. యుగలక్షణసమన్వయము

1. భోజరాజీయాది స్వతంత్రగ్రంథములు బయలుదేరినవి. స్వతంత్ర కల్పనము హెచ్చయినది.

2. ప్రబంధరీతు లన్నియు నీ యుగములోఁ బ్రచారములోనికి వచ్చి నవి. సంస్కృతదీర్ఘసమాసరచన, యమకాదిశబ్దాలంకారములు శ్రీనాథపోత నల తర్వాత విశేషముగా నుపయుక్తము లగుట కారంభమైనది.

3. నాటకగ్రంథాంధీకరణ మారంభమైనది.

4. వాఙ్మయరంగము లద్దంకి, రాజమహేంద్రవరము, విద్యానగరము, కొండవీడు, ఓరుగల్లు.

5. శతకకవిత ప్రబలినది.

6. శృంగారశాకుంతలము ప్రబంధయుగమునకు వేగుఁజుక్క.

7. క్షేత్రమాహాత్మ్యములు ప్రబం చిన్న చిన్న కావ్యములకు దారి తీయుటచే ననేకకవులు బయలుదేరిరి. క్రమక్రమముగ కవుల సంఖ్య హెచ్చయినది.

8. వీరగీతము (పల్నాటిచరితము) వాఙ్మయములో నుత్తమస్థానము నాక్రమించుకొను స్థితికి వచ్చినది.

9. కాకతీయాంధ్రోన్నతిలోని లౌకికతత్త్వమును తిక్కల్న చిత్రించెను కాని, యందలి యాధ్యాత్మిక (1మర్మ) కవిత్వ వైభవము పోతన యీ యుగారంభమున గానముచేసెను. ఇది ప్రజ్ఞానవికసనమునకుఁ దోడ్పడి, యనేకులను వేదాంతులనుగా మార్చిన దను టెల్లఱికుఁ దెల్లము. ఇట్టి

---

1. శ్రీ దువ్వూరి రామిరెడ్డిగారు పెట్టిన, ఆంగ్లేయానుకృతి యగు నామము. పోతనకవిస్తుతియు, పోతనగృహచరిత్ర మను ప్రాతగ్రంథమును పోతన 1380 ప్రాంతమునఁ బుట్టి యుండు నని సూచించును.

వేదాంతుల పరంపరలోనే శ్రీవేమనయోగియు నొకఁడు. కాఁడని యేల చెప్పఁగూడదు? వేమన యేల? కేవల పామరు లగువారికి సైతము భాగవతము వేదాంత మని, పవిత్రగ్రంథ మని నమ్మక మున్నదిగదా! భాగవత్ప్రశ్నలఁ జూచు నాచార మిప్పటికి నున్నది.

10. లక్షణగ్రంథములు విశేషముగఁ బుట్టినవి. కాని, అన్నిటిని సమన్వయము చేయఁదగిన యప్పకవీయమువంటి గ్రంథములు పుట్టలేదు. (సమష్టిలక్షణసమన్వయము వాఙ్మయనిర్మాణప్రతిభారాహిత్యమును సూచించు నని పాశ్చాత్త్యసిద్ధాంతము.)

11. ఈ యుగము వివిధవాఙ్మయశాఖలకును లతల నల్లినది. తాళ్ళపాక అన్నమయ్యగారి శతకములోఁ జిక్కిన యొక పద్యమునుబోలె నీ యుగములో నానావిధకావ్యము లున్నటులే, యెన్ని వంటలు చెప్పఁబడినవో వినుఁడు.

చ. అరిసెలు నూనెబూరెలును నేఁగులుఁ జక్కిరమండెఁగల్ నడల్
బురుడలు వాలమండెఁగ లపూపము లయ్యలమేలుమంగ నీ
కరుదుగ విందువెట్టెఁ బరమాన్నశతంబుల సూపకోట్లతో
నిరతవినిర్మలాన్నముల నేతులసోనల వేంకటేశ్వరా!

2. శ్రీరాయల యుగము: ప్రబంధము (1501—1650.)

ఁ. సంఘచరిత్ర

అధికాంధ్రదేశము గజపతులపరిపాలనలోనికి వచ్చుటయును, రెడ్డి నాయకుల రాజ్యము లస్తంగతము లగుటయును, విద్యానగరము ద్వితీయరాజవంశములో మరల రేకెత్తుచున్నయును దెలిసికొంటిమి. గుండరాజునకు నిమ్మ కొమ్మకులు. సాళువ

నరసింహరాయ లొకడుం. ఇతని పట్టాభిషేకమును గూర్చి తర్కించుకొంటిమి. తర్వాత నిక్కడుం గతించినటు లున్నది. గుండరాజు వెనుక కొడుకు తిమ్మరాజు. ఆ తిమ్మరాజు మనుమడు తళువ నరసరాజు. పినతాత మరణానంతరము దాయాదులు కడతేఱగా, నరసరాజు సింహాసన మెక్కెను. కవీశులు నంది మల్లయ్య ఘుంట సింగయ్య. భార్యలు తిప్పాంబ, నాగలాంబ, ఓబాంబ. ఈ ముగ్గురియందును గ్రమముగా వీరనరసింహరాయలు, కృష్ణదేవరాయలు, అచ్యుతదేవరాయలు జన్మించిరి. ఓబాంబకు సవతిదేవరాయలను రెండవకొడుకు గూడ గల్గెను. వీరనరసింహరాయలు 1509 వఱకుం బాలించెను. తిమ్మరసు సహాయముచేఁ గృష్ణదేవరాయలు (ఆంధ్రభోజుడు) 1509 లో రాజ్యాభిషిక్తుఁడయ్యెను. 1512, 1513 సంవత్సరములలో నితని దక్షిణదిగ్విజయయాత్ర ముగిసినది. శివసముద్రము, ఉమ్మటూరు, శ్రీరంగపట్టణము. కొడగు, మలయాళము, చిత్తూరు మున్నగునవి వశమైనవి. దక్షిణదేశమును మూఁడు భాగములు చేసి నిర్వహణమొదలు కొల్లడమువఱకు జింజిలోని కృష్ణప్పనాయకుఁడును, కావేరీభాగమును తంజావూరిలోనుండి విజయరాఘవనాయకుఁడు, తిరునెల్వేలిప్రాంతమునకు వెంకప్ప నాయకుఁడును అధికారులుగ నియమితులైరి. కొందఱు తెలుఁగు రెడ్లు, బ్రాహ్మణులు నాదేశమున కాకాలమున పోయిరి. 1513-1515 సంవత్సరములలోఁ బూర్వదిగ్విజయయాత్ర ముగిసినది. ఉదయగిరి, కొండవీటిదుర్గములు వశము లయ్యెను. గజపతుల ప్రాబల్యము మంటిలోఁ గలిసినది. వేఁగిమండలమును జయించి, కటకమును గాల్చి, సింహాచలములో జయస్తంభము

నాటి వెనుదిరిగెను. ఇప్పుడే శ్రీకాకుళక్షేత్రమూర్తిని దర్శించి యాముక్తమాల్యదను సంకల్పించెను. తర్వాత నైదేండ్లు యుద్ధయాత్రాప్రసంగము లేక విద్యావినోదసామ్రాజ్యములో, పండితగోష్ఠిలో రాయలు కాలము గడపెను. 1520 లో కావ్యావతారణము, రచనము జాలించి రాయచూరు దండయాత్రకు వెడలెను; దానిని జయించెను. కలబరిగిని ధ్వంసము చేసెను. బీజపురమును గొల్లగొట్టెను. బహమనీరాజపుత్రులను జెఱ పిపించి, అం దొకనికిఁ బోయిన రాజ్యము నిప్పించెను. దీనితో దక్షిణభారతసామ్రాజ్యము సుస్థిరమై శ్రీకృష్ణరాయల కీర్తి దిగంతవిశ్రాంత మైనది. ఆంధ్రభాష కితని దినములు శుభోన్నతదినములు. హజార రామస్వామిగుడి మొదలగు వానిలో నీతనిక్రింద శిల్ప మెంత వృద్ధిపొందినదియుఁ దెల్ల మగుచున్నది. ఇతఁడు ప్రజయ మెటులుంగఁడు. విద్యానగరము నగరరాజమై తనరినది. ఇతఁడు విష్ణుభక్తాగ్రేసరుఁడు. [1]ఇతని పూర్వులను నట్టివారే! కృష్ణరాయలకు భార్యలు మువ్వురు: చిన్నాంబ; [2]కటకరాజుకూఁతురు అన్నపూర్ణాదేవి; శ్రీరంగపట్టణాధిపతి కూఁతురు తిరుమలదేవి. ఇతనికి ఒక కొడుకు పుట్టి చనిపోయెను. తిరుమలాంబ యను కూఁతురు పుట్టెను. ఆమెమగఁడే యళియరామరాజు. రామరాజు తమ్ముఁడగు తిరుమలరాజు కృష్ణరాయల యింకొక పుత్రిక యగు తిరువేంగళాంబను పెండ్లాడెను. రాయలకు పరమతద్వేషము లేదు.

---

1. విద్యానగరరాజుల మతము. 16-వ సంవత్సరాది సంచిక.

2. విదుషీమణి యగు తుక్కాదేవి యెవరు? మరీచిపరిణయకవయిత్రి మోహనాంగి రాయలకూఁతు రండ్రు. సత్యమేనా?

1527 లోఁ దిమ్మరుసు శత్రువుల కుట్రలచే మనస్సు చెడి, రాయలచే కారాగృహమం దుంపఁబడి చనిపోయెను. ఈయొక్క విషాదవృత్తాంతము రాయలకీర్తిచంద్రున కుంపు కళంకము. రాయలు మరల విజాపురముపై 1530 లో దాడివెడల నుంకించు చుండఁగా కాలఖడ్గము రాయల నిహలోకమునుండి వేఱు చేసినది.

ఇంతవఱకు చెఱలో నున్న రాయల తమ్ముఁడు, అచ్యుత దేవరాయలు రా జయ్యెను. ఇతఁడు బావమఱఁదుల మాటలు విని, మంత్రుల నిరాకరించి యవమానకరముగా నబాబులతో సంధి చేసికొన్నాఁడు. బానములు మాత్ర మెక్కువగాఁ జేసెను. ఇతనికాలమునఁ గొండవీటిలో రామయామాత్య భాస్కరమంత్రి సుప్రసిద్ధుఁడుగ నుండెను. కృష్ణదేవరాయలు గడించిన సామ్రాజ్యముతోఁ, వైభవముతో భోగము లను భవించెను. రెండువంశలమంది ప్రభువులకు రాజ్యము పంచకమై యుండెను. సలకము తిమ్మయ యును (రాయలభార్య వరదాంబి కకుఁ దండ్రి) మామ యితనికిఁ బ్రధానమంత్రిప్రాయుఁడు. అచ్యుతరాయలు 1542 లో గతించెను. అచ్యుతరాయల కొడుకు వేంకటరాయలు బాలుఁడు రాజయ్యెను. సలకము తిమ్మయ యా బాలునిఁ జంపి తానే రాజయ్యెను. ఇతనిపై సర్దారులు తిరుగుబాటుచేయఁగా నితఁడు రాజభవనములోని యమూల్యవస్తువులను నాశనముచేసి యాత్మహత్యఁ గావించు కొనెను. అంతట నా 1542 సం. లోనే అళియరామరాజు సదాశివరాయలను రాజ్యాభిషిక్తునిఁ జేసెను. కాని పేరునకు మాత్రమే! నిజముగా రామరాజే పాలకుఁడు. [రామరాజునకు

ముత్తాత యార్వీటి బుక్కరాజు, సాళువ నృసింహునకుఁ గుఱిభుజము. అతనికి అబ్బలదేవియందుఁ బుట్టినకొమరులు నంద్యాల సంస్థానమునకు రాజులైరి. బల్లాదేవి తనయులు కంపనోలు (కర్నూలు)న కధిపు లైరి. బల్లాదేవి వంశము లోనివాఁ డీ రామరాజు; కళాపూర్ణోదయకృతిభర్త అబ్బలదేవి వంశములోని కృష్ణరాజు.] రామరాజు "దక్షిణములోని నబాబులను దిద్దిమని జంత్రపుఁ బొమ్మలవలె నాడించిన మహానుభావుఁడు. అతనివలన విజయనగరవైభవలక్ష్మి మహోన్నతశ కెక్కి యతనితో నశించెను." భామినీసామ్రాజ్యము 1518 లో నాల్గు చీలికలై విజాపురము, అహమ్మదునగరు, గోలకొండ, బేదరాజ్యము లనఁ బరఁగినవి. బేదరు తప్ప దక్కినరాజ్యములవారి నందఱిని రామరా జోడించి యుండెను. పోర్చుగీసువారితో సంధిచేసికొని 1547 లోఁ గట్టుదిట్టములు చేసెను. గోలకొండనుండి అభయము వేఁడివచ్చిన ఇబ్రహీము నకు రక్షణ మొసంగెను. ఈ యిబ్రహీము 1550 లో గోలకొండకు నబాబయ్యెను. విజాపురపు అదిల్షాహీతోఁ బోరాడి కృష్ణా తుంగభద్రల యంతర్వేదిని గెల్చెను. 1561 లో రామరాజు తమ్ములు తిరుగుబాటుచేసినను నిజితులై క్షమింపఁబడిరి. ఇబ్రహీం అదిల్షాహా 1563 లో చావఁగా నతనికొడుకు అలీ అదిల్షా రామరాజునకు "దత్తపుత్రుఁడ" నని చెప్పుకొని అతనికి మిత్రుఁడయ్యెను. విజయగరోన్నతుఁడై రామరాజు తురుష్కరాయబారుల నవమానించెను. నబాబుల దుర్గముల నొక్కటొక్కటిగాఁ దీసికొనఁ జొచ్చెను. ఇంతలో నిజాము, విజాపురనబాబులు వివాహసంబంధముచే మిత్రులైరి.

నల్లుర నబాబులు నొక్కఁజోఁ జేరిరి; వారు రామరాజుమీఁదికిఁ దండెత్తిరి. అంచఱుకును నొప్పిగల్గిన నూకకుంకురా? రామరాజు అప్పుడు 90 ఏండ్లవాఁడు. 1565 లో నతిభయంకరమైన తాళికోటమహాయుద్ధము కృష్ణ కుపనది యగు ద్రోణనది యొడ్డున జరిగినది. యువసైనికుల కుత్సాహ మిచ్చుటకు మేనాలోఁ బోవుచున్న రామరాజు చెఱఁ బెట్టఁబడి తనచేఁ బోషింపఁబడిన నిజాము నబాబుచేఁ దలక్రుంపఁబడియెను. "వత్త పుత్రుఁడ" నని నమ్మకముఁ జూపుచు వచ్చిన తంత్రవేదియగు విజాపురసుల్తానే యింతచేటుఁ గూర్చెను. రాజ్యతంత్రములలోఁ బ్రమత్తతయు, విశ్వాసమును బనికిరాఁ వచ్చునా? తిరుమలరాయఁడు పాఱిపోయి విద్యానగరసంపత్తిని, సదాశివరాయలను వెంటఁ గొని పెనుగొండకుఁ జేరెను. దిక్కులేని విజయనగరము కొల్లఁ గొట్టఁబడెను. ప్రపంచచరిత్రములో మహావిఖ్యాతములైన యాంధ్రనగరరాజము లోరుగల్లు, విద్యానగరము పాడుపడినవి. [1]ఆహా! ఆహా! విద్యానగరము కడకు మానిసియే లేక యడవి జంతువులకు వాసముగా నేర్పడినది. కాలగతి యనుల్లంఘనీయము!

జీర్ణవిద్యానగరసామ్రాజ్యశకలములలోనుండి బెన్నూరు, మైసూరు, మధుర, తంజావూరు మున్నగు సామంతరాజ్యములు తలలెత్తినవి. తిరుమలదేవరాయలవంశజులు కొన్ని ఏండ్లు చంద్రగిరిలో రాజ్యము చేసిరి. 1636 లో చెన్నపట్టణము ఆ రాజులకడనుండి "ఈస్టు ఇండియాకంపెనీ"చే కొనఁబడినది.

---

1. మాత్సేవలోఁ బ్రచురింపఁబడిన "విస్మృతసామ్రాజ్య" మను గీతనూలికను జదువుఁడు.

"ఈ యిండియా కంపెనీ" బ్రిటిషుసామ్రాజ్యభానుడుదయించుటకు ముందు తోచెంచిన బ్రిటిషుసామ్రాజ్యప్రభాతము.

రామరాజువే బోషింపబడి నబాబు చేయబడి, రామరాజునే తలద్రుంచిన ఇబ్రహీంకుతుబ్‌షా 1550 - 1580 సంవత్సరములలో రాజ్యముచేసి రాజసీతిచే నింకకు నించుక చాలైనను మంచిపాలకుడని పేరొందెను. విద్యాంసుడును కావుననే యాంధ్రకవులను బోషించెను. విజయనగరవాసకాలములో నిశానికి తెలుగుభాష వచ్చినదేమో! ఇతనికి వాజ్మయములో మల్కిభరాముడని నామము. విజయనగర సామ్రాజ్యపు సామంతులు కొంద ఱీతనికి సామంతులైరి. "ఇభరాం" మనుమడగు అబ్దుల్లాహసనేను కుతుబ్‌షా కాలము (1611-1626) లో గోలకొండరాజ్యము మొగ్‌జుల్లా చాప్లుష్యముచే మొఘులులకు లొంగిపోయెను. డొకంగజేబు 1686 లో మొఘులు సామ్రాజ్యాభిముక్తుడయ్యెను.

1630 లోనే అహమ్మదనగరము జయింపబడియుండెను. 1636 లో బీదరురాజ్యము మొఘులులకు లొంగిపోయినది; కాబట్టి మిగిలినవి గోలకొండ బీజాపురమహమ్మదీయ రాజ్యములు, దక్షిణములోని చిన్నచిన్నహిందూరాజ్యములును, ఈచిన్నరాజ్యములలో పాండ్యరాజ్యమొకటి. 'శ్రీకృష్ణరాయల యాజ్ఞానుసారము నాగమనాయకుడను పాండ్యరాజు శత్రు

---

1. ఆంధ్రపత్రికాసారస్వతానుబంధము (7-4-1926 సం. దుర్మతి నామ సం. మార్గశిర బ. 3) లు జూడుడు. శ్రీవావిళ్ళ అప్పాసామినాయుడు గారు, శ్రీకట్టి సత్యరాజుగారు వ్రాసిన వ్యాసములు.

వుల నడంచుటకుగాను పోయి తానే సింహాసనము నాక్రమించు కొనఁగా నీతనిపై కీతని కుమారుని విశ్వనాథనాయకునిఁ బంపె ననియు, విశ్వనాథనాయకుని రాజభక్తికి మెచ్చి యతనిని మూర్ధాభిషిక్తునిఁ జేసె ననియు, నాతని వంశములోనివాఁడైన తిరుమలనాయకుఁడు 1623 నుండి 1659 వఱకును బాలించె ననియు, ఆ తిరుమలనాయకుఁడు మీనాక్షీ నటరాజాదుల కోవెలలఁ గట్టించె ననియుఁ జెప్పుదురు. అచ్యుతరాయలకాల ముల్లో నతనికిఁ దోడియల్లుఁడైన చెవ్వప్పరాజు తంజాపూరికిఁ బాలకుఁ డయ్యెను. ఈ చెవ్వప్పరాజునకే చెవ్వప్పనాయఁ డని పేరు. ఈతనికి అచ్యుతరాయల మఱఁదలగు మూర్తమాంబనిచ్చి వివాహము చేయఁబడెను. అచ్యుతరాయలే ఈ వివాహమునకు కారకుఁడు. అందుచేత తన స్వాధీనమున నున్న చోళదేశమును మూర్తమాంబకు స్త్రీధనముగ నిచ్చివేసెను. వై నుపహరించిన నాగమనాయకుఁడును, ఈ చెవ్వప్పనాయకుఁడును దక్షిణదేశ మంచి నాయక రాజులకు మూలపురుషులు. కొంతకాలము వఱకు అజునపాండ్యరాజులకును, ఈనాయకరాజులకును పోరాటములు కలుగుచునేయుండినవి. కాని నీనాయకరాజులు అచిర కాలముననే చోళపాండ్యరాజ్యములలో నాంధ్రపతాకమును స్థిరముగా నెగురునట్లు చేయఁగలిగిరి. ఇంతియకాక వీరు మళ యాళము, సింహళము మున్నగుదేశములను జయించి బలిష్ఠులయి రాజ్యముల నేలఁగల్గిరి. ఇప్పటినుండి ఆంధ్రులవెల్లు దక్షిణమునఁ బ్రకాశింపఁ బొడఁగంగినది. ఈ నాయకరాజులను వెంబడించి ఆంధ్రతంత్రజ్ఞులగు నియోగులు, ద్రావిడ సంపర్కము లేకుండఁ జేయుటకు పురోహితులు, ధర్మశాస్త్ర

వేత్తలు, అపూర్వాంధ్రకవిత్వ రచనాకౌశల్యమును జూపఁగల కవీశ్వరులును, వీరు వా రన నక్కఱలేక తండోపతండములుగ నన్నిజాతులవారును ఆంధ్రదేశమునుండి ద్రవిడదేశమును జొచ్చిరి. ఆంధ్రవనిత అంత్యకాలమునఁ బోషింపఁబడిన దిచటనే! నాయకరాజులకాలమున నాంధ్రమహాకవు లెంతయో యుద్భవించి యాంధ్రవాణికి పూలసరులు కానుక లర్పించు చుండిరి. ఈ కాలమున వాఙ్మయము సువాసనల నీనుచు, దేశ మంతటను సుగంధమును వెదచల్లుచుండెను. ఆ కాలమున వెల్వడిన గ్రంథములలోఁ గొన్నిటి నిం దుదాహరించు చున్నాను. ౧. సంగీతసుధ, ౨. చక్రిణీపరిణయము, ౩. రఘునాథ భూపవిజయము మున్నగు సంస్కృతగ్రంథములును, ౧. విజయవిలాసము, ౨. సారంగధరచరిత్ర, ౩. వాల్మీకిచరిత్ర, ౪. రామాయణము, ౫. నైషధపారిజాతీయ మను ద్వ్యర్థి కావ్యము, ౬. మన్నారుదాసవిలాసము, ౭. రఘునాథాభ్యుదయము, ౮. రాజగోపాలవిలాసము, ౯. ఉషాపరిణయము, ౧౦. విప్రనారాయణచరిత్రము, ౧౧. సత్యభామాసాంత్వనము, ౧౨. శశాంకవిజయము, ౧౩. ఆంధ్రభాషార్ణవ మను నిఘంటువు మున్నగు తండోపతండములగు నాంధ్రగ్రంథములును. ఈ యాంధ్రనాయకరాజులే తంజావూరులోని సరస్వతీ మహాల్ను గ్రంథాలయనిర్మాణకర్తలు. ఆ మహాఖనిలోనుండి రత్నముల నేరలేక విద్వాంసులు కష్టించుచున్నారు.

చెవ్వప్పనాయని మనుమఁడగు రఘునాథరాయలు కవుల నాదరించెను. (1674 లో రఘునాథరాయల పుత్రుఁడైన విజయ రాఘవరాజు పాండ్యాధీశ చొక్కలింగనాయకునిచే నిహతుఁ

డయ్యెను.) మధురరాజులవిషయము తర్వాతి చరిత్రలన నీ యుగపరిమితిని 1650 వఱకు నని నిర్ణయించుకొనియుండుట వలన జాలింతము. (విజయవిలాసము 1640 ప్రాంతమున రచింపఁబడినదై యుండవచ్చును గాన నతఁడే ఈ యుగపు తుది కవి యగుచున్నాఁడు.)

---

3. వాఙ్మయచరిత్ర

ఈ ప్రబంధయుగము నూటయేఁబదియేండ్లు నెగడినది. కాలమునుబట్టి మొఁటిభాగమునకు శ్రీకృష్ణదేవరాయలు, అల్లసాని పెద్దన్న, పిడుపర్తి సోమనాథుఁడు, నంది (ముక్కు-) తిమ్మన్న, ధూర్జటి, మాదయగారి మల్లన్న, తాళ్ళపాక చిన్నన్న, అయ్యలరాజు రామభద్రుఁడు, సుంకుసాల నృసింహకవి, పెల్లంకి తాతంభట్టు మున్నగువారును, మధ్యభాగమునకు పింగళి సూరన, రామరాజభూషణుఁడు, కుమార ధూర్జటి, అందుగుల వెంకయ్య, తోట శివ రామయ్య, కుమ్మర మొల్ల, కంసాలి దుప్రయ్య, దోనేరు కొనేరునాథకవి, ఆర్ద్రంకి గంగాధరకవి, పొన్నగంటి తెలగన్న, పిడుమర్తి బసవకవి, తాళ్ళపాక తిరువేంగళనాథుఁడు, తిమ్మరాజు, తెనాలి రామకృష్ణుఁడు (రామలింగకవి), మట్ల అనంతభూపాలుఁడు, కొకొక్కకర్త యెఱ్ఱన, రామరాజు రంగపరాజు, మల్లారెడ్డి, తెనాలి యన్నయ, చిన్ననారాయణనాయకుఁడు, బైచరాజు వేంకటనాథకవి యనువారును. తృతీయభాగమునకు రాయసము వేంకటపతి, తరిగొప్పుల మల్లన, చరిగొండ ధర్మన, సారంగు తమ్మయకవి, ఎలకూచి బారసరస్వతి, దామెర వేంకటపతి, రాజలింగకవి, చెన్నమరాజు, చిత్రకవి పెద్దన్న, చిత్రకవి అనంతకవి, చిత్రకవి రమణకవి, శంకరకవి, వీరశరభ కవి, లింగముగుంట తిమ్మన్న, సింహాద్రి వేంకటాచార్యుఁడు, ముద్దరాజు

రామన్న, భాస్కరపంతులు, లింగమగుంట రామకవి, యాదవామాత్యకవి, వెలగపూడి వెంగనార్యుడు, రెంటూరి రంగరాజు, చేమకూరి వేంకటకవి వేమనయోగి యనువారును జేయుదురు.

ఈ యుగములో 'పురాణవిపులకావ్యములు లేవు. ప్రబంధములు, లక్షణగ్రంథములు, ద్విపదలు, శతకములు, నను కావ్యములు నాఱుభాగములుగా వాఙ్మయమును విభజింప నగును. కాని కావ్యములు గూడ ప్రబంధవర్ణనామయములగుట నవియ లే వని చెప్పవలయునేమో! ప్రబంధములలో వైష్ణవము లనియు, సామాన్యము లనియును, కావ్యములలో శైవము లనియు అచ్చ తెనుగు లనియు, వైష్ణవము లనియు, సాధారణము లనియు విభజింప నగు. వైష్ణవప్రబంధములకు శ్రీ కృష్ణదేవరాయలు, వేంకటాచార్యుడు, సారంగు తమ్మయ్య యనువారును, శైవకావ్యములకు పిడుపర్తి సోమనాథుడు, పిడుపర్తి బసవయ్య, ధూర్జటి, రామలింగకవి, రమణకవి యను వారలును, వైష్ణవకావ్యములకు తిరువేంగళనాథుడు, తిమ్మరాజు, మొల్ల, గోనేపునాథకవి, రామకృష్ణుడు ననున్నగువారును, అచ్చతెనుగునకు పొన్న గంటి తెలగన్నయు, శతకవితకు ధూర్జటియు, వేమనయు, తక్కినవారు సామాన్యప్రబంధములకును జేరుదురు. వెల్లంకి తాతంభట్టు, లింగమగుంట తిమ్మన, యాదవామాత్యుడు, ముద్దరాజు రామన్న మున్నగువారు లక్షణ గ్రంథములను వ్రాసిరి. పింగళి సూరన్న, ఎలకూచి బాలసరస్వతి, ద్వ్యర్థి కావ్యముల రచించిరి. ద్విపదకు చిన్నన్న ప్రసిద్ధుడు. ఇక లక్షణశాస్త్ర కవులు, ప్రబంధకవులు, కావ్యకవు లని విడదీసి చర్చింతము.

మొదట ప్రబంధముల చవి చూతము. ప్రబంధవర్ణనలు "పుర, సింధు, నగ, ర్త్వన (ఋతు+ఇన). శశి, సరసీ, వస, మధు, రతిప్రసంగ, విరహ ముల్, పరిణయ, తనయోదయ, నయవిరచన, యా, త్రాజి, దౌత్య, విభువర్ణ నముల్" అని యెల్లఱకుఁ దెల్లమే. ఇవియన్నియుఁ గలవి మూఁడు ముఖ్యము లైనవి. ఆముక్తమాల్యద, కవికర్ణరసాయనము, వసుచరిత్రము అని వాని పేర్లు

నుడువ నవసరములేదు. [1]కృష్ణదేవరాయ లాముక్తమాల్యదకుఁ గర్త. ప్రజాభిరుచి యా కాలమునకు సాంఘికాధిపతిగనున్న వాని యభిప్రాయములను ప్రతిబింబించుట కవ్వదు. అవి పరంపరాగతములు. ప్రబంధరీతులు పూర్వయుగమునండే ప్రతిధ్వనించిన వన్నమాట. వానిని రాయ లనుసరించి స్థాపింపఁగా నిక్కరులవలంబించిరి. (భారతమునకు నారాయణభట్టును, ఉత్తరరామాయణమునకు తిమ్మనయు, రంగనాథరామాయణమునకు రంగనాథుఁడును సహాయపడినటులే, విష్ణుచిత్తీయ మను నీ యాముక్తమాల్యదకు పెద్దన సహాయపడినాఁడు. వీనిని మిశ్రకర్తృకము లనియు, నిర్వురు గలసి రచించి రనియన్నను దోషము లేదు. ఏలనిన, వారిసహాయ మచ్చువేయునప్పుడు పరిష్కరించునటువంటిది గాదు. సందర్భశుద్ధికి, రసౌచితికిఁ దగినట్లు పద్యములనే సంస్కరించుట యైనది. ఈ పద్యసంస్కరణము మొదటచేసినవానికన్న నెక్కుడు కష్టమన్న సాహసోక్తిగాదని భజ్జు లెఱుంగుదురు. కాన, వారే వీరు కాదను వాదములకన్న నిర్వురిది యనుట సత్యసమీపము, సమంజసము నగును. క్రీడాభిరామము నిట్టి గ్రంథకోటిలోఁ జేరినదనియే యెంచియుంటిమి. వైష్ణవమత్రప్రవిష్టుఁడు, యోగ్యుఁడు, నీతినిపుణుఁడు, "కవితా ప్రౌఢిమ్యాఢ్యుఁడు," విద్వాంసుఁడు నగు రాయ లా గ్రంథమున నెక్కడఁ జూచినను గానఁబడుచున్నాఁడు.[2]

"1. A Neglected Emperor Poet" శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు, యం. ఏ.

2. రాయలు వ్రాయనే లేదని శ్రీ విద్వాన్ కే. శివకామేశ్వరరావు ప్రభృతులు, రాయలే వ్రాసెనని శ్రీ రామమూర్తి ప్రభృతులు నందురు. (ఆముక్తమాల్యదలోని పీఠిక, కవిజీవితములు, దుందుభి జ్యేష్ఠ బ. ఁ సారస్వతానుబంధము, ఆంధ్రసాహిత్య పరిషత్సంపుటములు చూడుఁడు.)

"The imaginative pictures rising to etherial hights, the peculiar terse style, the liberty and vigour of expression, the keen observation of country life and scenes, all of these placed most eloquently for Krishna Devaraya."

ఆముక్తమాల్యదలో వర్ణన యొక్కటియును, పెద్దనుండి స్వకీయముగా నుద్భవించినది కా దని నిరాటంకముగాఁ బ్రతిపాదకుఁడును చెప్పితీరును. వస్తువు వైష్ణవభక్తుని కథ. మధురను మత్స్యధ్వజుఁ డను రాజు పాలించెను. ఆతనికి నాగవాసమునకుఁ బోవు టలవాటు. ఒక విప్రభక్తుఁ డాయూర నొక పురోహితు నింటి యరుగుపై (సుందరబాహుస్వామి తెప్పతిరునాళ్లకై వచ్చి యుండి సంధ్యానంతరము) పరుండి రాత్రికై పగటను, వార్ధక్యమునకై యౌవనమునను, క్రొత్తలోకమునకై యీ లోకమునను సామగ్రి సిద్ధపఱచు కొనవలయు నని యనుచుండెను. దానిని వేశ్యాగృహంబున కరుగుచుండిన రాజు విని, వైరాగ్యము గల్గి విప్రుని సన్మానించి, వెనుదిరిగి ప్రొద్దునే యే మత ముత్కృష్ట మని సభచేసెను. శ్రీవిల్లిపుత్తూరు శ్రీమన్నారుకృష్ణుఁడు తన యంతరంగభక్తుఁ డగు విష్ణుచిత్తుని ప్రేరేపించి పంపెను. ఆ భక్తుఁడు వాదములో నితరుల గెల్చి విశిష్టాద్వైత మతస్థాపనఁ జేసెను. తరువాత నతఁడు ఖాండిక్యకేశిధ్వజసంవాదమును జెప్పి యష్టాక్షరి నుపదేశించెను. వాదము సత్య మని నిర్ణయించుటకై పైని గట్టియుండిన బంగారుముల్లె క్రిందికి పడినది. రాజు విష్ణుచిత్తుని శిష్యుఁడై యతనితో సామంతులను బంపెను. మధ్యమార్గంబున దేవుఁ డతనికి సాక్షాత్కరించెను. పిదప నతఁడు విల్లిపుత్తూరిలో హరిని సేవించుచుండ నా భగవంతుఁడు ప్రసన్నుఁడై లక్ష్మి కితఁడు యామునాచార్యు నంతటివాఁ డని యామునాచార్య కథ నేకరువుఁ బెట్టెను. ఒకనాఁడు విష్ణుచిత్తునికి కమలసరస్సుచెంగట శిశువు గన్పడ, దానిని సాకతము చేసెను. ఆ కన్య యెదుగుచు విష్ణుని మోహించె. ఆమె నవయుటఁ జూచి విష్ణుచిత్తుఁడు ప్రార్థింపఁగా హరి యామె, భూదేవి యనియు, నామెను శ్రీరంగేశున

కిమ్మనియు నుడిసెను. వల్లె యని యాశ్చఁడు శ్రీరంగమునకుఁ బోగా రంగేశుఁ డామెను దనలోఁ నైక్య మొనరుచ్చుకొనియె. తర్వాత్త నిది తెలిసి, విష్ణుచిత్తుఁడు హరిని చీవాట్లు పెట్టెను. బ్రహ్మ రుద్రులు, వారిభార్యలు వివాహార్థము విష్ణుని పృచ్ఛింపఁగా, రంగేశుఁ డంగీకరించి శ్రీవిల్లిపుత్తూరిలో యథాపూర్వకముగా విష్ణుచిత్తు నిల్లుచేరియున్న యాముక్తమాల్యదను బెండ్లాడెను. ఈ కథ నొక మహాప్రబంధముగా రాయలు నిర్మించెను గాని, యామునాచార్యచరిత్రాదులు, సంవాదములు, రసపుష్టి కంతగా నవసరము గావండ్రు. ఆముక్తమాల్యదా శీలము పూర్ణముగా నిరూపితము గాలేదు. పాత్రము లనితరతుల్యములుగా నుండుట కళావేత్తను లక్షణ మనియు, జీవకళ చలనముగాన, వికృతిలేని పాత్రములు జడసమానము లనియు విజ్ఞులు చెప్పుదురు. అట్టి విశేషము లను రాయలు ప్రదర్శింపలేదు. విష్ణుచిత్తునకు మన్నథాటోపమే తెలియదు. "మిశ్రచరిత్రలు గాని పాత్రములు ప్రకృతివిరుద్ధము" లనుట నిజము. ఇవన్నియు నరసిన, పాత్ర ప్రవృత్తి పరిణామచిత్రములను రాయ లంతగాఁ జూపలే దనవలెను. కావున వర్ణనాంశముల విమర్శింతము. 1. స్వభావోక్తి నీతఁడు చక్కఁగఁ బోషించెను. శ్రీవిల్లిపుత్తూరు ప్రథమసందర్శనము, పుష్పసంయుత జలకుంభములఁ గొనిపోవు తమిళస్త్రీలు, చేఁపలఁబట్టుట, పచ్చనికేదారములు, పల్లెటూరి కన్నెల పరిహాసములు, ప్రాచికప్పిన ప్రాఁకొలఁకులు, కోవెల జింకలు, తక్కిన వెన్నియేని స్వభావ మధురముగా వర్ణింపఁబడినవి. పంచకావ్యకవులలో నీతఁ డీ విషయమున నితరులకన్న మిన్నయే మో? ఇంటియాపెకష్టము లెంత స్పష్టముగ వర్ణితము లైనవి? విశ్రమాలయములో నుబుసుపోకకై మాటలాడుకొనుతీరుగూడ రాయల తీక్ష్ణవీక్షణములకుఁ దప్పిపో లేదు. నాల్గవయిదుపద్యములలో మాత్రమే శ్లేష గాన్పించుచున్నది. ఉత్ప్రేక్షయుఁ గొంచె మధికముగనే యున్నది. 2. స్వభావోక్తి తర్వాత్త రాజనీతిఁ బేరొక్కనవలయును. రాజునకు ధర్మము ముఖ్యము: చాడీకోరులపల్కులకు చెవి యొగ్గకూడదు. మంత్రి వయోవృద్ధుఁడును, అనుభవజ్ఞుఁడును, బ్రాహ్మణుఁడును

గావలయును. 'చీలఁదీసి పాలింపుము' (Divide and Rule) అనునీతి నతఁడు నిరూపించినాఁడు. 3. రాయలు సూచించిన మతము విశిష్టాద్వైతము. ప్రేమయే సత్యము. మొత్తముపైని జానపదజీవితము నితఁడు చక్కఁగ చిత్రించె నన వచ్చును. 4. శైలి నారికేళపాకమున రాజసముతో మెఱయుచున్నది. పద సరణి రాయలప్రత్యేకమును జూపుచున్నది. '౧. చేష్టుడిగె, ౨. రంగధర్తంచు, 3. నిట్టతాడువంటతివ, ౪. చించిచ్చు, ౫. గంజింప్లు, ౬. పట్టుక, ౭. పుట్టునీన్నఁగెద, ౮. నింగిటు' మొదలగు సంధిదోషములును, శ్రుతికటువులగు "కఱకిసరు", "హిండితములు" మున్నగు పదములును, "అర్థావాగ్విభవ మహో......" మున్నగు పాండిత్యప్రకర్షయును పొసఁగియున్నను, శైలి విషయమునకును, కవికిని జతపడి గంభీరముగా నున్న దనవచ్చును. చూడుఁడు: గంభీరమై ప్రత్యేకతను జాటుట, వర్ణనౌచితితో నొక్కొక్కచోట మధు రముగా నగుచు మఱొక్కచో కఠినమై రాజనీతిపరె మనోహరవక్రతలు గల యితనికవిత యేమనుచున్నది?

"శయపూజాంబుజముల్ ఘటిందడఁబడన్ జన్దోయి లేఁగానుపై
డయఁ దప్పన్ బసపాడి, పాగడపుఁబాదం బొప్పఁ జెంగల్వడి
గ్గియనీ రచ్యుతమజ్జనార్థము గటిం గీలించి దివ్యప్రబం
ధయుగాస్యల్ ద్రవిడాంగనల్నడతు రుద్యానంబులోఁ ద్రోవలన్."

ఇట్టి ద్రవిడాంగనలఁ దవిలి మన మనశ్చక్షువులు పరుగిడుచున్నవి గాని, పెద్దన యిట్టి దృశ్యము నొకండేని జూచెనా? చుయ్యంకి, బారాసి, పిళంగాయలు, అవిశెగయ, పెరంజు, వింగడము, దివెసారికొమ్ము మున్నగు నప ప్రయోగము లేవియైన పెద్దనచేసెనా? వృథా పెద్దన గ్రంథకర్తగాఁ జేయుటనూ? తగదు. మాంసమురుచి రాయలకుఁ దెలిసినట్లు బ్రాహ్మణునకుఁ దెలియ దనుట సహజమే. కావ్యాత్మ యనఁదగు శైలి కొండంత భేదనుఁ జూపుచుండఁగా నేమని రాయలకర్తృత్వమును నిరాకరించెదరు? రాజకంఠీరవుం డగు

శ్రీకృష్ణదేవరాయలకీర్తి గ్రంథకర్తగను, కృతిభర్తగను, సామ్రాజ్యప్రణేత గను జగద్విదితమైనది. లేని వాదములతో వృద్ధపుచ్చక కఠినపదాళి యను చిప్పను బగులగొట్టి, వర్ణన యను పచ్చికొబ్బెరను దిని, భావసలిలములను గ్రోలి, యా రాజపరమేశ్వరుని యాత్మకు శాంతిఁ జేకూర్చి, తత్కావ్యాలాప సమాకర్ణనమున మన కృతజ్ఞతను జూపి ధన్యుల మగుదుముగాక! ఉభయభాషా పాండితి, అలంకారసమృద్ధి, దేశీయములగు పదములు, అర్థగాంభీర్యముతో మేళగించిన కఠినశైలి, అపూర్వములైన యతులు, స్వకపోలకల్పిత కథాసంవిధానము, దూరాలోచనీయములగు నుద్దేశములు వస్తువర్ణనల రెంటినిఁబట్టి నూతనపథము, మహాశాస్త్రవిజ్ఞానము గుణములుగాఁ గల్గి, రాయల ప్రబంధము తాత్కాలికనాగరికతను ప్రతిఫలించుచుఁ బంచకావ్యముల నొక్కటియై మనకు మాననీయమైనది.

ఆముక్తమాల్యద చూపిన వర్ణనాధిక్యము విపరీతపైపుల్యము నంచినది, కవికర్ణరసాయనములో - ఇది మాంధాతృచరిత్రము చెప్పినది. ప్రథమాశ్వాసములో స్తుతులు, కృతిదూషణ, సాకేతపురీద్విజవేశ్యాపుష్పలావికా పాత్రవిలాసిసే గంధవహాయువనాశ్వవర్ణనలు, మాంధాతృజననరాజ్యాభిషేకములు గడచినవి. రాజనీతివివరము, యువనాశ్వ మునివృత్తి, మాంధాతృ పాలన, శరత్కాల దిగ్విజయములు, స్వర్గముపై దాడి, రావణునితోడి యుద్ధము, విజయాసంభరము మందరగిర్యపరిజయధ్వజస్థాపనము, రెండవ యాశ్వాసమునఁ జెల్లిపోయినవి. చిత్రకారులరాక, కుంతలపతిపనయ విమలాంగి వ్యాపనము, పరస్పరగుణాకర్ణనమున మాంధాతృ విమలాంగుల విరహతాపము, దౌత్యము, వివాహము, నవోఢాసంగమ వర్ణనములు తృతీయాశ్వాసమున సంఘటిల్లినవి. వసంతర్తువర్ణన, జలక్రీడా సూర్యాస్తమయోదయ, చంద్రికా, సాంధ్యాంధకార, విట, విటీ, వారవనితా, యువతీ, శృంగారశక్తీ, మధుపానవర్ణనములు చతుర్థమునఁ గడచినవి. వసిష్ఠాదిబుషాగమన

పూర్వజన్మశ్రుతి, వేదాంత, భక్తి, యోగ, మోక్షాదికములు పంచమాశ్వాస మునఁ జెప్పిపోయినవి. మాంధాతృని తపస్సు, గ్రీష్మ వర్షా హేమంతర్తు వర్ణనలు, దేవేంద్రకృత తపోభంగప్రయత్నము, మాంధాతృస్థిరసమాధి వెలయించుట, నారాయణుని దేవతలు సమీపించుట, వైకుంఠవర్ణన, మాంధాతృనకు హరి ప్రత్యక్షమగుటయు నాఅవయాశ్వాసమున ముగిసినవి. గ్రంథము శ్రీరంగనాథున కర్పింపఁబడినది. కవిప్రతిజ్ఞ యే మనఁగా—

"యతి విటుఁడుగాక పోవుటె ట్లస్మదీయ
కావ్యశృంగారవర్ణనాకర్ణనమున?
విటుఁడు యతిగాక పోరాదు వెస మదీయ
కావ్యవైరాగ్యవర్ణనాకర్ణనమున."

అనఁగా యతులను భ్రమపెట్టి మరల వారి నియతియే మంచి దని చెప్పుట యా కవి యుద్దేశము? కాదు; తాను చేయువర్ణనలఁ బిటుని యతిగను, యతిని విటునిగను జేయఁగల్గినంత రసవంతము లన్నాఁడు. రసవంతములే కాన కవికృతకృత్యుఁడైనాఁడు. కవి యుద్దేశ్యము నెఱవేరినదా, లేదా, యని కావ్యము విలువను నిర్ణయించుట కొందఱి విమర్శనాపథము. కాని, దానితోఁ గూడ కావ్యకళాసిద్ధి లభించి సమష్టిభావమున వాజ్మయమున నెట్టి పదవి వచ్చినదియుఁ గనుఁగొనుట తారతమ్య నిర్ణయమునకుఁ దెరవు. కవి ప్రజ్ఞా శాలి. ఇతనితో సమానుఁడగు 'ప్రబంధకవి' యాంధ్రములో మన్నట్లుగనే కానుపింపఁడు." అని కవిజీవితకారుని వచనము. అంతియే కాదు; ప్రబంధమునకు పెద్దన, సంకుసాల నృసింహకవులు, పురాణమునకు నన్నయ తిక్కన వంటివార లనియే. [1]అనఁగా పెద్దనకంటెను మెఱుఁగులు దెచ్చినాఁడు నర సింహకవి యని కావచ్చును.

---

1. కవిజీవితమును, పరిషత్పత్రికలో శ్రీ అనంతకృష్ణమాచార్యుల వ్యాసమును జూడుఁడు.

"పరభక్తము లైన యలం
కరణముల జుగుప్స లేక క్రొత్తని పదవి
స్ఫురణంబు జూపు కుకవితఁ
బరికింపఁగ లజ్జలేని బానిసగాకే?"

యని మనుచరిత్రమును గవి వెక్కిరించినాఁడే యందము. "నీరసపుకావ్య శపములు" నీతఁడు పరిహసించినాఁడు. సమర్థుఁడే! ఒక్కసారిగా పురవర్ణన మను పేరితో పండ్రెండు దృశ్యములను జిత్రించెను. గ్రంథమున నొట్టుకు 45 విషయములు పరిశీలనములైన పనిని. ఆవర్ణనములును మహాప్రౌఢములైనవి. ఒక చంపకమాలతో బాల్యవర్ణనమును పెద్దన సరిపుచ్చగా నరసింహకవి సీస ములు, కందములు వెలసి యాటువద్యము లల్లెను. నన్నయ మిశ్రవాక్యగాంభీ ర్యమునను మున్నిలు. పెద్దన కథోచిత మిశ్రవాక్యసరణికి నిధానము. కథపైని పెద్దనకు దృష్టి. నృసింహునకు వర్ణనపైని దృష్టి. ప్రబంధయుగములలో నృసింహుఁడు వర్ణనావైపరీత్యమునకుఁ బట్టుగొమ్మ. భావప్రౌఢతకు రాయలు పెద్ద. శ్లేషకు భట్టుమూర్తి పెన్నిధి. కథారామణీయకమునకుఁ బెద్దన యాధా రము. కల్పనాశక్తికి సూరన్న మిన్న. పదశుద్ధిధారావైలక్షణ్యచమత్కృతు లకు రామకృష్ణుఁడు వాసిగన్నవాఁడు. కాన, వీరిలో నధికుని నిర్ణయించుట కష్టము. వస్తైక్యము లే దనుటకు వలనుపడదుకదా మాంధాతృచరిత్రలో? ఇంక నేది పెద్దనను పెద్దఁజేసినది? కథావైచిత్ర్యమే! ప్రజ కెప్పుడును కథ పైని ప్రీతి. కథకు ముఖ్యములుగాని వర్ణనలు విసుటకు విసుఁగొందుట సామాన్య మానవప్రకృతి. కథాభిరుచికి ఎక్కుడు వర్ణన లెప్పుడును భంగ కరములే. ఒక యుదాహరణము: శ్రీరాముల గుణవర్ణనము ప్రత్యేకించి వాల్మీకి చేయలేదు. ఏదో సందర్భము ననుసరించి ఇతరుల స్తుతులే తద్గుణ వర్ణనలకు సాధనము లైనవి. ఆంజనేయులు సీతమ్మతో రాములగుణవర్ణనఁ జేయఁ చున్నంతవఱకు వినికిడి కింపుగా నుండును. కేవల రామవర్ణనకథను విడఁ దీసి చేసిన నంత సొంపు నింపదు. కథలో తదవసరవర్ణన మితముగాఁ జేర్చుట

పత్రకములోఁ గెంపుఁ బొదిగించుటవంటిది. బంగారు పత్రకములోని స్థలమును మించి కెంపులు ప్రేలాడఁగట్టిన నా యందము నారీజన మభిలషింపదే? కాన, సందర్భసారస్యము, అర్థగాంభీర్యము, కథాకల్పనాకౌశలములతోపాటు వర్ణనౌచితి, పాత్రప్రకృతిపరిణామనిరూపణము నావశ్యకములు. ఈ యైదును రసానుకరణదక్షమగు శైలిలోఁ జేసి దివ్యకావ్యనిర్మాణమున ఫలించును. దీనినిఁబట్టి చూచిన నృసింహకవి గుణదోషములు రెండు నొకేదానియందు ఇమిడి యున్నవి కదా? అదియే వర్ణనావైపుల్యము. కథకుని సన్నిధిగాక, కవికర్తరసాయనములో మనము వివిధ విషయవెత్తయు, సురుచిరాలాపకోవిదుఁడు నగు పండితునెదుట యందము. పాత్రవర్ణనము. కథ తగ్గుటచే నభిరుచియుఁ (Taste) దగ్గినది. కావ్యకళ కది లోపము. ఎటులైనను గానిండు. నృసింహకవి ప్రబంధమార్గముల నొక్కదాని కధీశ్వరుఁడు. ప్రశంసనీయుఁడు. ఆతనికృతి సామాన్యప్రజ కంత యావశ్యకము గాదు.

వసుచరిత్ర వైకెంటికి బరువునఁ దీసిపోదు. భట్టుమూర్తి దత్తమండలమువాఁడు. రామరాజభూషణుఁ డైనాఁడు. ఆంజనేయవరప్రసాదము గలవాఁడు; సూరపాత్ర జుఁడు. వేంకటరాయభూషణ సుపుత్రుఁడు. రామరాజు, "శుభ" చిహ్నము? నొసంగినాఁడు—[శ్రీనాథుఁడు సంస్కృత కావ్య సంస్కృత సమాసములనే తెల్గులో కీడ్చెను. దానినిఁ జూచి పినవీరన్నయు నట్లే చేయుచు నూళ్ళశోభలఁ గొన్నిటిం జేర్చి ప్రబంధములకు శృంగారశాకుంతలము పునాది వైచెను. దానిపై పెద్దనార్యుఁడు మనుచరిత్రలోని ప్రవరస్వారోచిషుల కథలతో గోడలు పెట్టెను. దానికి రాయలాముక్తమాల్యదలో నుక్కుకంబముల పాతి వైకప్పు వేయుటకు జతనము చేసెను. ఱమ్మన్న ముందటివైపున నొక మాకందము నాటెను. వసుచరిత్రకారుఁడు గోపురము కట్టెను. నరసింహకవి చిత్తరువ్వలు సంతరించెను. రామకృష్ణుఁడు పాండురంగమాహాత్మ్యముచేఁ దెల్లఁగ గచ్చు కొట్టించి దానిని విహారమందిరముఁ జేసెను. ఈ ప్రబంధమందిరమునకే భట్టుమూర్తి ప్రక్క

గదిని హరిశ్చంద్రనలోపాఖ్యానరూపమునఁ గట్టి యచ్చట నరసభూపాలీయ మను నియమప్రకటన ఫలకము (Notice Board) దగిల్చెను. ఇంతలో సూరన్న రాఘవపాండవీయ మను మఱొక ప్రక్కగదిని నిర్మించి, ప్రభావతీప్రద్యుమ్న మను సౌధమును గట్టి చుట్టును కళాపూర్ణోదయ మను దివ్యోద్యానము స్థాపించెను. దానిమధ్య వేంకటకవి విజయవిలాస సరస్సును చక్కగాఁ ద్రవ్వెను. ఇది యాశ్రమధర్మముల కనువుగ నున్న దని వేమనయోగి తన శతకపటవృక్షము నొక చివరఁ బెంచి యందాసీనుఁడై శాంతిని బోధించెను. అంతలో కాలము మాఱినది. వేర్వేఱుగా చిన్నమందిర ములు నిర్మింపఁబడుచు వచ్చినవి. భట్టుమూర్తి శృంగారశాకుంతల, నైషధము లను బాగుగఁ బఠించినాఁడు. తానును బూని, చికిలిచేసిన జాతిరత్నములను సేకరించినాఁడు. మనుచరిత్రను చవిచూచినాఁడు. తన రత్నములను గిరికా ప్రణయ మను తీఁగతో హారముగా నొనర్చుటకుఁ బ్రయత్నించినాఁడు. [1]ఉత్తరహరివంశ, కాశీఖండములలోని పోలికలను గుర్తించినాఁడు. మనుచరిత్ర వస్తైక్యము లేనిది. కాన, తాను సమంజసమగు ఫక్కికి దొరకొన్నాఁడు. [2]భట్టుమూర్తి యంతతోఁ బోక నాటకరీతులనుగూడఁ జొప్పించినాఁడు. శ్లేష ధ్వనులు తనకు వశములైనవి. (శబ్దాలంకారములు తమంత వలచి వచ్చును కాఁబట్టియే వాస నంతగాఁ గొనఁడయ్యెను.) ప్రశ్నమాశ్వాసము వసంతర్తువర్ణ

---

1. శ్రీవజ్ఝుల చినసీతారామస్వామిశాస్త్రులుగారి ఏనుచరిత్ర విమర్శ నమును దప్పక పఠింపుఁడు. అనుసృతులు సుబోధము లగును. మనుచరిత్రాదు లలోఁ బోలికలు చక్కఁగ నీయఁబడినవి.

2. చాటుధార, సోమనాగకవివ్యాఖ్య, సమానవర్ణనలు, ఆంధ్ర కౌముదిలోని సాక్ష్యము, లక్షణదీపికలోని యుదాహరణము మొదలగున వన్నియు భట్టుమూర్తి రామరాజభూషణు లొక్కరే యని ఘోషించు చున్నవి. కాన, సందేహింపఁ బనిలేదు. భావములు, పదములుగూడ నంత స్పాష్ట్య మిచ్చుచున్నది గదా!

నతో వృద్ధమైనది. ద్వితీయాశ్వాసములో సంగీతాకృష్టుండగు వసురాజునకు గిరికా జన్మ వృత్తాంతము సమాకర్ణనమైనది. తృతీయాశ్వాసము వసురాజు నర్మసఖుండు కుహనావిధిని గిరికావసురాజులకు సమాగమము చేకూర్చ నిరువు రును విరహాక్రాంతు లగుటతోఁ గరఁగిపోయినది. చతుర్థాశ్వాస మొక్క రాత్రితోఁ దెల్లవారినది. రాత్రియంత్యయము గిరికాదేని మదనమారుత చంద్రసముపాలంభనముతో నడిపినది. చెలికత్తె యగు మంజువాణి సాహాయ్య ముచే విర్వురను హారమును, ముద్దుటుంగరమును మార్చుకొనిరి. పంచమా శ్వాస మింద్రుఁడు రాయబారము నడిపి వివాహసమయము సమకూర్పఁగా వధూవరులు పెండ్లికి సిద్ధమగుటలో మటుమాయమైనది. షష్ఠాశ్వాసములో శుక్తిమతీ కోలాహలులు గిరివ్రజపురంబునఁ గల్యాణంబునేసి బిడ్డకు నీతులు గఱపఁ, నామెయు భర్తతో నధిష్ఠానపురంబునకుఁ బోయి యచట నొక శుభ దినంబున సమాగమ సంతోషంబు నొందినది. చూచితిరా కథ! ఆముక్త మాల్యదలో నల్లిబిల్లిగ నల్లుకొని, మనుచరిత్రలో రెండు పాయలై, కవికర్ణ రసాయనములో యుద్ధవేదాంతరసాయనములతోఁ జెరసి, వసుచరిత్రలో శుష్కించి కథాప్రవాహము శరదృతువున బలేఁ దఱిగినది. వసుచరిత్రవిమ ర్శకులు "కథాసంవిధానమం దంతగాఁ బస కానరా" దనిరి. కొంచె మాలో చింపుఁడు. ధీరోదాత్తనాయకునకై భారతాంతర రేఖాస్థలనాది వృత్తాంతము విస్మరించుట మంచి దని యండ్రుగాని, మార్పులేమిచే పాత్రలో జీవకళ మాసినదయ్యెను. వసురాజున కిచ్చిన వరములు వేణుయష్టియు, మాలయు భారతమున తపఃప్రభావ రాజ్యపాలనా సామర్థ్యముల కిందుఁడిచ్చె ననియుండ, వివాహకాలమున బహుమతు లీయ్యఁబడె నని భట్టమూర్తి వ్రాసి, మూలకథలోని యౌచితినిఁగూడఁ జెరిచెను. పోనిండు. కథాకల్పనమైనఁ గలదా యన్న నిండుసున్న. ఔచితి లేదు. కల్పన లేదు. జీవకళ లేదు. బలా త్కరించి భోగించిన కోలాహలునికి, శుక్తిమతి ("శశిరేఖ" యను నవలలో శశి రేఖ సుందరరావునకు లోఁబడినట్లు) లోఁబడి తరువాత వశంవద యైనది. అది

నీతి! ఒకసారి చూచుట—విరహ మొక రాత్రి కూడలేదు—రాయబారము లైనవి—పెండ్లి ముగిసినది. ఇది ప్రణయతత్త్వము! కవి యొనర్చిన పరమార్థబోధ యేది? అయిన వసుచరిత్ర నిరర్థకమైనదియేనా? కాదు. ముమ్మాటికి గాదు. కృష్ణరాయలకన్న మిన్నయై రాజ్యతంత్రము నడపిన రామరాజు పాలన నిరర్థక మనియే యందుమా? అనము. కాని, రాయల ఘనత రాదు కదా? సామ్రాజ్యము పెంపొందిన దొకచోట, నశించుటకుగాను విజృంభించినది మఱొక్కచోట. తళ్ళికోట యుద్ధములో రామరాజు సామ్రాజ్య భ్రాంతి డస్తమించెను. రామరాజభూషణుని వసుచరిత్రలో ప్రబంధయుగములోని గడుసుపోకలన్నియును గూడివచ్చి విజృంభించినను ప్రాణముమాత్రము నిలువున నెగిరిపోయినది. పువ్వు వాడిపోయినది పూర్వవాసనాస్మృతి యున్నది గదా! అటులనే ఏసుచరిత్రయుఁ దన మోహనగానములతోఁ బూర్వసమున్నతిని బాడుకొన్నది. సారాంశమేమనఁగా - ఈ ప్రబంధ మప్పటికిఁ బుట్టిన యెల్లప్రబంధములనుండి రుచులను గ్రహించి దివ్యమైన యసుస్మృతి యైనది. స్వాతంత్ర్యముఁ గోలోల్పోయినది. వసుచరిత్రలోని సుగుణములు సమష్టిభావన కింతేయైనను, వ్యష్టిభావము నసుసరించినచో, కవియుద్దేశమును బరికించినచోఁ గావ్యాలాపరత్ననిధి యనుట కేమి సందేహము? నిస్సందేహముగా నమూల్య మగు ననేక భావాసృతు లున్నవి. సాహిత్యముతో సంగీతము జతపడినది. శైలి మధురమంజులవాగ్విలాసవిపులమై, శ్రావ్యమై, శ్లేషానుప్రాణితమై మనోహరమైనది.

"నీతమ్ముల శుభహాసన, నీతల్లిదండ్రుల గభీర నిశ్చలగుణవి
ఖ్యాతియును దలఁచి మెలఁగుము, నాతల్లీ కులవధూజనమనల్పికవై"

యన్నాఁడు హితబోధలొ కోలాహలుఁడు!

"పవమానమానవ ప్లవమానకైరవ, చ్యవమానరజమువై నంటఁదివురు"

మున్నగు భట్టమూర్తివాక్యము లన్నియు "సుధామయ సుఖైకాయత్తములు." ఇంత యర్థవంతమైన శైలి యితరుల కలవడలేదన్న సాహసము గాదు.

కాఁబట్టి యనుసృత భావములను జికిరిచేసి ప్రౌఢముగాఁ జేల్చుటయుఁదను, శ్లేషానుప్రాణితమగు శ్రుతిమధురశైలియందును నిక్కఁ డసమానుఁడు. కావ్యనసే యిఁకనిపద్యము లసమానములు కావ్యదృష్టిని మరల్చి పద్యములనే పరికించి తిమా యితని పద్యకృతు లనర్ఘ రత్నములు; అమందానందతుందిలములు. అఖండశ్రావ్యతాగుణ మనోహరములు. ఇట్టని హరిశ్చంద్రనలోపాఖ్యాన ము సూరనకృత రాఘవపాండవీయముతో జట్టచేసి చూచుకొందము గాక! ఇతఁడు కావ్యాలంకారసంగ్రహమునకుఁ దగినవాఁడు. ఆంధ్రకవులలో నిట్టి లక్ష్యలక్షణనిరూపణమునకు నిక్కనిఁబోలువారే లేనప్పుడు మించినవా రుండరు గదా? కావ్యాలంకారసంగ్రహ మిఁకని సాహిలిని, కవిహృశక్తినిగూడఁ బ్రదర్శించుచు కవితో నైక్యమొందిన ట్లున్నది. శక్తికిఁ దగినకృతి; కృతికిఁ దగినకవి. అతిపాండిత్య కవితాశక్తులు గూడినకల్గు ఘటన కితఁడు దృష్టాంతము.

ప్రౌఢప్రబంధకవులను దర్శించితిమి. అదిగో శ్రీకృష్ణరాయలచేఁ గేలూతఁగొని మదగజేంద్రము నెక్కుచు రాయలను "అంబరచుంబిశిరస్సన జ్జరీపటలమహార్ణవభంగగంభీరమృదంగనిస్వనస్ఫుట" ములగు పద్యము లతో నాశీర్వదించుచున్న పెద్దన్నను, విజయనగరవీథులలో, తుంగభద్రా తీరమునఁ గన్గొనుచున్నారా?

"లజ్జకుఁ బాపు శీలము గులంబు వడి న్విడిపించు సూనృతం
బుజ్జనసేయుఁ జేయు మొగమోటమిఁ దూలుచుఁ బాతకంబులక్
మజ్జనమార్చు నార్చు నభిమానము రోఁతల కియ్యకొల్పు నీ
ముజ్జగమైనఁ ద్రిప్పుఁ దుదిముట్టదు తా ధనకాంక్ష యేరికిన్!"

అని పలికి "ప్రభుదురాత్ముల నెన్నాఁడు ప్రస్తుతించు" నని కొదమసింగము వలె స్వాతంత్ర్యమున గర్జించిన సంకుసాల నృసింహకవియు నీ దృశ్యమును జూచుచున్నాఁడా? ఎవరెటులైన లేమి? రాయలయొద్ద గారవమొంది పెద్దన్న యందలమునెక్కి యూరేగినాఁడు. పహావ్వా! ప్రభువులకుఁ

బూజ్యులైన యానాఁటి కవులను, భాషాపోషకులను దలఁచుకొన్నంతనే హర్షాశ్రువులు జాఱుచున్నవి. మేను పులకరించుచున్నది. పెద్దన్న దత్త మండలములోనివాఁడు. మనుచరిత్రము రచించినాఁడు. మనుచరిత్ర మిరువ దేడు గద్యపద్యములలోఁ నిమిడినది. వరూధినీప్రవరులచరిత్రము, మనోరమా స్వరోచుల చరిత్రము లక్ష్మీన పద్యాదులఁ బూర్తియైనది. ఇది స్వరోచిచరిత్ర మన్నారు! అది సత్యము. మూఁడాశ్వాసములతో ముగిసిన వరూధినీ ప్రేమ గాఢ అనుపమానరసపోషణ వైదగ్ధ్యమును మెఱయించినది.

"ప్రాంచదూభూషణబాహుమూలరుచితోఁ బాలిండ్లు పొంగార...

హా శ్రీహరీ! యంచున్" వరూధినీ ప్రవరులు పోరాడిరి. ప్రణయ ముగ్ధయగు నారీరత్నమును గాంచినయుడగు విప్రుఁడును మనకన్నులకుఁ గట్టినట్లు న్నారు. 1. పాత్రపోషణమును బాఁగువుగ మెచ్చుకొన్నారు. 2. అతని సమా సములు నన్నయరచనలఁబోలి యనాయాసులభములు. అంతియకాక నన్న యలో నంతగాఁ గన్పడని 'దృశ్యానుకరణ' ధ్వని యితనిశైలియం దగ్గలము. "జలజల ప్రవహించు సెలలచప్పుళ్లు శిఖావలకులకలకలకేకలు'ను వినం బడుచునే యున్నవి. "మావ్రల్ క్రోవులు నల్లిబిల్లిగొను కాంతారంబులు" కన్పడుచునే యున్నవి. ప్రబంధయుగమునకు నిఁకఁడు నన్నయవంటివాఁడ నుట సత్యము. కావునసే "ఆంధ్రప్రబంధకవితాపితామహుఁ" డని పేరంది నాఁడు. 3. కథాసంవిధానము మంచి శిల్పమును వెలయించినది. మాయాప్రవ రునితో వరూధినికి సంగమము గల్గించు సందర్భమునందని పెద్దనయుపా యము వర్ణనీయము. కళామధురిమ? అవసరము కాని వర్ణనలకుఁ బోలేదు. 4. బుుష్యాశ్రమములు ప్రవరునకుఁ గన్పడలేదా యండ్రు. ఊండి యుండ నగును. వానిప్రస్తి ఇట నసావశ్యక మనియే కవి విడిచినాఁడు. 5. శ్రీ నాథుని పోక లనేకములు పోయినాఁడు. కాని, యా యనుసృతి పద్యముల నడకలోనేకాని భావములయం దంతగా లేదు. సంస్కృతశ్లోకముల భాషాం

తరీకరించి తమదిగాఁ జేసికొనిన పినవీరభద్రన, భట్టుమూర్తులలో నరపాలును నితనియందు పరభావాదిచౌర్యము లేదని యనవలసియుండ నితనిని భావహీనుఁడని యొకరు నిందించిరి. అది పర్యాలోచనీయము. అసమంజసము, అసంగతము, కథాసందర్భమే వేఱు! 'ఇంతలు కన్నులుండ', 'అటుఁజనికాంచె', 'కొనసాగి' మున్నగు పద్యము లెక్కఁడను లేవు. పెద్దన్న ప్రత్యేక వ్యక్తిత్వ మెల్లెడ వ్యక్తమైనది. 6. ఈ చెప్పిన సుగుణములు తృతీయాశ్వాసమువఱకే; తరువాత సన్నగిల్లినవి. మనోరమ భయపీడితయై రాక్షసుఁడు వెన్నంటి తఱుముచున్నను, కథనంతయుం జెప్పివైచినది. విద్యలకై, భార్యలను జేకొన్నాఁడు స్వరోచి. ఎట్లో సాగినది కథ. కాని వర్ణనావైశద్యము, శైలిమాధుర్యము తగ్గలేదు. పదసారళ్యము మాత్ర మించుక మందగించినదే! తుదకు వండైనది. ప్రబంధముల బురద మెత్తుకొన్నది. పోనిండు. (భావ) 'వియద్ధునీచకచకద్వికచోత్పల సారసంగ్రహా. యాత (సగంధ) 'గంధవహాహరిసుగంధవిలాసయుక్త' మైన పెద్దనకవిత నభినందించి 'పాండురంగసుకవిపద్యంబు హరువ'ను గన్గొందము.

పదగుంభనలకుఁ బ్రసిద్ధిఁగన్నది రామకృష్ణునికవిత. "సరసార్థబోధ ఘటనాహేలాపరిష్కారశా, రద నీరూప"మని విరూరి వేదాద్రిశౌరి ప్రస్తుతించినాఁడు. 'శైవవైష్ణవపురాణావళి నానార్థములు నీకుఁ గరతలామలక విధము' లనియు నన్నాఁడు. 'ఆశువునందుమేటి', అఖిలభూమీపాలకాస్థాన కమలాకరోదయతరణిసూర్యోదయుఁడు' కావున 'దేవకీనందనుని సత్క్రీ' ధ్యోద్యమము నవ్యకవిత్వకళాకలాప మఁట, గుందనమఁట ఘటించి కడుఁ గ్రొత్తగు సొంపొనరించినాఁడు.' అఁటని 'కిలకి నెదురేరీ?'

ఇటని పాండురంగమాహాత్మ్యము, నైషధ మనుచరిత్రాముక్తమాల్యదా వసుచరిత్రలతోఁ జేరి పంచకావ్యముల నొక్కటియైనది. ప్రబంధయుగ మును బురాణయుగముతోఁ బోల్చి చూచినయెడల, పెద్దనను నన్నయ,

తోను, రాయలను ప్రబంధపరమేశ్వరునితోను, సూరన్నను తిక్కన్నతో డను, రామకృష్ణను సోమనాథునితో బోల్పవలసియుండును. ఈ పోలిక యీ యుగకవుల తారతమ్యములఁ జూచి విలువ కట్టుటకేకాని, కవిత్వరీతు లను దెలియుట కుపయోగపడదు. పురాణకవులకుఁ బ్రబంధకవులకుఁ బొత్తు కుదురుట లేదు. దృష్టిభేదమే కాదు; కార్యరంగములుకూడ భిన్న ములు. సోమనాథుని గడుసుపోకలను దర్వాతివా రనుకరించిరి. రామ కృష్ణునిపిచపవా రనుకరింప లేదు. శక్తిలేజేమో ! ఇతని దొక కలక్షణమైన ధార. విలక్షణమైన భావగమనము. శక్తిరసపోషణమునఁ బోతన్న భాగ వతరుచి యించుక నిగ్గుదేఱుచున్నది కాని పచసరళి చానిం గ్రొత్తచేసినది. ఒకరీతిగాఁ గావ్యప్రబంధపురాణములరీతులు మూఁడును మిశ్రములై పోయిన ట్లుండును. చూడుఁడు: కథ పురాణములోనిది. కాశీఖండాది కావ్య ములలోని కవితాపాకక్కు గాననగుచున్నది. కాని, వర్ణనలు ప్రబంధములలో వలె సమగ్రములు. అగస్త్యుఁడు కార్తికేయుని దర్శించుట, పుండరీక చరిత్రము, క్షేత్రమాహాత్మ్యము, నక్కుడి తీర్థములు, నిగమశర్మోపాఖ్యా నము, శ్రీరాధాకృష్ణచరిత్రము, కాకము, హంసము, చిలుక, పాము, తేనె టీఁగ, ఆవు మోక్షమునొందినకథలు, సుశీల యను పతివ్రతాస్త్రీచరిత్రము, ధర్మరాజు పాండురంగక్షేత్రయాత్రకుఁ బోవుట, సుశర్మోపాఖ్యానము, ఆయుతినియుతు లను మునికునూరుల చరితములను నవి కావ్యములోని సంగ తులు. (1) ఇతని కవిత్వమందు నిరర్థకపదము లెక్కడనోకాని కానరావు. పదసందర్భ మితనికిం గుదిరినట్లు మఱియొకనికిఁ గుదిరిన దని చెప్పవలను పడదు. (2) ఇతని పదసామగ్రి విలక్షణమైనది. 'జవణి సరకులు", "మబు మచ్చిగంధంపు వలపు," "పారుపత్తెములు", "చాయవెన్నెల", "తెల నాకులు", "నిజాల", "మంజిట యేతులఁబోవుచు", ఆ ప్రొద్దు ప్రొయిరాజ నట్టినిశ్వేద", "గిరగొట్టు", "తరటుంజేసిన", "తప్పెదారియు", "మురారి

యెడమ బాహ్యేయ" మున్నగు సర్వరామణీయకములగు పదంబు లెన్ని యేనిఁ జూపనగు. (3) ఇతని సంస్కృత సమాసము లొక క్రొత్తసోయగమును హావణించుకొన్నవి. గీర్వాణవ్యాకరణసారముఁ గ్రోలినవాసిభంగి నెన్నియో ప్రయోగంబులు పొసగించినాఁడు. "నమోవాకము", "ఛత్రిక్షశేష", "వాసోనిగ్రహము", "స్నపనరచన", "ఏకతానతాయుతుఁడు" మున్నగు నవి నూత్నములు. అల్పజ్ఞునకు నాకుఁ దోఁచక పోవచ్చుగాని, యితరకావ్యములలో నుండు సంస్కృతపదములను, నితని పల్కులనుఁ బోల్చిచూచినచో నేమో నింతగాఁ జూపట్టుచున్కి తప్పదు. (4) సీసములతూఁగునఁగాని, పద్యముల కూర్పునఁగాని పంచకావ్యకవులలో నెవరికిం దీసిపోఁడు. పైగా నందఱిపోకలు నితనియందు సమావేశమై యందఱను దలఁపించినను, ప్రత్యేకతనూత్రము సుస్పష్టమై కాననగును. "కాఁబోలు నివి", "సమధికజ్ఞాన", "దొరకు జన్మమునకు", "నీటిలోఁ జివుకక", "పాదలు నీపొక్కిట", "పరమేష్ఠికుండి", "నీరజగర్భుండు", "నర్మగర్భోక్తులు" మొదలగు సీసములఁ జదివినచో పురాణప్రబంధకావ్యఫక్కులన్నియు బెరసిన ట్లుండును. ఇతని యుపమానములు సవ్యక్స్ఫురణ నిచ్చునవి. సుస్పష్టములు. "శ్రీలలో పలనాలుక", "పూసలలో దారంబు", "పాలఁజల్లిన నీరుఁబలె వెలియెఱుఁగక మనసులు గలసి" యున్నాఁడు. (5) స్వభావవర్ణనకు ప్రపంచానుభవ ప్రౌఢిమకు నిగమశర్మోపాఖ్యాన మొక్కటే నిదర్శనమునకుఁ జాలును. (6) జాతీయములగు నుడికారముల మేలిమి కిఁడు పెన్నిధి. "మచ్చికంగ చ్చువదలక", "ఓమనగాయలంగా నోముచు", పుటపుటనై "యున్న చిన్ని బొజ్జ", "తేనెపూసినకత్తి", "చదువు సంధ్యలు", "వీడరవెల్లమ్రాఁకు" "పాలపండ్లనాఁడు", "కంపలఁబడ్డకాకి", "గువ్వగుత్తుక". "చదువు సంక" మొదలగునవి చూడుఁడు. "వారకాంతలఁ దడవిన వచ్చుఁ గీడు" మున్నగు లోకోక్తులకన్నను లెక్కింపఁబనియే లేదు. (7) ధార "యనర్గళ తుంగభద్రారంగఘుమఘుమారావసమంచితంబు", ఉత్తాలఫణిభృగ్గరుత్తాల

వృంతాని, లాశాంశఘుర్ణాంబువయ్యేమేను" అను సమాసమునను; "ఒకయింత ఱెప్పవేయక చూచు.....అవతారదశకమును మున్నె తాల్చెనా ధరణిసురుఁడు" నను శ్లేషోక్తులును, "దినవెచ్చమునకున్నై" యను పద్యము మున్నగు వానిలోఁ బెలుఁగునుడుల కడిమియును, పంపాతరంగరింఖణ ఋషాపాసంపాత్య మానజలకణరేఖా సంపాతశీకరానిలసంపదలును" చవిఁజూచినచో నిత్తరములు నొల్లము. కాని, నిదానముగాఁ గూర్చుండి చదివి యూహించిపవలయునే కాని, యవసరపడినచో రామకృష్ణునిచే "భర్త్సితుల" మగుదుము. (8) "అడుగెంటనె", "మానిసాత్త్ర విన్యాసము", "నుయిదాటె", "చిత్రయూను", మున్నగు కొన్ని వ్యాకరణ విరుద్ధములు ఇతని నిరంకుశ పదప్రయోగమును జూటుచున్నవి. (9) భక్తిరసము, శృంగారరసమును, గాంభీర్యమును, పదలక ఔచిత్యముగఁ బోషించెను. ఆవేశ మొకప్పుడును గలుగఁజేసికొనక, సంపర్భ స్ఫూర్తికై యత్నించి పూర్తిగా విజయుఁడైనాఁడు. (10) సాహిత్య జ్ఞాన మలవరచుకొనఁగోరువారికిఁ బాచకావ్యముల నిచ్చే యుత్తమ గ్రంథ మనియు, దీనిని సమగ్రముగ నర్థముఁజేసికొనినవాఁడు తక్కినకావ్యముల నవలీలగా సంగ్రహింపఁగలఁ డనియును జెప్పుట సాహసముగాదు. ఇతని కవితలో "జొటజొట ధారగా వడియుచు గడవెత్తు సుధారసంబు గ్రుం, గుటగుట నప్పటప్పటికిఁ గ్రోలి" ప్రజను సముద్రునితోఁ బోల్చి, యతని కృతిని దుంగభద్రతోఁ బోల్చి, ఇతరకావ్యముల నిత్తరనదుల కీడుసేసి ఇటులని మనమును బొడుకొందుము గాక !

"గంగాసంగమ మిచ్చగించునె? మదిఁ గావేరి దేవేఁగా
నంగీకార మొనర్చునే? యమునతో నానందమున్ బొందునే?
రంగత్తుంగతరంగహస్తముల నా రత్నాకరేంద్రుండు నీ
యంగం బంటి సుఖించునేని గుణభద్రా! తుంగభద్రానదీ !"

తెనాలి రామలింగకవి కందర్ప కేతువిలాసమును, హరిలీలావిలాసమును వ్రాసెను. "లింగనిషిద్ధు కల్వల చెలింగని" యను చాటు వితనినే సూచించు

నేమో! "అడుగెంటనె" యను రామకృష్ణుని ప్రయోగము కానవచ్చునది. ఒకనిఁ బోలినప్రయోగము లింకొకనియం దుండవా యన్న రామకృష్ణ రామలింగన లొక్కరే యనువాద మొక్కటి బొధించుచున్నది. శైవవైష్ణవ పురాణార్థవిదుఁడ నని చెప్పియున్నాఁడు గదా! కాన, రామకృష్ణుఁడు మొదట శైవుఁడైయుండి పిదప వైష్ణవుఁ డయ్యెనా? అ ట్లైందటో కలదు. "నానాభూమిపాలకాస్థానకమలాకర తరుణసూర్యోదయుఁడైన" రామకృష్ణుఁడే రాయల సంస్థానమున నుండి యుండరాదా? విమర్శకులు, పరిశోధకులు రామలింగ, రామకృష్ణులను - భట్టుమూర్తి, రామరాజభూషణులవలె నొకటిగాఁ జేసిన బాగుండును.

రామలింగకవి కవిత్వము సలక్షణముగా, ప్రబంధముల కనువుగా, రసోదంచితముగ సులభముగ నున్నది. కాని, రామకృష్ణుని విలక్షణపద ప్రయోగము లిందుఁ గన్పడవు. రామలింగని పద్యమగు

"చంగున దాటుదే యనిన సప్తసముద్రము లైన వేగ నా
గెం గుదియింప నిచ్చి, నడుగెంటనె శస్త్రనిపాతధీరతన్
సుగర రంగవీథిఁ దమ స్వామికి గెల్పు ఘటించు నట్టి యు
త్తుంగతురంగరత్నములు తొంటి హయాకృతి శార్ఙ్గిపుట్టువుల్."

అనుదానిని రామకృష్ణుని ఈ క్రిందిపద్యముతోఁ బోల్చి చూడుఁడు.

"కెరలక క్రమ్మరింప నడుగెంటనె నిచ్చి నొకింత నూకినన్
శరనిధు లేడు దాఁటు మెయి చాచి చివుక్కున నుక్కుమీఱి సం
గరమున గాయమైన పతిఁ గాచుఁ జలింపక తత్పురీహరుల్
హరిహయయుమావు ముఱి డిగిన యంబుధి రేవున వచ్చెనో సుమీ,"

రామలింగకవి చంద్రగిరిరాజునకు సంతోషము గల్గుటకై పేరు మార్చుకొనె నని కొంద ఱండ్రు. ఇతని లింగపురాణ మేది? "జాహ్నవి లోకేశ్వరి తమసోదరి యానఁట" యని పాండురంగసుకవి తన హరలీలా

విలాసములో "మందాకినితోడునీడ" లయినారు; రామకృష్ణునిలో బిగు వెక్కువ; రామలింగనిలో సారళ్య మెక్కువ; "ఆగడ్త" యొకచో "రావియాకుల మొలనూలు", మఱియొక్కచో "కాంచనకాంచి" యైనది. కవిత్వఘక్కిని, భావసాదృశ్యములను జూడఁగా బాల్యము లేక, పూర్వార్ధ వయస్సులోని రామలింగఁడే, యుత్తరార్ధములోని రామకృష్ణుఁ డనియు, కందర్పకేతువిలాస, హరలీలావిలాసములోని సులభసరళమనోహర ప్రబంధ సముచితధారయే, పాండురంగమాహాత్మ్యములోని, "కవిజన సహకారవసంతో త్సవసూక్తి" విలసితమును, విశాలభావముల క్లుప్తపఱచు కౌశలముతోఁగూడి చిత్రప్రదర్శకగుణరాజితంబును, స్వభావోక్తి ప్రబలమును, నిరుపమాన ప్రపంచానుభవ ప్రతిబింబమును, నడుమ నడుమ సంస్కృతశ్లోకములు యథామాత్రకములుగాఁ గల్గి, ప్రౌఢ మైనదియును నగు ఘటికా మాఱిన దనియు నా నిశ్చయమై యున్నది. రామకృష్ణకవి నైషధములోని నడకల నేర్చివాఁడు. భాగవతములోని భక్తిని, లీలాపారవశ్యతను చవిగొని యటులనే సంతరించినాఁడు.

"నఖరాగ్రలూనాననస్వేద", "మరువంపువలపు", "సర్వధర్మవిహీన" అను పద్యములఁ బరింపుఁడు. [1] రామలింగకవి ఇంకను తన కాలపు ప్రబంధ రీతులనే సానఁబెట్టుచు నున్నాఁడు. సత్యము తేలినట్లే! ఇరువురు నొక్కరే యని యంతస్సాక్ష్య మైనది.*

క. "గిరికానుషక్తబుద్ధి ను
పచరునింబోలు నొక్కపన్నగ మొక నా
డురవడి నెచ్చటుండియొ
మురమర్దనుదివ్యభవనమున కేతెంచెన్."

---

1. తెనాలి రామలింగయ రామకృష్ణులొక్కరే యనియు, అన్నయ్య తమ్ముఁ డనియు, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు క్రోధన వైశాఖ భారతిలో నిర్ణయించినారు. * ఇరువురు నభిన్నులనియే యిప్పటి సిద్ధాంతము.

క. "యమదండచండ మగు భుజ
గమునకు నెఱచఱచి యాఖుకన్యక కమలా
రమణాంఘ్రి జేరె గురుభీ
శ్రమతికి నాముక్తమాల్యదను నెన యగుచున్."

ఈ పద్యముల నెంటిని విమర్శించినచో పాండురంగమాహాత్మ్య మాముక్త మాల్యదా వసుచరిత్రములు నెంటికిని దర్వాతనే రచించిన దని తేలు చున్నది. కాబట్టి కవి 1565 ప్రాంతములకుఁ బైనే (పిమ్మటి) గ్రంథమును రచించి యుండును. శ్రీకృష్ణరాయల సంస్థానము 1525 లోనిది గావఁ గవి యప్పటికి యౌవనమున నుండి యుండును. అప్పటికి పేరు రామలింగమై యుండునా?

"పరసారస్వతపట్టభద్రులఁ గవుల్ వర్ణించి వర్ణించిరొ
సరసాపంతయుఁ గానలేరు తుద యోషావిభ్రమాంభోధికిన్"

అన్న యతఁడు స్త్రీత్వముఁ జక్కఁగ చిత్రించినాఁడు.

'ప్రకృతి మధురంబులకు వేషరచన లేల?'

యని ప్రశ్నించిన యీ కవిభావములు మధురములు. ఇతని వాగ్వ్యాసము లకు వేషరచనలు లేవు గావునే వేషరచనల కధికత్వఁ జూపిన ప్రబంధయుగ ములో నవి విలక్షణములు ననియును తీర్మానించుకొని ప్రబంధయుగ సార్వ భౌముఁడగు నితని సమక్షమునుండి తత్కాలాధీశ్వరుఁ డనందగు సూరన్నను దర్శింతము.

తిక్కన్న పోతన్నల తరువాత మహాకవిపదముఁ జేరఁ జనినవాఁ డొక పింగళి సూరన్న యని కొందఱి యాశయము కావచ్చును. "తిక్కన సోమయాజికి తరువాత నింత ప్రౌఢనుగాఁ గనిశ్వము చెప్పిన కవి మఱి యొకఁడు లేఁడు. ఈ సూరన కావ్యరచనయందు సర్వతోముఖచాతుర్యము కలవాఁడు. ఈతని కవిత్వము మృదుపదగుంభితమై ద్రాక్షాపాకముగా

నుండును. కళాపూర్ణోదయము విచిత్రమైన కల్పితకథ గలదై తెలుగుప్రబంధములలో నిరుపనూనముగా నున్నది. ఇది నాతికఠినమై మృదుమధుర శైలి గలిగి యున్నది. రాఘవపాండవీయము క్లిష్టార్థములు లేకుండ మృదుమధురసులభపదములతో రామాయణభారతార్థములు వచ్చునట్లుగా రచింపఁబడిన శ్లేషకావ్యము. ఇంతటి సులభశైలితో సంపూర్ణశ్లేషకావ్యమును రచియించుట మఱియొకరికి సాధ్యము గాదు. ప్రభావతీప్రద్యుమ్నము చక్కని స్వభావోక్తులను గల్గి లలితపదఘటితమై కథాచమత్కృతి గల్గి చదువువారికి కర్ణరసాయనముగా నుండెడు ప్రౌఢకావ్యము."అని కవిచరిత్రకారుఁడు నుడివివాఁడు. పింగళివారి 'పేకి' దానికన్న యద్భుతముగా నున్నది. [1]ప్రబంధకవు లెవ్వరిలోను గనఁబడని ప్రతిభయు, భావనాశక్తియు, సందర్భశుద్ధియు, పాత్రోచితపద్యరచనయు నిందు ప్రసిద్ధములు. "అపూర్వకథావైచిత్రీమహనీయబును, బుణ్యావస్తువర్ణనాకర్షనంబును" నగు మహాకావ్యమును కవి యుద్దేశించెను. (ఇట్లనితో సమకాలికుఁడు షేక్స్పియరు మహాకవి) తన సంకల్పమును నెఱవేర్చుకొని, ఆదిమొదదలు అఱవ యూహ్యాసాంతము వఱకు నొకే రీతిగా ననల్పకల్పనావేగముతోఁ గడ సాగించినాఁడు. ఱవు పాత్రఁ గుంటువడినది కన్న. అలంకృతమైనది. ఆగిపోయినది. కథావివరణము భారతరామాయణేతిహాసములవలె కాలము నకుసరింప లేదు! వస్తుపరిణామము ననుగమించినది. "కళాపూర్ణోదయమునకు కార్యక్రమము ముఖ్యపద్ధతి." ఔత్సుక్యము మనకు మొదటినుండియును బెరుఁగుచునే యుండును! ఆదికదా ప్రతిభాలక్షణము! దానిచేతనే కదా రామాయణ మెన్ని సారులు పఠించినను తృప్తి లేదు. "మణిహారములో" వివిధకథారత్నములు తూర్చఁబడినవి. నాటకరీతిని సంభాషణములు పాత్రలతోఁ జేయించి వృత్తములను కవి ప్రకటించెను. రంభా నలకూబరాపహాసఘట్టమును, తత్పరిదర్శిత స్త్రీస్వభావ చాపల్యమును, విచిత్ర కళాకౌశలమును గన్పఱచునవి. ప్రకృతి

---

1. కవిత్వతత్త్వవిచారము. శ్రీకట్టమంచి రామలింగారెడ్డిగారు.

వర్ణనమున పాత్రపోషణమున నితఁడసామాన్యుఁడగుట కితని కృతిని జను వుఁడు. అవయవసంయోగము లేనివానిని ప్రభావతీప్రద్యుమ్నములోఁ జేర్పలేదు. భావములు కథావిధానము, కళాపూర్ణోదయము ననుసరించినది. దానికనియే ఒక్కఁడు దీనికన్న కళాపూర్ణోదయమే గొప్ప దనిరి. ప్రభావతీప్రద్యుమ్నములో [1]శుచిముఖచరిత్ర మత్యద్భుతము. శుచిముఖి సంభాషణలు గంభీరభావనిర్భ్రమలు. సంస్కృతమున నైషధమునకుఁ గర్త యగు హర్షకవిభావనలకు సూరన మెచ్చుఁ గిచ్చినాఁడు. రాఘవపాండవీయములో సులభపదంబులకు శ్లేష. అనగా పదముల విఱుపులలోని చమత్కృతిచే రెండర్థములు పుట్టినవి. హరిశ్చంద్రనలోపాఖ్యానమున పాండిత్యాతిశయముచే నేర్చి కూర్చిన యమూల్యపద సన్నివేశమున సహజార్థ ద్వయ ముప్పతిల్లినది. సరియైన విఱుపులతోఁ జదివిన రామభారతకథలు ప్రత్యేక గ్రంథము లగును. ఈ వైచిత్రి హరిశ్చంద్రనలోపాఖ్యానమునకు రాదు. ఏల యనఁగా శబ్దములోని యర్థాంతరము ముఖ్యమై పోయినది.

"ఉభయశ్లేష" యను గుణ మించుమించుగాఁ బుట్టినది. రాఘవపాండవీయ, కళాపూర్ణోదయ, ప్రభావతీప్రద్యుమ్నములు మూఁడు నొక్కొక్కరీతి కొక్కొక్కటి సుప్రసిద్ధములై వెలసిన రత్నములు. ఇవి వరుసగాఁ కాలమునుబట్టి కూర్పఁబడినవి. కవిత్వపాండిత్యములు సమములై రాఘవపాండవీయములోఁ జిందులు ద్రొక్కినవి. కవిత్వప్రతిభ మితిమీఱి కళాపూర్ణోదయములో నిబిడమై ఫలించినది. మనిషయుఁ గల్పనయుఁ దగ్గి సాహితీపటిమ మాత్రము మిగిలియున్న వార్ధక్యము ప్రభావతీప్రద్యుమ్నము దలఁపించుచున్నది.

---

1. మండపెముల వెంకటశాస్త్రిగారు, బి. ఎ. ఎల్. టి. 14-వ సంవత్సరాది సంచిక. పింగళి సూరన్న ననేకులు విమర్శించి యుండిరి గాన చర్వితచర్వణ మని పూర్తిగ చర్చింపలేదు.

"గగనధునీశీకరముల చెమ్మను" ప్రబంధపులినములోఁ దేర్చిన నవి తిమ్మన, కాలమునుబట్టి పెద్దన, రాయలతో సమకాలికుఁ డయ్యును నింత వఱకు విస్మరించుట తప్పు. తిమ్మనకవి ముద్దుపల్కులకుఁ దద్దయుఁ బెద్ద. "పారి జాతాపహరణ" మను సుకృతిని రచించి సుకృతియై రాయలకు వాని నంకి తము చేసెను. ఇతని కావ్యము రాయలవిద్యావ్యాసంగవసంతములోని మాకం దము. ప్రబంధాభ్యాసములోనికథ యవ్యక్తమాధురీప్రపూర్ణము. దృశ్యకావ్య లక్షణ లక్షితము. పాత్రపోషణ ప్రబంధనావైచిత్ర్యము గలది. స్త్రీస్వ భావ మార్దవమును సొగసుగ నిరూపించెను. "పాటున కింతులోర్తురె" యను మనుచరిత్ర పద్యమును "ఆ జాబిల్లి" యను భట్టుమూర్తి శార్దూలమును, "కొసరి వసంతకాలమున" అను కాశీఖండములోని చంపకమునుఁ బోల్చి చూచినచో, శ్రీనాథుని కొంటెశృంగారము, పెద్దనయందలి సందర్భశుద్ధి, భట్టుమూర్తియొక్క సమాసధాటి మూటిని మించిన తన కారణకార్యసమ న్వయముతో నేకీభవింపఁజేసి "ఈసున: బుట్టి" యను నుత్పలమును సృజించిన ట్లున్నది. కథావేగమునకు తిమ్మన్నదే యితరులకన్న నుత్కృష్ట మనవచ్చును. ఆతని ధారయు "బాలపల్లవగ్రాసకషాయకంఠకలకంఠవధూకలకాకలీ ధ్వని"ని బోలియున్నది. గిరిక కేవలమోహావేశమున గయ్యాళితనముఁ జూపి నది. కాని సత్యభామ యేడ్పు—ఆ మనసు కరగించు నటనలు—తిమ్మన్నయే రచింపఁగల్గును. పదలాలిత్యమును అర్థవైచిత్ర్యమును గలిపి రచించుటలోఁ నీతనికావ్యము సమర్థతను జూపి హాయి యనిపించుచున్నది. శ్రుతికటువ్య గాదు—పాండిత్యప్రకర్ష లేదు. ఈ యుగములోనొక్కింత చలువనీడ నిచ్చి నది కళాపూర్ణోదయజననమునకు ముం దిది యనియే ఘంటాపథముగా వాకొనఁగను.

"జలజాతాసనవాసవాదిసురపూజాభాజనంబై తన
ర్చు లతాంతాయుధుఁగన్న తండ్రిశిర మచ్చో వామపాదంబునఁ

దొలఁగం ద్రోచె లతాంగి, యట్లయగు; నాథు ల్నేరము ల్నేయఁ బే
రలుక నొందినయట్టికాంత లుచితవ్యాపారము ల్నేర్తురే?"

పదలాలిత్యమున కితఁడు పట్టుఁగొమ్మయై, తనంత నొక ప్రత్యేకసృష్టిగాఁ బెరి
గిన పారిజాతాపహరణమునకుఁ గర్తయై, శైలినిఁబట్టి భాస్కర, సింగన,
పోతన, సూరనల వరుసలోఁ జేరవలసినవాఁ డైన తిమ్మకవి నభినందించి ఇతర
కవుల నిఁక బరామర్శింతము.

"గంగాప్రవాహధారావేగము గల" శతకరచయిత ధూర్జటి సలక్షణ
మధురశైలితోఁ గాళహస్తిమాహాత్మ్యమును వర్ణించెను.

"పరిచితబంధనైపుణి నపారకళానుభవప్రసక్తి సా
దరసవివేకసంపద, సదాశుకవాక్యసుధానుభూతి మో
హరహితవృత్తిఁ బ్రస్ఫురదనంగరహస్యవిచారబుద్ధి న
ప్పురమునఁ గామినీజనులు పొల్తురు యోగిజనంబు పోలికన్."

అని రచించిన యితనియందు శృంగారవేదాంతములు సమన్వయంబు నొంది
నవి. యమకాద్యలంకారమనోహరంబై, ఒక్కొక్కచోఁ గన్నడపద సమ్మిశ్ర
ము ను జూపుచు, పాల్కురికి సోమనాథుని నన్నెచోడుని స్మృతి కితని ధార
దెచ్చుచున్నది. ఇతనితో నిక్కడనే సూచింపఁదగినవాఁడు "అయ్యలరాజు
రామభద్రుఁడు."

ఇతఁడు చాలకాలము బ్రతికి పిల్లలు గలవాఁడై కష్టపడెనఁట. బాల
కవిగనే 'సకలకథాసారమును' రచించెను. ఇతఁడు వ్రాసిన ముఖ్యప్రబంధము
'రామాభ్యుదయము:' ప్రౌఢకవితాఖ్యారణి గల్గి పదగుంభననునందు పాండు
రంగమాహాత్మ్యమునుబోలి యమకానుప్రాసములను గలదిగా నున్నది." అని
కవిచరిత్రకారుఁడు వ్రాసెను. ఎట్లున్నను వీ రిర్వురను ప్రబంధమహాకవుల
సభలోనివారే.

పైనిఁజెప్పిన కృష్ణరాయ, పెద్దన, తిమ్మన, నృసింహకవి, భట్టుమూర్తి, సూరన, రామకృష్ణ, ధూర్జటి, రామభద్రులతోఁ జేరి ప్రబంధప్రపంచ దశదిశలనుఁ బూర్తిచేసిన చేమకూర వేంకటకవి, యుగాంత్యమునకుఁ గన్న డినవాఁ డయ్యును నిటనే స్మరణీయుఁడు.

తెనుఁగు లోకోక్తులతో జాలువాఱి, యలంకారములతోఁ గులికి, రసోదంచితంబై, సూరన్న రచనలకుఁ బిమ్మట తేటతెనుఁగుపదముల కలయికతో శ్లేషను కల్పించుటయు దద్వితీయుఁడై మెఱసిన వేంకటకవిధార ప్రశంసనీయమే! ఇతని కృతి విజయవిలాసము. అర్జునుఁడు తీర్థయాత్రాసమయమున పాండ్యరాజు తనయాదులను వివాహమాడిన కథలు గలది. దక్షిణ దేశమున రాజపోషణము నందినవా డగుటచే కథయు నక్కడకే యేఁగినది. ఇతని వర్ణనలు సముచితంబులు. రసోద్దీప్తములు. ఇతనియందు క్ష్వార్థకసంధి మొదలగునవి పొసఁగినవి గాని సర్వజనాదరణీయమైన యితని కవనమున కని కళంకము నీఁజాలవు.

1. కందుకూరి రుద్రయ్య (కంసాలి భద్రయ్య) కందుకూరు జనార్దనాష్టకమును. సుగ్రీవవిజయ యక్షగానమును రచించెను. జనార్దనాష్టకము భావగీతరాజము. ఇతఁడు నిరంకుశోపాఖ్యానమునకుఁ గర్త. శ్రీపాముగంటి లక్ష్మీనరసింహానుగారివలన నందఱి చెవులఁ బడిన "ఎన్నఁడు నేఁజెక్కఁ బెళుకు లీ చెలికన్నులు కారుకమ్ము" లను పద్యము రుద్రయ్యది. రుద్రయ్యకు మల్కిభరామ్ప్రభువు చింతలపాలెము శ్రోత్రియముగా ననుగ్రహించి నాఁడు.

2. కొండవీటిశైవబ్రాహ్మణుఁడైన మాపయ్యగారి మల్లన్న సులలిత పదఘాటితో రాజశేఖరవిలాస మను మూఁడాశ్వాసముల గ్రంథమును వ్రాసి నాదిండ్ల అప్పామాత్యున కంకిత మిచ్చెను.

3. శ్రీకృష్ణరాయలకాలపువాడైన [1]తాళ్ళపాక చిన్నన్న యష్ట మహిషీకళ్యాణమును రచించెను. ఇది ద్విపదకావ్యము.

4. కుమ్మరమొల్ల నెల్లూరు మండలములోనిది. ఈమె రామాయణ మును చిన్నకావ్యముగ వ్రాసెను. పురుషులు వ్రాసిన చిన్నచిన్నరామాయ ణము లన్నిటికన్న నిది యుత్కృష్టముగ నున్నది; శబ్దాలంకారములతో నిండి, మధురమై, మనోహరమై, అవిరళధారాస్పదమై యరుదారినది. స్త్రీలలో నీమె, తరిగొండ వెంకమ్మయు నగ్రగణ్యులు. నుడికారముల సొంపు నింపుచున్న ఈ కవయిత్రి సుస్మరణీయ. శ్రీకృష్ణరాయలకు సమకాలికురా లేమో?

5. కోట శివరామయ్య యనుకవి సానందోపాఖ్యానమును వ్రాసెను.

6. స్తుతమతియైన ధూర్జటికి మనుమడైన కుమారధూర్జటి కృష్ణరాయ విజయమును వ్రాసి యొక నూత్నపథమును జూపె ననవచ్చును. సంస్కృతచరి త్రవలె నిది మనకు మాననీయము నైని రమణీయము.

7. కోదండరామరాజునకు (తిరుమలరాయని మనుమడు) రామ రాజీయము నందుగుల వెంకయ్య యంకితముఁ జేసెను. కవిత్వము రసవిహీనము కాదు.

8. దోనూరు కోనేరునాథకవి బాలభాగవతమును వ్రాసెను. కవిత్వము హృదయరంజకముగానే యున్నది.

9. అద్దంకి గంగాధరకవికృత తపతీసంవరణ మను కావ్యము వసు చరిత్ర ననుసరించినది. శృంగారగ్రంథము. గంగాధరకవి మల్కిభరాముని యాస్థానమున కవిగా వెలసినవాఁడు.

---

1. తాళ్ళపాకవంశపువా రనేకు శతకకవులు విలసిల్లినారు. (చూ. శతకకవుల చరిత్ర.)

10. రుద్రయ్యను, గంగాధరుని బోషించిన ఇబ్రహీంషాయొద్ద కొలువున్న అమీనుఖానునకు పొన్నగంటి తెలగన్న యయాతిచరిత్ర మును. అచ్చతెలుఁగు గ్రంథము నంకిత మిచ్చెను. "తొంగలి పువ్వుదేనియలఁ దూకొని మత్తిలు తుమ్మెదల్ పఱుం. బొంగుచు వ్రాల నొప్పెసఁగఁబూచిన పొన్నవలె" నిత్తనిగ్రంథము తత్కాలపాఠకులచేఁ బొగడ్త నందినది. శైలి మిక్కిలి చక్కఁగా నున్నది.

11. పిడుపర్తి సోమనాథుఁడు ద్విపద బసవపురాణమును పద్యముగా మార్చి యేడాశ్వాసములుగా రచించెను. కవనము సొంపుగ "తాత్పర్యముక్ భక్తియుక్ లోనక్ గీల్కొను" నట్లున్నది.

12. పిడుపర్తి బసవకవి ప్రభులింగలీలలను పద్యముగా మార్చెను. నరసభూపాలీయానంతరము కవిత క్రమముగా భావశూన్యమై శుష్కించు చుండె నచట కీ పద్యానువాదములు ప్రబలసాక్ష్యములు.

13. "అనుపమ శ్రీవేంటాద్రిశదత్త, మకరకుండల యుగ్మమండిత కర్ణుఁడైన" తాళ్ళపాక తిరువేంగళనాథుఁడు 'పరమయోగి విలాస'మను నెనిమిదాశ్వాసముల వైష్ణవగ్రంథమును వ్రాసెను.

14. ఈ ద్విపద పరమయోగివిలాసమును జూచియే కాఁబోలు సమ కాలికుఁడైన తిమ్మరాజు పద్యములోనికి మార్చెను. లేదా, కూర్చెను.

15. రాయసము వేంకటపతి లక్ష్మీవిలాస మనెడి యయిదాశ్వాసముల ప్రబంధమును రచించెను. సలక్షణమై మృదుమధురరచనము గల్గి యున్నది.

16. తరిగొప్పుల మల్లన చంద్రభానుచరిత్ర మను ప్రబంధమునకుఁ గర్త; లాక్షణికుఁడు. తిరుమలరాయనికొడుకు, వేంకటరాయల కాశ్రితుఁడు. గాన వసుచరిత్రను బోలుదానిని కల్పించెను. యమకాలంకృత దీర్ఘసమాస ములతో రచించినాఁడు. కవిత్వము రసవంతముగా నుండును.

17. కోనేరుసాధకవి భాగవతమునకు మొల్ల రామాయణమునకు బిల్లలు కనఁ జరిగొండ ధర్మన్న భారతమునకు సంగ్రహముగా చిత్రభారత మును రచించినాఁడు.

"హారము భార్మై మణిగణాకరబంధురసౌధరంగసం
చారము దూర్మై తమువుసంగతినొప్పెడు చందనాదిశ్రీం
గారము క్రూర్మై చెనియ్కైవడి సెమ్మి యొనర్చినట్టి రా
కీరము వైర్మై సెగడెఁ గేసరిమధ్యకు నొక్కఁ బెట్టునన్."

ఇఁకఁ దట్టుకొనఁజాలము.

18. రెం డర్థముల గ్రంథములను రెంటిని జూచితిమి. మూఁడవది మూఁ డర్థములదైనది. రాఘవ యాదవపాండవీయముతో త్రిమూర్తు లేకమై అదృశ్యమగు బ్రహ్మ మైనది. ఈ ప్రథమత్రయార్థికావ్యకర్త ఎలకూచి బాల సరస్వతి యను పండితుఁడు. ఇతఁడే యాంధ్రశబ్దచింతామణికి తెలుఁగు టీక జేసినాఁడు. ఇతఁ డనేకగ్రంథములకుఁ గర్త. తక్కిన ముఖ్యగ్రంథము చంద్రికాపరిణయము. మల్లభూపాలీయ మను భర్తృహరి సుభాషితాంధ్ర కరణము నై యున్నవి. ఈతఁడు వ్యాకరణము వ్రాసి ప్రబంధత్రయార్థి కావ్య ముల నిర్మాత యైనందున, ప్రబంధ, ద్వ్యర్థికావ్య, కావ్యాలంకార సంగ్ర హములను వ్రాసిన భట్టుమూర్తితోఁ బోల్పనగును. ఇతఁ డీ యుగమున రెండవ భట్టుమూర్తి.

19. రామలింగకవి కూర్మపురాణమును రచించెను. సరసమైన కవిత్వము.

"భంబు గదే నఖావళి నభంబుగదే నడుము న్మదద్వారే
భంబుగదే కచంబు, దిగిభంబుగదే నడతీరు హేమకుం
భంబుగదే కుచంబు కరభంబుగదే తొడ పూర్ణచంద్రికా
భంబుగదే స్మితం బురుశుభంబుగదే వచనంబు బోటికిన్."

అను పద్య మితనిదే.

20. దామెర వేంకటపతి బహుళాశ్వచరిత్ర రచించిన సరసకవి. ఇతని కవిత్వము రసవంతమై సలక్షణముగా నున్నది.

21. చెన్నమరాజు 'చారుచంద్రోదయ' కృతికర్త. ఈకవి ముత్తాత యగు లక్ష్మీపతి శ్రీనాథునకు శిష్యుడట.

22, 23, 24. చిత్రకవి పెద్దన్నది కవివంశము. పెద్దన్న లక్షణ సారసంగ్రహమును రచింపగా, ఇతనికొడుకు అనంతకవి హరిశ్చంద్రనలో పాఖ్యానమునకు వ్యాఖ్యానమును, ఇందుమతీపరిణయ మను ప్రబంధమును రచించెను. అనంతకవి పుత్రుడు రమణకవి 'సాంబవిలాస' మను ప్రబంధము నకుఁ గర్త యయ్యెను. ఇతని రెండవ గ్రంథము విద్వత్కవికర్ణరసాయన సకలవర్ణనాపూర్ణ రామాయణము. లక్షణా (దుర్యోధనుని పుత్రిక) పరిణ యము, రామకథ వస్తువులు; సలక్షణమైన గ్రంథములు. థార పురాణథాటికి నమువుపడినది. కాన తాత్రతో నారంభమైన కవిత్వలత మనుమనియందు బలిసి పూచినది. ఎప్పుడు మనుమలలోనేకాని, కొడుకులలో ఘనుల యాశ యములు ఫలింప వను పాశ్చాత్యసిద్ధాంతము సార్థకమైనది.

25. శంకరకవి హరిశ్చంద్రోపాఖ్యానమును రచించెను. అక్క డక్కడ మాణిక్యములవంటి పద్యములు గలవు. "ఇంపగు లోకోత్తులతో" నిండి సంభాషణఘక్కి నిది వ్రాయఁబడినది. అక్కడక్కడ కఠిన సమాసములు పడినను మొత్తమువైని సులభమైనదియే.

26. హరిశ్చంద్రోపాఖ్యానమును రచించిన రెండవకవి కంచి వీర శరభకవి. ఇరువ్వురును గౌరనమంత్రి ద్విపద ననుసరించినవారే. సమకాలికులే. నేటి శ్రీమద్రామాయణ, వాల్మీకిరామాయణ కర్తలనుబోలి యొకే వస్తువును గురించి వ్రాసినారు. ఇరువురి గ్రంథములలోను పదముల పోలిక తక్కువైనను భావముల పోలిక దట్టముగా నున్నది. శైలి శంకరకవిదే ప్రౌఢమనవలయును. శరభకవి పద్య మగు

"సప్తద్వీప సముద్రముద్రితమహాసర్వంసహాచక్రసం
ప్రాప్త శ్రీకమనీయలక్షణ జగత్పాలీణ్య సత్యవ్రతో
ద్దీపప్రాభవుడైన రాజసుతు. డర్థిక్ దైన్యభావోదయ
వ్యాప్తిక్ బెత్తెడు నేలకైనఁ దగఁడే యంచు న్వీలాపించుచుక్."

అనుదానితో 'శంకరకవి'దగు నీ క్రిందిపద్యము బోల్చుఁడు.

"అకటా! చేకెఁడునేలకుక్ దగఁడె సప్తాంభోధివేష్టిభవ
త్సకలద్వీపకలాపభూపమకుటాఁచత్పాద్మరాగోజ్జ్వల
ప్రకటానర్ఘనిర్ఘళత్కిరణశుంభత్పాదుఁడైనట్టి రా
జకుమారుం డని యేడ్చెఁ గన్నుగవ నశ్రుల్కాల్వలై పాఱఁగక్."

శరభకవి గ్రంథములో నేఁబది పద్యము లధికముగ నున్నవి.

27. సింహాద్రి వేంకటాచార్యుఁడు లక్షణావివాహమును, చమత్కారమంజరిని రచించెను. శ్రీవైష్ణవకవి ప్రౌఢప్రబంధ లక్షణము లించుక పట్టినవి.

28. భాస్కరుఁడు కన్యకాపురాణము రచించె ననుట వైశ్యులెల్లఱకుఁ దెల్లము. ఇతనిసి భాస్కరపంతు లనుదురు. కవిత ప్రసిద్ధము గాక పోయినను గ్రంథమాత్రము మహావిషయకమై, మాననీయమై వైశ్యులకుఁ బూజ్యమైనది.

29. మల్లారెడ్డి షట్చక్రవర్తిచరిత్రమును వ్రాసెను. మల్కిభరాము వర్ధమున కితఁడును జేరినవాఁ డని చాటువులు చాటుచున్నవి. ఈ రాజకవి కవిత్వము ప్రౌఢమై రమణీయమై తనరు శైలిని జూపువారుచున్నది.

"సురసులఁదేలి పుష్పవనసంతతిపైఁ గదుర్వ్రాలి సుప్తబం
భరములఁదేలి చారుశుకపజ్జ్రుల నేలి ప్రసూనగంధ మా
దరమునఁ గ్రోలి పుష్పితలతాతరు లెక్కుచు సోలి మెల్లఁగా
జరగఁగఁజొచ్చె దక్షిణపు...గాలి వయారి పెంపునక్."

కాఁబట్టి పాఠకుఁడు నేదఁదీర్చుకొనుటకు హాయిగా నున్నది.

30. మల్లారెడ్డి, గంగాధర, రుద్ర, తెల్గనలతో పాటు మట్ల అనంత భూపాలుఁడు, నిభరాముని (ఇబ్రహీం కుతుబ్షా) వర్గములోనివాఁడే. శ్రీ వైష్ణవమతాభిమాని. కాకుత్స్థవిజయమగు నైదాశ్వాసముల గ్రంథమును నిర్దుష్టముగ, రసవంతముగ, లలితపదలీలావిన్యాసములతో రచించినప్రౌఢ. "గజ్జున ద్రించు" మున్నగు జాతీయములను వాడెను. తెల్గుపల్కులు కొల్లగా నున్నవి.

31. సుదక్షిణాపరిణయనిర్మాత యగు తెనాలి యన్నయ్య కృతి భర్త పులిజాల సోమామాత్యుఁడు "పలుకులకల్క కప్పురపుఁబల్కులఁ జల్లిన రీతిఁ బండువె, న్నెల తళుకుల్ విభుండు హవణించిన మించున శంబరారి చెంగలువల తూపుకోపుల ముఖామఁఁ జూపిన యేపునఁ గృతుల్ పలుకఁగ నేర్తు"ఁని పొగడినాడు. 1580 ప్రాంతముల నున్నవాఁడు. కవిత్వము రసవంతమై, తేటతెనుఁగుపదముల మేళిఁగొని యన్వయ సౌలభ్యము మెఱయ, శ్రావ్యమై, యద్యౌతావులలో దీర్ఘసమాసరచనలతో కవిపాండితిని జూపుచు, మధురమై గాలికిఁ గదలు కెమ్మల్రాలు పూలసోనవలె దొరలు మనోహర వృత్తనులతో దులకించుచున్నది. ఇతఁడు సుకవిపట్ల కెక్కఁ దగినవాఁడు, తెనాలివాఁడు, గావున రామకృష్ణునిమాహాత్మ్యము కొంచెము సోకినది; కాని, ప్రౌఢార్థపదప్రాచుర్యము గొనక ఇతనిఁఢాటి లలితమధురార్థసందర్భ సంగత మైనది.

"జలకంబుఁ దగఁగూర్చి నెన్నుదుట రక్షాకాంక్షఁ బాదాంగుళీ
స్థలమృత్తాన్న తిలకంబుఁ దీర్చి రుచులఁ దట్టాడు వజ్రంబు టు
య్యలవైఁ బొత్తుల నుంచి యో కుధరకన్యాధీశ దివ్యాంశపే
శలమూర్తీ నిదురింపవే యను సుతుఁ జూచ్రాస్య జోకొట్టుచుఁ."

అని చిత్రించినాఁడు. కాని, యొక్క కాసారము సూత్రము—

"కమలామందమరందబిందుకణికాపాల్లోలడోలావిలో
లమరాళీగరుదంచలత్పవన బాలక్రీడనప్రోల్లస

తుక్-ముదా మోదిపరాగవాసిత దిశా కుంభీంద్రగండస్థలే
సముదాయం....."

బగునంతనఱికుఁ బూర్తి గన్పడదు.

32. రామరాజు రంగప్పరాజు 1550 ప్రాంతమువాఁడై తన సాంబోపాఖ్యానమును శ్రీరంగనాథున కర్పించెను. శ్రీవైష్ణవుఁడు. "ఇతనిది సలక్షణమై నిరర్గళధార గల మంచికవిత్వము."

33. పసరము చిననారాయణనాయకుఁడు, శ్రీవైష్ణవుల శిష్యుఁడు. ఇతనిశైలి విన సొంపు నింపును. కువలయాశ్వచరిత్ర మితని కృతి.

34. రామకృష్ణునితో సమకాలికుఁడైన లింగముగుంట రామ కవియు శ్రీవైష్ణవసాంప్రదాయకుఁడే! చతుర్వాటికామాహాత్మ్య మను స్థలపురాణకర్త. కవిత నిర్దుష్టమై రసవంతముగ నున్నది.

35. సకలనీతికథావిధానమును, సకలపురాణసారమును రచించిన కూచిరాజు యెఱ్ఱనయే కొక్కోక మను కళాశాస్త్రమును రచించెను. కొక్కోకము కుంటముక్కుల మల్లయామాత్యుని కంకితము. కళాశాస్త్ర మును యువకు లెటులైన సంపాదించుకొని యుందురు. వృద్ధుల కక్కఱ లేదు, కాన దాని దడవఁ బని లేదు. ఇతని 'సకలనీతికథానిధానము'లో తేలిక తెనుఁగు నుడుగులతోఁ గొంచెపు సంస్కృతసామగ్రితో నొండొ రులు నూటలాడుకొనుచ ట్లుండు సులభపదసరణితో కథామంచ మల్లినాడు.

36. చంద్రహాసవిలాసము సంస్కృతశ్లోకముతో నారభ్యమై పూర్వోత్తరభాగములుగా రచింపఁబడినది. కవి యగు యాదవామాత్యుఁడు 'లక్షణశిరోమణి' యను యాదవామాత్యచ్ఛందమును గూడ రచించెను. కవిత "కదళీపాకముతోఁ దేనె లొలుకు ముద్దుపలుకులతో వినువాని వీనులకుఁ జవులు గొలుపుచు హృదయంగమముగా నున్నది."

37. పంచతంత్రమును రచించుటలో బైచరాజు వేంకటనాథుఁడు రెండవవాఁ డని చెప్పనక్క-అలేదుగదా ! (దూబగుంట నారాయణకవి మొదటివాఁడు. మొదటివానికంటె రసపుష్టిగ రచించె నని కవిచరిత్రకారుని మతము. కాని, యరయఁగా నీతీర్మానము వ్యత్యస్తమగునట్లున్నది. మొత్తము మీఁద భాషాంతరీకృతి బాగుగనే యున్నది.)

38. రెంటూరి రంగరాజు భానుమతీపరిణయమును రచించి అప్పటి వేంకటగిరి ప్రభు వగు రాయభూపాలున కంకిత మిచ్చెను. "ద్రాక్షాపాకమై మనోహరముగ నున్నది" కవిత. ఇతని శైలికి మచ్చు:

"అలరెఁ జకోరముల్ మదనకంపితపాంథమనస్సరోజముల్ (?)
తొలఁగెను భీతిఁ జక్రనులు ధూర్తగుణోజ్జ్వలజారచక్రముల్
నలిన విరోధినూత్నకిరణంబులు కొన్ని దివిం దలిర్పఁగన్."

39. శతకకవులలోఁ బ్రఖ్యాతుఁడగు పట్టాభిరామకవి యను భట్రాజు వజ్రపంజరశతకమును, మరున్నందనశతకమును, గువ్వలచెన్నని శతకమును రచించి కీర్తికాయుఁ డయ్యెను. ఈ కృతిత్రయంబును బత్తీయంబు.

40. భాస్కరశతకమును రచించిన మారనకవి (మారన వెంకయ్య?) యిప్పటి (1600) వాఁడే.

41. శ్రీ లీలాశుకకృష్ణకర్ణామృతమును గర్ణామృతముగా నాంధ్రీకరించినవాఁడు వెలగపూఁడి వేంగనార్యుఁడు. కవిత్వము నిర్దుష్టమై, శ్రావ్యముగా నుండుట యట్లుండ, శతాన్వితకులు పోతన్నకుఁ బిమ్మట నట్టి భక్త్యావేశముతో మూలమునే చదువున ట్లుండునంత మనోహరముగాఁ దెన్గించినవాఁడు లేఁ డని చెప్పవలయును. శబ్దాలంకారములతో రసముచు సమ్మేళనముఁ జేసి చదువరులకు భావోద్రేకముఁ గల్గించుటలో సమర్థుఁడైన లీలాశుకుని కృతు

లను తెలుఁగులో దించుటకు సమర్థుఁడు వ్రాసినవి గొన్నిపద్యములే కదా! కాన ప్రతియూహ్యుఁడును దానిఁ జదివి తీరవలయును. పాఠకులకు సత్ప్రేక్ష భావముల నీ కవి ఇట్లు రంజింపఁజేయును.

"అదిగో ముంగల పెద్దమద్ది యటపో నాచెంత వ్రేపెల్లె యు
న్నది యాదండఁ గళిందజాతటమునం దాపించభూజాళిలోఁ
గదుపు లేపుచు గోపబాలకుఁడు నిక్కం బొప్పఁగాఁ దెల్పు స
త్పదవిం బొమ్ము సఖా! సుఖాస్పదముగా భావంబు రంజిల్లెడున్."

ఈతనికవిత్వము, భాషాంతరీకరణ మైనను, పోతన భక్త్యావేశమును, క్రింది పద్యమునఁ గాన్పించురీతి శైలిని సైత మనుకరణమును బొందియున్నది.

"చల్లనివాని నవ్వు వెదచల్లెడువాని దయారసంబు జొ
బ్బిల్లెడువానిఁ గెంపు జిగిపెంపు సెలంగెడు మోవివాని సం
ఫుల్లసరోజనేత్రములఁ బొల్చినవానిఁ బయోధివీచికా
పేల్లిత నీలనీరదనవీనతనుద్యుతిఁ గాంచెదన్."

42. మాధ్వుఁడగు సారంగు తమ్మయ్య ఈ యుగాంత్యభాగముననే మోహకావ్యవృక్షమునకు బీజము వేసినాఁడు. వైజయంతీవిలాసము నూత్న పథమును జూపినది. ఇది నాల్గాశ్వాసముల గ్రంథము. తొండరడిప్పొడియాళ్వారు దేవదేవి యనువేశ్య జయించి భోగించిన కథ ఇందలి వస్తువు. ప్రథమాశ్వాసములో దేవదేవి చోళేంద్రుని పన్నింప వచ్చి నృత్యము చేయుటలో నైనది. ఆ వేశ్య వళిపంపుమడుఁగుఁ జల్వలు, కోరకోప్పు గలది. ఆమె నృత్యము చూచి తీరవలయును. ఆమె కటాక్ష వీక్షణాంచలంబులు "యువ ధైర్య కంచుకంబులఁ జించి చీకాకుపఱచి విసంబు" చేసినవి. రెండవయాశ్వాసమున శ్లేషాయుప్రాణితంబగు శైలితో పుష్పవాటికావర్ణనము, దేవదేవి విప్ర నారాయణునిపై పంతము బట్టుటయును. సూర్యాస్తమయాదివర్ణనలును, "చనుదోయి నిటియఁగట్టిన చుట్టుపయ్యెద" తో, దేవదేవి దాసరిసాని

వేషము వేయుటయును, విప్రనారాయణుని తిరువడిగళు నామె యాశ్ర యించుటయును, క్రమక్రమముగా నశని వజ్రపంజరనిభంబైన మనస్సు నీళ్ళకుం బుచ్చనై కరఁగుటయును వాన "నముద్యద్ధీర్ఘ నిర్ఘాత సం, రంభా ఘాతవిభగ్నదిఙ్నగకఠోరగ్రావ ఖండావలీ, దంభాంభశ్చరవాహినీకలుషపాథ శ్శుంభదంభోళులై, కుంభద్రోణము గాఁగ" గురియుటయును నైనవి. తృతీ యాశ్వాసమున భక్తుఁడు దాసురాలిని కనికరించి లోపలికి రమ్మనుటయును తరువాత నామెను మోహించి రమ్మనుటయును, నిజాంశుకమును తెరగా వైచి దేవదేవిని జూచి, యా బ్రహ్మచారి యమ్మగువమేనున సాటిలేని సౌందర్యమునకు నిధిగాఁ జూచుటయును, 'కామకస్యకుతోలజ్జా'యను నట్లు మధురను వీడి, కాంచికి విప్రుఁడు వేశ్యతోఁ జనుదెంచుటయును, దేవదేవిమాత్ర—విటఱంపము...అవ్విప్రుని వెడలనడచుటయును, శరదృతు వర్ణనయును. "వలచిన యింతిఁ బాయు వగ వద్దుసుమీ పగవానికేనియున్" అని విప్రుఁ డాడుటయు నడచినవి. చతుర్థాశ్వాసమున భగవంతుఁడే వేశ్యయింటిలోఁ దన గిన్నె నుంచినది తెలియక, వేశ్యమాత్ర దానిని వర్త కులకుఁ జూప నది బయపడి, వేశ్యగృహము శోధనము జరిగి, విప్రనారా యణుఁడు శిక్షార్హుఁడు కాఁగా రంగనాథుఁడే స్వయముగా వచ్చి విప్రునిలోఁ జొచ్చుటయును, దేవదేవి వైరాగ్యమును బొందుపడినవి. ఇట్టిది కథ. భక్తునకై వేశ్యపొత్తు దేవుఁడే కూర్చినాఁడు. దండనమునుండి కప్పించి బ్రహ్మరథముఁ బట్టించినాఁడు! కవి గోల్కొండనబాబుల యాశ్రితుఁడు. ఇబ్రహింపాగాక, మహమ్మద్‌షా ఇతనికాలపు ప్రభువు. కావ్యము లోకుల నడవళ్ళను విశ్వాస మును బ్రతిబింబించును. కవి దుర్నీతిని వ్రాసినాఁడని నిందించుట బాగుగా లేదు. తన కాలమునమ్మకమునకుఁ దానును లొంగినాఁడు. అప్పటి యాచా రము ఇప్పటి ప్రజలమనస్సున కధర్మము గావచ్చును. ఊద్దాలకునకు ముందు సంతానార్థము పరుల భార్యలను యాచించుట ధర్మమే కదా! శుక్రునకు ముందు సురాపానము ధర్మమే కదా? అప్పటి శ్రీవైష్ణవులలో భక్తి ప్రధా

నముగాని, నీతి గా దని దీనిచే దెలియుచున్నది. మాల మాదిగల నుద్ధరించిన మహామహిమునకు భక్తుని వేశ్యాభోగ మొక దోషము గాదు. అత్యున్నతభావముతో నడుగున బడ్డవారిని లేవనెత్తినది. భక్తిప్రాబల్యముచే భగవన్న్యస్తభరత్వమును బుట్టించి పాపినిగూడ తరింపజేసినది. కథాపుష్టి క్రమికి బాగుగనున్నది. సమయోచిత పదసన్నివేశము. సందర్భసముచితవర్ణనావైదగ్ధ్యము, వేశ్యా స్వభావవర్ణనా వైశద్యము, ప్రబంధ లక్షణసమన్వయము గలిగిన యితని కవిత యనుభవార్హము. చూడుడు: వేశ్యమాతృ 'సూనశరభుక్త నిర్ముక్త శుష్కపత్రములు." చిగురులు "కటపెట. తొాటతొాట, పొటపొట" రాలినవి మొదట. అంగజవ్యాధి కడు ప్రజ్వరిల్లి విటుల, యాత్మ జలపూరముల తెట్టు పల్లవట్టు" "నెన్నెలల్ తారలలోన జాడ". అంతయు సరియే. గాని, యితడు చేసిన [1]నూతనమార్గముపై నితరులు నడువదొడగిరి. అదియే ఇతని గుణమునకును దోషమునకు గారణము. మోహకవిత్వము కొందఱికి వలయును. ఎందును యౌవనకులలో నరపాలురకు మించి వాంఛింతురు. అట్టి మోహకావ్యరచిత కితడు పితామహుడు డగుట నితని నింతవఱకు జర్చించుట యైనది.

ఇంక లాక్షణికకవులను, కవిచరిత్రము పేర్కొనని కవులను స్మరింతము.

43. వెల్లంకి తాతంభట్టు 'కవిచింతామణి' యను లక్షణగ్రంథము జేసెను. ఇతడు రాయలకు సమకాలికుడు.

44. లింగముగుంట తిమ్మన్న 'సులక్షణసారము'ను రచించెను. ఇతడు రామకృష్ణునకు సమకాలికుడు. ఇతని కృతియంత ప్రచారము గాంచినది మఱే లక్షణగ్రంథము లేదు. [2]

45. ముద్దరాజు రామన్న యనునాతడు 'కవిసంజీవని' వ్రాసెను. పూర్వమే యాదవామాత్యచ్ఛందమును, బాలసరస్వతీయమును పేర్కొంటిమి.

---

1. చెదలువాడ మల్లయకృత విప్రనారాయణచరిత్ర నెఱుంగుదుము గదా!
2. బహుళప్రచారమునొందిన 'సులక్షణసారము' వేఱు.

46. సులక్షణసారమునకుఁ దర్వాత నధికప్రచారములో నుండునది యప్పకవీయము. ఛందోవిషయబాహుళ్యము. ఇతఁడు 1550 ప్రాంత మున నున్నవాఁడు. అప్పకవి లక్షణశాసనముతో నీయుగములోని కవితా వృక్షమునకు శిశిరర్తు వాసన్న మైనది. లాక్షణికునకు లొంగినతర్వాత కవి. ప్రతిభ పాఱదు. కవికి లాక్షణికునితోడి మైత్రి ముఖ్యమేకాని దాస్యము మంచిది గాదు. ద్వేషమైన, భాష చెడును గదా?

47. పైయుగములలోఁ జేర్పక వదలిన ప్రబంధరత్నావళివారిలో తేళ్ల పూడి కసవరా జొకఁడు. ఇతనిది కళావతీశతకము.

48. సౌగంధికాపహరణము వ్రాసిన రాయసము గణపయ్య యిం కొకఁడు.

49. హరిశ్చంద్రకథకు కర్తయగు చంద్రమౌళి మఱొక్కఁడు.

50. రాపరది జేచిరాజు గ్రంథ మేదో తెలియదు.

51. గౌరన, శంకరకవి, శరభకవి, చంద్రమౌళి యనువారివలెనే జేప రాజభట్టు హరిశ్చంద్రకథను వ్రాసెను. హరిశ్చంద్రకథ జనప్రీతిఁ గాంచిన దగుట కింతమంది వ్రాయుటయే తార్కాణము.

52. మద్దికాయల మల్లయ రేవతీపరిణయము నిట నుదాహరింపము. లక్షణాపరిణయములు రెండైనవి; ఇది మూఁడవ పరిణయము.

53. ఘటశాసి మల్లంభట్టువ్రాసిన జలపాలిమాహాత్మ్య మే యుగ మునకుఁ జేరినదో? కవనము మాత్రము మధురమై, లలితమై, సలక్షణమై బాగుగ నున్నది.

54. ఘణిధవు మాధవకవి ప్రద్యుమ్నవిజయము రచించెను. ఈయుగపు నుడికారముల గడుసుపోకలు గానఁబడుచున్నవి.

55. రెడ్డిపల్లె ముద్దమరాజు అష్టమహిషీకల్యాణమునకుఁ గర్త ద్విపదకవి ఇతనిని జూచి వ్రాసెనా? లేక, ఇతఁడే ద్విపద ననుకరించెనా?

56. నెల్లూరు ముత్తరాజు పద్మావతీకల్యాణమును వ్రాసెను.

57. పోతరాజు భైరవకవి శ్రీరంగమాహాత్మ్యమును వ్రాసెను. అతఁడును పోతరాజు వీరయ్యయును బందుగులా? అయిన నెప్పటివారు ?

58. కంచిరాజు సూరయ్య తన కన్నప్పచరిత్రమును ధూర్జటి కాళహస్తిమాహాత్మ్యమునకుఁ బిదపనే రచించెనా? ధూర్జటి కవితయందలి సామరస్యము లేదేమోకాని ప్రౌఢిమాత్రము సమానముగానే యున్నట్లున్నది.

59. పాలపర్తి సోమేశ్వరుఁడు శరభలింగమును గూర్చి శతకము వలె స్తుతిని గూర్చినాఁడు.

60. బహుగ్రంథకర్తయగు హరిభట్టు కాలము తెలియ లేదు. ఇతర లక్ష్యగ్రంథములయం దుండి పద్యములను గైకొన్న యప్పకవి యితని నుదాహరింపకపోయిన మాత్రమున నీతఁ డర్వాచీనుఁడు కానేరఁడు. ఇఁక నెందఱి గ్రంథములో బయల్పడవలసినవి యున్నవి. కవులకాల నిర్ణయము కావలసి యున్నవి. పెదపాటి జగన్నాథకవి సంతరించిన ప్రబంధ రత్నాకరమున నీ కవి పేర్కొనఁబడి యుండుటచే 1600 ముందటివాఁ డనియే తోఁచెడిని. ఇతఁడు మత్స్యపురాణము, వరాహపురాణము, ఉత్తర నృసింహపురాణము, భాగవతైకాదశద్వాదశస్కంధములు రచించిన ప్రౌఢ. కృష్ణామండలమువాఁడు. వరాహపురాణము నరాంకిత మని, మాత్స్యమును రంగనాథున కిచ్చినాఁడు. నిసర్గలలితధారతో నిర్దుష్టముగ బహుగ్రంథములను రచించిన దొడ్డకవి. ప్రాచీనాంధ్రకృతులవలె రచనము నిన సింపు; భావింప రసముఁ బెంపు.

61. నూతనకవి సూరన్న సకల జనాభిరామనామాంతరము గల 'ధనాభిరామమును' జేసెను. కుబేర మన్మథులు రూపసౌందర్యముల నేవి యెక్కుడని పందెము వేసికొని కెంటిని సమానము లని నిర్ణయించిన కథ. శైలి

మనోహరము చిమ్మపూడి యమరేశ్వరుని క్రర్వాతికవుల నిక్కడు పేర్కొన లేదు.

62. అంగర నృసింహకవి, 'వ్రాసులకు' మున్నగునపప్రయోగములఁ గొన్నిటిని వేసియున్నను స్తవనీయధారతో రాజరాజాభిషేకమును రచించి నాఁడు. కాలము నిర్ణీతము కాలేదు.

63. పోలూరి గోనింద కవి భరద్వాజశాస్త్రము తెనిఁగించె నఁట.

64. రంగనాథుఁ డను ప్రబంధరత్నావళిలోని కవి యెవ్వరో?

65. ఒంటిగ నిచ్చినవాఁడు సన్న్యాసి, సంగత్యాగి, వేమనయోగి.

ఒకే కాలమున ప్రఖ్యాతులైయున్న ముత్తామాత్యుని, రాయన భాస్కరుని, "పరగ రాయనికుల బొచ్చి ధనమెల్ల, భటులపాలు కవులపాలు దలఁప" అనియు, "ప్రాకటముగ నిట్టి లోకములో గుంటు-పల్లి ముత్తఁ డన్న పరమ గుణుఁడు"నియు వ్రాసియుండుటచే నిస్సంశయముగా వేమన 1623 తర్వాతనే యున్నవాఁడు. (ఇంతకు 150 ఏండ్లకుముందు వ్రాయఁబడిన వేమన పద్యముల వ్రాతప్రతు లున్నప్పు డంతకు మూఁటేండ్లకు ముందున్నవాఁ డనుట యసమంజసము గాదు.) ఇతనివలెనే ప్రసిద్ధుఁడు నర్వాచీనుఁడు నగువాఁడు పోతులూరు వీరబ్రహ్మము. తత్త్వములు వీరికంటె ముందుపుట్టిన వనియును, కాకతీయయుగపు వేమంటివారు, సిద్ధరామదేవుఁడు మున్నగువారు వ్రాసిన దానిని సమర్థించుకొనఁజాలని "యసమగ్రభావనా విభవులు మాత్రమే" వేమనాదు లనియు, 14-వ ఆంధ్రసంపత్సరాది సంచికాసంపాదకులన్నారు. ఉండవచ్చును గాక! తారతమ్యములకు: బోక వేమనగూర్చి యోచింతము. కవిత్వమును పరిణామ నియమమును లేక పాడుకొని యప్పటి కప్పుడు కార్యకారణ విమర్శకు దిగక జిహ్వాచాపల్యముఁ దీర్చుకొని సంతోషించు కవులలో వేమన యొక్కఁడని యొక రనిరి. భావనాశక్తికిఁ బ్రమాణమైనవాఁడనియు, మహాకవిశ్రేష్ఠి కెక్కినవాఁ డనియు, మూఢభక్తాదులను దూల

నాడుటలో నద్వితీయుఁ డనియు, కారణ వివర్శనశక్తి పట్టాభిషేకముఁ జేసిన మహోత్సుఁడనియు, అతని పద్యము లన్నియు లోకోక్తులనియు, పరిహాస రసము దట్ట మైనను గాయము కనుపింపనీయని కత్తితో నుత్ప్రేక్షల నుపమాన ములఁ నిర్మించె ననియు, నిదర్శనములఁ జూపుటలో నసమానుఁ డనియును, వైశద్యమను గుణ మితనియందు ప్రబల మనియు, సామాన్యవిషయములకుఁ గాంతి, రూపము, ప్రాణము నావహింపఁజేసి యేవో వింతలుగాఁ జేయు గారడీ విద్యలో నీతఁడు మొదటివాఁ డనియు, నితనికి సమానుఁడో, మించిన వాఁడో పల్నాటిచరిత్ర వ్రాసిన వీరకవి యనియు నింకొకరు నుడివిరి. ఇర్వ్వర పల్కులును యథార్థములేకాని, సత్యనిరూపణావేశపురంగుతో నవి యతిశ యోక్తులువోలెఁ గన్పట్టుచున్నవి. "నప్పమే యసునాఁడు నంబివెధవ" యగు టయు; అభిప్రాయములలోఁగల స్వవచనవ్యాఘాతములును చూచి, "వేద సార మెల్ల వేమనయే యెఱుఁగు" నన్ను నానుడి "బడాయి" యనువారును నున్నారు. ఇతఁడు దత్తమండలవాసి. [దత్తమండలములో నాయా యేడఁ గన్పడు మెట్టవేదాంతము లుత్తరాంధ్రదేశమున నంతగాఁ గన్పింపని కతం బునను, గుంటూరి మస్తాన్ సాయబు తప్ప తక్కినవా రనేకు లవధూత లర్వాచీను లప్పటికి దత్తమండలమునఁ బూజఁగొనుటయు, ధనసంగ్రహణ శీలురగు కుహనావేదాంతు లగు భూసురు లిప్పటికిని గొందఱు శిష్యవర్గ ములలో నున్నయు, నితఁడు తప్పక దత్తమండలమువాఁడే యనిపించు చున్నది. వీరశైవ్రమునకు శృంగారవిషాదపర్యవసానమునకు నిశ్చలతత్త్వ కపటవేదాంతమునకు, రేగడి నేలలకు, ఎఱ్ఱ మెట్టభూములకు, కొండ సీమలను దున్ని బ్రదుకు మహోన్నత విగ్రహులగు కృషీవలులకు నావాస మైన దత్తమండల మాంధ్రసీమకు 'స్కాట్లాండు' వంటిది. 'ఉత్తరాది' ఇంగ్లాండువంటిది. తుంగభద్రా పినాకినీ తీరము లప్పటికిని కృష్ణరాయల సేనలోఁజేరి దక్షిణభారతము నంతయుం గెల్చిన వీరయోధులగు "మోటుమా నిసు" లను, జగద్గురు విద్యారణ్య రాఘవేంద్రరాయాది మహాపురుషులను

గీర్తించుచు తరంగఘోషములతోఁ బాడుకొనుచున్నవి.] స్థలనిర్ణయమున వాదము లున్నవి. విచార్యము.

"విత్తులేని యట్టి వృక్ష మొక్కటి పుట్టె
ఫలము పువ్వు మొదలు పత్రి లేదు
స్వాదు లేదు చూడ సాపాటునకు లెస్స
దీనిభావ మేమి? తెలుపు వేమ."

అని మనము నడిగికొనవలసి పద్యము లల్లినాఁడు. [1]ఇతనిది మర్మ కవిత్వమని, తాము నట్టిది వ్రాసినా మని యొకరు ప్రదర్శించిరి. భావగీతములను విజ్ఞులు విచారింతురు గాక! ఒక్కటి మాత్రము వ్యక్త మగుచున్నది. ఇతఁడు ముం గోపి. "ఎప్పటి కేది యాగ్రహజనకమైన బానినిఁ దిట్టును. తెగిన గాలి పటమువలె" నితఁడు స్వాతంత్ర్యభావమున, నవ్యతయును గల్గించినాఁడు కవితకు! ఇదిగాక ఇతనియంను పాఠకుని మనస్సును సమాలోచనఁ జేయు టకుఁ బురికొల్పుట ముఖ్యగుణము. ఇది మహాకవి లక్షణము. ఒకవిషయ మును దడవినచో ననేకము లూహలు గల్గునట్లు భావనాప్రపంచమున నోల లాడించు శక్తియే "ధ్వని" యని ముం దనుకొంటిమి. అట్టి ధ్వని కీతఁడు నిధి!

"పండ్లుపడ్డకుక్క పసరంబుఁ గరవదా?"
"శలలు బోడులైనఁ దలఁపులు బోడులా?"
"ఇంటిలోనిపోరు నిం తింత గాదయా"

---

1. శ్రీకట్టమంచి రామలింగారెడ్డిగారు, కవిత్వతత్త్వవిచారము. వేమన సోమశేఖరుని శిష్యుఁడనియు, వీరభద్రవిజయకర్తయగు పోతన సహపాఠి యనియు నంద్రు. వీరభద్రవిజయకర్త శైలాభిమాని; భాగవతకర్త యెన్నటికిఁ గాఁజాలఁడు. వేమన పుట్టుక నెల్లూరుమండలము మూగచింతలపల్లె యనియు, కృష్ణామండలపు కొండవీ డునికిపట్టనియు, కడపజిల్లా కటారుపల్లె సమాధిచో టనియుఁ గొందఱు తీర్మానించిరి.

"చెఱకు రసముకన్న చెలిమాట తీపురా"
"ముఱికిభాండమునను ముసరు నీఁగల రీతి"
"మొదలు లేనిచేఁత తుది నెట్లు వచ్చురా!"
"కల్లు కడవఁ గడిగి గంగ నించిన రీతి"

మున్నగు వాక్యములం జదువుఁడు. కాకతీయాంధ్రసామ్రాజ్యములోని బహిరంతఃప్రపంచములను తిక్కన పోతన్నలు ప్రతిబింబించిరి. విజయనగరాంధ్ర సామ్రాజ్యములోని బహిరంతఃప్రపంచస్థితులను సూరన వేమనలు వ్యక్తముఁ జేసిరి.

3. యుగలక్షణ సమన్వయము

1. ఈ యుగములోని ప్రధానకవు లొకరిని మించి యొకరు వ్రాసిరి. ఒకరి కింకొకరు మెఱుగులు పెట్టినారు. ఒక్కొక్క రొక్కొక్క ప్రబంధ రీతిని బోషించినారు. బాలసరస్వతి, అన్నయ, తెలగన్న, తమ్మయ్య, రాజలింగకవి యనువారి నీ యుగమునకు దశదిశ లనఁబడినవారితోఁ జేర్చిన పదునైదుగురు ముఖ్యకవు లగుదురు.

2. వాఙ్మయము పూర్వార్ధమునఁ బెంపొంది, యుత్తరార్ధమున నీరసమైనది. లాక్షణికులు పెక్కురైరి.

3. వాఙ్మయము విస్తృతిఁగాంచి నానాముఖములఁ బ్రవహించు సూచనల నిచ్చినది. (చూ. రాయవాచకము).

4. అచ్చతెనుఁగు కావ్యములకు, "పిల్ల" ప్రబంధములకు, "మోహా కావ్య" పరంపరకు బీజములు చక్కఁగా నాటఁబడినవి.

5. నీతికావ్యకవిత వేమనయందు రెండున్నరవేలు గ్రంథముగా మాఱి సంపూర్ణ స్వతంత్రపరిణతి నొంది ఫలించినది.

శతకచరిత్ర దిలకింతము. నీతికావ్య మన్నప్పుడు శతకము స్ఫురించు చున్నది. శతకములను భావగీతము లనిరి. భావగీతములు శతకకవితలో దాగుడుమూత లాడినవిగాని, శతకములు భావగీతములు మాత్రమే కావు. ప్రకృతిసందర్శనతన్మయత్వమున ముగ్ధుడై యొకే మనోవికృతిని విపులీకరించి కవి పాడుకొనునది భావగీతము (Lyric). దీనికి శ్రుతి సహాయము గాన భావ గీతములలో గేయములు కలియుచున్నవి. శతకము లన్నినో నానాభావానుభవ సంగ్రహములు. అనేకములు తురీయపురుషార్థసాధన కుపయోగములైనవి. శతక ముఖ్యలక్షణములు:—1. చతుర్థపాదాంత్యసంబోధనము - మకుట మన్నిపద్యముల కొకమాదిరి నున్కి. 2. శతకము గాన నూఱు, లేక, నూట ఎనిమిదిపద్యములు లుండుట. 3. శ్రోతకును గవికిని మధ్య తెఱ లేకునికి (స్వీయానుభవముల కవి ముఖాముఖిగా జెప్పుకొనుట) యును నై యున్నవి. 4. మూడవదానింబట్టి యుద్రేకసాతత్యము. కథాసంవిధానమునకు బదులుగా నావశ్యక మైనది. ఉద్రేకమే భావావేశము. అనేక భిన్నభావసంపుటీ కర ణమే శతక మనఁబడును. భిన్నభావముల కుద్రేకసాతత్యము పూసలలోని దారము. శతక కవిత్వ పరిణామము ప్రాకృతము ననుసరించినది. ౧. దశకముల విభాగము మొదటిమార్పు. (నామదశకము అవతారదశకము మున్నగునవి యేర్పఱచుకొని కవి శతకమును బూర్తిచేయును.) ౨. భావముల మార్పు రెండవది. 1. శత్రుసంహారేచ్ఛ (వీరభయానకములు) గోగులపాటి కూర్మ నాథకవి నృసింహస్తుతిలో, కవితెలియని వేంకటాచలరమణ, పశ్చిమరంగశత కములలో రూపొందినది. 2. సంఘదూషణము (హాస్యము): చౌడప్పాదు లలోఁ గన్పడినది. 3. ప్రపంచానుభవము; తద్విచారము; (Reflection); భాస్కరశతకాదులలోఁ దెల్లమైనది. 4. స్వాతంత్ర్యప్రియత్వము (శాంతా ద్భుతములు: కాళహస్తీశ్వర ప్రభృతులలోఁ దెల్లంబు. 5. నీతి; సుమత్యాదులఁ

ప్రకటితంబ. 5. శృంగార రసారాధనము: కలువాయి, కాంతాలలామ. లావణ్యాదులలో విస్పష్టమై విరిసోన గురిసినది. 7. జ్యోతిష శకునాదులు: శిఖినరసింహాదులలో వ్యక్తమైనవి. 8. మతవేదాంతములు; శైవవైష్ణవకవ కము లనేకములందుఁ గన్పడినవి. ఈ విధముగా భావరసములు నానావిధ ములుగాఁ బ్రవహించినను శతకకవితలో నుత్కృష్ట రామణీయకము గాంచి నవి భక్తిజ్ఞానములే యనుటకు మఱువరాదు. శతకకవిత వైలక్షణ్యములు ముఖ్యముగా—1. స్వతంత్రనచనలు, (వస్తువు); 2. స్వతంత్రప్రయోగ ములు (శైలి); 3. వ్యావహారికపదసంక్రమణము (భాష); 4. ఆధ్యాత్మిక విషయము (భావము) నై యున్నది.

శతకముల కుపజాతు లని రెంటిని బేర్కొన నగును. 1. హ్రస్వశతక ములు:—రుద్రకవి జనార్దనాష్టకము, సత్యవోలు భగవత్కవి చతుర్దశ స్తుతి దశకము, త్రిపురాంతకుని చంద్రతారావళి, నవరత్నములు మున్నగు నవి. 2. దీర్ఘశతకములు:—నీతిధర్మవేదాంతాదులను బోధించునట్టివి. ఈ వర్గనునకు పండితారాధ్య వేమనలు చేరుదురు. వైపుల్యము పండితునియందు ప్రారంభమై వేమనయందు పరమావధిని దట్టినది.

చాళుక్య చోడయుగమునకు పాల్కురికి సోమనాథుని వృషాధిప శతకమును, కాకతీయయుగములో సర్వేశ్వరశతకమును. రెండ్లయుగమున నారాయణశతకమును, రాయలయుగమునందు ధూర్జటి, మారకవి, పట్టాభి రామకవికృతులగు కాళహస్తీశ్వర, భాస్కర, గువ్వలచెన్న శతకములును ప్రఖ్యాతి నందినది. పట్టాభిరామకవి లాక్షణికులచేఁ బొగడ్తఁ గనెను. కేవల శతకరచయిత యయ్యును గానరసము కావ్యగుణము.

మధ్యయుగములో శ్రీరామదాసు కంచర్లగోపన్నకృత దాశరథీ శతకమును, బాణాల వీరశరభేంద్రుని సాంబశివమును, శృంగారభక్తిసమగ్ర శతకకవితలలో కవిరాజనదగు వైజర్ల అప్పయకవి భళిర కరివేల్పు, ఉపమాక

వేంకటేశ్వరనులును, అడిదము సూరకవి, కూచిమంచి తిమ్మకవి వ్రాసిన రామలింగేశ, కుక్కుటేశ్వరములును, రావూరు సంజీవకవికృత వీరనారాయణమను గునుగు సీసముల శతకమును, "ఇందూ, నందుని మందమందికద నీ వేతెంచుటల్ రాకలఁ" అను మకుటముతో వెలసిన చంద్రదూత్ర, లేక - ఇందు శతకమును వ్రాసిన పుసులూరి సోమరాజకవి ·నందనందన స్తుతియు, [1](మాధ్వమతావిష్టమగు రమణప్ప విష్ణుసర్వోత్తమశతకము, బౌద్ధమతమునభిమానించిన శ్రీపతి భాస్కరకృత చిత్తశతకమును, తాత్కాలికసంఘమును బ్రతిబింబించిన చట్రాతి లక్ష్మీనరసు గర్వాణకావ్య మనఁదగు కోదండరామ శతకమును, మదిన సుభద్రమ్మగారి కేశవాది శతకములును) శేషప్ప నృసింహ శతకమును, వేమనఁబోలు మల్లయోగి పద్యములును, రాచపేటికవి గణికా గుణప్రవర్తన తారావళియును, తాడేపల్లి పానకాలరాయని శతకరాజము [2]మానసబోధమును, కాసుల పురుషోత్తమకవి యాంధ్రనాయకశతకమును బ్రజాప్రీతిఁగాంచి ప్రాచుర్యము నందినవి. జయరమారమశతకములో శ్రీరామసాక్షాత్కారము లభించుచున్నది. ఇట్టి శతకకర్తలు ధన్యులు. వారి కృతులం జదివి యా భావాతిశయరామణీయకము నభినందించి మనముఁ దరింతముగాక!

సంధియుగములో (1800-1900) మదనగోపాలశతకకర్త వంకాయలపాటి వేంకటకవియును, మాతృశతకమును జిత్రించిన మాత్తూరి అప్పావు మొదలియును, మీనాక్షికందశతక కవయిత్రి బండి బాపనమ్మ, వేంకటరమణ కంగకవయిత్రి రత్నాంబ యనువారలును, వేశ్యాగౌరవ ప్రీతిపాత్రమైన

---

1. అధికప్రాచుర్యము లేనివి గాన "బ్రాకెట్ల" లో నుంపఁబడినవి.

2. "మనసా! హరిపాదము లాశ్రయింపుమా!" యను పద్యముల రుచి యనుభవైకవేద్యము.

నాయికానాయక శతకమును రచించిన తోట విజయరాఘవ కవియును, లావణ్యశతకకర్త పోలిపెద్ది వేంకట్రాయకవియును, కలువాయి శతకమున శృంగారరసము నమితముగా నందిచ్చిన డబ్బీరు నరసకవియును, పార్థసారథి జానకమ్మ శతకములు రచించిన చెలికాని చెల్లయ్యమ్మయును సుస్మరణీయులు.

ఎటు లయినను నానావిధ విస్మరకవితాస్రవంతి మధ్యమ యుగ మున శతకములోఁ జక్కఁగ బలిసి యుండుటచేతను, కావ్యముల కన్న నా యుగములోని శతకములే సుప్రసిద్ధము లగుటచేతను, వేమన పురికొల్పిన శతకరచనాఘక్కు వృద్ధిపోక, అతివేగముగ ఫలించుటచేతను, శతకకవిత్వాది పటిమలు దూషణకావ్యాదులుగ మాఱుటచేతను, మధ్యయుగము శతకయుగ మన్న దూరము గానేరదు. ప్రభువులు పోషించినారు. శతకకవిత గొప్పదని, (చూ. [1]చింతలపల్లి వీరరాఘవకవి) కవులు పరిగణించినారు.

అయ్యెతావులలో నాయా కవులు కొందఱు పేర్కొనఁబడినారు. హ్రస్వశతకకవిత నేటి భావకవితకు పూర్వరంగ మైనది. అంతియేగాని వాస్తవ మరసిన హూణభాషాపఠనమే నేటి గీతములకు, నూహాగానములకు ప్రధాన తాత్కాలిక హేతువు.

(ప్రాకృతములోని ఛాయ లున్నంతమాత్రమున ప్రాకృతసంభూతము మనభాష యనుట పొసఁగదు. ఆంగ్లేయాంకృతు లున్నంతనే తెనుఁగింగ్లీషు నుండి జన్య మనుట పొసఁగునా?)

6. దక్షిణములోని యాంధ్రరాజ్య మొకపంక, విజయనగరరాజేంద్రు లొక ప్రక్క, మల్కిభరా మొక కెలన నాంధ్రభారతికి బాసటగా నిల్చిరి. ప్రభువుల పోషణ మింత విరివిగ నే యుగమునను లేదు. అనేకు లధికార మున నుండువారలు గూడ కావ్యముల రచించుటయు తార్కాణము.

---

1. శతకకవుల చరిత్ర.

7. విద్యానగరము, గోల్కొండ, మధుర, నంద్యాల, చంద్రగిరి వాఙ్మయరంగము లైనవి; ఉత్తరాంధ్రసీమలో బొత్తిగ నాంధ్రభాష సంచారము మానిన ట్లున్నది.

8. ఈయుగమున గుణదోషములు సమ్మిశ్రములు దోషములు ముందునకు మార్గదర్శకము లయ్యెను. మానవజీవిత పరిశీలనమున, నసామాన్యమైన నాటకేళపాకమును జూపినది. ఆ. భాషావిషయమున ననుపమానమైనను, ఏసుచరిత్రకథాసంవిధానమునను, "సంభాషణసమీచీనత" యందును నధమమైనది. అనుకరణము మంచి దనిపించినది. 3. "జాతీయములకు నిలయమై" నాటక సంప్రదాయమునకు కిరవైన ప్రభావతీప్రద్యుమ్నము ఔచితికి భంగము గల్గించినది. 4. ప్రబంధరచనపై ప్రజాభిమానము మెండగుటచే గుప్పెతెప్పలుగా నవియే పుట్టుదొడగినవి. 5. ద్వ్యర్థికావ్యములు శ్లేషకు దాసులై చినవి. పాండిత్యప్రకర్ష మొక గుణముగా బాటింపబడినది.

9. శ్రీకృష్ణదేవరాయల "భువనవిజయ" మహాసభ చిరస్మరణీయమైనది. (దానితో నారంభమైన ప్రబంధయుగమునకు సూరన్నను జక్రవర్తిగా గొందఱు పేరొక్కందురు. కావచ్చును. కావున నాతఁడు తిక్కన, పోతన, వేమనలతోఁ జేరఁదగినవాఁ డైనాఁడు) పై యుగములకు పాఱుగరికి సోమనాథ, నాచనసోమనాథ, శ్రీనాథులు కవిరాజులు అయినట్లే తెనాలి రామకృష్ణ "సరసకవితాసనాథుఁడు" కవిరాజుగాఁ బరిగణింపఁ దగినవాఁ డని నా యాశయము. (రామలింగ రామకృష్ణు లొక్కటియై గ్రంథము లన్నియు బయల్వడిన నీ యూహ స్థిరపడఁదగినదియే.) రాయలు దండనాథుఁడు. పెద్దన పురోహితుఁడు. భట్టు వంది. తిమ్మన మంత్రి. ఇక్కరు లితరులు.

10. పైయుగములోని కావ్యసరస్సు కట్టతెగి ప్రబంధనదియై యీ యుగమునఁ బారి సాధారణగ్రంథ సముప్రజలవిరసత్కారములతోఁ జేరి, భావియుగమున వెగటైనది.

11. ఈయుగమున ప్రభువు లనేకుల వైష్ణవ స్వీకారమునం జేసి గ్రంథములకు విశిష్టాద్వైత ప్రాధాన్యము గల్గినది. (చాళుక్యయుగమున వైదిక ధర్మము, కాకతీయమున వీరశైవము, రెడ్ల యుగమున సాధారణ శైవము, వైష్ణవభావములు వెలిగినవి) శైవముగూడ ఈ కాలమున నిరసింపబడలేదు. వైష్ణవులగు భట్టరు చిక్కాచార్యులు, కందాళప్ప, తాతాచార్య లనువారు ప్రసిద్ధ వైష్ణవాచార్యులు.

12. స్వకపోలకల్పనాప్రతిభ పింగళి సూరనార్యుని కవిత్వతరంగము లలో నొడ్డుం దాకినది.

శ్రీ:

ఆంధ్ర వాఙ్మయచరిత్ర సంగ్రహము

చతుర్థఖండము - అర్వాచీనకవిత్వము

(1651-1875)

మధ్యమయుగము (శతకము)

(1651 - 1800)

౧. సంఘచరిత్రము

1658 లో మొగలాయిసామ్రాజ్యమునకుఁ గడపటిచక్ర వర్తియగు నౌరంగజేబు పట్టాభిషిక్తుఁడయ్యెను. దక్షిణముఁగోఁ మిగిలిన మహమ్మదీయ రాజ్యములు విజాపురము గోలొఁకొండ అని తెలిసికొనియుంటిమి. ఇభరామని తర్వాత నతని కొడుకు, మనుమఁడు వరుసగా గోలొఁకొండను బాలించిరి. ఆమను మనికి మేనల్లుఁడు అబూహసఁ కుతుబ్షా యనఁబడు తానీషా రాజై 1658 నుండి 1687 వఱకుఁ బాలించెను. ఇతనితోఁ శివాజీ మైత్రి చేసెను. ఈ కాలమునఁనే శివాజీ శత్రసాలు లుపయించి విజృంభించిరి. తానీషాముఖ్యమంత్రియగు మాదన్నకు గోపన్న మేనల్లుఁడు. 1687 లో గోలొఁకొండ మొగలుల వశమయ్యెను. చాందుబీబీ ఇప్పుడే పాలించుచుండెను. ఆమె కాలమున అహమద్ నగరము పోయినది. విజాపురరాజ్యము 1686 లో నస్తమించెను. కాఁబట్టి 1700 వఱకు భరతఖండ వృంతయును

పూర్తిగా మొగలులమయమైనది. తర్వాత క్రమముగా మొగలు సామ్రాజ్యము క్షీణించి, యౌరంగజేబు తర్వాత వచ్చిన రాజుల పరంపరలోనివాడగు మహమ్మదుషా కాలములో చీలి తునుక లైనది. 1724 లో క్రొత్తహైదరాబాదు రాజ్యమును నిజాములుల్కు స్థాపించెను. 1754 ప్రాంతములకు మహారాష్ట్ర విజృంభణ ముచ్చవశ నందినది. 1803 లో నింగ్లీషువారికి మహారాష్ట్రులకుం బోరు జరిగి ఇంగ్లీషువారు విజయవంతులైరి. దక్షిణమున ఆర్కాటు నబాబు మొదలగువారు, నిజాము ప్రభృతులు సామంతులైరి. విక్టోరియా మహారాజ్ఞి కాలమున నీస్టిండియా ప్రభాతములో నుండి బ్రిటీషు సామ్రాజ్యభానుం డుదయించెను.

దక్షిణదేశములోని యాంధ్రరాజులు, నాయకులు 1750 పఱకుం బాలించిరి. తర్వాత వచ్చిన తురకరాజ్యము 1790 లో బ్రిటీషు సూర్యకాంతిలో లీనమై పోయినది. 1623, 1659 లలో పాలించిన మధురరాజును తిరుమల నాయకుని స్మరించినారము. ఆ తరువాత 1704 నఱకు నెవరు పాలించిరో![1] విజయవొక్కప్ప నాయకుని కుమార్తెను తిరుమల నాయకుఁడు వివాహమాడె నని తంజావూరు మహాలులోని రామపట్టాభిషేక చిత్రమును గాంచి యుంటి రక్షకభటులు చెప్పికఁట! 1659 - 1702 లో వొక్కనాథనాయకుఁ డను మధురరాజు తంజావూరు విజయరాఘవరాజును జంపెను. అట్లు చంపఁబడినది 1704-వ సంవత్సర మఁట. కృష్ణరాయల కాలములో నాగమనాయఁడు మధురను వశపఱచుకొన్న

1. దుర్మతి, మార్గశీర్ష సారస్వతానుబంధము, శ్రీకర్రి సత్యరాజుగారు.

చోళరాజును జయించెననియును, నతఁడే మధురకు రాజు కాఁగా రాయలు కోపించి నాగమనాయనికొడుకు విశ్వనాథుని పంపఁగా నతఁడు తండ్రిని ఖైదీగాఁ జేసె ననియును, తర్వాత విశ్వనాథ నాయకుని రాయలు రాజుగాఁ జేసె ననియును, విశ్వనాథుఁడే చోళరాజును జయించె ననియు, అచ్యుతరాయలు రాజ్యాభిషిక్తుఁడైన యనంతరము, తన భార్య యగు తిరుమలమ్మకు చెల్లెలగు మూర్తమ్మను పెండ్లాడిన చెవ్వప్పనాయకుని, చోళదేశమునకుఁ బ్రత్యేకనాథుఁడు లేనందున, రాజుగాఁ జేసె ననియు తంజావూరి యాంధ్రరాజుల చరిత్ర నుపపుచున్నది. ఆ చరిత్రయే తర్వాత పెదవీరప్పనాయకుఁడు పాలించెననియు, పిమ్మట వచ్చిన తిరుమలనాయకునికి తంజావూరి రాజపుత్రి భార్యయై యొకనాఁడేదో హాస్యముగా తన తండ్రినగరు తిరుమలనాయని నగరుకన్న బాగున్న దనఁగా నామెను మగఁడు పోషించి చంపె ననియు, తిరుమలరాయనికి మనుమఁడు రాజా చొక్కనాథ నాయనింగా రనియుఁ దేల్చినది. ఈ చొక్కనాథు నాత్మజుఁడే చొక్కలింగనాయకుఁడు. (?) ఇతనికొడుకు విజయరంగ చొక్కనాథుఁడు.

ఇఁక తంజావూరు కథను జూతము :— చెవ్వప్ప నాయని కొడుకు శ్రీరఘునాథరాయలు; అతనికుమారుఁడు శ్రీవిజయరాఘవరాయలు. ఈ విజయరాఘవరాయలు మహా భక్తుఁడై రంగేశునిఁ గొల్చుచు బ్రాహ్మణులకు నిరతాన్నప్రదాతయై యుండెను. తండ్రికొడుకు లిర్వురును భాషాపోషకులే. విజయరాఘవరాయలు తన కుమార్తెను చొక్కలింగనాయకున కియ్యనంచున నిర్వురకుఁ బోరు గల్గి సముఖము వేంకట

కృష్ణప్పనాయకుఁ డను మధురసేనాని తంజావూరును ముట్టడించి, విజయరాఘవుఁడు దేవధ్యానములో నుండ, పురిని గొల్లగొని రాజును సమాధానమునకుఁ బిల్చెను. సమాధాన మెయ్యక విజయరాఘవనాయఁడు కొమకు మన్నారుదేవునికోఁ గూక పోయి ఎమర్కొని కొమకు మఱియఁగా తానును బోరి నుఱిసి శ్రీరంగేశునిఁ జేరెను. హా! ఆ వృద్ధవీరుఁ డెట్లుండెనో! అంతఃపుర మగ్నిలోఁబడి నశించినది. మిగిలిన స్త్రీ బంగసుల పాపను వంశాంకురము నాలుగేండ్లది. ఆ పిల్లవానిని సాకిన వర్తకునిఁ జూచి సంగతి తెల్సిన నియోగి వెంకన్నచే, తంజావూరికి ప్రతినిధిగా చొక్కనాథునిచే నియమింపుఁబడి కాఁగా, అతని సనతితెమ్మఁబు అళగిరినాయఁడు ప్రేరేపింఁబడి తిరుగుఁబాటు చేసెను. అతనిపై బండెత్తి చొక్కనాథనాయకుఁడు వచ్చి యోషించెను. అళగిరన్న కోటలో డాఁగి శరణనెను. ఇంతలో వెంకన్న విజాపురముసుఁది షాహాజీకొమకు వెంకోజీని సైన్యమును వెంటఁ గొని వచ్చెను. చొక్కనాథుఁడు వెసఁ దిరిగెను. విజయరాఘవనాయని మృతికి ముంపు భూస్థాపితమైన ధనసహాయముచేత వెంకన్న చెంగమలదాసును రాజు నిల్పి, వెంకోజీకి లంచ మిచ్చి, తురకసర్దారులను శాంతిపఱిచెను. చెంగమలదాసు 14 సంవత్సరముల బాలుఁడు గాన తన దాది మాటలు వినె, దాదికి వలపు మగఁడైన నెట్టికే దళవర్తి ప్రధానిక మిచ్చెను. వెంకన్న యది సహింపక వెంకోజీకి దుర్బోధఁ జేసి, తన కుతంత్రముచే తంజావూరుని మహారాష్ట్రనాయకుఁడు వెంకోజీ కర్పించెను. (వెంకోజీ తండ్రి షాహాజీ ప్రథమపుత్రుఁడే శివాజీ యని యెల్లకుఁ

దెల్లంబ.) వెంకోజీ వెంకన్న యుక్తిసుడ డని వెళ్లగొట్టెను. ఆ 1634 తర్వాత తంజావూరును వెంకోజీయును, మన్నడు జయసింహవల్లభుడు, అతనివంశమువారును బాలించిరి. తంజావూరిలో ప్రతాపసింహుడు 1740-1765 వఱకుఁ బాలించెను. అతనికొడుకు తుళురాజేంద్రుడు 1765 - 1735 వఱకుఁ బాలించెను. ముద్దుపళని ప్రతాపసింహుని యుంపుటక త్తె యఁట. చెంగమలదాసు వంశమువారు చిన్న జాగీసుదారులై మధుర రాజుల ప్రాపులో బ్రదికిరి. తంజావూరునాయకరాజుల ధనము "విప్రులకూ కవులకూ" ఖర్చైనది. అళగిరన్నయు రసికుఁడై 'సత్యభామాసాంత్వనము' కృతి నందుకొన్నాఁడు. నాయక రాజుల "గుళ్లూ సరస్వతీ భాండారమూ మేడలూ" నిల్చి వారికీర్తిని స్మరించుచున్నవి. చెంగమలదాసుని కొడుకు విజయ రాఘవనాయఁడు. అతనికొడుకు విజయమన్నారప్ప. ఇతని చెల్లెలి చొక్కనాథుని (కుమారుని తర్వాత రాజ్యమునకు వచ్చిన) మనమఁడగు విజయరంగచొక్కనాథున కిచ్చి వివాహముచేసి బావ యిచ్చిన జాగీరు ననుభవించెను. విజయరంగ చొక్కనాథుఁడు 1704-1734 వఱకుఁ బాలించెను. 1750 తర్వాత తురకలు, 1790 పిమ్మట నాంగ్లేయులు వచ్చిరి.

ఈ పశ్చిమాంధ్రరాజుల కుద్దిగాఁ బేరొక్కనఁదగిన సంస్థానములు గొన్నియున్నవి. భాషాపోషకు లగు ప్రభువులను స్మరించుట మనకుఁ గర్తవ్యము గదా! పెద్దాపురసంస్థాన మీ విషయమునఁ బెద్దయే! వేణుతురుపల్లి విశ్వనాథకవిని, ఏనుఁగు వారిని వీరె పోషించిరి! [1]పెద్దాపుర రాజవంశమునకు చాగి

---

1. కవిచరిత్ర తృతీయభాగము.

పోతరాజు మూలపురుషుఁడు. 1230 సంవత్సరమున నితఁడు వత్సవాయనగోత్రమును నిర్మించినందున నితనివంశమువారికి వత్స వాయనామము వచ్చినది. ముప్పి తిమ్మరాజుగారు పెద్దాపుర సంస్థానమును సంపాదించి 1555 - 1600 వఱకుఁ బాలించిరి. ఇతఁడు విశ్వనాథుని వేషధర్మప్రబంధమునకు భర్త. రాయన రాజు 1610 వఱకు పాలించి హరిభక్తిసుధోదయమును రచిం పించెను. సార్వభౌమ తిమ్మరాజు 1614 వఱకుఁ బాలించి యేసుఁగు లక్ష్మనాకని కృష్ణరాయవీరిణయమును కృతి వడసెను. ఇతని తమ్ముఁడు రాయపరాజు 1714 వఱకు నుండెను. రాయపరాజు తండ్రి బలభద్రరాజు కవియు, రామశతకకర్తయు, కిరాతార్జు నీయ భర్తయునై వెలసెను. ఇతని మనుమఁడు శ్రీరాయ జగ పతిరాజు 1750 ఆనందగజపతిచే రణనిహతుఁడయ్యెను. ఆతని కుమారుఁడు తిమ్మజగపతి 1779 లో పరమపదించెను. ఇతనికి పూర్వోక్తలక్ష్మనాకనకి పౌత్రుఁడైన లక్ష్మనాకని, సుభాషితరత్నా వళికి కర్త, యాస్థానకవియునై యుండెను. పెద్దాపురమును బోధనదియు, "నాంధ్రక్షత్రియుల" కాదిపీఠ మనఁబడినదెనుఁ నగు పూసపాటి యాస్థానము సుప్రసిద్ధము. పూసపాటివారు సూర్యవంశజుఁడైన మాధవవర్మసంతతివారు. 1652 సంవత్స రములో రఘునాథరాజు భోగవరపు తాలూకాను పాలించెను. పూసపాటివాసము పూసపాటిపేరఁ దెచ్చిపెట్టినది. కొండకు సీతారామరాజుగారు విక్రమనరసింహుఁడై కళింగరాజని కీర్తి గనియె. ఇతనికొమారుకు సుప్రసిద్ధుఁడగు విజయరామరాజు, మన్నెసుల్తానై 1712 లో విజయనగరకోటకు శంకుస్థాపనఁ జేసెను. 1753 లో కొండపల్లి, రాజమండ్రి సర్కా-

రుల ఫ్రెంచివారి కిచ్చెను. జాఫరల్లీని (శ్రీకాకుళనబాబు) వీడి, ఫ్రెంచివారిమైత్రి పాటించి, వారిని బుస్సీ సేనాని క్రింద బొబ్బిలి మీదికిఁ బురికొల్పి, తాను తాండ్ర పాపయ్యచే 1757 లో నిహతుఁ డయ్యెను. తదనంతరము నతని పిత్రేవ్యపుత్రుఁడు డానంవగజ పతి రాజై యాంగ్లేయులతో మైత్రిచేసి ఫ్రెంచివారిని వెడల నడపఁ యత్నించెను. కన్నులు పోఁ సాయముచే ఫ్రెంచి వారినిఁ దోలి బందరును వశము చేసికొనెను. కాని, తాను క్రొత్తగా జయించిన సొమ్మున కాసపడక తన రాజ్యమును దాను నిలుపుకొనెను. (1759 సమయమునసే నిజాము సలాబత్తు జంగు ఇంగ్లీషువారికి సర్కారులను, కొండవీడును వదలెను.) వెనువెంటనే చనిపోయెను. బొబ్బిలి యుద్ధనిహతుఁడైన విజయరామరాజు పత్ని వేంకటపతి రాజును, జ్ఞాతి పుత్రుని పెంచుకొనెను. ఆ దత్తపుత్రుఁడే రెండవ విజయరామ రాజు. ఈ విజయరామరాజు (పెద్దాపురమున నాకాలమునసే యున్న తిమ్మజగపతినలెనే) బాలుఁడైనందున సవతి యన్న యగు సీతారామరాజు మంత్రిగా నుండి రాజ్యపాలనఁ జేసెను. ఈ సీతారామరాజొక యద్వితీయపురుషుఁడు. పుత్ర మును మెఱయించి తనరాజ్యమును స్వతంత్ర రాష్ట్రముగ నేలిన ఘనుఁడు. ఈ ఘనతలో నన్యాయపరరాజ్యాక్రమణమును, ప్రజాసంక్షోభమును గలసి క్రౌర్యముగఁ బరిణమించిన వని యడీవము సూరకవి రామలింగేశ శతకము సాక్ష్యమిచ్చు చున్నది. ఇతఁడు తుదకు కంపెనీవారిచే నుఁ కారవేతనము గొని సింహాచలముఁ జేరెను. ఇతని దుష్పరిపాలసమునకు ఫలముగా నిక్షేప ఋణము గల్గి విజయరామరాజుగారిని బంధనమక్కు

బోవునట్లు కంపెనీ యాజ్ఞాపించెను. ఆతఁ డట్లుపోక పద్మనాభము పద్ద నిలిచిపోయెను.

ఇతని బంధువులు రాచవాసి బాసట యైరి. వీ రందఱు ముప్పావుగంట పోరి, ఇంగ్లీషువారిచే నిహతు లైరి. రెండవ విజయరామరాజుగా రి ట్లు స్వామిక్షత్రియ వీరమరణము నొందగా నతని కొడుకునకు నారాయణబాబునకు 1807-వ సంవత్సరమున నప్పు లన్నియు దీర్చి కంపెనీ మరల రాజ్య మిచ్చినది. వీరిపుత్రపౌత్రులు విజయరామగజపతియు, నానంద గజపతిగాను మహారాజ బిరుదముతో నర్ధిల్లి సభ్యశస్సు సంపాదించిరి. అటులనే దాట్లవారు, జంపెనవారు, పెనుమచ్చ వారు, మంథెనవారు, మంచపాటివారు, దంతలూరివారు, తునివారు, పెదగలిత్రుట్లువారు మున్నగువారు విజయనగర, పెద్దాపురములతో పాటు ఆంధ్రక్షత్రియవిద్వత్ప్రభుపరంపర కెక్కినవారున్నారు.

బొబ్బిలిసంస్థానకుఁడు పెద్దారాయనింగారు గొప్ప వాఁడు. రంగారావని ఇతని బిరుదు. బుస్సీ యను ఫ్రెంచి నాయకుఁడు విజయనగరరాజుతోఁ జేసిన యొడంబడిక తనకు మంచిది గా దని యెఱింగి దానిని భంగపఱుప యత్నించెను. విధి వేఱైనది. రాజమండ్రిలో బుస్సీ నిలఁడు చూడలేదు. బొబ్బిలిని శత్రువులు ముట్టడించిరి. వధూశేషసంహార మెప్పటి యట్ల జరిగినది. రంగారావుగారు వీరస్వర్గమునకుఁ బోయిరి. అతనిభటు లొక్కరును పాఱిపోక వీరమూర్తులై పోరి మరణించిరి. ఈ బొబ్బిలియుద్ధము నాంధ్రు లెల్లరును విని పరవశులు గాఁ దగినదియే! బొబ్బిరాజుల కథ 1794 వఱకు

దురవృష్టమే. ఆపైని ఇంగ్లీషువారు తత్సంతతివారికి రాజ్య మప్పగించిరి. పద్మనాయకవంశజుఁడు నెూరుఁడు వెలమదొరయు నగు రంగారావును, పిఠాపుర వేంకటగిరిరాజకుటుంబములు నొకవంశమునకే చేరినవి. వేంకటగిరి పిఠాపురము లిప్పటికిని భాషాసేవను జేయుచునే యున్నవి. నూజీవీడు, జటప్రోలు మొదలగు నితర పద్మనాయకసంస్థానము లెన్నియో గ్రంథకర్తల కాశ్రయము నొసంగి ధన్యము లైనవి. వీరితోఁ జేర్చి పండిత సన్మానమును గావించిన గద్వాల, కార్వేటినగర, కాళహస్తి ప్రభువులును వంచనార్హులు.[1] నెలుగోటివారి మూలపురుషుఁడగు చెవిరెడ్డిగాథయు, సర్వజ్ఞసింగమనీడను ప్రసాదాదిత్యనాయఁడును విష్ణుమాయావిలాసకృతిపతి శ్రీ వెంకయాచమనాయఁడును సుప్రసిద్ధులు.

మెసూరు రాజులు గూడ స్మరణీయులు. వీరి దళవాయు లుగా నున్నకళుపె వీరరాజు, నతనికొడుకు నంజరాజును, చిక్క దేవరాయలును, చామరాజ పుత్రుఁడగు కృష్ణభూపతియును భాషాపోషకులు. నుదుటిపాటి కవుల కాశ్రయు లైన తొండమానురాజులు పుటకోటపతులు పేర్కొనఁదగినవారు. డూప్లే వగ్గలు నున్న ద్విభాషి ఆనందరంగంపిళ్లై కూడ కృతుల నందుకొనెనఁట! ఇటనే ననపాలపురాధిపతి యగు రాయరఘు నాథుఁడును, నేలము కృష్ణమనాయఁడును, ఇంక నట్టివా రందఱును స్మరింపఁబడవలసినవారు. శ్రీవాసిరెడ్డి వేంకటాద్రి నాయఁడు పేర్కొనఁదగినవాఁడు. ఇతని యాశ్రితుఁడుభయభాషావేదియు, కవియు, నభినవకాళిదాస బిరు

1. వీరివంశచరిత్రలు సమయమునకుఁ జిక్కనందున వ్రాయఁబడలేదు.

దాంకితుఁడనైన ములుఁగు పాపయారాధ్యకవి గీర్వాణమున పకాపణీ మాహాత్మ్యాదులను, 1760 తెలుఁగులో దేవీభాగవ తాదులను, అచ్చ తెలుఁగులో "స్వరమధురము" వ్రాసిన దొడ్డకవి. ఇతని కవిత ప్రౌఢమైనది. సుశ్లేష్మాని యందుము.

3. వాఙ్మయచరిత్ర

శ్రీకృష్ణదేవరాయలవంటి శ్రీరాజరాజ పరమేశ్వరులు లేరు. దేశమంతటను చిన్న జమీందారీ లేర్పడినవి. వీరు ఫ్రెంచి ఇంగ్లీషువారి సాహాయ్యమును గొని పరస్పరము పోరాడి క్షీణించిరి. కాఁబట్టి ఇది మధ్యమ యుగ మైనది. గ్రంథము లన్నియు నసుసృతులును, లేకున్న భాషాంతరీ కృతులును, లేకున్న ప్రజాశయాన్నత్యమును సరకుగొనక ప్రజాజీవితములోని యల్పతను ప్రతిబింబించిన ప్రబంధములును నగుటచే చారిత్రకముగనే కాక వాఙ్మయసిషయమునను [1]మధ్యమమే యైనది. అర్థవంతమైన పాండిత్య ప్రకటనమునఁ గూడ పూర్వికులతోఁ దులఁదూఁగునట్టి బాలసరస్వతులు చాలలేమి సాహితీదక్షతయందును మధ్యమమే యైనది. క్రొత్తపథము లొక్కటియుఁ ద్రొక్కఁబడ లేదు. వృద్ధి నొందిన వచనకావ్యములలో నాధునిక ప్రౌఢిమ యింకను బట్టలేదు. కాన గద్యవిషయమునను గూడ మధ్యమమేయైనది. ఎటు చూచినను ఈయుగమునకు మధ్యమయుగ మను పేరు సార్థకముగ నున్న ట్లున్నది. [2]చూడఁగా శతక గేయకవితలు ముఖ్యములు.

---

1. దీనిని మధ్యమయుగ మని తొల్త వ్రాసినది శ్రీ ఆంధ్ర శేషగిరి రావుగారు. కాని, వారిభావము వేఱు. వా రాంధ్రవాఙ్మయమును భాషాం తరీకరణ యుగమని, ప్రబంధయుగ మని, మధ్యమయుగ మసి కవిచరిత్రకారుని ఆదిమధ్యఆధునిక కవుల విభాగము నించుమించుగా నసుసరించిరి. (14-వ ఉగాదిసంచిక).

2. గోపన్న త్యాగరాజులగుఱించి ముందు చర్చింతము.

ఈ కాలపు వాఙ్మయమును దడవుటలో 1. ప్రబంధకవు లని, 2. లాక్షణికకవు లని, 3. శాస్త్రకవులని, 4. ఆంధ్రీకరణకవు లని, 5. మోహశృంగార కావ్యకవు లని, 6. ద్వ్యర్థికావ్యకవు లని, 7. శతకగేయదండకకవు లని, 8. గద్యకవు లని, 9. నాటకకవు లని తొమ్మిది భాగములుగ కవులను విభజింప నగును. మొదటి యీడు భాగములను నొక (ప్రథమ) సరణి గాను, గద్యనాటక కవుల నొక (ద్వితీయ) సరణిగాను గణించుట లెస్స.

ప్రథమసరణి

1. ప్రబంధకవులు.

1. కాలమునను గ్రంథబాహుళ్యమునను ప్రథముఁడగు కూచిమంచి తిమ్మకవి, పిఠాపురము జమీందారిలోని కందరాడకు కరణము, అద్వైత మతస్థుఁడు. ఇతఁడు వ్రాసిన గ్రంథములు-రుక్మిణీపరిణయంబును, సింహాచల మాహాత్మ్యము, నీలాసుందరీపరిణయము, రాజశేఖరవిలాసము, అచ్చతెనుఁగు రామాయణము, సారంగధరచరిత్ర, సాగరసంగమాహాత్మ్యము, రసికజనమనోభిరామము, లక్షణసారసంగ్రహము, సర్వపురక్షేత్రమాహాత్మ్యము, శతకములు, దండకములు. శివలీలావిలాస సమితి యను నది కడపటి గ్రంథము.

ఇతఁడు 1756 వఱకు నుండినవాఁడు. ఇతనికి రావు మాధవభూపతి కవిసార్వభౌమ బిరుద మిచ్చెనఁట. ఈ కవి ప్రాశస్త్యము నిశ్చయపూర్వకవులతోఁ బోల్చుట యాచారము. తత్త్వ మరయఁగా నితఁడు ప్రబంధయుగములోని పోక లన్నియు ననుసరించెను. మాహాత్మ్యము, శతకము, అచ్చతెనుఁగుకబ్బములు, శృంగారప్రబంధము నను తెగల నన్నిటినిఁ బ్రయత్నించెను. పూర్వకవు లొక్కొక్కదాని యవ్యమించి కృతార్థులైరి. ఇతఁడన్నిటను కృతార్థుఁడై మొత్తముమీఁద గ్రంథబాహుళ్యముచే ప్రబంధయుగకవుల

వర్ణమునకుఁ జేసినవాఁడయ్యెను. రసికజనమనోభిరామము నలుపుపూఁతపూసిన వసుచరిత్రను ప్రతిబింబించిన యద్దము. ఇతని నీలాసుందరీపరిణయము, కుమ్మటేశ్వరశతకము నాపృష్టి కిత్తని రత్నము లనిపించెడు. అచ్చతెలుఁగు రామాయణ మొకతీరున బాగున్నది. ఇతని ధార లలితప్రసాదమధురము. నిరర్గళ మయ్యును శాంతముగా ప్రవహించును. లక్షణసారసంగ్రహములోఁ గొన్ని నూతనవిషయములఁ గూర్చినాఁడు. పోతన్నకున్న కళంకమును మాన్పినాఁడు. ఈ లక్షణగ్రంథములో నాంధ్రనామసంగ్రహకర్త యగు పైఁడిపాటి లక్ష్మ్మయ్యను, కన్నప్పచరిత్రను వ్రాసిన కంచిరాజును, ద్విపద రుక్మాంగదచరిత్ర వ్రాసిన రామయ భాస్కరుని ఇంకను గొందఱిఁ దేర్కొని కవ్వలనామముల నైనఁ దెలియఁజేసినాఁడు ఒట్టునకు. ఇతనిని రసవత్కవి యనియును, లక్షణ విమర్శకుఁ డనియును దేర్కొనవచ్చును.

2. తిమ్మ "కవి సార్వభౌముని" కుమ్మఁడు జగ్గకవి. ఇతని చంద్రరేఖా విలాస మనునది తెలుఁగులోని గొప్ప దూషణకావ్యము. అది యొక లరగతిరచ నకుఁ బరిణామము గాన నవశ్యస్మరణీయమే. శ్రీనాథ భీమకవిముఖ్యులు తిట్టుకవిలకు నాద్యులు. ఇతరగ్రంథముల నన్నిట మనోహర మైనది సుభద్రాపరిణయము. ఇతని మూఁడవ ముఖ్య గ్రంథము సోమదేవరాజీయము. ఇది చరిత్రకావ్యము. కాసె సర్వప్ప ద్విపద ననుసరించి చేయఁబడెను. ఇతని శైలి యమకాది శబ్దాలంకార సుభగమై "రాజన్యసభాస్ఫూటనిరా ఘాటనటచ్చాటుకవిత్వాంక" మును వెలయించుచు నింపుగా నున్నది.

3. వీరిద్దరివలె బహుగ్రంథకర్త యగువాఁడే యఁగులక్ష్మణకవి. ఇతని రామవిలాసప్రబంధము, సుభాషితరత్నావళి యను నాంధ్రకృతులు ప్రసిద్ధములు. సుభాషితరత్నావళి నెందఱో తెల్గించినవా రున్నను నింత మనోహరముగ యథామూలప్రౌఢముగ రచించినవారు లేరు. ఇతని శైలి సందర్భసముచితమై, రసాస్పదముగ సాహితీపటిమ గొదువపడక రమణీ.

'యప్పై యున్న రామవిలాసము పఠనీయముగా నున్నది. ఇతని తాతము పెద్దాపురాధీశు నాశ్రితుని ముండే విని యుంటిమి.

4. పోచిరాజు వీరన్నయు, కృష్ణార్జునసంవాదము, పంచకావ్యములు, మార్కండేయచరితము, ఆనందలహరి, సౌందర్యలహరి, ముక్తదేవుకథ మున్నగునవి రచించి బహుగ్రంథకర్త యైనవాడు. ఇందు భల్లాణచరిత్ర ముచ్చికులస్థుడగు దాము మొగ్గన్న కంకితము. అన్వయసౌలభ్యము లాలిత్యము గలదై అలంకారములు గల్గి ఇతని కృతులు నిర్దుష్టములుగా నున్నవి.

5. బహుగ్రంథకర్తలై ప్రబంధకర్త లగువారి జాబితకుం జేర్పందగిన వాడు అడిదము సూరకవి; బాల భాస్కరకవి కొడుకు ఆంధ్రనామశేషము, కవిసంశయవిచ్ఛేదము, ఆంధ్రచంద్రాలోకము వ్రాసిన లాక్షణికుడు. ఇతని కవిజనరంజనము (చంద్రమతీపరిణయము) మూడాశ్వాసముల గ్రంథమై నను "మూర్తికన్న కీర్తి గొప్ప" యను లోకోక్తి ననుసరించి "పిల్లవసు చరిత్ర" మను ఖ్యాతిం గడించినది. గొప్ప పండితుడు 'కదలు మిట మాని దివిజ గంగాభవాని' యను నిట్టని చాటువులు * వినం నింపుగ నున్నవి. కూచి మంచి తిమ్మకవిసార్వభౌమున కితఁ డుద్దియన్నఁ దప్పు గానేరదు.

6. సూరకవితో సరిగాఁ గూర్చుండఁ దగినవాఁడు కాకమాని మూర్తి పాంచాలీపరిణయము, రాజవాహనవిజయము అను ప్రబంధములకుఁ గర్త. నిరర్గళధారావేగముతో, శబ్దాలంకారవైచిత్ర్యములతో రసవంతమై ప్రబంధయుగకవుల కీడగు [1] పదప్రయోగములతో నిట్టని కవనము సొంపు నింపినది.

7. సుప్రసిద్ధుడై 'కవిరాజమనోరంజనము (పురూరవశ్చరిత్ర)' అని రుద్ధచరిత్రము వ్రాసిన కవివరేణ్యుఁడు కసుపర్తి అబ్బయామాత్యుఁడు. సంగీతమునందును నిట్టిం డసమానుఁడై, వసుచరిత్రకుఁ దర్వాత నంతటి గ్రంథ మును రచించి ధన్యుఁ డయ్యెను.

---

* ఈ చాటువులను రచించినవాఁడు సూరకవి కాఁడు.

1. చింతలపూఁడి శేషగిరిరావుగారు, 16-వ ఉగాదిసంచిక.

"మలయజగంధి తాళపరిమాణమనోహరరాగగీతికా
కల నినదంబు జంత్రమున గాత్రమునం జెలఁగింపు నింపుచే
శిలలు ద్రవించె చిత్రములు జీవకళ ల్గరియించె దారువుల్
పొలుపుగ నంకురించె మృగముల్ మదిఁబొక్కువహించె నెంతయున్."

అను పద్యమును నిట్టని పద్యములకడఁ బ్రయుక్తము గాఁదగినది. తీఁగవలె మృదువుగా సాగి, యాటంకములు లేక మృదువ్రలగు పదములతోఁ బొందు పడి యత్యైసందర్భముల కనువగు రీతులతోఁ బెరిఁగి సుభావములోఁ బూచి, ప్రౌఢమై పరిమళించిన యీత్రని కవిరాజమనోరంజనకృతి నుత్యర్హము. "కవిశఁజెప్పి హరికి నర్పింపఁదగున్" అని నుడివిన ధీరుఁడు,

'ఇప్పగల్గిన దిద్దుఁడీ యెప్పుగా' నన్న వినయశీలుఁడు.
'రసదీపకకావ్యకళారహస్యముల్' దెలిసిన ప్రౌఢ.

ఇందలి కథ పురూరవుదిగ్విజయమును విన్న యూర్వశి యిత్రనిపై మరులు గొని, మైత్రావరుణుల తపంబుఁ జెఱుపఁ జనుదెంచి వారిచే శప్తయై, మాని సియై, పురూరవుని పెండ్లాడుటయు, వివాహాదిని జేసిన విగ్రహస్పర్శనాది సమయములు భగ్నములై యూర్వశిని వీడిపోఁగా నామెకై ప్రయత్నించి దేవత లిచ్చిన యగ్నిస్థాలి నొల్లక,కడకుఁ దనయూరిని పురూరవుండు బడయుట వర్ణితము. సందర్భానుసారముగ శ్రాయమాణమైన యిలాకన్యా, తారాశశాంకోర్వశీ పూర్వజన్మాద్యుపకథాజాలములతోఁగూడి యిది యున్నది. ప్రగమా శ్వాసమనావశ్యకమే మో! కథాసంవిధానమున లోపములు గల్గినవి గాని, యవి పురాణవస్తువును సంస్కరింపని కతంబున జనించినవి. ఇతఁడు పోషించినవి, తలంపుగొన్నవి శృంగారవీరరసములు. శృంగారను మేరదాటి మోహశృంగార మనఁబడినది. భావసంపద, డౌచితి పోయి యంగాంగదృష్టియే మిగులుట మోహమునకు లక్షణము. ఆ శృంగార మీ యుగమున ప్రత్యేకసారస్వత మైనది; ఆయుగ మితనియందుఁ బ్రతిఫలించక తప్పినది కాదు. గర్భిణీ ప్రసవా

నంతర సంభోగములు విస్తృతములు. ఇది దోషమా! అనుచిత మనిమాత్ర మన వచ్చును, సంభాషణవైఖరి సమంజసముగ నున్నది. పాత్రపోషణ సామాన్యము. ఇందరి శుకమిథునము శ్రీనాథసూనలు పోషించినట్టి పక్షియుగ మున బోలియుండలేదు. అంత్యానుప్రాసములను జాల పాటించెను. శ్రీనాథ, పెద్దనల కనుకృతులు గొన్ని దొరలినవి. 'మృదుగూఢపాకరసబంధుర కావ్య వచస్సనుంబు' లైన యిటని వాగ్విన్యాసములను, 'అభినవాలంకరణార్థ సూచనల మనోవీథులం జొనుపంగల్గిన' రసజ్ఞులు మెచ్చినారు. బంధగర్భశ్లేషకవితల మెఱయించినాఁడు. జాతీయములు దొంతరలు దొంతరలుగా బడినవి. సాము ద్రిక వైద్యజ్యోతిషములఁ బనకుఁ గల విజ్ఞానమును సూచించెను. ధారాళ మైన యీతని మంజులతా మహానీయకవితాశాఖ యీ యుగమున నవభావ శోభ వహించిన దని యనవచ్చును.

8. రోసనూరి వెంకటపతి విష్ణుమాయావిలాసమును,

9. పైడిమఱ్ఱి వేంకటపతి ప్రౌఢమై రసవంతమై, పూర్వకవుల రచనలను బోలి హృదయాహ్లాదకరముగా నున్న చంద్రాంగదచరిత్ర మనెడి యీ తొలికావ్యముల ప్రబంధమును,

10. వెలఁగపూఁడి కృష్ణయ్య భానుమద్విజయ మనెడి యీదాశ్వాసముల కృతిని, మాలతీమాధవీయ గౌళికాశాస్త్రాదులను,

11. కుందుర్తి వేంకటాచలపతి మిత్రవిందాపరిణయమును,

12. ధూర్జటి వేంకటరాయకవి రత్నావళీపరిణయమును,

13. ఆతని తండ్రి లింగకవి కాళహస్తిమాహాత్మ్యమును,

14. దిట్టకవి నారాయణకవి వీరరసమును సోమయాజిభంగి పోషించి రంగరాయచరిత్ర మను బొబ్బెకథాప్రబంధమును,

15. చింతకుంట కోదండరామకవి సునందాపరిణయ నామాంతర ప్రతీప చరిత్రమును,

16. కైప మాయనకవి యుషాకల్యాణము,

17. వెలిదండ్ల వేంకటపతి రాధామాధవ సంవాదమును,

18. పట్టమెట్ట సరస్వతిసోమయాజి పృథుచరిత్రమును శబ్దాలంకార భూయిష్ఠమును హృదయరంజనము నగు శైలిచే మించినదానిని,

19. మల్లవరపు వాలేశ్వరుఁడు భల్లాణచరిత్రమును,

20. రేచర్ల మాధవరాయకవి యను పద్మనాయక కులజుఁడగు రాజు శ్లాఘాపాత్రమగు చంద్రికాపరిణయ మను ప్రబంధమును,

21. చింతపల్లి వీరరాఘవకవి మధురవాణీవిలాసమును,

22. గణపవరపు వేంకటకవి శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాస మను విచిత్రాది చతుర్విధచిత్ర కవితా పాండిత్య ప్రకటనా ధురంధర మైన యేకాశ్వాసప్రబంధమును,

23. గుడారు వేంకటదాసకవి బలరామచరిత్రమును,

24. కాకునూరి కృష్ణయ్య యిందుమతీపరిణయమును,

25. వైష్ణవ వేంకటాచార్యుడు భద్రరాజపుత్త్రచరిత్ర మను నూతన కథావిలసితంబగు గ్రంథమును,

26. రేవణూరి వేంకటాచార్యుఁడు శకుంతలాపరిణయంబును,

27. వీణెము లక్ష్మీపతి యభిమన్యుపరిణయంబును,

28. వేమనారాధ్యుల సంగమేశ్వరారాధ్యులు సుప్రసిద్ధుఁ డగు వాసిరెడ్డి వేంకటాద్రినాయుని సోదరపుత్త్రుఁ డగు చంద్రమౌళినాయని కంకితంబుగా నహల్యాసంక్రందనవిలాసమును,

29. కృష్ణకవి ప్రౌఢకవిత్వమును గ్రంథచౌర్యముతో వెలయించి, దాక్షిణాత్యు లిసని కృతిని పిల్లవసుచరిత్ర యని నుతించునట్లుగా శకుంతలా పరిణయంబును,

30. వల్లూరి నరసింహకవి చిన్న చిన్న పదముల యతుకులు ముద్దులు గురియ నాగ్నజిత్తీపరిణయమును,

31. చేతపూఁడి కృష్ణయ్య సరసశయ్యతో జానకీరాఘవపండిత మనోభిరామములను,

32. బసవరాజు నాగేంద్రకవి ఆనందసుందరచాతుర్యవిలాసమును,

33. కోటీశ్వరుఁడు భోజకన్యాపరిణయమును,

34. ముప్పిరాల సుబ్బరాయకవి కృష్ణాభ్యుదయమును,

35. ప్రయాగ కామేశ్వరకవి "తోయజసాయక! దండ నిల్చి కోదండము డించి నూచెలికి దండము పెట్టుము రెండు కన్నులఁ, నిండిన నీరు దోయిటను నించి శపించు" నని రసవచ్చిత్రకవిత్వ మల్లనేర్పు, 'గోపాల లీలా సుధాలహరి'ని,

36. రామనామాత్యుఁడు గయోపాఖ్యానమును,

37. పోచన శబ్దాలంకార సుశ్రావ్యశైలీమధురిమతో చంద్రాభ్యుదయమును.

38. గట్టు ప్రభువు కుచేలోపాఖ్యానమును, సురాభాండేశ్వరమును,

39. తక్కెళ్ళపాటి లింగన్న మదనమోహినీవిలాస, సూర్యతనయాపరిణయోత్తరహరిశ్చంద్రకథ లనువానిని,

40. బొపనామాత్యుఁడు (సెనుపల్లె) సీతావిజయ మను నేకాశ్వాస ప్రబంధమును రచించిరి.

41. కొట్ర వేంకటేశ్వరుకవి యడిదము సూరనవలన బాలకవి యను బిరుదొంది "విమలాంగపరిణయ" మను మాంధాతృకథను వ్రాసెను. ఇతఁడు "శబ్దాలంకారకోశమున కధిపతి" యనఁ బ్రసి.

2. లాక్షణికకవులు

కూచిమంచి తిమ్మకవియు, సూరకవియు, గణపవరపు వేంకటకవియుఁ జేరొక్కనఁబడిరి.

42. నుదురుపాటి వేంకనార్యుఁడు "ఆంధ్రభాషార్ణవ" నిఘంటు వును రచించెను. దీనితో సమానమైన యచ్చతెనుఁగు నిఘంటువు మఱి యొకటి లేదు.

43. కస్తూరి రంగకవి లక్షణచూడామణి యను రంగరాట్ఛందమును, దివ్యమగు మంజులవాగ్ఘాటితో కృష్ణార్జునసంవాద కావ్యమును రచించెను.

44. వెణుతుర్ల వడ్డికవి శృంగారరసాలవాల మను మూఁడాశ్వాస ముల యలంకారశాస్త్రమును రసవంతముగా రచించిన ప్రథమశాఖాబ్రాహ్మ ణుఁడు; రామభక్తుఁడు.

45. కటికినేని రామయకవి కువలయానంద మను నలంకారగ్రంథ మును, కువలయానందప్రకాశమను పేరఁ దెనిఁగించెను. ఇతఁడు పద్మనాయ కుల కులమువాఁడు.

3. శాస్త్రకవులు

46. వెణుతురుపల్లి విశ్వనాథకవి శేషధర్మమును పద్యకావ్యముగా రచించెను.

47. కొడిచర్ల శ్రీనివాసకవి శేషధర్మరత్నాకర కర్త; ఇతనిది ప్రౌఢ కవిత్వము.

48. కానాల నరసింహకవి శేషధర్మమును రచించెను.

49. తామరపల్లి తిమ్మయ్యకూడ శేషధర్మమును రచించెను.

ఇట్లు నలువురు తెనిఁగించిన శేషధర్మము హరివంశములోనిది.

50. అయ్యలరాజు అయ్యలభాస్కరకవు లిరువురును రెట్టమత మను కన్నడ గ్రంథమును తెన్గించిరి.

51. వేమగుంట దత్తోజీపండితుఁడు భగవద్గీతా యోగశాస్త్రమును వృత్తములలోఁ దెనిఁగించెను.

52. అధికవృత్తములలో గీతాశాస్త్రమును మాధవమంత్రియుఁ దెనుఁగుబాసలోనికి దించెను.

53. భారత భాగవతోత్తరరామాయణములవలె పల్లెటూళ్లకును వ్యాపిం చినదియు, హృద్యానవద్యశైలి ప్రాశస్త్యము నొందినదియు నగు వేదాంత గ్రంథ మాశ్వాసత్రయాత్మక మగు సీతారామాంజనేయ మను సత్కృతికి కర్త పరశురామపంతుల లింగమూర్తి.

54. ఇతని కుమారుఁడు రామమూర్తి శుకచరిత్ర మను వేదాంత గ్రంథము రచించెను. వేదాంతమైనను కావ్యరూప మిందు పరిస్ఫుటమై నది. కవి, "ఘనులంపాలఁ దీరరసాలజాలముల నేలా డోలలఁ గేళీలీలల నాట ల్గొనియాడు నప్సరోలలనా రత్నములఁ" దలంపునకుఁ గొనివచ్చు చున్నాఁడు.

55. వివేకసింధువును వేగినాఁటి కొండనార్యుఁడు వచనముగాఁ పద్యముగా మార్చెను.

56. జీవప్రబోధ మను నుత్తమకృతిని వాసుదేవయోగి సంతరించెను.

[జ్యోతిష రత్నాకరకర్త చరిగొండ హోన్నయ యెప్పటివాఁడో?]

4. ఆంధ్రీకరణకవులు

57. దెందులూరి లింగనారాధ్యుని [కూచిమంచి తిమ్మకవివలెనే] శిష్యుఁడైన వక్కలంక వీరభద్రకవి సుబంధుకవి వాసవదత్తను, కాళిదాసు కుమారసంభవమును, వాసవదత్తాపరిణయము, గౌరీకళ్యాణము నను పేర్లతో తెన్నించెను. మొదటిది పీఠికాపురాధీశ్వర రావు మాధవరాయనింగాని కంకిత మైనది. ఇతఁడసమాన సాహిత్యప్రౌఢి గలవాఁడని, సమకాలికులు తిమ్మ కవిని వీడి యితనినిఁ బొగడి యున్నిచాటుచున్నది. పూర్వయుగాంధ్ర కరణకర్తల కవిత్వపటిమయు, నిరాఘాటధాటియు నితనియందు వెలసినవి.

58. పట్టమట్ట సోమనాథకవి స్కాందపురాణములోని సూతసంహితను తెనిగించెను.

59. కోడూరి వేంకటాచలకవి యీ పురాణములోని శివరహస్యఖండమును తెనిగించెను.

60. ధర్మఖండమును ఈదురుపల్లె భవానీశంకరుడు తెనిగించెను.

61. వీరభద్రకవినిబోలి రఘువంశమహాకావ్యము నవుడూరి కిచ్చయ్య పది యాశ్వాసములుగా రచించెను.

62. భారవికృత కిరాతార్జునీయమును గోపాలుని సింగయ్య యయి దాశ్వాసములుగా భాషాంతరీకరించెను.

63. భానుమిశ్రవిరచితమైన రసమంజరిని శృంగారసమంజరి యను పేర గుడిపాటి కోదండపతి మూడు గుచ్ఛములుగా తెనిగించెను.

64. జయదేవగీతగోవిందమును రాధాకృష్ణవిలాస మనుపేర కృష్ణదాసకవి మూడాశ్వాసముల కావ్యనుగా నాంధ్రీకరించెను.

65-66. క్రైస్తవ వేదాంతగ్రంథములను మంగళగిరి ఆనందకవి వేదాంత రసాయన మనుపేరను, సర్వేశ్వరమాహాత్మ్యనామాంతర తోళ్ళ చరిత్రమును పింగళి యెల్లనార్యుడును రచించిరి. ఎల్లనార్యుడు క్రైస్తవ బ్రాహ్మణుడు డెందులకుఁ గ్రీస్తుమతగ్రంథమును వ్రాసెనో? ఇరువురి కవిత్వమును ప్రౌఢమై రసవంతమై యున్నది.

ఏ. మోహశృంగారకావ్యకవులు

అ. మోహశృంగారకవులు

సాధారణముగా జేనిని సంఘము నీతి యనుచున్నదో యది ప్రత్యేక వ్యక్తులయెడల దుర్నీతి గావచ్చును. ప్రత్యేకవ్యక్తులకు నీతిగాఁ గన్నడిసినది దేశకాలాచారవ్యవస్థలచే నియమిత మగు సంఘనీతి పృష్ఠితోఁ జూచి

దుర్నీతి గావచ్చును. ధర్మరహస్యము లతి సూక్ష్ములు. అందునకనియే ఋషులు "అహింసా పరమో ధర్మః" యను దివ్యసూత్ర ముద్ఘోషించిరి కాఁబోలు! ఎటులైన నేమి? వివాహమునకు విరుద్ధమగు ప్రణయము నీతి బాహ్య మని సంఘమన్నది. సాంఘికస్థిరతనుబట్టియు, ప్రపంచానుభవము నుసరించియు నాలోచించినచో, వైవాహికబంధ మత్యుత్కృష్టధర్మ మని విజ్ఞులొప్పుకొనక తప్పదు. ఋణికాంగలోలుపత్వము మోహ మని విద్వాంసులు పలుకుదురు. ఋణికాంగలోలుపతయేకాక, పరస్పర శుద్ధానురాగమే కుదిరినను, వివాహబంధరాహిత్య మట్టి చిత్తవృత్తిని మోహ మనియే పల్కినది. సత్యమైన - శుద్ధమైన యన్యోన్యానురాగము గుదిరినచో, వివాహముద్రచే దానిని లోకమునకుఁ జాటకపోయినను నది మంచిదియే; అధర్మము గాదని కొంచ అండ్రు. ఎవ రేమన్నను సంఘమే మో యట్టిసేఁతకు సమ్మతింపదు. సంఘజీవిశశాంతికిఁ దోడ్పడు నాచారము ధర్మముకదా! అట్లయిన తప్పక యది యధర్మమేనా? పూర్వకవులు శృంగారముల వర్ణించిరిగాని దంపతుల గాఢలే! సారంగు తమ్మయ యట్టిదానిని గాశ తుచ్ఛప్రసుభోగము నాదర్శముగాఁ గొనెను. అది సంఘనీతికి బాహ్యము. కాన నధర్మము. తారా శశాంకులది ప్రేమయే కావచ్చును. కాని, సంఘాచారవిరుద్ధమగుటచే నధర్మమైనది. ఆర్యులు తారను పతివ్రతగా నేల గణించిరి? వారు ప్రేమకే ప్రాధాన్య మిచ్చి వివాహబంధమును నిరసించిరా? ఎట్లో? సంఘము నను సరించియే నేను నట్టి యధర్మప్రేమలను వర్ణించు గ్రంథములను మోహ శృంగారకావ్యము లని నామకరణముఁ జేసితిని. ఈ మోహశృంగార కావ్యము లీ కాలములో "Scholar's Edition" పేరప్రఖ్యాతి వహించినవి. పూర్వగ పచ్చిశృంగారమునకు దిగిన రాధికాసాంత్వనాదుల నేమనుటకుఁ దోఁచక అవియు నివియు నొకేచోటఁ జేర్పఁబడినవి. వానితోఁ గూడ ధర్మశృంగారగ్రంథములుఁ గొన్నియుఁ జేరినవి. కావునసే మోహశృంగారకవు లను శిష్టిక.

67. కామేశ్వరకవి సత్యభామాసాంత్వనమును రచించె. ముద్దళగిరి దీనికి భర్త. విజయవిలాసముంబోలె శుద్ధద్రావిడదేశములోఁ బుట్టిన ఈ కృతి ప్రౌఢమై, రసవంతమై, సరససాహితీ విలసితమై యొప్పారెడు శృంగార కావ్యము. చూడుఁడు:

"తావులవెంబడిం గదలి తార్కొనె దేఁటులు; దేఁటిజొక్కలం
బోవక నాటెఁ బుప్పొడియుఁ; బుప్పొడితోఁదగెఁబూవుసోన; యా
పూవులసోనతో మిగులఁ బొల్చెను గల్పకప్రసూన మా
ధ్వీవిసరంబు, నావెనుక వీచెను జల్లని కమ్మతెమ్మెరల్."

శరత్కాలము, "ముకుందదారకృష్ణలీలాలాస్యసారస్యభృం,
గీ. సంగీతతరంగితాబ్జరుచిభంగీజాతరంగోల్లస, త్కాసారాబ్ధితరంగజాలమటు."

68. ఆహల్యాసంక్రందనమును సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు మూఁడాశ్వాసములుగా రచించెను. బాట పడినది.

గౌతముఁ డన్నాఁడు:—

"ఓసీ నీ, చేతిజలంబు లంట నిఁక జెల్లునె! యెంతటి జంతవే బలా,
రాతినిగూడి తీ వొపుడు రాతిరిజాముసఁ గావునఁ బలా
జాతిశరీర మందుము."

69. ఇతని స్నేహితుఁడు శేషము వేంకటపతి, తారాశశాంకవిజయ కర్త. ఈ కావ్యమునకు దెనుఁగుకావ్యములఁ జదువువా రెల్లఱుం జదివి యుందురు. విమర్శన మనావశ్యకము. ఒక్కటిసూత్రము సూచింపనగు. పాత్రలో లీనమై కష్టకుఁ దోడ్పడు సంవాదవైఖరిని దిద్దుటయందును నక్షఁడు నిపుణమాకుఁడు. కుంటువడక మనోహరమున భావప్రకటన సేయు నిరర్గళధార యిచ్చని సూత్రము నది. తారాప్రవర్తన మెట్టిదను నిర్ణయ మెట్లున్నను, తారయందు గాఢ ప్రణయముగ్ధయగు సైరిణి నద్వితీయముగ సృష్టించినాఁడు; స్వకపోల కల్పనాశక్తిమంతుఁడు. అధర్మదృశ్యము జిత్రించుటలోనంత తప్పులేదుకాని

ఈతనిని సైతము మఱిపించునంత కళావైదగ్ధ్యము వెలయించి యితఁడు సంక్షుభావమున కొక యాఘాతము చేసినటు లైనది. కళావేశములో సంఘనీతికి బాహ్యుఁ డైనదంతయు లోకజ్ఞుల దృఢాభిప్రాయమై యున్నది. కళావేత్త లే మందురు?

70. ఒడయనంబివిలాస మను స్థలపురాణగాథను తెలుఁగులో నాటా శ్వాసముగా వ్రాసినకవి అజ్జరపు పేరయలింగము. ఇతఁడు శైవనియోగి; బమ్మెరవంశజుఁ డట! వైజయంతీవిలాసమును బోలియున్న దీకథ. వేశ్య వాటికలో ఱంకుచాటిని యముఁడు శిక్షించునట! ఈశ్వరుఁడు భోగము దానితోఁ బ్రత్యక్ష మయ్యెనట! "చుర్మీతి పారమును కడముట్టిన దనియే చెప్పవచ్చును" అని కవిచరిత్రకారుఁడు వ్రాసెను. సత్యము, కళయు, లేక నీతియు, లేక నిరర్థకము లైన బూతులతో నింపివ యిట్టి పుస్తకము కేవలము సాంఘికవృత్తిలో నధమస్థితిని జూపించుచు హేయమగునదియే కాని వేఱు గాదు.

71. దివి రమణకవి వాసిరెడ్డి రామలింగప్రభునిప్రేరణముచేత శృంగార ధామ మను రెండాశ్వాసముల కృతి నల్లెను.

72. ముద్దుపళని ప్రతాపసింహుని యుంపుడుకత్తె. సంగీతసాహిత్య భరతశాస్త్రప్రవీణ. భారతస్త్రీసహజాలంకారమగు సిగ్గు నీమె వదలినది. వేంకటకృష్ణప్ప వ్రాసి 'ఱుళాదేవీయ' నామాంతర రాధికాసాంత్వనమునకు ముద్దుపళని కవయిత్రిగా నారోపించె నంద్రు. పొత్తమున కృష్ణప్పకవిత్వ లక్షణములు లేవు. స్త్రీహస్తము గానఁబడుచున్నది. కాన, నీ జనశ్రుతి తాత్పర్యము. గోకోక్తులు, జాతీయములు నిండిన యీమెకవనము రసవంత మైనది. [మొదటి యాశ్వాసములో నిళాయావనము, ఇళతోడి కృష్ణుని కూటమి, రాధాదేవి యీర్ష్య, ప్రాతఃకాలవర్ణనము లైనవి. ద్వితీయా శ్వాసములో రతి జోత్స్నాన్నసృత్యాదికవర్ణనలు, తృతీయచతుర్థములలో కృష్ణరాధికాప్రణయకలహశాంతులు జరిగినవి.]శబ్దాలంకారములు మెండు.

వర్ణనావైశద్యము స్తుతనీయము. కాని యంతయు నంగాంగవ్యామోహము, గయ్యాళిమాటల నెఱజాణతనము! తుడిచేటి లతాం గొకర్తు, పడకిల్లు, బహు నాళ్లు, హేలావ, తిట్లాడె, త్రుళ్లి నెద్దెసరా, నిన్నుండె మానిసి కొన్నం గడి మొదలగు వ్యాకృతిదోషము లనేకములు. దీనిపై పాఠకుల కే యూహ కల్గునో? కొన్ని ఆపె నుడుల నిం దంచిచ్చెద. గుబ్బల మెలమెల్లఁ గ్రమ్మవమ్మ, మేకవన్నియపుఁ, అర్ధరాత్రి గొడుగు తెమ్మన్న...అల జక్కవల పెక్కవలఁ ద్రొక్కబలునిక్క గలగుబ్బపాలిండ్లు గదలె నమ్మ, మారునిల్ చిలచిల మంచు చెమ్మగిల్ల, వాలుమోల నేలు వాలుఁగన్నుల డాలు, నునుపచ్చరాకట్టు పని గీముల నడంగి రవమేది యుండు పారావతమ్ము, చారుతరచంద్రికాపూరమందు, మదవతిపై సోకు మారుతమెలసిన శుక పికనికరముల్ సోలి వ్రాలె, కుచకుం భములమోఁద గోరంకుసం బాని కరుకు కరుక్కున నరికి నరికి, ఏయెడ నా యొమ్ముఁ బాయని వీణె నే పాటలాధరి గోట మీటునొక్కొ—

"కలువలు మోటె నీరరుహకాండము తాఁచె చకోరపక్షి వే
న్నెలరుచిఁ గోరె జక్కవల పెంటులు పాఱె విటీవిటాలిపే
రలుకలు జాఱె సూనశరుఁ డమ్ముని నూఱె సుధాంశుజాలలోఁ
పల జల మూఁచె దంపతులపంతము బంధము లూఱె నంతటన్."

నంది తిమ్మన, పెద్దనల శృంగారపు బోలికలు గలవు.

73. చిత్రకని సింగనార్యుఁడు బిల్హణీయమును వ్రాసి పండితపెద్ది కృష్ణస్వామి పేరును బెట్టినాఁడు. రసవంతమైన కవనము. కథ యొకరాజ పుత్రి, యామినీపూర్ణతిలక యనుకన్య, బిల్హణుఁడను విప్రకవి పరస్పరము జాత్యంధుఁడు, కుష్ఠపీడిత యని చెప్పఁబడి యుండునది బొంకని తెలిసి యన్యోన్యము ప్రేమించి పెండ్లాడుట.

74. చెన్నూరు శోభనాద్రి యను కవి పద్మనాయకుల రాజపుత్రున కంకితముగ బిల్హణుని కథను శృంగారసుధాసముద్ర పూర్ణచంద్రోదయ మను పేర రచించెను.

75. చెళ్లపిళ్ళ నరసకవియు నిదే కథను యామినీపూర్ణతిలకావిలాస మను పేర రచించెను.

76. చెదల్వాడ మల్లయ విప్రనారాయణచరిత్రను మృదుమధుర ముగా రచించెను, దీనిని వైజయంతీవిలాసమున కన్న మే లని కొందఱండ్రు. ఇది విచార్యము.

77. చదువుల సోమలింగయ్య యనునతఁడు మదనసాయకవిలాస మను శృంగారప్రబంధమును రచించెను. సులభమంజులకవిత్వము.

78. వెంకోజీ మనుమఁడు జయసింహున కంకితముగా నెల్లూరి శివ రామకవి 'కామకళానిధిని' [రతిశాస్త్రమును] రచించుట నిచటనే తలంతము.

ఆ. కావ్యకర్తలు

79. ఒడ్డెపూఁడి పెద్దయ్య వాయుపురాణములోని కొంతభాగమును రసవత్కవితతో గావ్యమును జేసెను.

80. మరింగంటి సింగరాచార్యులు నిరోష్ఠ్యరామాయణ మను దశ రథరాజనందనచరిత్రను వ్రాసెను. హృదయంగమమైన శైలి.

81. కాణాద పెద్దన సోమయాజి గద్వాలప్రభువుల నాశ్రయించి ముకుందవిలాసమును, అధ్యాత్మరామాయణమును రచించెను; "ఇతని గ్రంథము లలో నున్న శబ్దాలంకారములును, చిత్రబంధకవిత్వపద్యములను మఱి యే కవి గ్రంథములలోను లేవు. ఈతని కవనము రసవంతమై హృదయరంజక ముగా నుండును." అని కవిచరిత్రకారుఁడు పల్కెను.

82. అనంతరాజు జన్నయకవి రామకథాభిరామ మను పదియాశ్వా సముల మహాకావ్యమునకుఁ గర్త. "కవిత్వము నాతికఠినమై మృదుపద గుంభి తమై కర్ణరసాయనముగా" నున్నది.

83. కంకంటి పాపరాజు త్తరరామాయణమును కావ్యఫక్కిని దెలింగించెను. ఉన్న యుత్తరరామాయణములలోకెల్ల నిదియే పెద్ద.

భాస్కరరామాయణమువకుఁ బిదప నిట్టి రసవద్రామాయణకృతిని మఱి యే కవియు నల్లలేదు. ఈ కవికిరీటికి సాయపడినచాఁడు పుష్పగిరి తిమ్మకౌరి. ఇతనియందు గీర్వాణరచనలు మెండు. అయినను, శ్రావ్యమై, మధురమై, శుంభచ్ఛంభుజటాజూట గంగాప్రవాహమై, అనర్గళమై, రసాస్పదమై, యలరు శైలితోఁ గృతిని హావణించినాఁడు. సర్వవర్ణనలు నలరారినవి. తన ప్రతిభను కష్టతోఁజేర్చి కర్ణరసాయనముగా రచించెను. లోకోక్తులు శబ్దాలంకారములు కొల్లలు. గద్యలు పూర్వకవులఁ దలఁపించుచుఁ బ్రౌఢములై, పద్యములవలె నడచుచున్నవి. కరుణశృంగారరసములను జక్కఁగ బోషించెను.' "మాటిన మ్రోఁగువీణవలె" నే సందర్భమున కెట్టి ధాటి వలయునో యట్టి ధాటి కథాసంవిధానమునకుఁ దోడ్పడి మనోహరార్థ పరిమళములఁ, హృదయంగమభావచంద్రికల నీనుచున్నది. కాని అనావశ్యకములైన వ్యక్తిపద్యములు, అచ్చతెలుఁగుపద్యములు, ప్రబంధ ఫక్కి యిఁకనియందుఁ గన్పడి పాండిత్యప్రకర్ష యించుక రసోత్పత్తికి భంగముఁ గల్గించినది. వ్యాకరణస్థాపిత్యములు సైతము ఉన్నవి. భారత భాగవతములకుఁ బిమ్మట ప్రజాసామాన్యమునకు నచ్చియున్న కృతి యితని యుత్తరరామాయణ మనిఁ బెట్టె చెప్పనక్కఱ లేదు. ఇతఁడు రాజయోగప్రవీణుఁడు. గణితశాస్త్రజ్ఞుఁడు, ప్రపంచానుభవజ్ఞుఁడు. ఇతని కృతిలోని సీతావనవాసము కరుణకు, రావణ దిగ్విజయము వీరమునకు, కపిలసందర్శనము బీభత్సమునకు, బిచక్రవర్తి సన్నిధి హాస్యభయానకాద్భుతములకు నూత్న నొసంగి ప్రత్యేకకృతులవలె విమర్శింపఁదగినవి.

84. పుష్పగిరి తిమ్మన సనీరకుమారవిజయమును రచించెను. ప్రౌఢ కవిత్వము. పాపరాజుకంటె రసోదయము తక్కువ. ఇతఁడు భర్తృహరిని గూడఁ దనిఁగించెను.

85. ధరణిదేవుల రామమంత్రి దశావతారచరిత్రము వ్రాసెను.

86. అత్తలూరి పాపకవి చెన్నబసవపురాణము వ్రాసెను.

87. ఆనందగిరికృత శంకర విజయమును ఆలూరి కుప్పనకని తెల్గు కబ్బముగా రచించెను.

88. అనియాది గణపతిదేవ్యుడు శివయోగసారమును రచించెను.

89. ముక్తిచింతామణి యనుపేర జగన్నాథమాహాత్మ్యము వేంకటా చార్యుడను పెరుమాళ్లాచార్యుని తనయుఁడు రచించెను.

90. లింగకవి, గంగకవులనువారు సీతావిజయనామాంతరమైన శత ముఖరామాయణమును రచించిరి. కవిత్వము బాగున్నది.

91. సిరిప్రెగ్గడ ధర్మనామాత్యుఁడు నలచరిత్రమును,

92. కొండమడుగు పురుషోత్తముఁడు సానందచరిత్రమును,

93. మల్లంపల్లి నాగభూషణకవి బసవవిజయమును,

94. ములపాక బుచ్చన్నశాస్త్రి వేంకటేశ్వరమాహాత్మ్యమును,

95 గూళికల్లు వెంకటరమణకవి కనకరంజితశిఖామణీపరిణయము [విక్రమార్క-చరిత్ర]ను,

96. గొంతేటి సూరన్న కృష్ణాభ్యుదయమును,

97. మాచవరపు పాపనామాత్యుఁడు నందవరీకచరిత్రమును,

98. అనపగుర్తి రంగయ్య యాదవమాహాత్మ్యమును,

99. నారన సూరన వనమాలివిలాసమును,

100. రామావధుల కొండుభట్టు కపిలగోసంవాదమును,

101. మారయకవి మైరావణచరిత్రను రచియించిరి.

102—104. వీరుగాక మువ్వురుకవులు కథలను వ్రాసిరి. వీరిలో గోవెల గోపరాజు సింహాసనద్వాత్రింశతిక యనుపేర విక్రమార్క-కథలను, పాలవేకరి కదిరీపతి రసవంతమగు హృద్యకవితాప్రౌఢిమతో శుకసప్తతిని, అయ్యలరాజు నారాయణకవి హంసవింశతిని రచించిరి.

7. వ్యష్టికావ్యకర్తలు

105. నెల్లూరు వీరరాఘవకవి యాదవరాఘవ పాండవీయమును,

106. క్రొత్తలంక మృత్యుంజయుఁడు ధరాత్మజాపరిణయమును,

నిరోష్ఠ్య నలచరిత్ర బృహన్నారదీయము లను కావ్యములను,

107. తిరుమల బుక్కపట్టణపు వేంకటాచార్యుఁడు అచలాత్మజా పరిణయమును,

108. అయ్యగారి వీరభద్రకవి రాఘవ పాండవ యాదవీయమును,

109. పోడూరి వెంకరామామాత్యుఁడు శివరామాభ్యుదయమును,

110. ఉభయభాషావైదుష్యము, కవిత్వప్రౌఢిమయుఁ గల ఓరు గంటి సోమశేఖరకవి రామకృష్ణార్జునరూప నారాయణీయమును రచించిరి.

[105-108-110 కవులు త్ర్యర్థిగను, దక్కినవారు ద్వ్యర్థిగను వ్రాసి రచట ప్రత్యేకనుగాఁ దెలుప నవసరము లేదు.]

7. శతకగేయ ఖండకకర్తలు

అ. శతకకర్తలు

[1]కూచిమంచి తిమ్మకవియు, సూరనయు వ్రాసిన శతకములను పూర్వము గాంత్యమున స్మరించితిమి. ఈ యుగమున నుత్కృష్టశతకరాజము దాశరథి శతకము. దీనియందు భక్తి వెల్లివిరిసినది. జ్ఞానవైరాగ్యములు భక్తిలో లీన మైనవి. ఇట్టిభక్తియే యాంధ్రశతకకవులచేఁ బ్రదర్శింపఁబడినది. ఆంధ్ర మున సుమారు ఆఱువందల శతకము లున్నవి. కొన్ని యాంధీకరణాయసృతు లైనను, చాల స్వతంత్రరచనలై యత్యుత్కాలపుసాంఘికస్థితులను బ్రతిబింబిఁప

---

1. శతకకవులచరిత్రము [కీ. శే. ఐంగూరు సుబ్బారావుగారు]ను, శతక రత్నావళి [విక్టోరియా డిషో] ని, పరిశోధనమండలివారి శతకసంపుటద్వయ మును జూడుఁడు.

జేసినవి. గోపన్న దాశరథీ యన్నప్పుడు శ్రీరాములు సాక్షాత్కారమైనటు లుండును. ఆ యావేశమే జీవకళాస్వభావము. కవిచౌడప్పశతకము, వేణు గోపాలశతకము, నరసింహశతకము మొదలగునవి సుప్రసిద్ధములు భట్రాజు రచించిన వజ్రపంజరశతకము, మరున్నందనశతకము, శ్రీకాకుళాంధ్రనాయక మానసబోధశతకములను బరికించినచో నీతి, హాస్యము, నిందాస్తుతి, దూషణ కావ్యాదికము మున్నగు వివిధ కావ్యస్వరూపము లిప్పటి శతక వాఙ్మయములో నణఁగియున్న వని నిరాఘాటముగఁ జెప్పనగును. గోగులపాటి కూర్మనాథకవి యను నతఁడు సింహాద్రినారసింహశతకములు వ్రాసి స్తుతింపఁగా, దేవుఁడు తుర కలను బారఁదోలె నఁట! కావచ్చును. భక్తున కేది యసాధ్యము? మనోవ్య గ్రత గల్గి సాధించువాని కసాధ్య మనుటయే లేదు గదా! కలువాయి, లావణ్య, మదనగోపాలప్రభృతి శతకములలోని శృంగారములను జవిచూచిన ప్రబంధా దులు సరసములై కన్పట్టును. కస్తూరిరంగ, భాస్కర, భైరవ, శరభాంగ లింగ, రామతారక శతకములు ప్రచారములలో నున్నవి. భాస్కరశతకము ప్రత్యేక నీతిశాస్త్రముగాఁ బరిగణింపఁబడినది. శతకములకు సంబంధించి యొకశాఖగా నేర్పడిన గేయములం జూడుఁడు.

ఆ. గేయకవులు

గేయములను యతిప్రాసములతో వ్రాయుదురు. మట్టు, లయ దీనికి గుణములు. విషయములు శిష్టములుగను, క్షుద్రములుగను గూడ నున్నవి. కీ. శే. వంగూరి సుబ్బారావుగారు వీనిని కృతులు, కీర్తనలు, మంగళహారతులు, ఏలపాటలు, తత్త్వములు, చూర్ణికలు, జావళీలు, హరికథలు నని యెన్నిదివిధ ములుగ విభజించిరి.

1. కృతులతోడనే శ్రీత్యాగరాజు స్మృతికిఁ దగులుచున్నాఁడు. ఇతఁడు ప్రహ్లాదభక్తవిజయమును రచించినాఁడు. కాకర్లవంశస్థుఁడగు తెనుఁగుబ్రాహ్మణుఁడు. తండ్రి రామబ్రహ్మ మనువారు. ఇతనితాత గిరి

రాజకవి. శొంతి వేంకటరమణయ్యగా రను వైదికునికడ విద్యనేర్చెను. ఇతని జననవత్సరము 1764. ఇరువదేండ్లు శ్రీరామజపము 96 కోట్లు చేసె. నంట! ఒక్కొక్కకృతి నెలలపర్యంత మభ్యసించిన నలవడనట్టివి పదివేలకుం బైగా వ్రాసిన ఇతని మహిమ మేమో! 1 "కనకన రుచిరా" (వరాళిరాగము), 2. "సాధించెనే" 3. "దుడుకుగల" (గౌళిరాగము), 4. "ఎందఱో మహానుభావులు" (శ్రీరాగము), 5. "జగదానంద" (నాటరాగము) అను కృతులు ఇతని పంచరత్నము లనఁబడు. క్షేత్రరాగముల నెన్నింటినో ఇతఁడు నెలయించెను. అంత్యమున సన్న్యాసియై 1846 లో పరమపదించెను. శ్రీత్యాగరాజస్వామి నేటికిని తిరువయ్యారులోఁ బూజింపఁబడుచున్నాఁడు. వాఙ్మయపురుషులలో నాంధ్రలోకమునకు తిక్కన పోతన త్యాగరాజులు త్రిమూర్తుల వలె నిత్యస్మరణీయులు. లౌకికప్రజ్ఞకు, ఆధ్యాత్మనిష్ఠకు, భక్తిగభీరతకు వీరు వరుసగాఁ బెన్నిధులు. త్యాగరాజకృతులలో ముఖ్యములైనవి ఆఱువంద లనెదరు. మువ్వగోపాలపదములు, ఆధ్యాత్మరామాయణకీర్తనలు నీ కృతుల పట్టికని సమీపించినవి.

2. కీర్తన లన్నతోడనే శ్రీరామదాసుఁడు "అంతా రామమయం"బని యెదుట సాక్షాత్కరించును. అవి యనుభవైకవేద్యములు గాన దానిని విమర్శింప వలనుపడదు. మై మఱచి, నవరసనవ్యములై, జాలువాఱు కీర్తన లను భద్రాద్రిలో గోపన్న పాడినపుడు శ్రీరాముని దేహ మెట్లు పులకరించి నదో? ఎందఱు కష్టజీవుల లోకయాత్ర కవి తోడ్పడుచున్నవో? నిట్టల ప్రకాశదాసుకూడ మనకు స్మరణీయుఁడే.

3. స్త్రీలపాటలు, మంగళహారతులు వేనవేల కున్నవి. లాలిపాటలు, మేలుకొల్పులు, కున్చలక్క, తలుపులదగ్గఱిపాటలు, లంకాయాగను, గోవిందనామము లందుఁ జేరఁదగినవి. అద్వైతవేదాంతము నతిసంగ్రహ

ముగ, సుస్పష్టముగ వెలువరచు [1]నారాయణశతక మిందుఁ జేరినదేనా ?

[2] లక్ష్మణదేవరనవ్వులో నాటకకళ చిందులాడినది. [కవిపేరు తెలియదు].

"వెన్నెలబ్రైలనే వేలసంఖ్యలనూ,
గడ్డిబెట్టించిరీ కరుణాకరూలూ"

లక్ష్మణుఁడు. నవ్విన సందర్భమున రచించి వర్ణన లత్యుత్కృష్టములు: రసోదంచితములు. లక్ష్మణుని చంపఁబోయి, సంగతి బయల్పడి రాముఁడు దుఃఖపడునప్పుడు,

"అరచేతి కన్నీరు అతిసహస్రమాయె
జలము అంజలిపైని కలియఁ గురిపించె."

లక్ష్మణుఁడు నిదురించునపుడు రాముఁ డడుగు లొత్త, వెంటనే లేచిన శ్మ్ముఁ డన్నాఁడు గదా!- "అహల్యాపావనమైన యడుగు మీ యడుగు."

అంత రాముఁడు,

"దీపమ్ము లే నిల్లు ఎట్టి దటుపోలు
ఊచకమ్ము లేని కలశ మెట్టి దటుపోలు
పతిలేని సతి ఎట్టి పటుపోలు
శ్మ్ముడా ! నీవు లేని సభ యటుపోలు"

"సయ్యారి నడకతో పయ్యెద జారా
వారచూపులు చూస్తు వచ్చె నాడేవీ."

ఈ కృతి సుకుమారాకృతి, అందరును జదువఁదగినది.

4. కంట్రోలు బియ్యపు పాటబువ్వైరా, అసభ్యనులుగా నున్న పన్నియు నేలపాటలే !

---

1. స్త్రీలు పాడునట్టి నారాయణశతక మిది. పోతన్నది వేఱు.

2. కనగాల లక్ష్మినరసింహారావుగారు, క్రోధన సారస్వతాను బంధము.

5. తత్త్వముల నందఱును వినియుందురు. "దేహమే గాలీపట"మను తత్త్వము వినఁబడని దినమే యుత్తరాదిలో లేదు. ఎడ్లరామదాసు, దూదేకుల సిద్ధప్ప యనువారు వ్రాసిన జాతిమతభేదములఁ బాటింపని పాట లెంతయో చవులు గులుకుచుండును.

6. చూర్ణికలోనే రగడలను జేర్చుమా? చామర్తి నరహరికవి శ్రీశైల యాత్ర రగడలో—

"శివతత్త్వము పరిశీలనఁ జేసితి
శివసంస్కార విశేషుఁడ నైతిని."

అనుచున్నాఁడు. శివభక్తులు విని రండు.

7. దాసు శ్రీరాములవంటివారే జావళీల నాదరించినప్పుడు వాని శృంగారపదప్రభావ మెట్టిదో చూడుఁడు.

8. హరికథలు పెక్కుఱు కవులు రచించిరి. తాళ్లపాకవారు కొన్ని టిని వ్రాసిరి. మద్రాసులో ప్రాఁతరకపుపుస్తకములు, బయలు నాటకములు నమ్మునట్టి కంపెనీక్యాటలాగుల నిండుగా హరికథలు కనఁబడుచుండును. ఆటులని ఎగతాళిగాదు కానీ, విశేషించి యున్నవచుచున్నాను.

ఇ. దండకకవులు

దండకము క్రోధాశ్చర్యబీభత్సోద్రేకమునకు నిలయము. నూకాలమ్మ, వీరాంజనేయ, పోలేరమ్మ మున్నగు దండకముల విన్నారము. సాంఘిక విషయములను జమాబంది మున్నగునవి దెలుపును. భోగినీప్రభృతులు శృంగారమయములు. భక్తికై నన్నయ దీని నుపయోగించెను. భోగినీదండక మునకు పుత్రికలగు పద్మావతీ, పద్మినీ, చంద్రాననా, విద్యావతీత్యాదులు గానవచ్చుటచే నెవఁడో వ్రాసి పోతన్నశైలి ననుకరించి యాతనిపేరు నతికించి కృతియాని మహాకవిపై రాజునకుఁ గల కసినిఁ దీర్చె నని గొంద ఱంద్రు. అది సమంజసముగానే యున్నది. పోతన్న పిన్నవయైనపుడే రచించియైన నుండి

రాజులను గర్వింప నేర్చియుండవలయును. ఈ యుగములో గణపవరపు వేంకటకవి చండవిద్యావతీదండకమును, అడిదము సూరనకవి, వీరుగు లక్ష్మణకవి, మదిన సుభద్రమ్మ లనువారలు వరుసగా రామ, నృసింహా, శ్రీరామదండకముల రచించిరట! [కవిత్రులగు మొల్ల, ముద్దుపళని, సుభద్రమ్మల తోపాటు—మరీచిపరిణయమును వ్రాసిన మోహనాంగి యెవరు?—తంజావూరు విజయరాఘవరాయల సభలో మన్నారుదాస విలాసమును వ్రాసి కనకాభిషేకమును బొందిన రంగాజియును స్మరణార్హురాదా!]

రామస్తవరాజ మను ప్రబంధమును రచించిన ముమ్మడి మల్లనార్యకవి, గురుగీతల నాంధ్రీకరించిన కంభంపాటి నారపామాత్యకవి, కిరాతార్జునీయము ప్రబంధముగా చేసిన కోటిచింతల కృష్ణమాత్యకవి, యీ యుగమువా రని యండ్రు. చంద్రదూత యను నామాంతరము గల్గిన యిందుశతకము రసోదంచితదివ్యభావగీత సంపుట మనియు, దీనిని రచించిన పుసులూరి సోమరాజ్యామాత్యకవి ఇప్పటి కిన్నూజోడ్లకుము దనఁగా నీ యుగమువాఁ డనియు నొక రనిరి. రావూరి సంజీవరాయకవి వీరనారాయణ శతక మిప్పటిదే యఁట! ఔరంగజేబు దుండగములఁ దెబ్బసట్టిదియు గ్రంథకర్తపేరు లేనిదియు నగు వేంకటాచలవిహారశతకము. నిప్పటిదే నఁట! సస్యానంద మను శాస్త్రగ్రంథకర్త+కోనయామాత్యకవి, ఇప్పటివాఁడో లేక ఇంత కంటె నాధునికుఁడో ?

+ఇతఁడు దోనయామాత్యుఁడు; కోనయామాత్యుఁడు కాఁడు. ఇతఁడు సస్యానందమునేగాక, సర్వలోకాశ్రయమునుగూడ రచించెను. 14-వ శతాబ్ది చివటి వాఁడఁట ?

ఆ. ద్వితీయసరణి

1. గద్యము

I. గద్యమునకును నన్నయయే యాద్యుఁడని మున్ను విన్నవించితిని. పద్యము కడువాఁ గద్య మని పెద్దలనిరి. చంపువే మన కాదికావ్య మగుటచే గద్యము మొదటనుండియు మన కున్నది. కాని, యాగద్యములు దీర్ఘ వాగ్వి సరములు. "గద్యం కవీనాం నికషం వదన్తి" అన్న మన పూర్వులకు గద్యముపై నెంత ప్రీతియో?

నన్నయ సులభసాంస్కృతికపదములతో చిన్నయసూరి కాదర్శక మయిన గద్యరచన చేసెను. ధారాచమత్కారములు వెలసినవి. ఇసుకతిన్నెల లోని సన్నకాలువలవలె అతని గద్యరచనలు వెలసినవి. వారణాసీవర్ణనాదు లను బఠింపుఁడు. తిక్కనామాత్యుని రచనలు ప్రౌఢములు. పద్యములపోలిక నున్నవి. విరాటపర్వప్రభాతవర్ణనను దిలకింపుఁడు. శంభుదాసునివి దేశ భాషాపదసుందరములు, సమతాగుణబంధురములు. పద్యముల నొండొంటి నందుకొనుమెట్లు. అర్జునవిజయాదిక ప్రసంగములలోని సారళ్యమును గనుఁడు. భారతవు లెన్నియో పోకడలు చూపిరి. "కొండవీటి చేఁబత్రాడు"లు వారి యంచును గలవు. కాని, వాని పృథక్త్వము నాచన సోమునియందు మితిమీఱినది. హంసడిభకసాల్వప్రభృతుల యుద్ధములలోని గద్యములఁ జూడుఁడు. ఇవి విసుఁగునకు హేతువులగు దైర్ఘ్యాదిగుణములు గలవి. పోతన్న ఇతని ననుసరించెనా? భాగవతములో నైమిశారణ్యావర్ణన మొదటి దీర్ఘ వచనరచన. శ్లేషానుప్రాణితార్థాలంకారంబు మెండు. దినిని పోతన వచనము లందు గుప్పించినాఁడు. ఈ యలంకృతి యష్టమస్కంధసరోవరవర్ణనంబున పదప్రౌఢిమను సూచించి హాలాహలోదయవర్ణనమున నుపమాద్యలంకార

---

1. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి సాహిత్యపరిషత్పీఠమసంపుటము లోని దివ్యవ్యాసమును, వాఙ్మయచరిత్రలోని పచనచరిత్రను జదువుఁడు.

సహజసౌభాగ్యంబు వడసి, గంగావతరణంబున నవదృశభావరస సముత్తేజిత మై పొంగి కట్టతెగి విశృంఖలకల్పనాప్రవాహంబుగాఁ బరిణమించినది. వర్ణనావసరముల నీ వచనంబులు ఛందోబద్ధములు గాని వృత్తము లనవలయును. నృసింహావతారఘట్టమును, మోహినీవిలాసప్రదర్శనవేళలోని శృంగారరస సన్నివేశసమంచితానల్పకల్పనలును, అమరావతీనగరవర్ణనంబును నితనిని సర్వజ్ఞుఁ డనిపించునట్టివి. వచనరచనల కితఁడు ప్రసాదించినవి మాధుర్యము, కోమలపదవిన్యాసము ననునవి. శ్రీనాథునిలో నయ్యెచోట్ల సారస్యము, సౌలభ్యము, కాఠిన్యముఁ బెరసినవి. పెద్దన్న తనవేఁటవర్ణనలోను, చంద్రికా విలాసప్రకటనలోను, పద్యముల కనువుపడనిదానిని గద్యముగా మార్చి వచనమునఁ జేర్చిన ట్లున్నది. నన్నయ్యలో తెలుఁగు పందొమ్మిది, సంస్కృత మిరువదియేడుపాళ్లు; తిక్కనలో నలువదిపాళ్లు తెలుఁగు, ఏడుపాళ్లు గీర్వాణము; ఆముక్తమాల్యదలోఁ దెనుంగు పదునాలుగు, పదునాఱుపాళ్లు దేవభాష; సుమారు 12,340 తెలుఁగుపదము లిప్పు డున్నవఁట! ఎన్నియో (అన్యదేశ్యములు "గాడి" ప్రభృతులు వచ్చి పడ్డవి. 15-వ శతాబ్దారంభమున ప్రత్యేకగద్యకృతులు పుట్టిన వని పరిశోధకుల యాశయము. పదునాఱవ శతాబ్దిని కృతు లున్నిక్కసత్యము; అవి. 1. ఏకామ్రనాథకవి వ్రాసిన ప్రతాపచరిత్రము. దీని ననుసరించియే కాసె సర్వప్ప [1450?] ద్విపదగా రచించెనేమో? 2. విశ్వనాథనాయకుని స్థానాపతి వ్రాసిన రాయవాచకము. విశ్వనాథుఁడు, రాయలు ఏకకాలమువారు గాన 1535 లో నిది పుట్టి యుండును. దీనిలోని వచనములు ప్రతాపచరిత్రములోబలె వాక్యావసాన శూన్యములు. ఇరువది ముప్పదిపుటల కొక్కటిగా నుండు వాక్యములు గలది. ఇందలి భాష లక్షణవిరుద్ధను. తాత్కాలికసంప్రదాయముల కిది యద్దము. ధారాళమగు వాగ్ఝరి; "కాములమోద సముద్రతరణమై, ధనుష్కోటిలో ఖడ్గం కడిగి, సేతుస్నానం, తులాపురుషదానం మొదలగునవి యాచరించి"—"అందున బంగారు మెచ్చింది యేది అంటే వొరియకు రాంగా వన్నె

పోచ్చించినట్లు గుణాధిక్యంవల్ల మనుష్యులలో మన్న అప్పాజీ అధికుడని ఎరుగవలెను." విద్యానగరనిర్మాణాదులు, రాయల దినచర్య, రాజ్యభరపతుల తారతమ్యములు, రాయల దిగ్విజయము లిందు నిక్షిప్తములైనవి. కథ, చరిత్ర, శాస్త్రము లేకీభవించినట్లున్న యీ గ్రంథము పఠనీయము. 3. ఈ రాయవాచకములో భారతసావిత్రి పేరొక్కనబడినది. ఎల్లరకు నృసింహకవికృతి భారతసావిత్రి యంత ప్రాచీనమైనదా ?. 4. గోవ్యాఘ్రచరిత్రము. 5. పులిపాకరామన్నది శ్రీరంగమాహాత్మ్యము. 6. మైసూరు చిక్కదేవరాయలదళవాయి కళువె వీరరాజు వచనభారతమును 1660 ప్రాంతమున రచించెను. ఇది శ్రీకృష్ణాంకితము. తేనె తేటను బురుడించు లేటి తెనుగు. బిగువువీడిన రచనలు తక్కువ. అధ్యాయనిర్భాగములో నిపులమై యున్నది. ఇతడు వీరభూపాలీయ మను లక్షణగ్రంథమును ఫేర్చ. ఇతని రచనలో "నేను" నకు "తాము" "పలుకు" ధాతువునకు "పలుకరించు" అనియును, తత్సమక్రియల శబ్దార్థకముగ దఱిచుగా నిరర్థప్రయోగమును, అమహాపర్వక తచ్ఛబ్దమునకు "వాటిని," వ్రాసి యున్నాడు. గ్రాంథభాష వ్యావహారికము. (తేజోధికుం డగు పాండవ్యపాలుండు జయక్రమంబునఁ గనిష్ఠుండయ్యును, జ్యేష్ఠుండనంబడు; నతనికుమారులు వేఱశాస్త్రాదులు చదివి.) అయినను మొత్తముపైని పరిశుద్ధధార. 7. వీరరాజుకొడుకు నంజరాజు "అభినవకాళిదాస"బిరుద విభాజి యగు నృసింహకవిచే "నంజరాజ యశోభూషణంబు"ను గైకొనెను. ఈ నంజరాజు హాలాస్యమాహాత్మ్యమును, విష్ణుభక్తవిలాసము, హరభక్తవిలాసము, కాశీమహామాత్మ్యపర్వతము నను వానిని రచించిన యద్వైతి. మొదటిది స్కాందపురాణహాలాస్య ఖండాంధ్రీకరణము. డెబ్బదిరెండధ్యాయముల వచనము. 'హాలాస్యనాథుండు..... ఆశీర్వాదములచేత నతనిం బ్రమోదముల నొందించి, పరస్థుల వదీయ శరీరమ్ము దివిరి, ముహూర్తమాత్రంబునం దదృశ్యం డయ్యె' నను వాక్య మితని ధారను దెల్పుచున్నది. అనుసరు తండ్రిశైలి యంత ప్రౌఢము ఇతని కడ లేపన నగును. 8. తుపాకుల అనంతభూపాలుడు—శ్రీకాంచనగిరి

చరణారవిందమత్తమధుకరాయమానచిత్త చతుర్విధకవితాసామ్రాజ్యభోజ చంద్రగిరి కృష్ణభూపాలతనూజ భాగమాంబాగర్భ శుక్తిముక్తాఫల తుపాకుల యనంతభూపాలుఁడు' శాంత్యానుశాసనికసభాపర్వములు, విష్ణుపురాణము, భగవద్గీత యనువానిని రచించెను. రామాయణమును వచనరచనవైచక్షణ్య బిరుదాంకితుఁడై వ్రాసెనఁట! వీరరాజు సాయము చేసెనఁట! సుందరకాండము మాత్రము చిక్కినది. 'సర్వభూతమనోహరంబైన యిమ్మురళినాదం బాలకించి గోపాంగనలు మదనబాణవిదళితహృదయలైరి.' మొ. ప్రౌఢపద్యములున్నవి. మూలానుసారముగ నాటాశ్వాసములలో, వెన్నెలకంటి సూరనార్యునకన్న విపులముగ విష్ణుపురాణమును రచించెను. 9. విజయరంగ చొక్కనాథుఁడు (1704-1731) శ్రీరంగమాహాత్మ్యమును, మాఘమాహాత్మ్యమును రచించెను. ఇవి వ్యావహారికభాషలో సులభగ్రాహ్యముగ నున్నవి. 10. ఇతనియాస్థానకవి వెలఁగపూఁడి కృష్ణకవి వేదాంతసంగ్రహమును రచించెను. 11. ఆస్థానకవి యగు కుందుర్తి వెంకటాచలకవిని కృతిభర్త 'వచనకావ్యములుగా రచియించినవాఁడు భారతభాగవతములు రామాయణకథయు' నన్నాఁడు. అవి యేవీ?. 12. సముఖము వేంకటప్ప జైమినిభారతమును రచించెను. 'లేజి నెక్కి శుభశకునంబులఁ బొడఁగనుచు ప్రధానివాటికిం జని పణిహారిచేఁ బనరాక కుమారుని కెఱిఁగించె.' సారంగధరచరిత్రమును గూడ రచించెను. "చిత్రాంగి నగరిలోపలఁ జేరుటయుఁ జేటికల నున్న రాకొమరులు సాఁపసాఁపఁగ నేకలు వేయుచు మనంబునఁ గలవరపడుచు, మత్స్యావతారంబు పెంటి వాసరైరి." వర్ణనాంశములఁ గొదవడక నుద్ధతశైలి వెలయుచున్నది. 9—12. దాక్షిణాత్యవచనరచయితలు నిండుసున్నకే యరసున్నకు బదులు తఱిచు వాడిరి. ద్రుతాదేశముగ వచ్చు నర్థానుస్వారమును గమనింపలేదు. 'వాఁడు' ప్రభృతులు నుచ్చారణమున నట్లు యని, వ్రాతలో 'వాఁడ' నియే వ్రాసిరి, 'గుత్తి—గొత్తికి', 'గట్టునకు—గెట్టు' మున్నగువ్రాఁతలలోని యపరూపములు వ్రాయసగాండ్లవో, కవులవో? సముచ్చయము 'న్ను' అని యున్నది. అనుస్వారానంతరమందు 'పదప' 'ప్పదప' యైనది 'యడనెడ',

'యెల్లయెల్ల' లెందుకో? 'మూకుడు' నిచ్చెందువు. 13. ముకుందయోగి వివేక సింధువును రచించె నఁట. 14. పుష్పగిరి తిమ్మకవి భాగవతము రచించెను. సమార కుమారవిజయగద్యాలభంగిఁగాక పామరజనోపక్కతికిఁ గాఁబోలు, సుల భమై వ్యావహారిక పదమిశ్రమైనది. దొత్తరాహుల పురాణకవిత్ర యాక్షిణా త్యుల కర్థము కా దని దాక్షిణాత్యుల కని యిట్లు రచింపఁబడినదా? 15. పంచతంత్రము, 16. భగవద్గీత, 17. విక్రమార్కకథలు, 18. పాండవాశ్వమేధము, 19. మహావాక్యము, 20. ఆత్మైకబోధము, 21. గురుశిష్య సంవాదము, 22. గజారణ్యమాహాత్మ్యము నమునవి ఎవరివో? 23. శ్యామ రాయకవి రామాయణవచనమును, 24. సాంద్రసుదొరప్రేరణముచే పైఁడి పాటి పాపయ్య రంగనాథరామాయణానుకరణవచనరచనయుఁ జేసిరి. 25. శుకసప్తతికథలు, 26. తెనాలి రామలింగనికథలు, 27. బేతాళపంచవింశతి కథలు, 28. పరమానందశిష్యులకథలు, 29. మదనకామరాజుకథలు, 30. మైరావణకథ, 31. మర్యాదరామన్నకథలు, 32. కాశీమజిలీకథలు, 33. స్థలపురాణవచనములు, 34. సభాపతిలక్షణము నమునవాని నెవరు రచించిరి? ఎప్పుడు?

2. నాటకరచన

వేములవాడ భీమకవికాలమునకే నాటకము లున్న వనుచు కళింగ గంగు కథ తెలుపుచున్నది. శ్రీనాథునికాలములో వీథిభాగవతములు, యక్ష గానములు నుండె నని యనుకొంటిమి. యక్షగానాదులు క్రమక్రమముగా తోలుబొమ్మలాటలుగా మాటి పిదప బయలు (వీథి) నాటకములుగా నెట్లు పరిణమించినదియు ముందే చర్చించుకొంటిమి. పినవీరన నాటకములఁ దెని గించెను. 17-వ శతాబ్దారంభమందలి 1600 యెలకూచి బాలసరస్వతి "కవిసమోహరంగకౌముదీనామనాటకవిధానప్రతిష్ఠాపకుండ" నని చెప్పుకొ నియెను. కుందుర్తి వేంకటాచలకవి (1700) కృతిభర్త 'ఘటియించినావు ద్రాక్షాపాకమున బహు-నాటకంబులసమున్నతిఁ జెలంగి' తని కొనియాడెను. నాయూహ యేమనఁగా నాంధ్రుఁడగు కోలచల మల్లినాథసూరి సంస్కృత

నాటకవ్యాఖ్యలు ప్రాయఁబడినప్పటినుండియును, దేశమున నాటకరచనమునకుఁ బ్రయత్నము జరుగుచుండె ననియే. క్రమక్రమముగాఁ గొన్ని నాటకము లకుఁ బ్రచారము వచ్చియుండును. 1600 లోపలిదైన కావ్యాలంకార సంగ్రహములలో నాటక ప్రకరణమును భట్టుమూర్తి విస్తరించి యుండుటచే పండితకవులు పాటించుసంప్రదాయమునకు వచ్చియుండ దనుట కవకాశ మేర్పడినది. ఈసంప్రదాయముతోఁ 'క్రీడాభిరామ' మాది. [జావాలోని కట్టెబొమ్మలను జూచి కొంద ఆచార్యులరాకపై ముందే యాంధ్రులలో నాటకము లుండెనం దురు.] క్రీడాభిరామమునకున్న ముందే నాటకములుండె ననుటకు భీమఖండములోఁ, శ్రీనాథుఁడు ఆటవెలంది తెఱఁగునఁ జేరె ననుటయే ప్రబలసాక్ష్యము. 16-వ శతాబ్దములోఁ నాటకములున్న వని ప్రభావతీప్రద్యుమ్నము ఘోషించుచున్నది. 17-18 శతాబ్దములలోఁ బొలసరస్వతి, వేంకటకవి నాటకము లనే రచించిరి. రామకృష్ణకవి రుక్మాంగదచరిత్రయు, మృత్యుంజయకవి వామనచరిత్రయు సీముగమునఁ జేరినవేమో! ఒకటియో, రెండో? అఱువది యేడు నాటకములు (యక్షగానములు) ప్రాచుర్యమును బొందియుండె నని పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రులుగారు వ్రాసిరి. * అహల్యాసంక్రందనీయము, కుశలవనాటకము, రుక్మాంగదచరిత్రము, ప్రహ్లాదనాటకము (లక్ష్మణదాసొకటి, తిరునారాయణాచారి యొకటి), జలక్రీడలు, భాగవతము, రామానుజవిజయము, శూర్పణఖాభంగము, సారంగధరచరిత్రము, సుగ్రీవవిజయము, హనుమత్పరిణయము, రామనాటకము(ఇరువురకవులు చెఱియొకటి) శశిరేఖాపరిణయము. శశాంకవిలాసము, సీతాపహరణము, సీతాకల్యాణము, సముద్రమథనము మొదలగునవి యం దుదాహరింపఁబడినవానిలోనివి.

3. యుగలక్షణ సమన్వయము

1. తంజావూరు, గద్వాల, మధుర, విజయనగరము, బొబ్బిలి, వేంకటగిరి, సితాపురము, పుదుకోట్ట, అమరావతి ఇది యది యన నేల? సమస్తాంధ్రదేశములోని ధనికుల సభలును వాఙ్మయరంగము లైనవి.

---

* పండ్రెండవ ఉగాదిసంచిక. 126-వ పుటలో.

2. ఆంధ్రీకరణము మరల తలయెత్తి విశేషముగా వర్ధిల్లినది.

3. ఈ యుగమున దెందూలూరు లింగనారాధ్యుఁడు మొదలగువారు గురువులు. ములుగు పాపయారాధ్యుఁడు విద్వత్కవి. ప్రజాప్రీతిపాత్రుఁడై కంకంటి పాపరాజు పండితపామరులమెప్పుఁ బడసినాఁడు. ప్రబంధకవి కనుపర్తి అబ్బయామాత్యుఁడు. విజయరంగచొక్కనాథుని యాస్థానము వచనకవితకు భువనవిజయమువంటిది. ప్రబంధకావ్యకవితలు కుప్పలై క్రుళ్ళి మురిగిపోయినవి. లక్షణగ్రంథములు పెండ్లైనవి.

4. వచనసారస్వతము పృష్ఠ్యత్వము గాంచి సుస్థిరముగా స్థాపితమై కొనలు సాగినది.

5. నాటకకవిత సభలకెక్కి గౌరవనీయమై ముందుకు దూకుచున్నది.

6. గేయ, శతకకవిత్వములు పరమావధి నొందిన వన నగును.

---

౨. సంధియుగము (1300—1900)

౧. సంఘచరిత్ర

భవిష్యదాంధ్రయుగమర్మకు ఏ శతాబ్దమును నవయుగమని పిల్తురేమో? పంపొమ్మిదవ శతాబ్దము ఆంగ్లేయసారస్వతమున నుత్తమకావ్యయుగమైనది. ఆంధ్రదేశమున ఇరువదవశతాబ్ది మట్టిది కావచ్చును. షెల్లీ, కీట్సు, బైరన్, వర్డ్సువర్తు, రస్కిన్, కార్లైలు, మెరెడిత్, డికన్సులవంటివారు కొందఱు కన్పడుచున్నారు; కొందఱు కన్పడనున్నారేమో! ప్రస్తుతపు స్థితి ఎట్లున్నను పూర్వశతాబ్దిమాత్రము పాశ్చాత్యనాగరకతచే విభ్రాంత మైపోలేదు. విభ్రాంతిమాత్రము కాకుండ నుండలేదు. అనఁగా ప్రాచీనాధునాతనభావసంశ్లేషణము విశేషించి యున్నది. ప్రాఁతప్రబంధకవిత్వము సన్నగిల్లుచుండెను గాని, పూర్తిగఁ బోలేదు. నవయుగారంభసూచనలు గన్పడి

నవే కాని, పరిణతి కలుగ లేదు. ఈ విషయము ముందు స్పష్ట మగును. ప్రాతది పోవుచు, నవీనము వచ్చుచు నున్న యీ యుగమును నవయుగ మనుట పొసఁగదు. ఇది సంధికాలమే.

1. బ్రిటిషుసామ్రాజ్యము భరతఖండమున పదిలపడినది. కాని, విక్టోరియామహారాజ్ఞికి లోఁబడినట్లు యుగాంత్యభాగ మున లార్డు కానింగు కాలముననే ప్రకటింపఁబడినది. 1857 లోని సిపాయీల తిరుగుబాటు, పాశ్చాత్యప్రాచ్యభావసం ఘర్షణమునఁ బుట్టి, పాశ్చాత్యసద్భావోన్నతి విజయము గాంచినది.[1]

1770 మొదలుకొని 1820 వఱకును బందరు మొద లగు పట్టణములలో జిల్లాజడ్జిగా నుద్యోగము చేసి, యాంధ్ర వధూటిని వలచి, జూలూరి అప్పయ్య, గురుమూర్తి శాస్త్రి, పరబ్రహ్మశాస్త్రి మొదలగువారి నాదరించి, ఆంధ్రగీర్వాణ గ్రంథ సమితిని, విశేషించి ప్రాచ్యలిఖిత భాండాగారమునకుఁ జేర్చిన త్యాగశీలుఁడు, దయాళువు, భాషాపోషకుఁడు సి. పి. బ్రౌనువోల నెఱుఁగనివా రుండరు. ఇతఁడు "సూర్లను లెక్క సేయక, పేర్కొందిన సిబుధనుల బిలిపించుచు వేమా ర్థమిచ్చు పితరఁ". ప్రథమాంధ్రనిఘంటువును గూర్చిన యీ ఛాలెంజు ఫిలిప్‌వోరగా రాంధ్రవాఙ్మయ ముంసుదాఁక కీర్తి కాయముతో నిల్చువాఁడు. 1793 లో మదరాసున కింజనీయ రుగా వచ్చి, భరతఖండమున కంతటికి సర్వేయర్ జనరల్ తర్వాతనైన కర్నల్ కాలిన్ మెకంజీ, చరిత్రజిజ్ఞాసతో ధన

1. దీనికిఁ గినియకుఁడు. మనపూర్వులు సమస్తదేశీయులకన్న గొప్పవారు కావచ్చును. కాని, నేటివారు పాశ్చాత్యులనుండి నేర్వదగినవి చాల కలవు.

మును దెచ్చించి, ప్రతిభాషకుఁ బండితుల నేర్పాటుచేసి దేశ చరిత్రను గ్రామములనుండి కైఫీయతులద్వారా, గుహల యాదిశిల్పముల ద్వారా రాఁబట్టెను. ఇతఁడే యమరావతీ స్తూపసౌందర్యమును జగత్తునకుఁ జాటినవాఁడు. ఇతనియొద్ద ప్రధానపండితుఁడు కావలి వేంకటబొఱ్ఱయ్య. ఈ యాంధ్రపండితుఁడు పురాతనశాసనలిపిపఠనవిద్య నుద్ధరించినవారికి హిందూదేశమున మార్గదర్శి. ఇతనికి ప్రిన్సెప్ పిమ్మటివాఁడు. ఏడు భాషలలో నేర్పరి ఇతఁడు. బొఱ్ఱయ్య తమ్ముఁడు రామస్వామి, తెనుఁగు, అరవము, మరాఠి, కన్నడము ఈ భాషాకవులచరిత్రను 1822 లో దక్షిణాపథకవులను పేర బ్రకటించెను. ఆప్ష పుస్తకడాలను స్థాపించిన పరవస్తు రంగాచార్య లింకొకఁడు. పరిశోధకులలోఁ జేరంవిరి. సారాంశము పరిశోధకులు ప్రబలి రనుటయే!

2. చరిత్రజిజ్ఞాసకుఁ దోడుగా సుస్మరణీయమైన విషయము ముద్రణాలయస్థాపనము. భూతపురీమాహాత్మ్యము, కవిజనమనోహరము అను కావ్యద్వయిని నిర్మించిన కరాలపాటి రంగయ్యకవి యాంధ్ర, భారత, భాగవత, రామాయణాదుల లేఖిక ప్రమాదరహితములుగ ముద్రించిన ఘనుఁడు.

3. పై రెంటిని పురస్కరింపకొని గమనింపవలసిన మూఁడవ విషయము—దేశీయులు లోకయాత్రకై యాంగ్లము నభ్యసింపవలసివచ్చి, దానియం దఖండపాండిత్యమును గడించి క్రమక్రమముగా పాశ్చాత్యాచారములను సంఘములోనికి, పాశ్చాత్యభావ సంప్రదాయములను భాషలోనికి సంక్రమింపఁజేయుటయైనది. ఈ మార్పునకు ఫలముగా కావ్యకారణవిమర్శనము

ప్రాఁకి, సంఘములో ప్రబలసంచలనము ప్రబలఁజేసి నూత్న జీవనపథకాశమును బ్రసాదించినది. మంచితోఁ జెప్పుగు బెట్టి యుంచుట ప్రపంచలక్షణము. తద్విషయము చరిత్రకారుల కార్యకంగము.

4. ప్రాథమికపాఠశాలలు, ఉన్నతవిద్యాలయములు, ప్రభుపోషణమున దేశమంతటను వ్యాపించినవి. తదర్థమై వచనకృతులు, నూత్నగ్రంథములును నావశ్యకము లైనవి.

5. వార్తాప్రచార మన్నిటికన్న గొప్ప సంగతి. పత్రికా ప్రచార మనఁగా మహోవ్యక్తుల యభిప్రాయప్రచారము. పత్రిక చిన్నదగుటచే నంచలి రచన లొకొక్కటీయు నొకొక్క విషయమును సమర్థించిన దగుటవలన సంగ్రహమయ్యెను, బిగువు వచ్చెక, విషయ నివేదనావైశద్యమును గల్గియుండ వలసివచ్చినది. అట్టి సంగ్రహరచనలే క్రమక్రమముగా వ్యాస వాఙ్మయముగా మురిరినవి. భాషాసంజీవని, వార్తాప్రవర్తిని, రాజయోగి, శశిలేఖ, చింతామణి, సత్యసంవర్ధిని, వైజయంతి, జ్ఞానోదయము, సకలార్థదాయిని, శ్రీ శారద[1]మున్నగు పత్రికలు నానావిషయంబులను జర్చించుచు కోలాహలముగ నుండినవి. సరస్వతిలోని శ్రీనాథాదికవుల వివర్శనములును, అముద్రిత గ్రంథచింతామణిలోని నాచనసోమనాది కృతివివర్శనలును ఆధునిక కవికృతానేకగ్రంథవిమర్శనములు, వివేకవర్ధనిలోని తాత్కాలికసాంఘికస్థితికి సంబంధించిన వితంతూద్వాహాద్యనేకవిషయంబులును జూడఁ దగినవి.

---

1. వీనితో సూర్యాలోక మనుపత్రిక పేర్కొనమికి కారణమేమో?

6. 1875-76 సంవత్సరములలో స్త్రీజనాకర్షక మని కీర్తిని వడసిన ధార్వాడా కంపెనీవా రాంధ్రదేశమున "కేరలనాటకము" నకుఁ బ్రోత్సాహ జూపిరి. తర్వాత గుంటూరు బళ్లారి నాటక సమాజములవారు పుట్టిరి. కొక్కొండ వేంకటరత్నంపంతులు గారు నరకాసురవ్యాయోగమును, దాను శ్రీరామపంతులు ఉత్తరరామచరితమును, వీరేశలింగముగారు శాకుంతలాదులను, వేంకటరాయ శాస్త్రులుగారు ప్రతాపరుద్రీయాదులను వ్రాసిరి. వీథినాటకములు మరచి పోయి కేరనాటకములు బయలు దేరినవి.

౨. వాఙ్మయ చరిత్ర

అ. పద్యము

ఈ యుగవాఙ్మయము పద్యమని, గద్యమని రెండు తెఱంగుల విభజించియే తీరవలయును. ముం దిట్టి విభజన మావశ్యకము. పద్యకృతులవలెనే గద్యకృతులు ననేకములు పుట్టి మధ్యయుగములోనే గిట్టినవి. రెంటికిని సమాన గౌరవ మబ్బినది. రెంటికిని సంగమ మొనగూర్చినది నాటకము.

1. నన్నయవంశములోని గోపాలుని రామకవి చిత్రాంగదాపరిణయము వ్రాసెను. ఇతఁ డాధునికుఁడైనను కాలము తెలియదు.

2. శ్రీధరమల్లె వేంకటరామకవి బ్రహ్మోత్తరఖండము పద్యకావ్యముగా రచించెను. హృదయరంజకమగు కవిత్వము.

3. అక్కెనపల్లి నృసింహకవి యాదిలక్ష్మీవిలాసము, వల్లభాంబాపరిణయము, ఓఘవతీపరిణయము అని మూఁడు ప్రబంధములకుకర్త. రసవత్కవిత.

4. పైడిపాటి వేంకటకవి నృసింహవిలాసము రచించి గణన కెక్కెను.

5. కొటికలపూఁడి వేంకటకృష్ణకవి శ్వేతాచలమాహాత్మ్యము రచించి. బొబ్బిలిరాజున కంకితము చేసెను. కవనము మృదువై, మధురముగ నున్నది.

6. కాకరపర్తి కృష్ణకవి, శశిరేఖాపరిణయ, ముఖలింగక్షేత్ర మాహాత్మ్యము లను కావ్యముల కర్త.

7. శశిరేఖాపరిణయమును కోనపల్లి వేంకటరంగకవియును,

8. అప్పప్ప యను భట్రాజును విరచించిరి.

9. కృష్ణయ్య పార్వతీపరమేశ్వరపరిణయమును రచించెను. ఇతఁడు పినాకినీతీరమువాఁడు.

10. పిండిప్రోలు లక్ష్మణకవి లంకావిజయ మను ద్వ్యర్థికావ్యమును వ్రాసెను. కుమ్మేరు గ్రామమున కీతఁడు కరణము. ధర్మారాయఁ డనునతని పై నిది దూషణకావ్యము. శతకరూపమును గాక కావ్యరూపమును దాల్చి దూషణకావ్యములుగాఁ బ్రసిద్ధి నొందినవానిలో 'చంద్రరేఖావిలాపము' తర్వాత నిది రెండవది. శిష్ట కృష్ణమూర్తికి ఇతనికి వాదము లుండెను.

11. శిష్ట కృష్ణమూర్తికవి, చాటుకవిత్వపారగుఁడై శ్రీనాథునివలె నానాస్థానము లందిరిగిన ప్రౌఢ. [శ్రీనాథునివలెనే దేశాటనమును గావిం చిన కవులు పెక్కురు గలరు.] సర్వకామదాపరిణయ ప్రభృతుల, బహు గ్రంథములను, హరికారికావళినో, లేక, భవ్యాభ్యునో, లేక రెంటినో యితఁడు రచించెను. సాహితితో సంగీతము పొందుపడినది. కాళహస్తిలో నితఁడు చిరకాలము కాఁపుర ముండెను. ఇతనిధార నిరర్గళాశుధాటికలది. సంస్కృతములో బాణములను, కావ్యములను రచించెను.

12. మంత్రిప్రెగ్గడ సూర్యప్రకాశకవి కృష్ణార్జునచరిత్ర మను రెండా శ్వాసముల ద్వ్యర్థికావ్యమును, భీమలింగశతకమును,

13. అల్లమరాజు రామకృష్ణకవి కవిచకోరచంద్రోదయమును, అచ్చ తెనుఁగు భాగవతమును, శంకరవిలాసమును(1845) సరసశైలితో రచించిరి.

14. పై యుగమునఁ బేర్కొనఁబడిన కవిత్రులకంటె విలక్షణ మయిన జీవితము గలిగి బహుగ్రంథరచనముఁ గాంచి కీర్తిశేషురాలైన తరి గొండ వెంకమ్మ దత్తమండలమునకుఁ జేసినది. ఈమె ద్విపదయందును, వృత్తరచనయందును పరిశ్రమ చేసినది. "రాజయోగసార" ద్విపద ప్రచా

రము బడసి యున్నది. సాధారణముగ నీమె వేంకటాచలమాహాత్మ్యమే జానపదులలో బహునీయం బై యున్నది. శృంగారవర్ణన లుచితముగా "పదముల్ శృంగారసారంబుతోడం గూఢంబుగ" మేళగించి కవన మల్లినది. అచట నచట శబ్దాలంకారము లున్నవి. లలితపదవిన్యాసము మనోహరముగా నున్నది. ఈమెతో సమకాలికురాలై రాఘవరామ, రఘురామ కృష్ణ, కేశవశతకముల రచించిన సుభద్రమ్మను ముందే స్మరించినారము. వెంకమ్మ భాగవత దశమస్కంధమును ద్విపదగా రచించినది. ఇవన్నియుం జూడ బాలవిలంతు వగు నీమె కద్వితీయ వేదాంతభావ మలవడినట్లు స్పష్టపడు చున్నది.

15. కాకరపర్తి బుచ్చిపాత్రకవి; ముఖలింగక్షేత్రమాహాత్మ్యమును. రచించిన కృష్ణకవికిం దనయుండు. సత్యవతీపరిణయ మను లలితకావ్యమును. రచించెను. మచ్చున కొక పద్యముం గనుండు.

"ఎల్లెడలందుం జీకటుల హెచ్చులు చెల్లెం బయోవివృద్ధి పా
టిల్లెం జుోరఘుక్తులు ఘటిల్లె వియోగి హృదంతరంబు భే
దిల్లె రథాంగదంపతుల తేజము డొల్లె రతీశునాజ్ఞ వ
ర్ధిల్లెను జంద్రికాప్రతతి దిక్తటకోటుల నల్లె నయ్యెడన్."

16. పక్కి వేంకటనరసయ్య శకుంతలాపరిణయమును రచించెను. కవి. కాలము 1836. కవిదర్పణచ్ఛందమును, కొన్ని శతక స్తవములను గూడ నిర్మించెను. ఇతడొక యున్నతపాఠశాలలోం బండితుడై జీవియాత్ర గడపెను.

17. చేలూరి వేంకటేశ్వరకవి గోవ్యాసచరిత్రమును, విచిత్ర రామాయణమును రచించినవాడు! శ్రావ్యమైన ధార. విచిత్రరామాయణము నిటీవల నరసింహదేవర వేంకటశాస్త్రియు రచించెను. వేంకట శాస్త్రియే ప్రౌఢముగా రచించె నని కవిచరిత్రకారుని యభిప్రాయము.

18. కోటమురాజు నాగయ్య యధ్యాత్మరామాయణమును,

19. వామరాజు లక్ష్మీనారాయణ బృందావనవిహారమును,

20. త్యాగరాజుమొదలి విద్వత్కవ్యామృతమును, సుబ్రహ్మణ్య నిజయమను ప్రబంధమును రచించిరి. త్యాగరాజు మొదలి ఇంజనీరింగు శాఖలో ఓవర్సీరు.

21. తిరుమల బుక్కపట్టణము తాతాచార్యులు విశ్వగుణాదర్శమును తెనిగించెను.

22. నూజీవీడు సంస్థానము నాశ్రయించిన మాడభూషి నృసింహాచార్యుడు పల్లవీపల్లవోల్లాసమును రచించెను. కవిత్వము ప్రౌఢము.

23. ఓగిరాల జగన్నాథకవి తన సుమనోమనోభిరంజనమును 1876 లో ముద్రింపించెను. 1846 లోనే దీనిని రచించి యుండెనట. పూర్వప్రబంధధారం దలఁపించు నిత్తనిశైలి సంస్కృతసమాసనిబిడమై యుభయభాషా సాహిత్యమును బ్రకటించుచున్నది. ఇది పట్టపరీక్షకు పఠనీయమైనది. సమకాలికు లితని కవనమును బ్రస్తుతించి యున్నారు. కాన, నీకాలములో నిత్తఁడే పండితాదృతికిఁ బాత్రమైనవారిలో నగ్రగణ్యుఁడుగాఁ గన్పట్టును. ఇత్తఁడు సుధీరంజని యను పత్రికాధిపతిగను ఉండెను.

24. నడకుదుటి రామకవి ప్రభులింగలీలలు, హరిమిడేస్తవము, ఆత్మానాత్మవివేకము ననువాని ననువదించెను.

25. మాడభూషి వేంకటాచార్యకవి భరతాభ్యుదయ ప్రబంధమును వ్రాసిన పండితకవి. ఇత్తఁడు సమకాలికుల మన్నన వడసెను.

26. పెనుమచ్చు బుచ్చిరాజు పరతత్త్వప్రకాశిక యను వేదాంత గ్రంథమును కపిల దేవహూతీసంవాదఘట్టమును బెంచి వ్రాసెను.

27. మండపాక పార్వతీశ్వరకవి సమకాలికుల కెల్లరకును వంద్యుఁడై మన్న విద్వత్కవి. ఎనుబది గ్రంథములను రచించెను. కవులవంశములో జనించినాఁడు. ఇత్తఁడు 1833 నుండి 1897 వఱకు జీవించియుండినవాఁడు. ఇత్తఁడు గొప్పపండితుఁడు. నిరర్గళమాధురీ ప్రపూర్ణధారా విరాజితకవియు నై మన్ననవడసినాఁడు. పూర్వకాలకవితాజ్యోతి యిత నియం దొక్కసారిగా నాఁటిపో నున్న దీప మొక్కతేప విజృంభించినట్లు

మెఱసి పోయినది. 1897 నకు తరువాత నిట్టికవులును లేరు. ప్రబంధసంబంధ నిబంధనమును, శ్రీకృష్ణాభ్యుదయమును, రాధాకృష్ణసంవాదమును బోలు గ్రంథములు తర్వాత లేవు. ఇతని కాంచీపురమాహాత్మ్యము అను కావ్యము గూడ కొంత పెద్దది. బొబ్బిలి మహారాజుల పరిపోషణము నందిన యితఁడు పాఠకుల కముద్రితగ్రంథచింతామణి మూలమునఁ జిరపరిచితుఁడు. కవిత్వము నిర్దుష్టమై; శబ్దాద్యలంకారబంధురమై శ్రావ్యముగ నుండును. నవ్యత యంతగాఁ గానరాదు. నవ్యతలేమి మధ్యమయుగమునకు నీ యుగమునకు సామాన్యధర్మమై యున్నదిగదా? ఒక విధముగా నీ యుగము లోని ప్రాచీనానుసృతి కితఁడు ప్రతినిధి.

28. గురురాజకవి శేషధర్మములను,

29. అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి శ్రీకృష్ణకళ్యాణ మను ప్రబంధమును,

30. సత్యవోలు భగవత్కవి రుక్మిణీపరిణయమును,

31. గోపీనాథవేంకటకవి యథామూల వాల్మీకిరామాయణమును వెలిం గించి వ్రాసిరి. వేంకటకవి వేంకటగిరి సంస్థానమునఁ బ్రసిద్ధి కెక్కిన కవీ శ్వరుఁడు. బ్రహ్మవైవర్తపురాణములోని కృష్ణజన్మఖండమును, మాఘకృత మగు శిశుపాలవధను కూడ నితఁడు తెనిఁగించెను. భగవద్గీతాశాస్త్రమును పద్యముగా నొనర్చెను. ఇతనిని మెచ్చి కృతిభర్త యగ్రహార మొసఁగెను. ఇతఁ డాధునికుఁ డగుట నితని విలువఁ దూఁచుటకు మన మశక్తులమే మో? నా యభిప్రాయము కొంపఱకుఁ బడదేమో కాని, ఇతని యథామూల వాల్మీకిరామాయణ మాంధ్రీకృత యథామూలము లన్నిటిలో నుత్తమోత్తమ మైన దని యయ్యెఱ పుస్తకముల నొకేచోట, నొకప్పుడే చదివినయెడల పాఠకులకుఁ దప్పక విశద మగును. సంస్కృతపంచకావ్యములలో నొకటి యగు మాఘము నితఁడు తెలిఁగించిన తెఱఁగునకు శ్రీనాథుఁడును దల యూఁపవలసినదే! శైలి "విద్వత్సంస్తవనీయకవితావేశంబును" మెఱి యించుచు, సలలితపదప్రయోగసంవిధాన నైపుణ్యమును జూపుచు, చదువఁజదువ నింపులు పుట్టించుచున్నది. ఇతఁడు స్వతంత్రగ్రంథ

ములు వ్రాయమి కళంకను. శోచనీయము. ఈన్నంతలో కృష్ణజన్మ ఖండ మించుక స్వాతంత్ర్యము సూచించెడు. ఇతఁడు మారన సింగనల పద్ధ్రతిని కూర్చుండవలసినవాఁ డన్న సాహసోక్తి కాదు. ఒక్కొక్కెడఁ గన్నట్టు పూరణపదంబులు గొన్నితప్ప, ఇతనియందు లోపము లెవ్వియును లేవు.

32. రసప్రదీపికనాఁబడు వైద్యగ్రంథమును వ్రాసిన ముడుంబి వేంకటాచార్యుఁ డీ యుగాదిలోనివాఁ డనిరి.

33. శ్రీకుమారాభ్యుదయ మను ప్రబంధమును, కౌసల్యాపరిణయ మను కావ్యమును, యథావాల్మీకిరామాయణాంధ్రీకృతియు వ్రాసిన శ్రీవావిలికొలను సుబ్బారావుగారు ప్రశంసనీయులు. వీరును కవిత్వమున నవ్యతఁ గాన్పింపక, ప్రాఁతవడ్డమార్గమునే యనుసరించినను సమగ్రసాహితీప్రౌఢిమతో కుమారాభ్యుదయ, కౌసల్యాపరిణయముల రచించి రనుట మరువకూడదు. చతుర్విధకవితానిర్వాహకత్వము నెఱసి రనుటకు సుమనోల్లాస మను టీక సాక్ష్యము నిచ్చుచున్నది. శ్రీమద్రామాయణమును యథామూలముగా రచించుటచే వీరిని 'ఆంధ్రవాల్మీకి' యను బిరుదముతో నాభ్యుదయులలంకరించిరి.

34. శ్రీనీరేశలింగము పంతులుగారు నిరోష్ఠ్యాదినియమములతోను, అచ్చుతెల్గులోను రచించిన గ్రంథము లెల్లరకును దెల్లమే. గీర్వాణపాండిత్యము కొఱత యేమో యనిపించెడు.

35. పెనుగొండ రొద్దం హనుమంతరావుగారు సుబంధువాసవదత్తము ప్రౌఢముగాఁ దెనిఁగించిరి.

36. శ్రీ కొక్కొండ వేంకటరత్నముపంతులుగారు శ్రీబిల్వేశ్వరీయమును వ్రాసిరి. దీనిలో కొన్ని పద్యనామములు బంగార మని, వెండి యని నూతనములు గల్పింపఁబడినందున దూషణలకుఁ బాత్రమైనవి. గాని, దూషించినవాని కవిత్వమున కే విధమునఁ దీసిపోవునది గాదంద్రు. వీరు

మరణించఁగా వీరిని గుఱించి యొకపత్రిక ఇట్లు నుడువుచున్నది. "ఒక గొప్ప పండితుని, ఒక గొప్పవాఙ్మయసేవకుని తెలుఁగుదేశము కోల్పోయినది. విపుల వాఙ్మయరహితమైన ఒక భాషను జదివిన యాతఁడని ప్రస్తుతము ప్రాక్ప శ్చిమదేశములయంచ ఆర్యభాషాపండితులును అర్థావలోకనను పఱపెడి తెలుఁగుపండితుని మహామహోపాధ్యాయ బిరుదము అలంకరించినప్పుడు వాస్తవముగాఁ దెలుఁగుపండితు లందఱు గర్వపడవలసియున్నది..... వీరు రెండు గవర్నమెంటు కళాశాలలయందు పండితులుగ నుండి చేసిన భాషాకృషిమాత్రము తరతరములవఱికును స్మరింపఁబడుచుండఁగలదు." వీరు ఆంధ్రభాషాసంజీవనీపత్రికకు సంపాదకులు. వీరి బిల్వేశ్వరీయమున సంస్కృత సమాసనిబిడత పెద్ద దోషము. వీరి సాంఖ్యశాస్త్రాచార్యత్వమును, తను మధ్యాంబికాబిల్వేశవరస్వీకారమును, వీరి గద్యపద్యగ్రంథములను మాత్రము పై పత్రిక మెచ్చుకొనలేదు. వీరి ప్రసన్నరాఘవనాటకాంధ్రీకరణమును పండితులు తూలనాడిరి.

37. శ్రీపార్థసారథి యను కుమ్మరకొలముకవి దివ్యమైనట్టిదియు, అచ్చతెనుఁగు కవితకుఁ బరమావధియుఁ ననఁగను సత్యవిజయమును వ్రాసెను. ఈ గ్రంథము చెన్నపురి విశ్వవిద్యాలయపు ఆంధ్రభాషాపఠనేయగ్రంథనియామకసభవారిచే పట్టపరీక్ష కొకప్పుడు పఠనేయగ్రంథమైనది. ఈ కవి దొరతనమునం దుద్యోగియై యుండెను.

38. కాళిదాస, భోజచరిత్రాదుల వ్రాసిన చిలకపాటి రామానుజశర్మ సుస్మరణీయుఁడు. వీరెది లలిత శృంగారపదబాహుళ్యము గల కవిత్వ. చెన్న పురియందు పాఠశాలలో పండితుఁడై జీవయాత్రను గడపెను.

39. దాసు శ్రీరామకవీంద్రుఁడు 1846 లో జన్మించి 1908 లో నస్తంగతుఁడయ్యెను. వీరు దేవీభాగవతమును దెలిఁగించిరి. జ్యోతిషధర్మ శాస్త్రప్రవీణుఁడు. చిలకలకొలికి, ముద్దులగుమ్మ, రామాక్షీ గూర్ఖాదిశతక ములనేకములు వ్రాసిరి. సంఘసంస్కారప్రియుఁడు. మనోలక్ష్మీవిలాస

ప్రభృతి రూపక కర్త. అభినవ గద్యపంచను రచించిన ప్రౌఢ. శుద్ధాంధ్ర నాటకముగా శాకుంతలము నాంధ్రీకరించెను. గుంటపల్లి గోపాలకృష్ణకవి, మచ్చ వేంకటకవి, కస్తూరి శివశంకరకవి మున్నగువా రిట్టరకవు లెందఱో గలరు. కాని, యాధునికు లగుటచే నట్టివా రెప్పటికైన గ్రంథముల కెక్కక పోరనియు, విషయములు దెలియకయు విడిచి వెచితి నంతియే.

ఆ. గద్యము

వేల్పూరివేంకటేశ్వరకవి, వ్రాసిన విచిత్రరామాయణవచనము, గోపినాథుని రామాయణపద్యము ననుసరించినదే; 1819 లో సుబ్బరాయశాస్త్రిగారచొప్పెత్తించిన ప్రతి విక్రమార్కకథ తమకడఁ గలదని, శ్రీరావుసాహేబు గిడుగు రామమూర్తిపంతులుగారు రన్నారు. అదియే ముద్రణమునిన తొలివచన గ్రంథమా? విచార్యము, ముద్రింపఁబడిన గ్రంథము లెట్లున్నను పదునెనిమిదవ శతాబ్దారంభమునసే గద్య సారస్వతమునకు కళువె వీరరాజు, విజయరంగ చొక్కనాథుఁడు, వారి యాశ్రితుఁ వ్రాసిన గ్రంథపరంపరచేఁ బ్రాచుర్యము గల్గి మంచి పునాది పడిన దని ముందే చర్చించుకొంటిమి. శతాబ్ది యెత్తి తీగసాగిన యీ వచనము అనేకకృతులతో గడుసుదేఱి యీ యుగములో శాఖలను నిగిడ్చినది. కావ్యము, విమర్శనము, వ్యాసము, చరిత్ర, శాస్త్రము, ప్రహసనము, నవల, సామాన్యకథ, వచనము నని గద్యమును తొమ్మిది భాగములుగ విభజింప నగు.

1. కావ్యములఁజూతము. 1. 19-వ శతాబ్ది మొదటిది చిన్నయసూరిగారి నీతిచంద్రిక. ఇది యతఁడు వ్రాసిన వ్యాకృతికి లక్ష్యగ్రంథముగ నుద్దిష్టమగుటచే, భారతవులపోలిక లనేకము లున్నవి. ముఖ్యముగ నన్నయ పదసారళ్యమును, శంభుదాసుని సంస్కృతరచనలను నాదర్శములుగాఁ గైకొనిన ట్లున్నది. దీనియందలి గుణములు, జాతీయాదుల నుడికారములు, అల్లిక జిగిబిగిభావము లాంధ్రీకృతములు.

2. కోలా శేషాచలకవి గద్యములఁగొన్నిటిని వ్రాసెను. అందు నొక్కటి యగు నీలగిరి యాత్రాచరిత్రము శైలి నీరసము గాక యింపుగ నున్నది.

3. ముదిగొండ బ్రహ్మయలింగారాధ్యకవి శివరహస్యఖండమును వచనముగా తెనిఁగించెను. భాష నిర్దుష్టమైనను, క్లిష్టమై శబ్దాలంకారంబులకుఁ దావలమై యున్నది. విషయనివేదనమే ప్రధానముగాఁ గల గద్యకు సమాస నిబిడంబగు దుర్గ్రాహ్యాధార యంత యవసరము గానేరదు.

4. చదలువాడ సీతారామశాస్త్రిగారు సంస్కృత నాటకాదులను, దండి దశకుమారచరిత్ర పూర్వభాగమును మాత్రమే, విసంధిగ తెలుఁగులోనికిఁ బరివర్తన చేసిరి. శైలిసులభమై, సొంపుగా నుండును. ఇంగ్లీషుభాషలోని గ్రింసు ఫేరీటేల్సులోని పాత్రలకు ఆంధ్రనామము లిడి "నక్కను పూర్వకథ"లను పేరితో పసిబాలురకు, స్త్రీలకు బోధపడఁగల కథలను చక్కని ఆబర్మప్రాయమైన శైలితో వ్రాసిరి. సంస్కృతనాటకముల యాంధ్రీకరణము యొక్కశైలి యాబర్మప్రాయమైన పని యయినఁ బరిహాసవిజల్పనములు నిరామము లేక చెన్నపురి విశ్వవిద్యాలయపు ప్రవేశపరీక్ష బోవు విద్యార్థులకు పఠనీయముగ నుండినవి. వీరు చెన్నపురి గవర్నమెంటును సంబంధించిన నార్మల్ స్కూలునందును, ప్రెసిడెన్సీ కాలేజీలోను, ఆంధ్రపండితులుగ జీవయాత్ర సాగించిరి. ఆంధ్రపండితులుగను, సంస్కృతనాటకములకు ఆంధ్ర వచనకర్తగను ప్రసంశనీయులైనను వీరి గీర్వాణభాషాపాండిత్య మగ్గలము. వీరికి అశ్వశాస్త్రమునను, రత్నపరీక్షాశాస్త్రమునను, భరతశాస్త్రమునను సైతము పరిచయ ముండినది. కొన్నిసందర్భములలో వీరి పాండిత్యచాతుర్యమును జూపి, సమకాలికులకు ఆశ్చర్యముఁ గొలుపుచుండెడివారు.

5. వీరేశలింగము పంతులుగారు నీతిచంద్రిక కుత్తరభాగము నిర్మించిరి. వారి తర్వాతి యితరరచనంబులవలె ధారాళమగు ధారయు, జిలిబిలి తేట తెలుంగుపదంబుల హావణింపుచు గానరాక, యిందు పండితజనస్తోత్రమై వ్రాయబడిన కఠోరపుశైలి గంతులు వేసినది.

6. పార్వతీశ్వరశాస్త్రిగారి యాత్రాచరిత్ర మింకను నుదువఁదగినది.

7. వేంకటగిరి సంస్థానపండితుఁడగు యెనమచింతల సంజీవరాయ శాస్త్రిగారు, ప్రౌఢరచనలో దండి దశకుమారచరిత్ర ననువదించిరి. ప్రశస్తమైన యాంధ్రీకృతి.

8. వావిళ్ల రామస్వామిశాస్త్రిగారి రామాయణవచనము శ్లాఘనీయము. వీరు భాషాగ్రంథముల నెన్నింటినో పరిష్కరించి టీకలు వ్రాయించి, ముద్రింపించి, యమూల్యమగు సారస్వతసేవఁజేసి తరించిన ధన్యులు. వీరి నీర్వాణభాషాపరిచయము స్తుత్యము.

9. బ్రౌనుదొర తాతాచార్యులకథలు సుస్మరణీయములు.

10. మెకంజీగారి కైఫీయతులు వివిధ వ్యావహారికభాషాసంప్రదాయములకు నెలవులు, పఠనీయములు; చరిత్రకారుల కావశ్యకములు. వీరిరువురును విదేశస్థులగు పాలకోద్యోగులైనను నాంధ్రభాషాసేవ మిక్కుటముగఁ జేసి ఆంధ్రము నుద్ధరించినారు.

11. విమర్శనము నాలోకింతము. ఇంతవఱకు సులక్షణసారాప్పకవీయాదులు కేవల దోషాన్వేషణములలోఁ గాలముఁ గడపినవి. అంతకు పూర్వము నీర్వాణాలంకారగ్రంథముల నెఱవు తెచ్చుకొనుటలో సరిపోయినది. తెల్గునఁ బ్రత్యేకవిమర్శనలు లేవు. ప్రజాభిరుచియే ప్రమాణము. కాని, వార్తాపత్రికాప్రచార మురవడిఁ గల్గించి నూతనపక్షమును ద్రొక్కించినది. 1. అట్టివానిలో పూర్వగ్రంథసంగ్రహణ, తద్విమర్శన, నూతన గ్రంథగుణనిర్ణయము లను కార్యత్రయమునకుఁ బూనుకొన్న "అముద్రిత గ్రంథచింతామణి" ముఖ్యమైనది. ఈ పత్రిక కధిపతి శ్రీపూండ్ల రామకృష్ణయ్యగారు. ఆంగ్లేయులలో "డ్రైడన్" వలె నితఁడు విమర్శనజ్ఞానమునకుఁ బితామహుఁడన్నఁ దప్పు కానేరదు. ఇతని యభిప్రాయములను రాజశాసనములవలె వీరేశలింగము, పార్వతీశ్వరశాస్త్రి, శ్రీరామమూర్తి,

సుబ్బారావుగార్లవంటి గొప్పవారే శలంచుచుండిరన్నచో నక్షని యూహింపముం బ్రత్యేకముగ నుడువ నవసరము లేదు. ఇక్కని పేరు పండితకవులు గానివారికి గుండెదెబ్బపడు. ఇక్కని విమర్శనావిధానము పరిశీలింప నిట్లుండెడును. (అ) శబ్దశుద్ధి మొదట గ్రహింపబడుచుండెను (గ్రామ్యమా, గ్రాంథికమా?); వసుచరిత్రలోని సారంగశబ్దభంగభేదమును గూర్చియు, 'ఏమ' ద్రుతప్రకృతికమా, కళయా యనుటయు, పరిహూపరిహ్వాశబ్దముల నెద్ది ప్రయోగ యోగ్యం బగుటయు నిక్కడు చర్చించిన తెఱంగుఁ జదువుఁడు. దెయ్యము, శమంతకము, సౌంభకము, కళంకు, సభికుఁడు మున్నగువాని పరిశీలనముం జూడుఁడు. (ఆ) ఇరువురు గ్రంథకర్తలు వ్రాసిరను వసుచరిత్రగావ్యాలంకారసంగ్రహముల విషయము, ఆముక్తమాల్యదను గుఱించి కర్తృత్వనిర్ణయను నిక్కడు చేసెను. భట్టుమూర్తి యనియు, ఆముక్తమాల్యద రాయల దనియు నిక్కని తీర్మానము. (ఇ) రసపోషణ మొనర్చిన మహాకవుల భావములను బ్రదర్శించుటకుఁ బూటుపడెను. రసికజనమనోభిరామములో 'పరిపరి' యను సీసమునకును, 'కీరమనోజ్ఞవాణి' యను వసుచరిత్ర పద్యమునకును నిక్కడు వ్రాసిన విశదీకరణములు తారతమ్యములు. (ఈ) ఒక యపుగ్రైనను లాక్షణికాభిప్రాయములకు దూరముగఁ బోవుట కీక్కని కసాధ్యము; లక్షణపరిశీలనమున కడుంగడుసరిక్కనము! ఒకప్పుడీ కారణంబుననే పార్వతీశ్వరశాస్త్రి చిరమిత్రుఁడయ్యు నాగ్రహింప వలసి వచ్చెను. 'కరమునెయ్యం' డట్లు సేయుటకు నిక్కని రేఫాదికవిచారము లుదాహరణములు. (ఉ) కవ్రల నొకరితో నొకరి బోల్చు తారతమ్యఘట్టమార్గపద్ధతి (హరిశ్చంద్ర నలోపాఖ్యాన, హరిశ్చంద్రకథలఁ బోల్చి విమర్శించెను.) (ఊ) నిర్భయముగా నిష్పక్షపాతబుద్ధితో సమకాలికుల నిక్కడు విమర్శించె. బిల్వేశ్వరీయవిమర్శనముం జూడుఁడు. (ఋ) అప్పటికూపకంబుల గుణనిర్ణయంబునకు దొరకొనెను. 'సునందినీ, ప్రతాపరుద్రీయ, చిత్రసభీయములు విమర్శనములఁ జూడుఁడు. వీరేశలింగకవికృత శాకుంతల మిక్కసకిఁ రుచింపలేదు. (ఋూ) 1895 'శశిలేఖ' లోని తెనుంగు శబ్దమును, గ్రామ్యభాషను మూల

నాడెను. (భా) మా పత్రిక చింతామణి జడధిభంగసంగతికిఁ దొలంగి రాజ సహజసన్మానభాజనంబై' మొదలగు ప్రకటనలలో నైతము ప్రపంచవచనశైలి ననుకరించుటలో నిత్తడు పోరపాటుపడవలయు ననవలయునా? లేదా? సార స్వత ప్రజాసామ్యమున కిట్టిడు శాసకుఁడై వన్నె కెక్కెను. 2. శ్రీగురుజాడ శ్రీరామమూర్తిగారు కవిజీవితములను వ్రాసిన మహనీయులు. జీవితములు రచించుటలో వినుకగా రచించిరే కాని, కాలవిమర్శనములో చరిత్రముగాక, తమ నమకములనే యూహానముగా గ్రహించిరి. తీక్ష్ణమగు దృష్టితోఁ గొంత వఱకు. నిష్పక్షపాతము గాపడుకొందు, కవిత్వభేదములను విస్పష్టము చేసెను. ఇట్టిదే కావలివారి తర్వాత ఆంధ్రకవిచరిత్రకారుఁడు. ఇతని శైలిమాత్రము విమర్శనశాస్త్రగ్రంథములుఁ జక్కని తోవఁజూపిన సులభసరళధార.3. కవి జీవితకారునికార్యము చరిత్రకారునిలో వైపుల్యము నొందినది. ఎన్నియో దొసంగు లుండఁగను. కాని శ్రీనివేశలింగముగారి కవిచరిత్ర యమూల్య మైనది. ఎంత యెన్నివిధముల వ్రాసినను, ఎట్లో యాతని పరిశ్రమమును, చౌర్య ముగనో, తెలియఁజేసియో యుపయోగించుకొనక తప్పదు. ఎన్ని వాఙ్మయ విమర్శకములు బయలుదేఱను, ఇతని కవిచరిత్ర యితని స్థానమును వచనవాఙ్మ యమున Johnson వంటికానిని చేయక విడువదు. కాలనిర్ణయము కావ్య విమర్శకన్న నిట్టనిలో నధికము. జీవితకారునిది కావ్యవిభజనము; చరిత్ర కారునిది కాలవిభజనము. చరిత్రకారుఁడు పాటించిన విశేషములు కాలనిర్ణయము, కవిజీవితకథనము, తత్కాలప్రభువుల స్థితి, కృతినామములు, భాషాదోషములు. గ్రంథము గడించిన కీర్తిపవ్వలు, శైలిస్వరూపము నను నేడింటిని బేరొక్కన నగును. విమర్శనవాఙ్మయమున కెన్నఁడును చెఱగని పునాది నిత్తఁడు వేసె నని యుగ్గడింపఁగను. ఈ మువ్వరిలోనఁ దగినభావములనే తర్వాతివారు గీర్వా ణాంగ్లేయ విమర్శనాపథంబుల నను గమించి మార్చి కూర్చి పెంపొందించి రనుట యుచితము !

III. వ్యాసము లీ యుగమున మతవిషయమై, భాషావిషయమై మాత్ర మే పెరిగిన వనవలయును. వ్యాస మిట్టి దని వార్తాపత్రికలవలన విన్న ప్పుడే నిర్ణయించుకొని యుంటిమి. శ్రీవీరేశలింగముగారే వ్యాసవాఙ్మయ మున వైపుల్యముబట్టి ప్రథముఁగా నెన్నఁబడవలయును. ఇతని యన్వయ సులభనిర లఘార యనుకరణీయ మైనది. *

IV. చరిత్ర; కవులచరిత్ర, రాజవంశచరిత్రలలో మెలువడిన పిసప వీరేశలింగముగారి స్వీయచరిత్రలో ప్రబలినది. కాని, వాస్తవముగ చరిత్ర యిరువదవ శతాబ్దమునాఁటిదే. బీజములు మాత్ర మిప్పుడే నాటఁబడినవి.

V., VI. ప్రకృతిశాస్త్రాదులను, ఆఱుప్రహసనములను వ్రాసినవాఁడు 'గద్యకవిబ్రహ్మ'నాఁబడు రావుబహదూరు కందుకూరు వీరేశలింగముగారే.

---

* శ్రీకృష్ణదేవరాయలకాలమువఱకుఁ గవులు, జనులకు వచనరచన లింపు నింపు నని కలనైనఁ దలంచి యుండలేదు. వా ర ట్లెఱింగియే యుండిన నిడుదలగు సమాసములును, కఠినపదాడంబరమును, బూర్ణవిందు సంయోగ బాహుళ్యంబును వారి గద్యల మెండుకొని యుండి యుండవు. రాయలసమ కాలీకు లగు పెద్దనాదులసైత మీ యర్థమును గ్రహింపరైరి. [రాయవాచ కము రాజనీతిదెల్పుటకై వ్రాసినది కాన వచనము గృహీతమయ్యె.] తర్వాత విరచితములైన దాక్షిణాత్యగ్రంథముల సముఖము వేంకటకృష్ణప్పనాయకుని జైమినిభారతము మున్నగువానిలోఁ బూర్వకవికావ్యములలోని గద్యలే ఆదర్శము లైనవి. అంతియకాదు; క్రీ. శ. 1850 ప్రాంతమున వెలసిన చిన్నయసూరి శైలికూడ, మిత్రభేదప్రకరణములో దీర్ఘసమాసనిబిడమై తెఱఁగేనా యని సంశయించుట కవకాశ మొసంగినది.

వచనరచనలపరిణామ మిట్లుండ 1885 సంవత్సరమునుండి దేశభాషా గ్రంథకరణసభ విద్యార్థులకు వలయు గ్రంథముల నన్వేషింపఁ దొడంగెను.

ఇతని పదిసంపుటములను గ్రక్కదలించినఁ దేలు బంగారము [ఇతని పద్య కృతులు గావు, అనేకవిషయసంగ్రహణమునఁ బొగడ్తకెక్కిన వ్యాసములు గావు, ఇతని నాటకము లసలేగావు కాన] ప్రహసనరూపముగా, కవి చరిత్ర రూపముగా నున్నదనుట సత్యదూర మెన్నటికిఁ గాదు. ప్రహసనము లిట్టిని దానఁజేసి లేనె లొల్లుకు తెనుఁగునకుఁ దగులుసోకినట్లు అవతారపు బిక్కిరి వ్రాఁతలు ఎక్కువయ్యెనే కాని సలక్షణగ్రంథములు జనింపలేదు. కాని యిదే సందర్భముగ 1875 మొదలు 1886 వఱను రాజధాని కళాశాలాపండితులైయున్న శ్రీ చదలువాడ సీతారామశాస్త్రులు రచించిన సంస్కృత నాటకకథలు, దక్కను పూర్వకథలు అనుగ్రంథములును, వారిదే యగు 'జన వినోదిని, యను మాసపత్రికలోని వ్యాసములును గమనింపఁదగియున్నవి. ఈ గ్రంథములు సాధారణముగ నాంధ్రులెల్లఱికిను చిరపరిచితములు, శ్రీరావి పాటి గురుమూర్తి శాస్త్రిగారు వ్రాసినదియు, స్వాభావిక వికాసముతో నొప్పులు గులుకునదియు నగు పంచతంత్రము నిప్పుడ నెలుఁబడినది.

పీఠపఁ బెట్టఁబడిన శ్రీశఠగుంటము వేంకటరంగశాస్త్రులుగారి భాగవత భారతవచనము లెల్లవారును చవిచూచినవియ. ముముక్షువులకు, విద్యార్థులకుఁ, బండితులకు, వారు వీరనక నెల్లవారికి వీరి భాగవతము, చదువఁజదువ హర్ష మొదవించుచు, వెలలేని విజ్ఞానసిధి నాఁడఁగూర్చు నటుల సార్వజనీనము. ఆ పిమ్మటి కథాసరిత్సాగరములోని యపూర్వనవీన రామణీయకత యొండొకచో వాకొనఁబడినది. అనంతరము ప్రచారముఁ గాంచి విమర్శనపుటద్దమునకు నూత్నవైభవము చేకూర్చిన శ్రీ అక్కిరాజు ఉమాకాంతముగారి వ్యాస ములఁగూర్చి తెలుఁగువారి కిట్టివసి నిర్దేశింప నవసరమే లేదుగదా! వారి "టిప్పసుల్తాన్"లో రసోత్పాదనదక్షమగు శైలిని చూరగొన సిచ్చినందుల కెంతయు వీరు తెనుఁగువారి కభివంద్యులు. ఇవన్నియు నరసిచూడ శ్రీవేదము వేంకటరాయశాస్త్రులాదిగాఁగల సమకాలికు లపూర్వులు నుత్తమ వచన

స్వభావములో నైక్యమొందినవి. కావునసే, యవి యంతయూత్సుక్యమును (Interest) గల్గించుట! వీరేశలింగకవి శాస్త్రగ్రంథములప్రక్కనే కంది సుబ్బరాయకృత పాకశాస్త్రము నుడువఁదగినది.

VII. నవలకును వీరేశలింగమే మొదటివాఁడనవలసి యున్నది. I. "విక్కార్ ఆఫ్ వేక్ఫీల్డు"న కృసృతి యగు నిక్కని రాజశేఖర చరిత్రములోని నీలాద్రి దౌష్ట్యమును, జైరాగి సుపర్ణవిన్యాయమును, సుబ్రహ్మణ్యము ఛాందస బుద్ధియును, కృష్ణజగపతి యూదాచార్యమును మఱచిపోఁజాలము. జాతీయముల నిండి, ఉత్తమోత్తపూవువలె నందము, మున్నగు విలక్షణపదసామగ్రితో బాగుగ నున్నది.

2. దీని తర్వాత చింతామణి పోటీపరీక్షలలో "అహల్యాబాయి" మూలమున నెగ్గిన శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు, సుధాశరచ్చంద్రికా తరముల నన్నటిని సొంతముగ రచించిరి. సౌందర్యతిలక పురాణగాథకుఁ జేసినది. హేమలత, అహల్యాబాయి మహారాష్ట్రపతానులకాలపు చరిత్రకుఁ జేరినవి. రామచంద్రవిజయము వర్తమానసంఘమునకుఁ జేరినది. చరిత్రయు, పురాణము, సాంఘికము నేపీయుంగాక యన్నియు నై యత్యద్భుతకథాసరణితో, నపూర్వపదసన్నివేశముతో, రమణీయపాత్రవిధానముతో రచింపఁబడిన నవల 'కర్పూరమంజరి.' ఆంధ్రప్రపంచము బంకించంద్రుని సీతారామమున కుత్తరభాగమెట్లుండునో యని యువ్విళ్లూరిన వంగపాఠకలోకమువలెనే,

---

గ్రంథరచయిత లండ, కో॥ శే॥ వీరేశలింగముగారి "గద్యకవిబ్రహ్మ" బిరుదునకు మోసపోయి, యంతకు ముందు మంచి పద్యనవాఙ్మయ ముండనే లేదని మన మూహింపరాదు. అట్టని గ్రంథబాహుళ్యము, నూత్నవిధాన సిరూపణములను జెంటినే గ్రహింపవలయును గాని పద్యమున నన్నయవలె, గద్యమున నట్టం డాద్యుఁడయట పొసఁగదు. [త్రిలింగపత్రిక. 1922, వ్యాసములు చూడుఁడు.]

కర్పూరమంజరి ద్వితీయభాగమున కెదురుచూచినది. కవికలము క్షణంబట నాశ్చర్యచకితమై యూగిపోయినదా? గ్రంథకర్త యేకప్రయత్నమును జేయనుగాక! ఈన్నంతలో నవలావాఙ్మయములో నిప్పటికి నితనిదే యుత్తమ స్థానము. ఇతనిశైలి సారళ్య మవశ్య మనుకరణీయము. సౌందర్యతిలక, కర్పూర మంజరి తర్వాత, గుణములఁ బెద్ద. ఇది జాగ్రత్స్వప్నావస్థలమధ్య నుండు అవ్యక్తస్థితిని బ్రదర్శించుచున్నది. కొందఱేమతంబున నిది యితని యుత్తమ నవల. అనుకరణీయమగు నితని ధారాచమత్కృతి ప్రశంసనీయము.

VIII. కష్టలు స్త్రీలకై పెక్కు వీరేశలింగము రచించెను. పనప్పాకం అనంతాచార్యులు మంజువాణీవిజయంబును, శ్రీనివాసాచార్యులు ఖేచరోల్లాసమును ప్రౌఢశైలితోఁ గుప్పించిరి. శ్రీకోపల్లె వేంకటరమణరావుగారు నాచికేతూపాఖ్యానమును రచించిరి. వీరినెల్లర మించిన వా రిర్వురు, చిలక పాటి వేంకటరామానుజశర్మ గారు, వేదము వేంకటరాయశాస్త్రిగారు. వెండవ వారు కథాసరిత్సాగరమును (ప్రపంచానుభవవిజ్ఞానసర్వస్వము) ననువదించిరి. ఆంధ్రీకృతి యగుట విషయవిమర్శన మనావశ్యకము. నిమ్మోన్నతవిరాజితము, వనపుష్పతరులతావృతము నగు కొండసీమవలె కొన్నియెడల నతిజాగ్రత్తగా కష్టపడి కూర్చినట్లున్న సంగ్రహప్రౌఢపదఘాటియు, ఒకొక్కచోనచ్చతెల్గు జిగిబిగియు, కొండొకచో ధారాళ వాక్సరణియుఁ గల్గి యింపుగనున్నది. సహజధార లేమిచే నించుక నాధునికు లొప్పరేమో? భాషలో చక్కని వైదుష్యము గోరువారి కీ గ్రంథము వచన గ్రంథములలో నెల్ల నగ్రగణ్యము.

రామానుజశర్మ బ్రహ్మోత్తరఖండము వ్రాసిన సుకృతి. ఇతని వినోద కథాకల్పవల్లిని, చిత్రకథాలహరిని, చమత్కారకథాకల్లోలిని జూచియుండని యువకుఁ డుండఁడేమో? శైలియో - యొక్కొక్క వాక్యము పుటలనే దాటిపోవుచు, గీర్వాణలలితపదసంయోజితమై, పదముల యర్థమును సైతము

లక్షింపక జదువ నౌత్సుక్యముఁ బెంచు. ఇట్టని యద్భుతరసాస్పదమే కవిత్వము వర్ణనీయము. విశేషశృంగార సర్వాంగవర్ణనాతిరేకముచే సంభోగపుష్టములు నెన్నిటినో లెక్కలేక యొడలు మఱచి రచించినాఁడు కవి. ఇది యొక లోపమే యైనను, పాఠకులప్రీతిని బడసిన ఇట్టిఁడు విపులకథారచన నారి లేనివాఁడు. ఇంతటివారు పూర్వమున వచసకథావాఙ్మయమున లేరు. తర్వాత నెవరును బుట్టలేదు. కాన నాంధ్రబాణుఁ డనఁదగినవాఁడు.

IX. సామాన్యవాఙ్మయమునకుఁ జేరిన గ్రంథములు సాగరమువంటి యలలవోలె నసంఖ్యాకములు. వివిధముల మధ్యఁబుట్టిన తిట్లు మఱుగు పడి నవి. బిల్వేశ్వరీయ విమర్శనము లెన్నియో? ఇంక స్మరింపఁదగినవాఁడు శ్రీ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రులవారు. వీరు స్వకీయముగ దేనిని బూనుకొన్నట్లు లేదు. ఇతరులపై నాక్షేపణలే వీరి కృతులు. అట్టివానిలో హాలశక్తి భాస్కరోదంతము మున్నగునవి విఖ్యాతములు. చిత్రప్రదర్శనములు, వివరణములు, వాదపుస్తకములు, విచారణైకములు నని వ్యాసమును నాల్గుభాగములఁజేసినచో శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగారు వాదపుస్తకవ్యాసమునకు రాజబాటవైచినవారలనవలయును. వావిళ్ళవారలు సుబ్బారావ్గారి యూర్యకథానిధులలోనివగు పల చిత్ర చదువఁదగినవి. వీరి కృష్ణచరిత్రలు పేరొక్కఁదగినవి. బహూరు తార్కరాయశాస్త్రులు ప్రకటించిన గ్రంథముల కనేకములకుఁ డీకలు వ్రాసియు, దశరూపక సూత్రములఁ దొల్గొల్త విచనముఁజేసిపట్టియు, స్కాందపురాణము గద్యత్తో వ్రాసిపట్టియు, నోరి నుపబృంహణశాస్త్రులవారు ప్రాచీనవాఙ్మయసేవ నెంతయుఁ జేసినవారు; యతిపాత్రులు.

౫. నాటకములు

ఆంధ్రీకృత సంస్కృతనాటకములే యీ యుగపూర్వార్ధమున "నెల సినవి" కాని, యుగచతుర్థపాదములో యుపజనాకర్షకమగు ధార్వాడ కంపెనివారి యూర్ధాటము పెరిగినది. దాని ప్రోత్సాహముచే రాజమండ్రిలో

(శ్రీగున్నేశ్వరరావుగారు కారకులు గాఁబోలు!) నొక నాటకరంగమును, బళ్లారిలో నొక నాటకరంగమును బుట్టినవి. ఒకవైపు సలలితమాధుర్యమహనీయములగు ప్రచండప్రసన్నయాదవములును, మఱొకవైపు చిత్రనళీయ విషాదసారంగధరములును, ఘమ్మని పరిమళముల వెదచల్లినవి. పేరొక్కనఁబడఁదగినవారు నల్వురు:- ఆంధ్రనాటకకవితాపితామహుఁడగు ధర్మవరము రామకృష్ణమాచార్యులు, చిలకమర్తి లక్ష్మీనరసింహము, కోలాచలము శ్రీనివాసరావు, వేదము వేంకటరాయశాస్త్రి. ఆచార్యుల యనల్పకల్పనాగరిమయును, శైలీ మంజులతయు, ప్రపంచానుభవప్రకటీకరణమును, పాత్రపోషణమును ననన్యసామాన్యములు. వీరి ఏడు నాటకములు చిత్రనళీయ, సారంగధర, సావిత్రీ, చంద్రహాస, పాదుకాపట్టాభిషేక, ముక్తావళీ, ప్రమీల లాంధ్రలోకమునకుఁ జిరపరిచితములు. వీరు ముప్పదికిఁ బైగా నాటకములను రచించిరఁట! చిలకమర్తివారికి సకలాంధ్రలోకము ప్రసన్నయాదవములోఁ బ్రసన్నమైన సంగతి మనకుఁ గొత్త కాదు. విజయనగరసామ్రాజ్యపతనమును శ్రీరాఘవాచార్యులు ప్రపంచంపఁగా చూచినవారు శ్రీనివాసరావుగారి నారికేళపాకములో నెట్టి ప్రౌఢభావము నిమిడియుండుటయుఁ దెలిసియే యుందురు. వారి సునిసిసి ప్రభృతుల కట్టి ప్రశస్తి యబ్బలేదు. ఇఁక వేంకటరాయశాస్త్రిగారి ప్రతాపరుద్రీయమును, ప్రసిద్ధినొందఁజుత్తించు ప్రతినాటకసమాజమువారును మన్నించుచున్నఁ మన మెఱుంగనిది కాదు. గయోపాఖ్యాన, నరకవధ, చిత్రనళీయ, విషాదసారంగధర, ముక్తావళి, విజయనగరసామ్రాజ్యపతన, ప్రతాపరుద్రీయము లను నేడు నాటకము లొక్కఁచోనుండఁబగినవి. ఆంధ్రవాఙ్మయమున వీని కుత్తమస్థాన మున్నది. ఈయుగము లోని వారనేకులు ధనికులై యుండుటయు, కొంద ఱొకను జీవితులై యుండుటంబట్టియు, వీరితారతమ్యములు మన మనుమఱు తేల్చఁబగుటచు నిపమిత్థమని నిర్ణయ మెన్నిచోట్లనో తేల్చఁబడలేదు. మధ్యయుగము నంతియే. వీనిలో వాఙ్మయచరిత్ర మున్గడించితినేకాని కావ్యవిమర్శన ఇంచుమించుగ లేదేమో!

ఒకటిమాత్ర మనుకొనుచున్నాను. పైవారు వరుసగా కవిత్వప్రాధాన్యమున Shakespeare, Marlow, Ben Jonson, Webster లను బోలుదు రేమో ?]

3. యుగలక్షణ సమన్వయము

1. పురాణకావ్యప్రబంధ కవిత్వము లన్నియుఁ దలచూపినవి. ఈ యుగములో కవితావృక్షములు నవభావపుష్పములఁ బూచుటకుఁ బూర్తిగ నోచుకొనలేదు. రసఫలములు మృగ్యములు.

2. పేరెన్నికఁ గన్నవారు - ప్రబంధకవిశకు జగన్నాథకవి, ద్వ్యర్థికి లక్ష్మణకవి, అనువునకు కృష్ణమూర్తిశాస్త్రి, భాషాంతరీకృతికి గోపీనాథము వేంకటకవి, అచ్చతెనుఁగునకు కుమ్మరకొలపు పార్థసారథి, నవలారచనకు చిలక మర్తి లక్ష్మీనరసింహము, నాటకశ్రీకి ధర్మవరము రామకృష్ణమాచార్యులవారు.

3. సమగ్రనిఘంటు, వ్యాకరణనిర్మాణములు ప్రత్యేకలక్షణములు. చిన్నయసూరి బాలవ్యాకృతి, బహుజనపల్లి సీతారామాచార్యులవారి శబ్ద రత్నాకర, ప్రౌఢవ్యాకృతులు ముఖ్యములు.

4. చారిత్రకీయాది పరిశోధన ప్రబలినది.

5. వార్తాపత్రికలు వంగభాషలో నట్టియకుమారదత్త, బంకించంద్ర. వ్యాసరచనాధిషణ కాళీప్రసన్నఘోషుల వాసిని వెల్వఱిచిన వంగదర్శన, తత్త్వబోధినీ ప్రభృతులవలె కవులకీర్తి వ్యాప్తుల కాశ్రయము మూలములు నైనని. దాన వచనసారస్వతము విపులీకృత మైనవి.

6. నవకవితావిలాసములు శ్లాఘనీయచరిత్రరచనలు పూర్తిగ రాలేదు. బీజములు సైతము మాటుపడియున్నవి. ఉద్యోగము మాత్రము పెరుగుచుండ వచ్చును. లేకున్న నిర్వదవ శతాబ్దారంభ పాదములోనే యంత ఫలవంతమై యుండదు.

7. యుగయుగములనుండి పారుచున్న నాటకాభిరుచి యొక్కొత్తుగా బయల్వడి మిఱుమిట్లుగొల్పు నుత్తమనాటక సారస్వతమును సృష్టించినది.

8. వేంకటగిరి పిఠాపురము లాది సంస్థానములు మిక్కుటముగా భాషాసేవకును బూనుకొన్నవి. క్రమక్రమముగా పిఠాపురము తక్కుంగల యన్నింటిని వెనుకకు నెట్టునట్టి భాషాపోషణమును చేయుటకు సమకట్టినది.

9. కాళహస్తి, బళ్లారి, పిఠాపురము, వేంకటగిరి, రాజమహేంద్రవరము ప్రధానరంగములు. మద్రాసు ప్రధానరంగస్థానమునకు వచ్చుచుండెను.

10. కొందఱు కవులు శతాబ్దాంతమునకు బయల్వడి నవయుగారంభపాద మనఁగా నిప్పటివఱకు నున్నవారిలో సంధి నవయుగముల లక్షణములు సమ్మిశ్రములైనవి. శ్రీసుబ్బారావుగారు, శ్రీవీరేశలింగంగారు నిట్టివారే.

11. ఒక యుపద్రవము మాత్రము వాటిల్లినది. నౌకరీయే జీవనముగా గలవా రెల్లరు నాంగ్లేయమునే పఠింపవలసినవా రగుటచే ననేకు లాంగ్లమున నఖండపాండితిని గడించుటయు, గురుకులాశ్రమపద్ధతి పోయి, "ఇంగ్లీషు స్కూలు" ఉపాధ్యాయుల ప్రాథమికపాఠశాలల సందడిలో, పూర్వము పండితులు జీవనమును ప్రజలుండి గొనువా రగుట వారు మఱుగువడి ప్రజాసామాన్యములో సాహిత్యజ్ఞానము తగ్గుటచే నాంధ్రభాషయెడ నుపేక్షయు గ్రామ్యవాదమును తలసూపినవి. అవి ఈ యుగారంభమునవే చాల కలవరము గల్గించినవి.

12. పాశ్చాత్యవాఙ్మయశక్తి యాంధ్రసారస్వతము నాక్రమించినది.

శ్రీః

ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము

పంచమఖండము - నవ్యకవిత్వము

(1901-?)

ఇరువదవశతాబ్దమును నవయుగ మంటిమి. నవ్యత కవిత్వమునఁ గన్పడినది. కవులు ననీయులు. కాన, నవయుగ మనుపేరు సార్థకము. సాంఘిక స్థితి యందఱికిఁ దెలిసినదియ. ఇప్పటి యాఙ్గ్లేయాంధ్రకరణనవలకు రాజ శేఖరచరిత్ర మాతృక యైనది. నేఁటివ్యాసములకు, నేఁటిప్రహసనములకు, నేఁటి సన్నార్గోపదేశ శ్రీరంగనీతులకు, 'గద్యకవి బ్రహ్మ'గారి పదిసంపుటములలో బీజములు పదిలపడినవి. ఈ యుగమునఁ గ్రొత్తగా బయలుదేరిన ఏకభావగీత ములు, డూఢాగానములు; పిట్టకథలు నేఁటి 'భారతీ', 'శారదలు' నాఁటి కళావతీ ప్రభృతుల కక్కసెల్లెండ్ర వరుసలోనివి. నవయుగపుఁదెఱ యెత్తినాఁడు కాల పురుషుఁడు. యుగారంభమైనతోడనే విజ్ఞానచంద్రికలు విరివిగాఁ గాచినవి. ఆంధ్రప్రచారిణీ నృత్యము దర్శనీయ మైనది. బొంబయి వాసము వీడి యాంధ్రపత్రికామణిని చెన్నపురిఁ జేరినది. ప్రథమాంకమునకు నాందీపద్యమును శ్రీ తిరుపతివేంకటకవుల దివ్యావధానచాటుగానములలో వెల్వడినది. సూత్ర ధారులగు నీ కింకవీంద్ర ఘంటాపంచాననుల రసోపాసనము ముఖ్యమని తలంచి పురాతనాధునాతన పంథలఁ బరిశీలించి భారతనాటకముల రచియించి, యేకభావకావ్యముల నల్లు తెరువులు సూచించిరి. నాటకారంభమైన

వెంటనే శ్రీవేంకటపార్వతీశ్వరకవులు "కావ్యకుసుమావళి"ని సభ్యులపై నవ్యశైలి పరిమళములు వ్యాపింప నొక్కమ్మడిఁ జల్లినారు. "హారావళి"ని కంఠముక్తావళులుగాఁ దాల్చి దర్శనీయులైనారు. శ్రీ కే. వి. లక్ష్మణరావుగారు రాఁచుచు జూఱిని త్రాగుట కయి "విజ్ఞానసర్వస్వపు" చెఱుపు నందించుటకు మొగలుపెట్టిరి. పాశ్చాత్య విమర్శనములోని ముఖ్యసూత్రములు ప్రసాదించి యాఁచకులకుఁ "గవిత్వతత్త్వ విచారము:" జేయుటకు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు, పాశ్చాత్య నాటకఫక్కికిఁ దిరిగి కంఠాభరణము పాఠకుల మెడకు దగిల్చి కడుపుబ్బ నవ్వించిన శ్రీ పాముగంటి లక్ష్మీనరసింహారావుగారు, "కన్యాశుల్కా" మరు కేకతో సభ్యులెల్లర నొక్కసారి హాస్యకళాపరవశులను జేసిన శ్రీగురజాడ అప్పారావుగారు మఱుల వాఙ్మయరంగమునఁ గన్పడలేదు. ఈమధ్య వ్యవహారభాషయే యనుసరణీయ మని *శ్రీ రావుసాహేబు గిడుగు రామమూర్తిపంతులుగారు! (జూలై, 24. రాజమండ్రి త్రైయినింగు కాలేజిలో నుపన్యాసము) వ్యావహారికభాషలో వెలువడిన వాఙ్మయము ముఖ్యముగా "పిట్టకథలు" భారతిసంపుటముల నెక్కడఁబట్టిన నక్కడ సాక్షాత్కారమగును. "సఖి" క్రొత్తగా వచ్చినది. ఇది యిట్లుండ ఉగాదినాటి వేఁపపూతవలె విరసములైనచో నుత్తమాశయపూరితములు గొన్నియును, పైడాబుసరిపదముల యల్లికలతో వరిమొక్క, వడ్లగింజ; గోధుమపైరు, పక్షి గూఁడు మొదలగువానిని వర్ణించునట్టివి కొన్నియును, తళుకుక్కున మెఱసి పోవు కల్పనావిలాసములతో నొయ్యారమును గుబ్బ సరసభావతరంగములతో నోలలాడించునవి కొన్నియును, కళానందమును బూర్తిగ నీఁజాలని

---

* ప్రాఁచెఱుఁగుకమ్మ మున్నగువానిని పరిషత్సంపుటములందును, 29-1-1926 ఆంధ్రపత్రికలోని ప్రస్తుత భాషాస్థితిఁ దెల్పు "సాక్షి" గారి వ్యాసమును జదువుఁడు. సుప్రసిద్ధవ్యావహారికపదజాలము నైకొనుట తప్పనిసరి. కాని, గ్రామ్యము నిచ్చయమే.

యపరిపూర్ణవిషయ నివేదనములు గొన్నియును నగు ఖండకృతులు, నేకభావ గీతములు, పాటలు, గీతకావ్యములు, చాటువులు, పిల్లకవుల యుల్లరులు వచ్చి నవి. కాని, ప్రభావసంచలనము వస్తైక్యముతో మేళగించినవె గావు. ఈ విశృంఖలవిహారములలో, నీ వెట్టిపాటలలో, నీ విపులవర్ణనములలో నొక పరమార్థమమాత్ర మున్నది. నవభావనిజములు మొలకలెత్తిన వనుట తెల్లము. వసంతర్తు వాసన్నమైన మాట వాస్తవము. మహాకవిచంద్రోదయమునకు ముందటి రిక్కలవలె అనేకులు గానము చేయుచున్నారు. భగవదుద్దేశ మెవనియందుఁ జొచ్చునో వానియందు ప్రజాశయమును ఫలింపక తప్పదు. కాని, యెప్పటికో చూడవలసియున్నది! యుగప్రశ్నమపాదమున ముఖ్యులగు శ్రీమంగిపూఁడి వేంకటశర్మ, రాయప్రోలు సుబ్బారావులకృతులు జాతీయా దర్శరుచిరములు; లలితశైలి గలవి: అభినందనీయములు.

ఈ యుగములో 1925 వఱకు పొరలివచ్చిన సారస్వతరంగము పరి ణామతీరమునకుఁ దగిలి కాలసముద్రములోనే లీనమైనది. ఒక యంకము ముగిసిన ట్లయినది. మొదటిదూకులో నిర్వ రాఱితేఱిన చరిత్రకారులు. ఒకరు కీర్తిశేషులైరి! ఇంకొకరు వృద్ధులైరి. రెండవదూకులో నిర్వురు కవులు గద్యపద్య నిర్మాతలు. ఒకరి నాటకోపన్యాసములు విఖ్యాతములై వారును వార్ధక్యమునకు వచ్చుచున్నారు. ఇంకొకరు [ఇర్వురైనను కలసియే వ్రాయు చుండుటచే నొకరైనారు.] నవలల, గీతముల వెదచల్లిరి. మూఁడవదూకులో భాషాంతరకారు లిర్వురు. ఇర్వురును పండితులు. కీ. శే. లక్ష్మణరావుగారి యుపన్యాసపరిశోధనలు, హిందూ మహమ్మదీయ మహాయుగములు మఱువ రానిని; సుస్థిరములు. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారి కెట్లు మనము కృజ్ఞ తను జూపి ధన్యుల మగుదుమో తెలియదు. ప్రమాదములు లేని సర్వజ్ఞుఁడు సర్వజ్ఞుఁడే! వారు సమస్తాంధ్రమహీతలమునకు నాచార్యులు. వారి

---

1. రక్తాక్షి శ్రావణ సారస్వతానుబంధము; శ్రీనండూరి బుగా రయ్యగారు.

యాంధ్ర చరిత్ర యాంధ్రజాతీయకథావాఙ్మయసౌధమునకుఁ బునాది. ఆది చరిత్రగ్రంథము. ఎంతమంది ఇంక వ్రాసినను అది పడిపోదు. వీ రిరువురును మనకు 'గిబ్బన్', 'మెకాలే'ల వంటివారు. శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహా రావుగారు సాక్షికేక లందఱికిను వినంబడినవి. వీనిలో మనుజవర్ణనలు, విచిత్రదీర్ఘసమాసములు, సంకరభాషాప్రయోగము, అసమంజసోపమానములు, విలక్షణసన్నివేశములు మొదలగునాని సాహాయ్యమున వారు హాస్యవర మును గురిపించిరి. ఈ హాస్యమునకంటె వారు నాటకములోఁ జూపిన హాస్య మౌచిత్యశోభిత మని కొందఱి యభిప్రాయము. వేంకటపార్వతీశ్వరకవుల పేరనే యీ యుగము పిలువఁబడవలయు నని తద్భక్తు లనుచున్నారు. [కాని యీ యుగాంత్యము దవ్వులనున్నది. అంత్యము తర్వాతివారు ఇరువ దొకటవశతాబ్దిలో విమర్శకుల కెట్లు తోఁచునో! మాటల కేమి గాని వీరిని మించినవా రింకఁ బుట్టరనియా? లేరనియా! వీరి నవలలో ననేకము లను సృతు; లొండొంటికి కొన్ని యనువాదములవలె నున్నవి. వసుమతీవసంతము లోని కథను 'క్వీన్ టిక్ డర్వ్' ర్డను స్కాటునవలతోఁ బోల్చి చూడుఁడు. పిచ్చిళ్యామలలోని కథను Macbeth మేక్బత్తను శకవీరు Shakespeare ని నాటకవృత్తముతోఁ బోల్చి చూడుఁడు. పోలికలున్నను సొంతకవనముఁ జూపలేదా? అన్నఁ జూపినారు, [మాతృమందిరమున పత్నైక్యము శూన్యము. నిల్చిన దొక 'ప్రమదావనము' ఈ గ్రంథ ముత్కృష్టమైనది. ఇందలి కథావిధానములో కవుల శక్తి యంతయుఁ బ్రదర్శిత మైనది. ముఖ్యమగు గుణము శైలి శైలియే తక్కిన నవలలను సైత ముత్తమములుగా మార్చినది. వీరి శైలీమాధుర్య మపరిమితము. చిత్రకళాతైక్ష్ణ్యము, నిగ్గు నొకచోటఁ గుడిగూడినవి. కాని, విశేషముగా కళ కవసరము గాక, వసుమతీవసంతము లోని సుందరిని జూచి మనము ముగ్ధుల మగుచున్నది శైలివలననే. ఈశైలి యొక్క మంజులతామహనీయరసోదంచితమాధురి హారావళిలో, కావ్య

కుసుమావళిలో నంతమొందినది. ఏకాంతసేవలో నిర్గుణమైనది. [ఏకాంతసేవ యుత్కృష్టమని యందురు శ్రీ వీరరాజుగారు; కాని యందేమియుఁ గానిపింపదు. విషయము గగనకుసుమము. పలమాత్రమునుగురించి నివేదనముద్రుగాని యందు కల్పన లేదు; వస్తువులేదు. రవీంద్రుని భావోన్నతి లేదు. (An old Essay on Criticism) చదువుఁడు. వట్టి శబ్బిబ్బుమాటలు. భాగోతుల కృష్ణవేషము వలె నాడంబరము.] నిష్పక్షపాతముతో సత్య మరసినచో వారి ప్రమదావన వసుమతీవసంతములు రెండే గద్యలో కీర్తి కాలవాలములనియును, పద్యములలో హారావళియు, కావ్యకుసుమావళిలోని కొన్నియును మాత్రమే రత్నము లనియుఁ దెల్లమగును. ఉత్కృష్టగ్రంథ మేదియైనను, నాటకైనను కావ్యా లాపములును స్మరణీయము లనక తప్పదు. క్రమక్రమముగా వీరికైత ముదిరి, మార్పులేమి విశేషమగుట, రుచింపని రసాయనమువలె నిసుగెత్తించుచున్నది. ఎట్టులున్నను, వంగభాషానువాదములచే, స్వకీయకల్పనాంకురములచే వీరు తెలుగుసరస్వతి నారాధించి ధన్యులైరి. శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిగారు కవిరాజ బిరుదాంచితులు. శ్రీ జనమంచి శేషాద్రిశర్మగారి ఆంధ్రీకృతు లనేకములు. భావి విమర్శకులు పండితేతరులుగా వీరి నెట్లు గణింతురో! సాక్షిశైలిని గుఱించి యెంతేని ముచ్చటింపవలసియున్నది. వ్యాససారస్వత ములో నిట్టిది మఱొక్కటి యుండఁబోదేమో యనిపించు. దీనిమహిమ ముందు తెలియఁబడవలసియున్నది. సాక్షికర్త వ్రాసిన నాటకములు నిటులే సువిమర్శనీయములై యున్నవి.

ఇక్కడికి ముఖ్యులను జేర్చుకొన్నట్లే పద్యములలో 'భావకవిత్వ' మని బయలుదేరినది. భావకవిత్వ మాంధ్రశతకములలో నెన్నియేండ్లుగనో దాఁగుకొని యున్నది. అవి యనేక భావప్రకటనాభవ్యములు. నేఁటి ఖండకృతు లన్నియు నొక విషయమునే చెప్పును. ఇంగ్లీషు సానెట్లు, బాలడ్లవంటివి కాని, యేకభావగీతము లంటివి; మోహగానము లంటివి.

'కృష్ణపక్ష'కర్త [శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు] యువకవులలో మంచి మార్గమును సూచించుచున్నారు. వీరిలో వెంకటపార్వతీశ్వరకవు లింగ్లీషు

రా దని చెప్పి చూపిన యుదాహృతులఁబోలినవియే ! యాంగ్లేయాధికరణము లెన్నియో యున్నవి. కాని, 'ఆకులో నాకునై' - వీరిశైలి నిరుపమానముగా భావములతో నేకీభవించినది. వీరు రెండవ యంకములోనివారు. చక్కని దియు, ప్రౌఢమైనదియు, రసోపపత్తికి సంపూర్ణకారణము నగు వీరి శైలి స్వకీయకల్పనావేశముతో విజృంభింపఁగల దనుట కెడ మున్నది. వ్యావహారికభాషలో గ్రంథజాలమునకు దారితీసిన శ్రీ గుడిపాటి వేంకటచలముగారు విమర్శనీయులు. వారి 'శశిలేఖ' లో కవి యేమి చెప్ప నుద్దేశించెనో కాని, తేలినదేమో పూర్ణస్త్రీస్వాతంత్ర్యము గూడ దను నీతియే! శశిలేఖా—సుందరరావుల, శశిరేఖా—రామరావుల సమావేశములు భిన్నములు; భిన్నభావసుందరములు. కృష్ణమూర్తి యవకాశమే యియ్యకుండి యున్నచో—కాని, విధి వేఱుగా నున్నది. వీరి 'పిట్టకథలు' సాంఘికములు. భావవ్యాప్తికన్న రసావేశము, కళాలాలిత్యమే ఎక్కుడుగా నున్నది. వీరి 'కన్నెటికాలువ' లోని కొన్ని ఇతివృత్తములు కళోచితములు గావు. వీరి 'సారంగధర' లోని రాయబారి బ్రాహ్మణుని పాత్రపోషణము, చిత్రాంగీ స్వభావపరిణామము రమణీయములు. ఇట్టి కళాసన్నివేశము గల వీరు, భాషను సంభాషణములలో నెట్లుంచినను, వర్ణనలలోను గ్రామ్యమే యుపయోగింపఁదలంచుట భావ్యము గాదు. ముఖ్యముగా నవ్యత వీరిగుణము. వ్యావహారిక భాషాకవిత్వములో పిట్టకథలకుఁ దర్వాత నూహాగాన ములు ముఖ్యములు. ఎంకిపాటలు మొదలగునవి మోహశృంగార కావ్యపరంపరకుఁ జేరునేమో! శ్రీ బసవరాజు అప్పారావుగారియొక్కయు, అబ్బూరు రామకృష్ణరావుగారియొక్కయు, కవికొండల వేంట్రావుగారియొక్కయు పాటలు సంప్రదాయవిరుద్ధములైనను భావసౌకుమార్యములు గలవియాట సారస్వతము వానిని విస్మరింపఁ జనదు. వానిభావములకు ప్రజ తలయూఁచిన దనుటయే వానినునత. జెప్పెడు. (నేటిసారస్వతమను శీర్షికగల శ్రీ ఉమాకాంతముగారి యుపన్యాసము అక్షయసారస్వతానుబంధములోఁ జూడుఁడు.)

పార్వతీశ్వరశాస్త్రిగారి స్వదేశసంస్థానచరిత్రమును, పూండ్ల రామకృష్ణయ్యగారి పార్వతీశ్వరకవి జీవితమును పూర్వ శతాబ్దగ్రంథములు. శివాజీ, చంద్రగుప్తులును, శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతముగారి సీనాచరిత్రయు, అశోకుడును, శ్రీ వీరభద్రరావుగారి తిమ్మరుసు, తిక్కన జీవితములు, వీరేశలింగముగారి స్త్రీ పునర్వివాహ బ్రహ్మసమాజచరిత్రములు, విద్యాసాగర, వల్లభాచార్యాదిజీవితములును, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి శృంగారశ్రీనాథ, కనకాభిషేకములు, శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి యర్థశాస్త్రమును, శ్రీ రాయజగపతివర్మగారి పెద్దాపురచరిత్రమును, శ్రీ సదాశివశాస్త్రులవారి [illegible] గోటివారి చరిత్రమును గణనీయములు. విమలాదేవి, చంద్రగుప్త, ఆంధ్రరాష్ట్రము మున్నగునవి రచించిన శ్రీ భోగరాజు నారాయణమూర్తిగారును, రాయచూరు యుద్ధము మొదలగునవి వ్రాసిన కేతవరపు వేంకటశాస్త్రిగారును, విజయసింహ, పాతాళభైరవి (రైనాల్డ్సునావెల్సున కనుసృతి) మున్నగునవి వ్రాసిన ఎ. వి. నరసింహపంతులుగారును, అళహసింగరీత్యాది పరిశోధక నవలలను వ్యావహారికభాషలో వ్రాసియున్న శ్రీ చింతా దీక్షితులును, వేగుంజుక్క గ్రంథమాలా సంపాదకులును నవలాకారులుగా నున్నారు. ఆంధ్రపత్రికాధిపతులు నాగేశ్వరరావుగారును భాష కమితోపకృతి గావించిరి మహనీయులు. వీరితోఁగూడ శ్రీ ముట్నూరి కృష్ణారావుగారును ప్రశంసార్హులు. వీరు మువ్వురును (?) నవయుగమున భాషాపోషణను బాటించినట్టి బ్రహ్మ విష్ణు మహేశ్వరులు. బ్రహ్మ (పూర్వగ్రంథ) వేదముల నుద్ధరించినను, విష్ణువు భాషాస్థితిని బెంపొందించి సర్వసహితుఁడై దనరియు, మహేశ్వరుఁడు విజ్ఞాన చక్షురున్మీలనముఁ గావించియు వెలయువారనిగదా పురాణములఁ జెప్పఁబడు చున్నవి! వాఙ్మయోపన్యాసకులలో బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రులుగారును, శ్రీ. చి. లక్ష్మీనరసింహంగారు, శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారును ప్రశంసనీయులు. విమర్శ గ్రంథములలో నుత్తమోత్తమమైన

గొన్నియుగ్గనికవిత్వతత్త్వవిచారమించుక స్వతంత్రాభిప్రాయములతో విశ్లేషణాత్మకమైనను, అనేకవిషయముల నేర్చి సుస్థిర గ్రంథరాజమైనది. శ్రీహరిసర్వోత్తమరావుగారి "విమర్శకరాజకవి" యును, కీ. శే. శ్రీ రంజనగరం తేవపెరుమాళ్ళయ్యంగారి మనుచరిత్ర, భాగవతాది పీఠికలును, శ్రీనాగపూడి కుప్పుస్వామయ్యంగారి భాగవతోత్తరరామాయణాదులలోని యుపోద్ఘాతములును, శ్రీ రంగనాథకృష్ణశర్మగారి వ్యాసములును, అతివిపులము నమూల్యము నగు బ్రహ్మశ్రీ పర్వతుల చిన్నసీతారామస్వామిశాస్త్రులుగారి వసుచరిత్ర విమర్శనమను పరిశోధనగ్రంథము, శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి భారతాపతాకికలును స్మరణీయములు. కీ. శే. వంగూరి సుబ్బారావుగారి వేమనయోగి, కళాకృష్ణవృత్తచరిత్ర, ఆంధ్రవాఙ్మయచరిత్రలు దివ్యకృతులు, సర్వజనపఠనీయములు. శ్రీ ప్రభాకరశాస్త్రిగారు చాటుపద్య మణిమంజరి, ప్రబంధరత్నాకరముల మూలమున భాషకుఁజేసిన యుపకృతి ఇంతింతనరాదు. ప్రజాసామాన్యమునకు వాఙ్మయాభిరుచిని గల్గించుటకు "మణిమంజరి" అద్వితీయపరిష్కారకము. శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారిది యగు చాటుపద్యరత్నాకరమును జూచితిని. శ్రీ మైనంపాటి హనుమంతరావుగారి మల్లికాగుచ్ఛ మొప్పులకుప్ప. శ్రీ చెన్నాప్రెగడ భానుమూర్తిగారు, రాజతరంగిణి నాంధ్రీకరించిన శ్రీ ఆర్. వి. కృష్ణారావు బహదూర్ వారు, నాస్తికధ్వాంతభాస్కరాదులఁ గల్పించిన శ్రీ కుమారయాచేంద్రభూపతియు సంస్మరణీయులు. ఆంధ్రభారత భాగవత వచనములు వ్రాసిన శ్రీ శతఘంటము వేంకటరంగ శాస్త్రులుగారును, భక్తవిజయకర్త శ్రీ దేవరాజసుధియును, ఆంధ్రప్రజకు చిరపరిచితులు. నీతికి దూరముగాకయె లక్షణమును త్యజింపకయె మనోహరభావప్రకాశకము లనఁదగు కృష్ణీవలుఁ డాదిగాఁగల గ్రంథములు రచించిన [1] శ్రీ దువ్వూరి రామిరెడ్డిగారభినందనీయులు. "వేణీసంహార" నాటకమును అంధ్రీకరించినవారు, వసుసూక్తి ప్రకాశికలో తమ యద్వి

---

1. ఏమి పాశ్చాత్యుల ననేకచోట్లు ననుకరించిరి. భావముల ననుపదించిరి. అయినను నవీనగుణసనాథములగు వీరి కృతులు సువిమర్శనీయములు లు

తీయ సాదృశ్య ప్రదర్శనమును నీతిని గన్పఱచి, నీతికవితకు నీ యుగాదిలోఁ బట్టుగొమ్మ యనఁదగువారును నగు శ్రీవడ్డాది సుబ్బారాయఁడుగారు ప్రశంస నీయులు. వారి భక్తచింతామణియు, శ్రీ ఆదిపూఁడి సోమనాథరావుగారి సర్వమాన్యశతకమును జాలఁ బ్రశంసనీయములు. శ్రీసూర్యరాయాంధ్రనిఘంటు నిర్మాణమునకుఁ దోడ్పడినవారును, ననేక కవులను పండితులను బోషించియు, సన్మానించియు, నాంధ్రభోజుఁ డను ఖ్యాతికి లక్ష్యమైనవారును, విద్వాంసులును నగు శ్రీశ్రీ పిఠాపురము మహారాజులుంగారిని భగవంతుఁ డాయురైశ్వర్యములనిచ్చి చిరకాల మాంధ్రభాషాదేవి నారాధింపనను గ్రహించును గాక !

మధ్యమ సంధియుగసారస్వతముల గుణనిర్ణయము వానిలోని యుత్తమ కవుల నిశ్చయించుటయు ప్రజలపై నాధారపడి యున్నది. నే నిచ్చిన యభిప్రాయములు సమగ్రములు గావు. ఉత్తరరామాయణాంధ్రీకృతికర్తపాత కులలో బహుసంఖ్యాకులకుఁ బరిచితుఁడు. ప్రాచుర్యమును బట్టియే కవిస్థాన నిర్ణయముఁ జేయలేకున్నాము, నది యొక సుగుణము లేనిదే ఘటిల్లదని ఘంటా పథముగ వక్కాణింపవచ్చును. అయినను 1900 సం. నకు తర్వాతికవులను భావివిమర్శకుల కొప్పగించి, కవిజీవితాదుల నించుక ముచ్చటించుకొనుచు నాంధ్రవాఙ్మయ సర్వస్వ సింహావలోకనముఁ జేసికొని విరమింతము.

సింహావలోకనము

ఇఁక వ్యాయఁబోవునది విశ్రాంతిసంభాషణము. లోకాభిరామాయణము. కాన నించుక హాఁదసము తప్పదు. పైఁగా నన్నియుఁ జిక్కుప్రశ్నలే. అథర్వణాచార్యునకు—నన్నయకుఁ గలహామఁట! ఎటు పోసఁగును? వేములవాడ భీమకవి గ్రంథము నడంచివైచుటచే నన్నయకు మతిభ్రంశము గలిగినదా? లేక, యథర్వణాచార్యునివలననా ? కవిజనాశ్రయము రేచనదా ? లేక, భీమనదా ? గోకర్ణుని ఛందోగ్రంథము వేఱున్నదా? లేములవాడయా? లేక, వేములవాడయా? "ఆసీతాభ్యుపదా" వృత్తమును రచించిన భీమకవి

కోమటిసూషణుల నంత తేలికపద్యములలో రచించెనా? వేమన్న శ్రీకృష్ణదేవ రాయలకుఁ బూర్వుఁడా ? అధునాతనుఁడా ? మూగచింతలపల్లెయూరు, కొండవీడు వాసము, కటారుపల్లె సమాధియునా? తిక్కన తాంబూలరాగ ముతో నన్నయభట్టారకుని పద్యమునకు మెఱుఁగుపెట్టి దివిచెనా! తెల్గుననే కాని, సంస్కృతములో "కవిబ్రహ్మ" కు పాండిత్యము లేదా ! కుమ్మరి గురు నాథుఁడా మహాకవి భారతరచనకు, వ్యాసునకు శ్రీ గణపతివంటివాఁడై నాఁడు? ఎఱన్న పూర్వగుణసనాథుఁ డని యాసడించుకొనియే సోమన్న నవీన గుణపారీణుఁ డయ్యెనా ? పాల్కురికి సోమనాథుని ద్విపద నప్పటివారు పరిహసించుటా? నన్నెచోడుఁడు ఛందోలక్షణము తప్పుటచేఁ బోరులో మడి సెనా ? శ్రీనాథుఁడు సర్వజ్ఞసింగభూపతి యాస్థానమునకుఁ బోవువేళలో దిగులుపడి, "సకలసద్గుణనికురంబ శారదాంబ" యని ప్రార్థించెనా ? కర్ణాట కిరాటకీచకులు దన కృతి నాశింపఁగా నాంధ్రభారతియే కన్నీ ళ్లురవడింపఁ గన్పడినదా పోతన్నకు? శ్రీనాథుఁడు "సిరికిం జెప్పఁడ"ను పద్యమునుబోధించు టకు మంచి యుక్తినే పన్నినాఁడు! తంజావూరి సరస్వతీమహాలులో పోతనచే రచింపఁబడిన యసమగ్రభాగవతషష్ఠస్కంధ మున్నదఁట ! ఎద్దులు లేకయె నాగలిని దున్నించిన మహాత్ముఁడు యోగియా? సంసారియా? కొడుకు ప్రౌఢ కవి మల్లనయే యైన భాగవత శిథిలాక్షర పూరణ మాఁడేల చేయక పోయెను ? శ్రీనాథుఁడు "ఇల్లీ ! కన్నడరాజ్యలక్ష్మి" యని సంబోధించిన యున్కికేమి హేతువు ? 'కవిలోకబ్రహ్మ" యని పెదపాటిసోమన కెవరు బిరుదు నిచ్చిరి? రాయలు కర్ణాటకుఁ డయ్యును 'దేశభాషలయందుఁ దెలుఁగు లెస్స' యని యుడివినాఁడా? కందుకూరి రుద్రకవి రాయల సభలోనివాఁ డేనా? సుగ్రీవవిజయయక్షగానమును రచించిన యీ రుద్రకని యిభరామని సంస్థానమువాఁడా? రాయలతోఁ గవీశ్వరదిగ్దంతి యను బిరుదముతో చద రంగపుటెత్తులు వేయుచున్న బొడ్డుచర్ల చినతిమ్మన "చారువచఃస్థితి" నొప్పు వాఁ డేల గ్రంథములు వ్రాయలేదు ?

"కొండవీడు మందేరా! కొండపల్లి మందేరా!
కాదని యెప్పుడు వాదుకు వచ్చిన కటకందాకా మందేరా!"

యన్న చాకినాని శకునవాణి ఎంత యమోఘమైనది? "వాణి నారాణి"యగి యొకరాత్రిలో జైమినిభారతమును రచించిన పినవీరభద్రుని యసాధారణాశుకవిత్వ లాలిత్య మెంత వొగడందగియుండెనో? పేకివారికథ నంటగట్టుకొన్న పింగళి సూరన్నగాథ ఎంత నిజమో?

కదలు మిట మాని దివిజ గంగాభవాని?"

యన్నంతనే దంటలూరి యన్నమరాజు కట్టిన కట్ట తెగిపోయినదే యైనచో నప్పకవి చెప్పినచొప్పున పద్యములు వ్రాసి యాధునికు లేల కార్యముల సాధించుకొనరు? అప్పటి దృఢవిశ్వాస మిప్పుడు తుత్తుము రైనది. సంశయాళువులు, కార్యకారణవాదులు పెరుగుచున్నారు. ఇది వివమర్శనాపక్షమునకు శుభసూచనయే కాని, సహజప్రతిభావ్యగ్రతకు మూలము గానేరదండ్రు. అహోబలపండితుని యాంధ్రశబ్దచింతామణి కళ్ళలో, మరణించిన సారంగధరుడు బ్రతికివచ్చినాడు. మాళవములోని కళ రాజమహేంద్రవరముదాక యెగబ్రాకినది? లోకవార్తల నెట్లు విశ్వసింపనగు? ఇప్పటి రాధాకృష్ణ ప్రణయగీతముల సారమును జిత్రించిన కందుకూరి జనార్దనాష్టకమును వ్రాసిన సుకృతి రుద్రకవియేనా? భృంగపంచకమున్ జెప్పని భట్రాజ కవి యుండడు కదా? శ్రీనాథునిదేనా కృతి? "పుల్లకవి నేను గోపెకావల్లభుండు" కొంటెవాడుగా మన్ననీతిమంతుడు. పూసపాటి సీతారామరాజునట్టివానికి "వన్నెసుమీ రాకొట్టుట" యసుమాట వినవలసివచ్చినది! కవులు స్వతంత్రులా సంఘమునందు?

"పెండెలనాగి కొప్పుపయిన్ బెద్దకటిస్థలి గంగిగుబ్బచ
న్నొండల నుండు రామకవికుంజరుహాసము"

ఏమి యంత పూజ్యమా? ఈనగుట్టు వెలివేసికొనుచున్నను నహాకృతి మాత్రము తరుగలేదు.

"కూతు రాయల కిచ్చి కూర్చున్నాడు"

అన్న పెద్దనచాటువునకుఁ, దుక్కా పంచకమునకు పొత్తుగూడిన దందురు. సత్యము దేల్పరాదా? "తారణమాఖ శుద్ధషష్ఠీ రవివాసర" మేనా రాయల నిర్యాణదినము? "కన్నొక్కటి లేదుగాని కంతుఁడుగాఁడే" యని తిరుమలరాయని తెనాలిరామలింగకవి వర్ణించియే యున్నఁ రామలింగకవి యష్టదిగ్గజముల నొక్కఁడేయైయున్న నిఁక దీర్ఘాయువగుట కేమి సందేహము? ముక్కు తిమ్మన్నతో సరసమాడి పంజ్లాడఁగొట్టుకొన్నప్పుడు రామలింగకవి యెట్లుండెనో?

"క్రై, కొమ్మని యీయరె యర్థం,బిమ్మహిదున్నంగనేల యట్టి మహాత్ముల్" నా వచించిన శ్రీనాథునకును "ఇమ్మనుజేశ్వరాధముల" అన్న పోతన్నకు నేక కాలమువారయ్యు నెట్టి భిన్నాదర్శములు?

"ఓరచూపుల విటచిత్త మూఁగులాడ," "హాళి డాచేత విడియంబుఁగీలు కొల్పి" యన్నంతనే తాను జూచినదే కాక మనకుఁ దత్కాలసందర్శనముఁ జేయించు చిత్రకళాకౌశలము, శ్రీనాథునట్టి భోగికిఁగాక మఱెవ్వరికి లభించును?

"పరమేశా గంగ విడుపు పార్వతిచాలు"

ననియా దైవప్రార్థన? "కలౌ రాయనభాస్కరః" యనఁబడి కీర్తినొందిన మహామహుఁడు దేశములోని ధనాఢ్యబ్రాహ్మణులకు నీతిగ అప్పు నింకొక సారి యేల పుట్టఁడు? ఎవని పేర సప్తాంగపద్ధతియు, నవరత్నములును పిసపీరన రచించెనను నూహాపోరిన దట్టి సాళ్వ గుండ నరసింహరాయల రాజ్యవిభూతి యెట్టిదో? "నెల్లూరి ప్రాంతపు పట్టపురాయి గ్రామానకుఁ దూర్పువ నున్న ఖడ్గ తిక్కన ఛాయాపటము నెవరైన తన్నాండలిను లుద్ధరించరాదా? అన్నదమ్ముల పోలికలపై తిక్కన యిట్లుండె ననియైనఁ బోల్చుకొందుమే? కవిరాట్టని రాయలసభలోనివాఁ డనంబడు కవి యెవరు? పోతనధారవలెనే మఱి యెవరో భోగినీదండకమును వ్రాసియుండుట నిజమేయైనచో, శైలిని బోలిన శైలిని బుట్టించినవాఁ డెట్టికవి గావలయు? వాసిరెడ్డి వేంకటాద్రీశుని సౌధమును పాసయారాధ్యుఁడు వర్ణించెను. అట్టి పండితకవియు లేఁడు. వర్ణించిన విను నంతటి యోర్పుగల రాజు నైతము లేఁడేమో? 70 ఏండ్ల క్రిందట క్రిష్టి

పాటి వేంకటసుబ్బకవి వానను నిల్పినాఁడు. ఆట్టివారు నేఁడు లేరు. స్వకీయభావపరిణామమును సరిగా సంక్రమించుశైలి, ఏపదములలోనో ఏపాటలలోనో పుట్టి చిన్న చిన్న కృతులకుఁ బ్రాకి, శాసనముల కెక్కి, ప్రబంధ భావవేశలము లగుటవలన నా యీ ద్విపద గీత మధ్యాక్కరాదిక ర్తలయందు వేర్వేఱు వైచిత్ర్యములతోఁ జిందులాడి, విశృంఖలవిహారముతోఁ గట్టకడపటి తాత్కాలికవ్యావహారికభాష నుద్ధరించిన ప్రథమ విపులకృతిని నిర్మించిన నన్నయ యనర్గళధారతోఁ గలసి, తిక్కనగారి తెనుఁగు భారతములోఁ నెన్నియో వ్యవహారసిద్ధపదజాలమును బుసకమునఁ జేసి, సంగ్రహవాక్య సంబంధ విధలోకానుభవార్థగరిమతోఁ జెరసి, తేట తెలుఁగు తీరుతీయముల బలిమిఁ సంస్కరింపఁబడి, ఎఱ్ఱనలో సుసంస్కృతపదసవాంబుజోజ్జ్వలత నందినది. ఈ యాంధ్రకవితాశైలి సోమనాథునివాక్కులకుఁ జొక్కి "అరిఁ జూచి హరిఁ జూచి" యొకేచూపులో రెండు కార్యముల నెఱవెర్చు నుక్కుఁజేవయును గల్గి కైడమందిరములలో శ్రీనాథుని సీసపద్యడోలికలలో మేన కుక్కుపొల్లుపడే వాక్కల్లోలములలోఁ దేలియాడు లలిత భావకల్హారముల నసంఖ్యాకముగా వెదచల్లుచున్న పోతన్న కుటీరములో స్వాతంత్ర్యభాగ్యము జవిచూచినది.

ఇంతలో నాంధ్రీకరణ పద్ధతి పోయి నూత్న ప్రబంధకవితలలోని కడకై మ్రోఁతలకు వలచి, వర్ణనల పూఁబోదరిండ్లలో కమ్మఁ బ్రాకినది. బహ్వర్థకృతి మళములతో శైలి నడినెత్తిమత్తు నలమికొనఁజేసినది. తళుకుక్కున మెఱసే మెఱుపు—శ్లేషపద మహోత్తరుషండమధ్యమున పూచి కల్పితోహాగానకమనీయతతో కళాపూర్ణోదయము విజృంభించినది. అచ్చతెనుఁగు, అల్లరిశ్లేష అనర్థప్రబంధములు కుప్పలు పడ్డవి. పాశ్చాత్య పద్ధతులు దృష్టికిఁ బగిలినవి. పండితులు పూర్వసారస్వతమునకు వ్యాకృతి, నిఘంటువుల నొక్కచోఁ నల్లుచుండ, నింకొకచో సత్యరాజాదేశయాత్రాదికములు నూతన ఫక్కికి దెలుపు సంధియుగము సమసినది. తుద కిరువదవశతాబ్దములో నింతవఱకణఁగి యున్న ఖండకావ్యకవిత, గీతములు, ద్విపదలు విజృంభింపఁగా శైలియు

నానావిధగమనములతో పారిస్‌నగరములో క్రిస్‌మస్ పండుగలోని "డాన్సు" వలె, కులుకులు సూపుచున్నవి. వాఙ్మయశాఖ లనేకము లైనవి. గ్రంథము లసంఖ్యాకము లైనవి. నేఁడు—

"దేవునాన మున్ను దేశాన కొక కవి, యిప్పు డూరనూర నింటనింట
నేవు రార్వ్ న రేడ్వ రెసఁగుద్రు తొమ్మండ్రు, పదుగురైరి కవులు పద్మనాభ"యను పద్యము సార్థకమైనది. అంతతోఁ బోలేదు. పండితపక్షపాతులగు విమర్శకులతో నారంభమై, సంజీవనీపత్రికాకాలమున [ఏకోనవింశతి శతాబ్ద్యుత్తరభాగము] పరస్పరద్వేషభాజనంబై, వాగ్యుద్ధమున చిక్కి శల్యమై, మరల కవిత్వతత్త్వవిచారాదుల భక్షించి యించుక కలఁతదేరిన కృతివిమర్శన ఇప్పుడు పరస్పరస్తోత్రపరాయణ సంఘముల (Mutual Admiration Societies) మంచిమాటలకు మఱిగి మందగమన యైనది. అయ్యెసంఘములలోనివా రా యా సంఘకవుల వ్రాఁతలను మందలించునారు వోలె మాటలాడుచునే యఖండస్తుతులను బెంచుచున్నారు. కాలదేశస్థితులతో పాటు వానివాని కర్మఫలను నేకీభవించి, ఎవనికృతి ప్రజచే సుస్థిరత్వ నిప్పించునో ఎఱుఁగము గాని, పనికిమాలినవారు. వారికృతులు కాలవాయువున నెప్పుడో కూలిపోవుట సత్యము. కావున కవు లెంద ఱైనఁ గానిండు; సువిమర్శనము మాత్రము చేయవలయును. పిల్లి పాలు ద్రాగినట్లు మనవాఁడని పొగడుట మానసీయము గాదు. పూర్వశతాబ్దిలోని యన్యోన్య విద్వేష మెట్లు సద్విమర్శకుల త్రోవ గాదో, యట్లే స్తుతియును కావ్యగుణ శత్త్వమునకు చెల్లదు. ఇది యెట్లున్నను నేఁటి సారస్వత సాహితీ భారతీ ప్రభృతి కవిసంఘములు భిన్నభిన్నాదర్శములతో సారస్వతమునకు నవ్యతను బ్రసాదించుచున్నవి. కాని, యొక్కవిషయము—దీనిని చెప్పవల సినచోట చెప్పలేదు—సతి—స్వాతంత్ర్యము—ప్రకృత్యనుకరణము—అను మూఁడు పదముల పోహాలు కల్పింపఁబడుచున్నవి. నీతికి కవితకు సంబంధము "లేదనఁటూరు;" సంఘమున స్వేచ్ఛ యున్నదంటున్నారు. ప్రకృత్యనుకరణమే విషయాక్షము. పాంచభౌతికమగు ప్రకృతియే గొప్ప. ఆదర్శ

భావములు, ముక్కులు పట్టుకొని కూర్చుండు మునులకేకాని, సామాన్యుల కేల? అనుభవములో నుండు సత్యములే (Practical truths) సత్యములు ననఁబోవ్చునార్యు.—ఇవి కేవలము ప్రమాదములు—సంఘోద్ధరణ కాక కేవల మనోరంజక శిల్పమే కవితకు లక్ష్యమై యున్నచు, మహాకవుల కావ్యములలో సంఘశ్రేయోదాయకము లగు నాశయములు, సత్యనిరూపణలు గర్భకృత్యములై ప్రధానాంగముగా నున్నవి. దుర్నీతిని బోధించుట కావ్యమునకు వికారము. నీతి యన్న సంఘాచారము కానేరదు. వంచనచేసిన గాని గుమాస్తాకు నాదాయము రాదు. కాని వంచన నీతి యగునా? హింస చేసినఁగాని కొందఱు దేవతలు తృప్తిపడరఁట. అది యాచారమైనదే కాని నీతి మాత్ర మహింసయే. సత్యమే నీతి—విశ్వకల్యాణ సంపాదకము సత్యము. అట్టి సత్యము నీతిపదముచే గ్రాహ్యము కాసి, స్వైరవృత్తి, మూఢాచారములు గావు. కళా సత్యము లేకములు; భిన్నములు గావు. సంఘమునకు కావలసినది హిత స్వాతంత్ర్యము, సత్యము, సముద్దీపనకై వ్యక్తికి వలయు భావవికాసము. అంతియేకాని యధర్మస్వేచ్ఛగాదు-విశృంఖలవృత్తి సంఘమునకు చేటు నాపాదించును. పువ్వు చెట్టున, తలపైని శోభించును. అంతేకాని వీథిలోఁ ద్రొక్కవేయుటకుఁగాదు గదా! ఉచితస్థాన నియమమే స్వాతంత్ర్యహేతువు. అస్థాన సంచారిభావము స్వేచ్ఛ; అనావశ్యకము. ప్రాచ్యశిల్పము ధ్యానలక్ష్యము గలది. భౌతికసామ్రాజ్యమే పరమార్థ మింపు గాదు, జీవిత పరమార్థ సంపాదనకు. పాశ్చాత్యకళలో జీవితము కేవల సుఖహేతువు. శకవీరుని (Shakespeare) క్లియోపాత్రా (Cleopatra) తో కాళిదాసుని శకుంతలను బోల్చి చూడుఁడు. పాశ్చాత్య కళాదర్శములను నెత్తిపై నుంచుకొని, మన నాగరకతాపృష్ఠక్షత్వమును కాలఁదన్నుట పాడిగాదు. ఆలోచించినచో పాశ్చాత్త్యుల పాంచభౌతిక ప్రకృత్యనుకరణ మవశ్య ముండఁదగినదే కాని, ప్రాచ్యాదర్శనములతో మేళగింపఁబడలయును. ఆప్సరశరీరములఁబోలునవి ప్రాచ్య పాశ్చాత్యశిల్పములు. వాల్మీకికవితలో రెండును నున్నవి. విషయవర్ణనాకథాసంవిధానప్రకృత్యనుకరణపాత్రపోషణలును పాశ్చాత్యముఖ్య

ధర్మములతో ప్రాచ్యశిల్పలక్షణములగు నున్నతాశయ, విశ్వశ్రేయోభావ సత్యసందర్శనమునందు బెరసినవి. మన కావికవి యక్కడు! అందులకనియే కేవల విషయలౌల్యము సూచించువానిని మోహశృంగారకృతు లంటిమి. ఇట్టివి పాటలలో, పద్యములలో, నవలలో నెక్కుచున్నవి. ఇవి యొక్క యువావస్థలో తాత్కాలికానందదాయకములే కాని, తర్వాత గానేరవు. కావున శిశ్వమానవభావసమన్వయ మవసరణీయము.

1. పింగళి సూరన్న స్వతంత్రమహాకావ్య మొండుసృజించెను. వానికిఁ బీమట యట్టివాఙ్మయోవ్యమే పుట్టలేదు. ఖండకృతులకు సంపూర్ణావయవ శిల్పపుష్టి లేదు. తత్త్వకావ్యములలో [గీతాంజలి] మంచిభావము లున్నవి. కథతో నైక్యముగాని యీభావములను ప్రజయభినందింపనేరదు. ప్రజనున్నత స్థితికిఁ దెచ్చుటకు వస్తుస్వభావనివేదనముతోఁ గల్పి స్ఫుటీకరించిన యీవర్ణ భావనులేకాని తక్కినవి పొందుపడవు. బొబ్బిలిపాటలోని యుద్ధరంగములో నగుపడిన వీరరసమును కథలేకుండ నిర్గుణముగ నెంత చిత్రించినను సిరుప నోగమే. ప్రజకు వాంఛసీయము "కేశవోవా శివోవా" యన్నట్లు సాకార బ్రహ్మమే కాని యనుభావ్యమైన నిరాకారబ్రహ్మము గాదు. కావున మహా కవులు (చేతఁగానివాను ఖండకృతులనే పాడుకొని తరింపనిండు) కావ్యనిర్మాణ మునకు, తర్వాత మహాకావ్యనిర్మాణమునకుఁ బూనుకొనుట మంచిది. ఏ సూర న్నయో ఏ డాంటి Dante యో యుగమునఁ బుట్టి నాయాశను ఫలింపగాఁ జేయుఁడు.

2. భావములు ముఖ్యములు గొప్పవా రనిపేరుపొందినవారిలో నైక్యము అనుస్యూతులే యై యున్నవి. ఈ యనుస్యూతులను వీడి స్వీయానుభవ మును, విచారణము (Reflection) ను, రసావేశమును ప్రధానములుగాఁ జేసి నూని కావ్యము లల్లుఁడు.

3. పెద్దలు నుడివిన లక్షణము లనావశ్యకము లనఁబోకుఁడు. లక్షణ మనఁగా నియమము. స్వతంత్రపక్షమునను బొండు. కాని, యందును, నియమ మవసరము. ఒక గేయగానము వ్రాసితిరా, దానిలో నిన్నిమాత్రలు, నీఢాటి యని యొక నియమము లేసిది బాగుండదు. నియమరహితమగు కల తిక్కను విచ్చి యందుము. నియమసహితమై ప్రత్యేకతను చూపు తలతిక్కను

మేధామహనీయత (Genius) యందుము. ఒకరు చేసిన లక్షణములు కాఁబట్ట కున్నను మీ లక్షణములైనను మీ కుండపలయును. (Spenser's Stanza పరిణామము మున్నగునవిచూడుఁడు.) కాని మీమేధావిస్ఫూర్తికాట్టంకములగు లాక్షణికశాసనములనే యాదలఁదాల్పుఁ డని యనలేదు. లాక్షణికులవి గాకున్న నెవరివో యొకని వుండుట సహజము.

4. పలకొక్క భాష ననుసరించుట ప్రమాదము. వ్యావహారిక భాషా ప్రవాహములోని సరణి ననుగమించుట లెస్సయే కాని, కట్టుబాటులేక యిచ్చకువచ్చినది వాడుట మంచిదా? వ్యావహారికపదప్రయోగము రసోపపత్తికిఁ గొయ్యఁడు. రసోదయార్థప్రకటనలను ఆపశ్యకములగు వ్యావహారిక పదములు తమంతట కావ్యములో దొరలునేకాని, పట్టుపట్టి గ్రామ్యమునే జొప్పింపవలయు ననుట మంచిది కాదు.

5. ఆంధ్రవాఙ్మయవిజ్ఞానసర్వస్వమును, విజ్ఞానసర్వస్వనిఘంటువులతో పాటు ఒకదానిని సంతరించుట మంచిది.

6. పద్మపురాణ పూర్వభాగము, శివపురాణము, భవిష్యత్పురాణము-పూర్వఖండము, లింగపురాణము, వామనపురాణము (లింగముకుంట రామ కవిది లభింపనిచో) తెన్గింపని యుపపురాణములు పండితు లాంధ్రీకరించుట సమంజసము కాని యిదివఱకున్న నూర్కొండేయాదుల, భారతరామాయణా దుల మరల మరల తెనిఁగించుట సారస్వతమునకుఁ దలబరువు. ప్రయోజనరహి తము. (శ్రీకోటీశ్వరశాస్త్రులుగారు 1925 లో 16-వ ఉగాదిసంచికలో నష్టాపశపురాణము లను శీర్షికతో వ్రాసిన గ్రంథనామములను జదువుఁడు.)

7. పత్రికాధిపతులు, విమర్శకులు దక్షిణాంధ్ర, తెలంగాణా, దత్త మండల సీమలలోని రచయితలను నిరాకరించుట తగదు. స్వమండలాభి మానమున్నను నాంధ్రదేశస్థు లెవరైన నొక్కటే యనుట మఱువరానిది. [1913 ఉగాదిసంచికలో దక్షిణభాగాంధ్రకవు లను వ్యాసమును చూడుఁడు] తిక్కన, మారన, సోమనప్రభృతి మహాకవు లెల్లరకును కృష్ణా దక్షిణ తీరమే నిలయ మనుట విస్మరింపకుఁడు.

8. కే. వి. లక్ష్మణరావుగారు, చెలికాని లచ్చారావుగార లారంభిం చిన పరిశోధనోద్యమములఁ జెంపొందించుట విద్వాంసుల విధ్యుక్తధర్మమై

యున్నది. ఖండకృతులతో గాలయాపన చేయుటకన్న భాషాభిమాను లీ శాఖలో బరిశ్రమఁజేసి ధన్యు లగుట మంచిది.

9. దేశచరిత్ర, సారస్వతము లనోన్యాశ్రయము లగుటను విమర్శకులు విసర్జింపకుందురు గాక.

10. కవిజీవితమే కావ్యములో బ్రతిబింబించును గాన నసమగ్రము లగు పూర్వకవిజీవితములను సమగ్రములుగా రచించుటు త్తమము.

11. కవులు చాలమంది పేద లగుట ప్రభువులగు ధనాఢ్యులకు కవిపోషణ మావశ్యకము; కీర్తిహేతువు; సంఘోన్నత్యదాయకము.

12. భాషాపోషణ మొనర్చిన ప్రభువులచరిత్రము నొకదానిఁగూర్చుట సమంజసము.

13. శాస్త్రాదులు తెన్నింపఁబడినఁగాని ఫలము లేదు.

14. ఈ త్తబిరుదములతోఁ బ్రజకు భ్రమఁ గల్పింపక గ్రంథకర్తలు తమ కృతులలో సామర్థ్యములఁ జాటుకొందురు గాక!

15. కళాభిరుచిఁ బొందించు సంధానకగ్రంథముల ప్రచురణ మావశ్యకము.

ఈ గ్రంథమున నెన్నియో దొసఁగులు, లోపములుఁ, విరుద్ధభావములు నుండియుండనగును. కించిత్ జ్ఞుఁడ నగుట నవి యనివార్యములు. వానిని దిద్దియుఁ, బూరించియు, సవరించియుఁ బెద్దలు న న్నుద్ధరించి వాఙ్మయము నకుఁ దోడ్పడవలె నని విన్నవించుచున్నాను. సాంతముగఁ జదివిన పాఠకునకు నమస్కృతులు.

తే. "పరమునికి వందనముఁ జేతు పరిహరించి
ము న్నవితథానుభూతికి మ్రొక్కుకొందు
మెఱయు గుములఁదేరు నిమిత్త మాత్ర
బంధువైనట్టి వానికిఁ బ్రణుతి సేతు."

ఓమ్ తత్ సత్.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము. 1967.—కాపీలు 2000.

BCL

RMRA102B34

BC

ముఖము ఫొండేషన్ పుస్తకాల పంశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	RMRA102B134
పుస్తకం పేరు	ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము
తారీఖు	20 January 2025
ముందు అట్ట	YES YES
వెనక అట్ట	
మొత్తం పేజీలు	325
పెద్ద ప్రైజా పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసేవరి	nazma
పేజీలు విడదీసేవరి	nazma
స్కాన్ చేసేవరి	Shaymila
పరీక్ష చేసేవరి	RUKSANA
పేజీలు పరిచూసేవరి	
బైండింగు చేసేవరి	
ప్యాకింగు చేసేవరి	
పరిస్థితి	Good